సమావేశము – III
వాల్యూం – I
నెం. 7

వెల : రూ. 41-00
16 ఫిబ్రవరి, 2024
శుక్రవారము

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

విషయ సూచిక

పేజి. నెం.

1.	జీరో అవర్	...	01
2.	ప్రభుత్వ తీర్మానం	...	38
3.	వాయిదా ప్రతిపాదనలు	...	72
4.	లఘు చర్చ : "తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల రంగం – శ్వేతపత్రం" పై చర్చ	...	73

తెలంగాణ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	:	శ్రీ గడ్డం ప్రసాద్ కుమార్
కార్యదర్శి	:	డా. వి. నరసింహా చార్యులు
సంయుక్త కార్యదర్శులు	:	శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి
ఉప కార్యదర్శులు	:	శ్రీమతి వి.ఎస్. ప్రసన్న కుమారి శ్రీ ఇ. సంజీవరావు
సహాయ కార్యదర్శులు	:	శ్రీమతి బి. ప్రమీల శ్రీమతి ఎస్. నాగమణి శ్రీ డి. శ్రీనివాసులు శ్రీ ఎమ్. రఘుమారెడ్డి శ్రీ ఎ. సుధాకర్ శ్రీ పి. శ్రీనివాస్ శ్రీమతి ఎ. పద్మాసిని శ్రీమతి ఎస్.వి.వి. సత్యశ్రీ శ్రీ ఎస్. సుజిత్ కుమార్ శ్రీ కె. భాస్కర శ్రీనివాస్
చీఫ్ రిపోర్టర్	:	శ్రీ జి. రాజేశ్వర రెడ్డి

తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

అధికార నివేదిక

(3వ శాసన సభ)

(రెండవ సమావేశపు ఏడవ రోజు)

శుక్రవారము, ఫిబ్రవరి 16, 2024

(సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

ANNOUNCEMENT

MR. SPEAKER:- I am to announce to the House that I have received the following message from the Hon'ble Chairman, Telangana Legislative Council:

"In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council, I return herewith a copy of the following Money Bills as passed in the Telangana Legislative Assembly at its sitting held on 15.02.2024 and transmitted to the Telangana Legislative Council for its consideration and state that the Telangana Legislative Council has passed the following Bills on 15.02.2024 without any amendments:

1. The Telangana Appropriation(Vote-on-Account) Bill, 2024 (L.A. Bill No.2 of 2024)

2. The Telangana Appropriation(Vote-on-Account) Bill, 2024 (L.A. Bill No.3 of 2024)

Now we will take up Zero Hour

ZERO HOUR

శ్రీ కె. శంకరయ్య:- అధ్యక్షా, షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి నేను కొత్తగా ఎన్నికకాబడ్డాను. మన రాష్ట్రంలో సామాజిక న్యాయం జరుగాలంటే మనం ప్రత్యేక తెలంగాణ తెచ్చుకోవాలనే ఆరాటంతో ఉద్యమాలు చేశాము. ఈరోజు నాకు ఈ సభలో నా నియోజకవర్గ ప్రజల తరఫున మాట్లాడే అవకాశం వచ్చిందంటే దానికి కారణం మన గౌరవ ముఖ్యమంత్రిగారు. వెనుకబడిన తరగతికి చెందిన నన్ను శాసనసభలో ఒక సభ్యునిగా ప్రాతినిధ్యం కల్పించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా రాజకీయ నాయకులు పాలమూరు జిల్లా వలసల జిల్లా అని ఎంతో ఆవేదన వ్యక్తం చేస్తారే కానీ తెలంగాణ వచ్చిన తరువాత పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని గౌరవ మాజీ ముఖ్యమంత్రివర్యులు ప్రారంభిస్తామని చెప్పారు కానీ ఈ రోజు వరకు అది కార్యరూపం దాల్చుకోలేదు. పాలమూరు ఎత్తిపోతల పథకం పూర్తయితే బాగుంటుంది. షాద్‌నగర్‌లో కూడా సాగునీటికి, త్రాగునీటికి కటకట ఉంది. షాద్‌నగర్ చాలా ఎత్తైన ప్రాంతం కాబట్టి త్రాగునీటికి, సాగునీటికి రైతులు ఇబ్బంది పడుతున్నారు. జి.ఓ.నెం.72 కూడా తెలంగాణ ఉద్యమం కంటే ముందు ఇష్యూ కాబడ్డది కాబట్టి దాని ప్రకారం కాకుండా తమరందరికీ కూడా తెలుసు ఆ కార్యక్రమం అయిదు లిఫ్ట్‌లు, ఆరు రిజర్వాయర్‌లు అని చెప్పి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రారంభించింది కానీ లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు రిజర్వాయరుకు ఎలాంటి పనులు చేపట్టలేదు, దానికి డబ్బులు కూడా కేటాయించలేదు. కనీసం ఆ ప్రాజెక్టు

ఊసు కూడా లేదు కానీ 80 శాతం పూర్తి చేశామని చెప్పడం పచ్చి అబద్ధం. మా నియోజకవర్గానికి లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ పూర్తి చేస్తేనే రైతులకు సాగునీరు, త్రాగు నీరు అందుతాయి. ప్రతి ఒక్క రాజకీయ నాయకుడు చెప్తారు షాద్‌నగర్ చాలా ఎత్తైన ప్రాంతమని. ఆ ప్రాంతంలో పెద్ద పెద్ద ఇండస్ట్రీస్ ఉండడం వలన అక్కడి నుండి రాష్ట్ర ప్రభుత్వానికి ట్యాక్స్‌ల రూపంలో రెవెన్యూ కూడా వస్తుంది, కానీ ఆ ప్రాంతాలకు మౌలిక వసతులు, నీటి వసతులు మాత్రం గత ప్రభుత్వం కల్పించలేదు.

మిషన్ భగీరథ అనేది చాలా అస్తవ్యస్థంగా ఉంది, ఇప్పటికి వరకు కొన్ని మునిసిపాలిటీలకు అసలు నీళ్లే రాలేదు. ఒక సైంటిఫిక్‌గా ఆ ప్రాజెక్టును తీసుకోకుండా, గ్రామాలలో ఇష్టానుసారంగా త్రవ్వడం వలన ఇబ్బందులు కలుగుతున్నాయి. జాయింట్‌గా సంబంధిత అధికారులందరితో కలిపి ఒక రెవ్యూ మీటింగు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలి. ఒక ప్లాన్ ప్రకారం గ్రౌండ్‌లో లైన్‌లు వేయకపోవడం వలన చాలా రోడ్లపై అంతరాయాలు, లీకేజిలు కావడం జరుగుతున్నాయి. సోర్స్ కూడా ఒక గ్రిడ్ ద్వారా సప్లయ్ చేయకపోవడం వలన ఇబ్బందులు వస్తున్నాయి కాబట్టి ఆ డిపార్ట్‌మెంట్‌లకు సరియైన ఆదేశాలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా మాదగ్గర మునిసిపాలిటీలలో 1700, 1800ల డబుల్ బెడ్రూం ఇళ్లు కడతామని చెప్పి ఎస్‌సిల దగ్గర ఇందిరాగాంధీ ఇచ్చిన అయిదెకరాల భూమిని గుంజుకొని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు నిర్మించారు కానీ ఫిల్టరు ఇసుకతో ఆ గృహాలు కడితే అవి మొత్తం క్రాక్స్ రావడం జరిగింది. ఆ ఇళ్లకు ఒక పారదర్శకత లేదు, సరియైన లబ్ధిదారులను ఏ విధంగా ఎంపిక చేసుకోవాలనే ప్లాన్ లేదు, ఎలక్షన్‌ల ముందు ఆగమేఘాల మీద గృహప్రవేశాలు చేయిస్తామని లబ్ధిదారులకు చెప్పారు. దేనికైనా ఒక క్రైటీరియా ఉంటుంది. డబుల్ బెడ్రూం ఇళ్లకు లబ్ధిదారులను ఏ విధంగా ఎంపిక చేయాలనే భయం వారికుంది. భయం ఎందుకు అధ్యక్షా? బీఆర్ఎస్ పార్టీ వారికే ఇచ్చినా మాకేమి అభ్యంతరం లేదు కానీ ఆ ఇళ్లు వినియోగంలోకి రాలేదు. దాని మీద సమగ్రంగా ఎంపిక జరిగేలా, సంబంధిత అధికారులకు, కలెక్టర్లకు, హౌసింగ్ డిపార్ట్‌మెంట్‌లకు ఆదేశాలు జారీ చేయాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే ఆ గృహాలు నిరుపయోగంగా పోతున్నాయి.

షాద్‌నగర్ నియోజకవర్గంలో చాలా ప్రాంతాలలో సంచార జాతుల వారు చెట్లు చేమలలో ఇబ్బందులు పడుతున్నారు. సంచారజాతి వారు ఇప్పటికీ గుడిసెలలో ఉన్నటువంటి పరిస్థితులున్నాయి. వారిని చూస్తే చాలా బాధ అనిపిస్తున్నది. అసలు ప్రజాస్వామ్య ప్రభుత్వాలున్నాయా అని అనిపిస్తుంది. ఇవ్వాళ కేవలం అధికార కాంక్షతోనే నాయకులు ఉంటున్నారు.

10.10 ఉ.

పేదవాడికోసం ప్రజాస్వామ్య ప్రభుత్వం ఉన్నది, ప్రజాప్రతినిధులము ఉన్నాము, మనమందరం చిత్తశుద్ధితో పేద వారికి సేవ చేయాలే తప్ప పేద వారి జీవితాలతో చెలగాటమాడకూడదు. మనము పేదల సమస్యలను తీర్చడం లేదు. శాసన సభలో ఉన్న గౌరవ సభ్యులందరికి మనవి చేస్తున్నాను, పేద వాడిని ముందుగా చూడండి, పేద వాడి అవసరాలని తీర్చండి, పేద వాడి కష్టం తీర్చే విధంగా శాసనాలను తయారు చేయాలి. ఏ ప్రభుత్వం వచ్చినా ప్రజాప్రతినిధులు స్వార్థపూరితంగా మెందులుతున్నారు, అదే విధంగా విద్యారంగం నిర్వీర్యమైపోయింది, అస్తవ్యస్థంగా ఉంది.

మిస్టర్ స్పీకర్:- గౌరవ సభ్యులందరికీ విజ్ఞప్తి, మీ నియోజకవర్గంలోని ఒక్క సమస్యను మాత్రమే శాసన సభ దృష్టికి తీసుకువస్తే దానికి సరైన జవాబు మీకు వస్తుంది, కాబట్టి సభ్యులు అన్ని సమస్యలను ప్రస్తావిస్తే కష్టమైన పని. మళ్లీ ఒకసారి విజ్ఞప్తి చేస్తున్నాను, నియోజకవర్గానికి సంబంధించిన ఒక్క సమస్యను మూడు నిమిషాలలో ముగించండి.

శ్రీ కె.శంకరయ్య:- కొత్త సభ్యులము తెలిసీ తెలియక మాట్లాడతాము, ఒక అవకాశం ఇవ్వాలి. విద్యా రంగం పూర్తిగా నిర్వీర్యం అయ్యింది. ఆసుపత్రులు, వైద్య రంగం నిర్వీర్యమయ్యాయి. ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం

లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు రిజర్వాయర్ పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఆ ప్రాజెక్టును గనుక చేపట్టకపోతే భవిష్యత్తు తరాలకు చాలా కష్టతరమవుతుంది. విద్యారంగం కూడా అస్తవ్యస్థంగా ఉంది.

డబుల్ బెడ్ రూం ఇండ్లను ఏ విధంగా కేటాయించాలో గైడ్‌లైన్స్, నియమాలను చెప్పండి. ఆ ఇండ్లను అర్హులకు కేటాయించే కార్యక్రమం చేయాలి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకున్నాము, వారు మూడు సమస్యలను ప్రస్తావించారు. ఆ సమస్యలను సంబంధిత శాఖ మంత్రులకు పంపిస్తాము, మొదటిసారి సభ్యులుగా వచ్చారు, మూడు ముఖ్యమైన సమస్యలను ప్రస్తావించారు, లక్ష్మీదేవిపల్లి సమస్య మాకు కూడా తెలుసు, అక్కడికి మమ్మల్ని కూడా ఆహ్వానిస్తే వెళ్లి వచ్చాము. తప్పకుండా వారి సమస్యలను సంబంధిత మంత్రికి పంపిస్తాము.

శ్రీ గంగుల కమలాకర్:- 2016-17వ సంవత్సరంలో అప్పటి కేసీఆర్ గారి ప్రభుత్వం ప్రపంచ స్థాయి పర్యాటకులను తెలంగాణ రాష్ట్రం వైపు ఆకర్షింపచేయాలని రెండు గొప్ప ప్రాజెక్టులను ఇచ్చింది. ఒకటి-మూసీ రివర్ ఫ్రంట్, రెండు- మానేరు రివర్ ఫ్రంట్. ఈ రెండు ప్రాజెక్టులను అప్పటి ప్రభుత్వం చేపట్టింది. దక్షిణ భారతదేశంలోనే ప్రప్రథమంగా మానేరు నదిపై కేబుల్ బ్రిడ్జి ప్రారంభించడం జరిగింది. అనంతరం రూ.450కోట్లతో అప్రూవల్ తీసుకున్నాము, టెండర్ ప్రాసెస్ ప్రారంభమైంది. ఇరిగేషన్, ఆర్ అండ్ బి మరియు టూరిజమ్.. మూడు డిపార్టుమెంటుల ద్వారా మానేరు రివర్ ఫ్రంట్ ప్రారంభించడం జరిగింది. మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు మూసీ రివర్ ఫ్రంట్‌ను టేకప్ చేద్దామని చెప్పారు. ఆర్థిక శాఖ మంత్రి ఇక్కడే ఉన్నారు, నేను వారిని కూడా అభ్యర్థించాను. ఇప్పటికే ప్రారంభించబడిన ప్రాజెక్టు దాదాపుగా 70 శాతం పనులు ఇప్పటికే పూర్తైన ప్రాజెక్టు. మిగిలిన 30 శాతం పనులను పూర్తి చేస్తే అది రాష్ట్రానికి పర్యాటకులను ఆకర్షించే విధంగా ఉంటుంది, రాష్ట్ర ప్రభుత్వానికి రెవెన్యూ వస్తుంది కాబట్టి మిగిలిపోయిన పనులు ఎక్కడెక్కడ ఉన్నాయో వాటిని టేకప్ చేయాలి. ఇప్పటికే సబర్మతి రివర్ ఫ్రంట్ స్టడీ చేయడం జరిగింది, సౌత్ కొరియాలోని యోషోకుకి వెళ్లడం జరిగింది, దానికి సంబంధించిన టెండర్లు అయిపోయి పనులు కూడా ప్రారంభించబడ్డాయి. 70 శాతం పనులు పూర్తి చేయబడ్డాయి, దానిని ఈ మధ్య నిలిపివేయమని చెప్పారట, దాన్ని పూర్తి చేస్తే అది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఒక ఆస్తిగా అవుతుంది. దానిని పెండింగ్ ప్రాజెక్టుగా ఉంచకుండా ఎలాగైతే మూసీ రివర్ ఫ్రంట్‌ను పూర్తి చేస్తామని మీరు అనుకున్నారో అదేవిధంగా మానేరు ప్రాజెక్టుకు కూడా బడ్జెటులో నిధులు కేటాయించి మిగిలిన 30 శాతం పనులు పూర్తి చేయాలని ఆర్థిక శాఖ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్:- గౌరవ సభ్యులు కోరినట్లు మానేరు రివర్ ఫ్రంట్ పూర్వపు కరీంనగర్ జిల్లాకు చెందిన ఒక మంచి ప్రాజెక్టు. కానీ, దానికి సంబంధించి కొంత సమాచారం అందింది. అక్కడ జరుగుతున్న పరిణామాలపై విచారణ జరపాలని స్థానికులు గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చారు. అక్కడ ఎటువంటి తప్పులు జరగలేదని తేలితే రాబోయే ఆ ప్రాజెక్టును మరింత రెట్టింపు వేగంగా కరీంనగర్ బిడ్డగా, ప్రజలకు మరింత సౌకర్యవంతంగా ఉండేవిధంగా తీసుకువస్తాము. మేము కూడా సబర్మతికి వెళ్లివచ్చాము, ఆ ప్రాజెక్టు వివరాలన్నీ కూడా మాకు తెలుసు. మానేరు రివర్ ఫ్రంట్‌కు సంబంధించి వచ్చిన కొన్ని ఫిర్యాదుల మేరకు దానిపై విచారణ జరుగుతుంది. సభ్యులు చెప్పింది నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా we are very much concerned.

శ్రీ జి. వివేక్ వెంకటస్వామి:- ధన్యవాదాలు అధ్యక్షా, for giving me this chance. మా చెన్నూరు నియోజకవర్గంలో ఇంకా ఎక్కువ మొత్తంలో కాటన్ ప్రొక్యూర్మెంట్ చేయాలని మీ ద్వారా సిసిఐని కోరుతున్నాము. ప్రొక్యూర్మెంట్ కాకపోవడం వల్ల, చాలా లారీలు నిలిచిపోవడం వల్ల హైవేలపై ట్రాఫిక్ జామ్ అవుతోంది. త్వరితగతిన సిసిఐ రోజుకు 200 లారీల ద్వారా ప్రొక్యూర్మెంట్ చేయాలని మీ ద్వారా కోరుతున్నాము.

ఇంతకుముందు మా సోదరులు చెప్పినట్లు మిషన్ భగీరథ కార్యక్రమం ఒక పెద్ద ఫెయిల్యూర్ ప్రాజెక్టు. చెన్నూరు నియోజకవర్గంలో నేను క్యాంపెనింగ్‌కు వెళ్లినప్పుడు ప్రజలంతా ఈ విషయాన్నే అడిగారు. మంచినీటి సౌకర్యం లేదు, మాకు బోర్‌వెల్స్ కావాలి, మిషన్ భగీరథ ప్రాజెక్టు ఫెయిల్యూర్ అని ప్రజలందరూ చెప్పడం జరిగింది. మీ హయాంలో వెంకటస్వామి ఫౌండేషన్, విశాఖ చారిటబుల్ ట్రస్టు ద్వారా చాలా బోర్‌వెల్స్ వేయించారని ప్రజలంతా గుర్తు చేసుకున్నారు, మళ్లీ మీరు బోర్‌వెల్స్ వేయించాలని చాలా మంది ప్రజలు కోరడం జరిగింది.

ముఖ్యమంత్రి గారు రివ్యూ మీటింగులో మిషన్ భగీరథ గురించి చర్చించేటప్పుడు వంద బోర్‌వెల్స్ మా నియోజకర్గానికి ఇస్తే బాగుంటుందనినేను వారిని కోరడం జరిగింది. రాష్ట్రంలో బోర్‌వెల్స్ వేయడానికి అనుమతి లేదని చెప్పారు, మిషన్ భగీరథ మీ నియోజకవర్గంలో ఎందుకు సరిగ్గా అమలు కాలేదని విచారణ మొదలు పెట్టారు. మిషన్ భగీరథకు వాడిన పైపులు చాలావరకు అన్నీ పాత పైపులను వాడారని ఈ విచారణలో తేలింది, అంటే కేవలం పైపులు కాంట్రాక్టరు లాభం పొందేలాగ 70 శాతం కంటే ఎక్కువ పాత పైపులు పాడైపోయాయి. మిషన్ భగీరథలో పాడైన పైపులను తొలగించి కొత్త పైపులు వేయడానికి నిధులు కేటాయించారు.

ఇంట్రానెట్ కూడా మిషన్ భగీరథలో ఇంకా పూర్తి కాలేదు.మా నియోజకవర్గంలో మిషన్ భగీరథ పూర్తిగా ఫెయిల్ అయ్యింది. ఇతర శాసన సభ్యులతో మాట్లాడినప్పుడు అందరూ ఇదే చెబుతున్నారు. మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు, ఈ ఎండాకాలానికి ముందు మిషన్ భగీరథపై రివ్యూ పెట్టి చేస్తే బాగుంటుందని చాలా మంది కోరడం జరిగింది. మా నియోజకవర్గంలో కూడా మిషన్ భగీరథ అధికారులను పిలిచి మూడుసార్లు రివ్యూ మీటింగ్ నిర్వహించారు. కానీ, మిషన్ భగీరథలో ఏదైతే సిస్టమ్ ఉందో... నీళ్లు సరిగ్గా ఫిల్టరేషన్ కావడంలేదు, బ్లీచింగ్ పౌడర్ సరిగ్గా వేయడం లేదు, ఓవర్ హెడ్ ట్యాంకుల నుంచి వెళుతున్న నీరు వాసన వస్తున్నాయని, ప్రజలంతా మిషన్ భగీరథ నీటిని రెజెక్ట్ చేస్తున్నారు. ఒక ఎక్వైరీ వేయండి, ఈ సిస్టమ్‌ను క్రమబద్దీకరించకపోతే ఈసారి మంచినీటి సమస్య చాలా ఎక్కువ ఉంటుందని ఇంతకుముందు మంత్రి సీతక్క గారిని ఇదే కోరడం జరిగింది. నాకు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకున్నాము, తప్పకుండా సంబంధిత శాఖ అధికారులను పంపించి ఆ సమస్య పరిష్కారం అయ్యేటట్లు చూస్తాము.

శ్రీ బండారి లక్ష్మారెడ్డి:- నమస్కారం సార్. ముఖ్యంగా ఉప్పల్ నియోజకవర్గంలో చెరువులు చాలా ఉన్నాయి. నాచారం, కాప్రా, రామాంతపూర్, ఉప్పల్‌లోని ఈ చెరువులలో గుర్రండెక్క వస్తే వాటిని శుభ్రం చేయడం లేదు, దీంతో దోమలు ఎక్కువై ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. చెరువులలో గుర్రండెక్కను వెంటనే శుభ్రం చేసి, ఈ చెరువులను అభివృద్ధి చేస్తే బాగుంటుంది. ఉప్పల్ నియోజకవర్గం కొత్తగా అభివృద్ధి చెందుతోంది కాబట్టి మా దగ్గర డ్రైనేజీ సిస్టంను కూడా బాగుచేయాలని కోరుతున్నాను.

సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులు చాలావరకు రావడం లేదు. రెండు ఎస్‌టిపిలు పూర్తయ్యాయి, సీఎం గారు వచ్చి ప్రారంభిస్తారని చెబుతున్నారు. ఆ ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి వచ్చినప్పుడు గతంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రిగా ఉన్న హరీష్‌రావు గారు 100 పడకల ఆసుపత్రిని కేటాయించారు, అదే రోజు ఈ ఆసుపత్రిని ప్రారంభించాలని కోరుతున్నాను.

నేను ఇదివరకు ఆర్ అండ్ బి మంత్రి వెంకట్‌రెడ్డి గారిని కలిసాను. ఉప్పల్ నుంచి చెరువుగట్టు ప్రధాన రహదారి చాలా ఇబ్బందిగా ఉంది. మంత్రులమంతా అదే దారిలో తిరుగుతామని చెప్పారు. ఆ రహదారి పనులను కూడా వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నాము. Thank you sir.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- గౌరవ సభ్యులు లక్ష్మారెడ్డి గారు చెప్పినట్లు ఆ ఎస్‌టిపిలను త్వరగా ప్రారంభిస్తాం. దానితోపాటు ఉప్పల్ నుంచి చెరువుగట్టు రహదారి పనులను వెంటనే పూర్తి చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించడం జరిగింది. ఆగిపోయిన ఫ్లైఓవర్ బ్రిడ్జీని కూడా కేంద్రమంత్రి నితిన్ గడ్కరి గారి దృష్టికి

తీసుకువెళ్లి త్వరగా పూర్తి చేసేటట్లు చర్యలు తీసుకుంటాము, దానిపైన మొన్ననే ఢిల్లీలో రివ్యూ మీటింగ్ పెట్టాము.

10.20 ఉ. **శ్రీ మేడిపల్లి సత్యం:-** అధ్యక్షా, శాసనసభలో మొట్టమొదటిసారి మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. శాసనసభ్యునిగా ఎన్నికయ్యే అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి మరియు మా చొప్పదండి నియోజకవర్గ ప్రజలందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాతోబాటు తెలంగాణ ప్రజలందరు ఎంతో ఇష్టదైవంగా కొలిచే కొండగట్టు దేవాలయానికి, అదే విధంగా ఆ పక్కనున్న నల్గొండ లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానానికి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని మీద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గారు గత సంవత్సరం కొండగట్టు దేవాలయానికి వచ్చి వంద కోట్ల రూపాయల నిధులు ప్రకటిస్తున్నానని చెప్పి కనీసం ఒక్క రూపాయి కూడా దేవస్థానం అభివృద్ధికి కేటాయించలేదు. కచ్చితంగా ఈ ప్రభుత్వంలో కొండగట్టు దేవాలయానికి నిధులు కేటాయించాలని మీద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అంతే కాకుండా చొప్పదండి నియోజకవర్గం ఎస్.సి రిజర్వ్‌డు నియోజకవర్గం, ఎన్నో సంవత్సరాల చిరకాల వాంఛ అయినటువంటి లెదర్ పార్కు నిర్మాణానికి చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వానికి మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

చొప్పదండి నియోజకవర్గం పూర్తిగా మెట్ట ప్రాంతం, అక్కడ వరద కాలువ, ఎస్సారెస్పీ, కాళేశ్వరం, ఎల్లంపల్లి ప్రాజెక్టుల పైపులైన్‌లకు సంబంధించి చొప్పదండి నియోజకవర్గ రైతాంగం ఎన్నో విలువైన భూములు కోల్పోయారు. అయినా కూడా అక్కడ సాగునీటికి చాలా ఇబ్బంది ఉన్నది. వరద కాలువకు సంబంధించి దాని మీద తూములు నిర్మించి చొప్పదండి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాలని మీద్వారా నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

అంతే కాకుండా నారాయణ్‌పూర్ రిజర్వాయర్‌కు సంబంధించి కుడి కాలువ, ఎడమ కాలువ నిర్మాణాలు 2014కు ముందే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలోనే 90శాతం పనులు పూర్తయ్యాయి. గత ప్రభుత్వానికి పది సంవత్సరాల అవకాశం ఇచ్చినప్పటికీ కేవలం పది శాతం పనులు కూడా పూర్తి చేయలేదు. మీద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరేదేమంటే కుడి, ఎడమ కాలువ నిర్మాణం పనులు పూర్తిచేసి చొప్పదండి నియోజకవర్గానికి సాగునీరు అందించాలని కోరుతున్నాను.

అదే విధంగా కొడిమెల మండలానికి సంబంధించి పోతారం చెరువు ఆనకట్ట ఎత్తు పెంచాలని మీద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తెలంగాణ రాష్ట్రానికి, కాళేశ్వరం ప్రాజెక్టుకు మిడ్‌మానేరు గుండెకాయలాంటిది. గతంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారు, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు మరియు గౌరవ మంత్రులు అనేకసార్లు వాళ్ల సమస్యలను విన్నారు. ఆ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

అదే విధంగా గత సంవత్సరం కురిసినటువంటి భారీ వర్షాలకు చొప్పదండి నియోజకవర్గంలో రోడ్లు, బ్రిడ్జీలు, కల్వర్టులు, చెక్‌డ్యాములు పూర్తిగా కొట్టుకుపోయాయి. ఈ వర్షాకాలం ప్రారంభం కాకముందే వాటన్నింటికి మరమ్మత్తులు చేయించాల్సిందిగా మీద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మా చొప్పదండి నియోజకవర్గంలో ఒక్క డిగ్రీ కళాశాల కూడా లేదు. గంగాధర మండల కేంద్రంలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేసుకుంటే ఎంతో మంది విద్యార్థులకు అది చాలా సౌకర్యంగా ఉంటుంది, మరీ ముఖ్యంగా బాలికలకైతే మరింత సౌకర్యవంతంగా ఉంటుంది. ఒక్క చొప్పదండి నియోజకవర్గమే కాకుండా పక్కనున్న ధర్మపురి నియోజవర్గంతోబాటు అనేక మండలాలకు గంగాధర కేంద్రంగా ఉంటుంది. కాబట్టి దయచేసి అక్కడ ఒక డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయించాల్సిందిగా మీద్వారా కోరుతూ ముగిస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:– అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రస్తావించిన కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం అభివృద్ధికి సంబంధించి తప్పకుండా త్వరలోనే టేకప్ చేస్తాము. మిగిలిన సమస్యలన్నింటిని కూడా నోట్ చేసుకున్నాము. తప్పకుండా పరిశీలిస్తాము.

శ్రీ కసిరెడ్డి నారాయణ రెడ్డి:– అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. కల్వకుర్తి పేరు పెట్టుకున్నటువంటి కల్వకుర్తి ఎత్తిపోతల పథకానికి సంబంధించి.. వాస్తవానికి కల్వకుర్తి ప్రాంతానికి మొత్తం నీళ్లు రావాలి కాని సాగునీరు రాకుండా నాగర్‌కర్నూలు వరకే ఆగిపోయాయి. గత ప్రభుత్వం 2017లో అప్పుడున్న గౌరవ మంత్రిగారు కల్వకుర్తికి నీళ్లు కావాలంటే 178కోట్ల 8 లక్షల రూపాయలు మంజూరు చేశారు. 2018వరకు సంబంధిత పనులు చేసి ఆ తరువాత ఆపేశారు. ఒక రైతు భూమిలో టేకు చెట్లు ఉన్నాయి, దానికి డబ్బులు చెల్లించమని అడిగితే చెల్లించకుండా, ఆ పనులు కొనసాగించకుండా అయిదు సంవత్సరాలు కాలయాపన చేసినందున పూర్తిగా నష్టం జరిగింది. మొత్తం 178కోట్ల 8 లక్షల రూపాయలలో 160 కోట్ల రూపాయలను ఖర్చు పెట్టారు, ఈ పనులకు అప్పులు తీసుకొచ్చారని అంటున్నారు అంటే 160 కోట్ల రూపాయలకు గడచిన ఆరు సంవత్సరాల నుంచి వడ్డీ కూడా చెల్లిస్తున్నారు. రైతులు భూములు కోల్పోయారు గాని రైతులకు మాత్రం ఇప్పటివరకు డబ్బులు ఇవ్వలేదు. గతంలో హరీష్‌రావు గారు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉండేవారు. ఆ తరువాత ఆర్థిక శాఖ మంత్రిగా కూడా ఉన్నప్పుడు మేము వారిని అడిగితే అయిదు కోట్ల రూపాయలు, పది కోట్ల రూపాయల చొప్పున ఒక్కొక్క గ్రామానికిచ్చుకుంటూ వచ్చారు. ఇంకా 40 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉన్నది. మీద్వారా ప్రస్తుత ఆర్థిక శాఖ మంత్రి గారికి అదే విధంగా ఇరిగేషన్ శాఖ మంత్రి గారిని నేను కోరేదేమంటే ఆ 40 కోట్ల రూపాయలు ఇస్తే బాగుంటుంది. ఆ రైతుల గోస ఏమిటంటే వాళ్లకు రైతుబంధు డబ్బులు రావడం లేదు, కాలువలు తవ్వారు, పంటలు పండించుకోవడానికి అవకాశం లేదు. ఇప్పటివరకు ఆ రైతులకు సాగునీరు రాలేదు, రైతు భరోసా కింద ఇచ్చే డబ్బులు రావడం లేదు, వాళ్లు నష్టపోయారు కాబట్టి ఈ ప్రభుత్వం ఆ పనిని ఖచ్చితంగా చేయాలి. ఆ గ్రామాలకు ఏ నాయకుడు వెళ్లినా మాకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించిన తరువాతనే మా గ్రామాలలో తిరగాలని చెబుతున్నారు. డబ్బులు ఖర్చు పెట్టారు, పని కాలేదు. కాబట్టి నేను మీద్వారా ఆర్థిక శాఖ మంత్రి గారికి నా రిక్వెస్టు ఏమిటంటే 40 కోట్ల రూపాయలను విడుదల చేస్తే రైతులు ఆనందంగా ఉంటారు.

గతంలో ఆమనగల్లులో 30 పడకల ఆసుపత్రి ఉండేది. ఇప్పుడు దానిని పది పడకలకు చేశారు. ఎన్నికల కంటే ముందు దానిని 50 పడకలకు పెంచుతామని పేపరు మీదనే పెట్టారు గాని ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు. నాలుగు మండలాలకు కూడలి అయినటువంటి ఆమనగల్లు ప్రజలు హైదరాబాదుకు రావాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. రాత్రిపూట డాక్టర్లు ఎవరుండరు. గతంలో ముప్పై పడకల ఆసుపత్రిగా ఉన్నప్పుడు ఉదయం మరియు రాత్రి కూడా డాక్టర్లు అందుబాటులో ఉండేవారు. కానీ దానిని పది పడకలకు మార్చినందున డాక్టర్లు రాత్రి సమయంలో అందుబాటులో ఉండరు. 12 గంటలు కూడా వారు ఉండే పరిస్థితి లేదు. కాబట్టి వారందరికి చాలా ఇబ్బంది అవుతున్నందున సంబంధిత ఆసుపత్రిని వీలైనంత త్వరగా 50 పడకల ఆసుపత్రిగా మార్చాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా నాలుగు కూడళ్లు కలిసే దగ్గర చాలా పాపులేషన్ ఉంటుంది గాని ఒక్క జూనియర్ కళాశాల లేదు. 15 సంవత్సరాల నుంచి బిల్డింగు కడుతున్నామని చెబుతున్నారు గాని ఆ బిల్డింగును రెండు సంవత్సరాల క్రితం మొదలు పెట్టి మళ్లీ మధ్యలోనే దానిని ఆపేశారు. ఇంకొక దగ్గరనైనా ఆ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలంటే కోర్టు స్టే ఉన్నదని ఆ బిల్డింగు నిర్మాణం పనులు జరగడం లేదు. ఈ బిల్డింగుకు సుమారు కోటిన్నర రూపాయలు ఖర్చు పెట్టారు. కాబట్టి దీనికి ప్రత్యామ్నాయంగానైనా వేరే సదుపాయం చూసుకోవాలి లేకపోతే ఆ కోర్టు కేసు త్వరగా డిస్పోజ్ అయ్యే విధంగానైనా చూడాలి. ఎందుకంటే ఆ ప్రాంతంలో జూనియర్ కళాశాల లేక విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. గతంలో పెద్ద నాయకులు అక్కడికి వచ్చి అక్కడ డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలల వంటివి ఏర్పాటుచేసి మొత్తం ఎడ్యుకేషన్ హబ్‌గా తయారు చేస్తామని చెప్పారు. కానీ

ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టనందున మా ప్రాంత విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతూ వారు చదువుకోవాలంటే మహబూబ్‌నగర్‌కైనా వెళ్లాలి లేదంటే హైదరాబాదు రావాల్సిన పరిస్థితి ఉన్నందున వెంటనే తగు చర్యలు తీసుకోవాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

అంతకంటే ముఖ్యమైన అంశం రైతులకు మాత్రం 40కోట్ల రూపాయలు వెంటనే రిలీజ్ చేస్తే వాళ్లు చాలా సంతోషంగా ఉంటారు. గడచిన ఆరు సంవత్సరాల నుంచి ప్రభుత్వానికి కూడా నష్టం వస్తున్నది. రైతులకు కూడా నష్టం వస్తున్నది. కేవలం టేకు చెట్లు ఉన్న దగ్గర ఒక్క రైతుకు 5 లక్షల రూపాయలు చెల్లిస్తే ఆ పనులు పూర్తవుతాయి. దీని గురించి నేను కలెక్టరు గారికి కూడా చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం కానందున ఈరోజు ఈ శాసనసభలో కూడా మాట్లాడాల్సి వచ్చిందని మీద్వారా విజ్ఞప్తి చేస్తూ ముగిస్తున్నాను.

10.30 ఉ. **శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి :-** అధ్యక్షా, గౌరవ సభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి గారు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. అందులో ముఖ్యంగా 30పడకల ఆసుపత్రిని 10పడకల ఆసుపత్రిగా మార్చారని చెప్పారు. జూనియర్ కళాశాల విషయం ప్రస్తావించారు. ఈ అంశాలు సంబంధిత మంత్రివర్యులకు పంపించి చర్యలు తీసుకుంటాం.

మిస్టర్ స్పీకర్ :- సభ్యులందరికీ మరొక్కసారి విజ్ఞప్తి. వారి, వారి నియోజకవర్గాలకు సంబంధించి ఒక్క సమస్యపైనే మాట్లాడాలని కోరుకుంటున్నాను. దానివల్ల అందరికీ అవకాశం వస్తుందని తెలియజేస్తున్నాను.

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం, ధర్మసాగర్ మండలం, ఎల్కుర్తి గ్రామంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వ పరంగా అనుమతిని ఇవ్వడం జరిగింది. నేను 2016లో ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, మనోహర్ పారికర్ అని డిఫెన్స్ మినిస్టర్ గారు ఉండేది. పాపం వారు చనిపోయారు. వారి దగ్గరకు స్వయంగా వెళ్లి తెలంగాణకు సైనిక్ స్కూల్ కావాలని అడిగి తీసుకొని రావడం జరిగింది. దానిని అప్పుడు నా నియోజకవర్గంలోనే ఏర్పాటు చేయాలని అక్కడ పెట్టడం జరిగింది. డిఫెన్స్ మినిస్ట్రీతో అగ్రిమెంట్ కూడా జరిగింది. అయితే 49 ఎకరాల 32 గుంటలకు land alienationకి కూడా ప్రపోజల్స్ పంపించడం జరిగింది. అవి సిసిఎల్ఏ దగ్గర ఉన్నాయి.

అయితే, ఈమధ్య నేను ఒక వార్త చూడడం జరిగింది. స్టేషన్ ఘన్‌పూర్‌కు మంజూరైన సైనిక్ స్కూల్‌ను తరలించి సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో ఏర్పాటు చేయాలనే ఒక ఆలోచన ప్రభుత్వం చేస్తున్నట్లుగా తెలిసింది. నేను ప్రభుత్వానికి చేసే సూచన ఏమిటంటే, మొన్న ఈమధ్యనే కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా కొత్తగా వంద సైనిక్ స్కూల్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నది. మనం గట్టిగా అడిగితే, కొట్లాడితే మనకు కనీసం మూడు నుండి నాలుగు సైనిక్ స్కూల్స్ కొత్తగా మంజూరయ్యే అవకాశం ఉన్నది. కాబట్టి, స్టేషన్ ఘన్‌పూర్‌కు మంజూరైన సైనిక్ స్కూల్‌ను as it isగా అక్కడే నిర్మాణం చేయాలని, కొత్తగా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి మన రాష్ట్రానికి అదనంగా సైనిక్ స్కూల్స్ తెచ్చుకోవాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

ఎట్టి పరిస్థితుల్లో కూడా స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం, ధర్మసాగర్ మండలం, ఎల్కుర్తి గ్రామంలో ఏర్పాటు చేయదలచుకున్న సైనిక్ స్కూల్‌ను మాత్రం మార్చవద్దని, తరలించవద్దని, నిర్మాణాలను వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

నేను ప్రస్తావించబోయే అంశం మా వర్ధన్నపేట నియోజకవర్గం శాసనసభ్యులైన నాగరాజుకు కూడా ఇదొక పెద్ద సమస్య అయింది. వారు కూడా ఎన్నికల్లో ఇబ్బంది పడ్డారు. మడికొండ, రాంపూర్ మరియు ధర్మసాగర్.. ఈ మూడు గ్రామాల మధ్యన దాదాపు 30 ఎకరాల విస్తీర్ణంలో ఒక డంపింగ్ యార్డ్ ఉన్నది. మడిపల్లి, జయగిరి మధ్య 150 ఎకరాల స్థలం ఉంది. దానిని అక్కడకు

తరలించాలని చెప్పాం. ప్రస్తుతం ఉన్నటువంటి డంపింగ్ యార్డ్ ద్వారా భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. దానిద్వారా త్రాగునీటికి, సాగునీటికి కూడా సమస్య అవుతుంది. కాబట్టి, తక్షణమే ఆ డంపింగ్ యార్డ్‌ని తరలించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

చివరిగా అధ్యక్షా, ఈ విషయం తెలంగాణ శాసన సభ్యులు అందరికీ సంబంధించినది. దీనిపై మనందరం కూడా ఆలోచించాలని కోరుతున్నాను. మొన్న బడ్జెట్‌పై జరిగిన చర్చలో కూడా మాట్లాడటం జరిగింది. ప్రధానంగా కాకతీయ రాజులు చాలా గొప్ప రాజులు. వారు మనకు ఎంతో వారసత్వ సంపదను, కళా సంపదను అందించారు. ఆ కాకతీయుల పేరుని ఇప్పటికీ కూడా చెప్పుకొని మనందరం కూడా బ్రతుకుతున్నాం. బ్రహ్మాండమైన నీటిపారుదల వ్యవస్థను వారు ఏర్పాటు చేశారు. కాబట్టి, నేను రాష్ట్రప్రభుత్వానికి మరీ, మరీ విజ్ఞప్తి చేస్తున్నాను. ఎట్టి పరిస్థితుల్లో కూడా రాష్ట్రప్రభుత్వ అధికార చిహ్నం నుండి కాకతీయుల కళాతోరణాన్ని మరియు చార్మినార్‌ను తొలగించవద్దని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి :- అధ్యక్షా, 2016లో సైనిక్ స్కూల్ మంజూరు అయినట్లు సభ్యులు శ్రీ కడియం శ్రీహరి గారు తెలిపారు. దానిని తరలిస్తున్నట్లుగా తెలిసిందని వారు చెప్పారు. కొత్త సైనిక్ స్కూల్ వచ్చినప్పుడు కొత్త ఏరియాలో మంజూరు చేపిస్తాము. వారు 2016లో మంజూరైనట్లు చెబుతున్నారు. అప్పుడు వారి పార్టీ నుండి 9 మంది లోక్‌సభ సభ్యులు, 6 రాజ్యసభ సభ్యులు ఉన్నారు. అప్పుడు వారికి అంతో, ఇంతో బిజెపి పార్టీతో స్నేహభావం ఉండేది. కొద్దిగా ఫాలో అప్ చేసుకొని అప్పుడే పూర్తి చేసుకుంటే బాగుండేది. అయినా సరే, దీనిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాము. దానితోపాటు వారు చెప్పిన కాకతీయ కళాతోరణం గానీ, చార్మినార్ విషయంలో గానీ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ మరియు నిపుణుల కమిటీ ద్వారా ఏవిధంగా చేస్తే బాగుంటుందనే విషయంలో ఆలోచిస్తున్నాం. ఆయా అంశాల్లో తప్పకుండా చర్య తీసుకుంటాం.

جناب محمد مبین(JANAB MOHAMMED MUBEEN): بہت بہت شکریہ اسپیکر صاحب! مجھے پہلی بار ایوان اسمبلی میں آنے کا موقع ملا ہے۔ میں ہماری پارٹی کے صدر جناب اسدالدین اویسی صاحب، ایم پی کا شکریہ ادا کرتا ہوں۔ ساتھ ہی ساتھ قائد مقننہ جناب اکبرالدین اویسی صاحب کا بھی شکریہ ادا کرتا ہوں۔ حلقہ اسمبلی بہادر پورہ میں آر ٹی سی کا اتنا بڑا فلک نما بس ڈپو ہے لیکن اس کے باوجود ہمارے حلقہ میں نہ کوئی منی بس اور نہ ہی کوئی بڑی بس چلائی جا رہی ہے۔ تیگل کنٹہ سے لے کر چار مینار تک اور چار مینار سے لے کر سکریٹریٹ تک بسوں کی ضرورت ہے۔ حسن نگر، انصاری روڈ، مصطفیٰ نگر اور دیگر علاقہ جات میں چھوٹی چھوٹی گلیاں ہیں، لیکن اس کے باوجود منی بسوں کو وہاں پر نہیں چلایا جا رہا ہے۔ چار مینار سے لے کر مدھوبن اور چار مینار سے لے کر وٹے پلی تک میں آپ کے گزارش کروں گا کہ اگر وہاں پر بسوں کو چلایا جائے تو بہتر ہوگا کیونکہ ہمارے پاس پرانے شہر میں آئی ٹی آئی کا ایک بہت بڑا کالج ہے ۔ ایسے ہی ایک پالی ٹکنیک ہے۔ کئی بچے زو پارک سے وہاں تک پیدل چل کر آتے ہیں۔ چار مینار سے آ کر زو پارک پر اترتے ہیں اور وہاں سے روڈ پار کر کے انہیں کالج کو جانا پڑتا ہے۔ تو میں آپ سے گزارش کروں گا کہ آپ اس پر غور کریں اور ساتھ ہی ساتھ ان بسوں کو چلائیں تو بڑی مہربانی ہوگی۔ شکریہ۔

جناب کومٹی ریڈی وینکٹ ریڈی(JANAB KOMATI REDDY VENKAT REDDY): محترم اسپیکر صاحب! جناب محمد مبین صاحب، ایم ایل اے نے جو کہا، اس کو لکھ لیا گیا ہے۔ ٹرانسپورٹ منسٹر اور آر ٹی سی ایم ڈی کے علم میں اس مسئلہ کو لا کر ہم ضرور اس پر ایکشن لیں گے۔

శ్రీ మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ :- అధ్యక్షా, ఒకప్పుడు ఎవరైనా మా రామగుండం నియోజకవర్గానికి వస్తే అక్కడ ఉద్యోగాలు లభించేది. కానీ, ఈరోజు ఈ రామగుండం నియోజకవర్గం సమస్యల గుండంగా మారింది. ఓపెన్ కాస్ట్‌లు చేయడం వల్ల నిజంగా చెప్పాలంటే బొందల గడ్డగా మారింది. గత పది సంవత్సరాల ప్రభుత్వ కాలంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను అనౌన్స్ చేసినప్పటికీ వాటికి తగిన నిధులు కేటాయించక పనులన్నీ ఆగిపోయాయి.

ప్రధానంగా మాది సింగరేణి సంస్థకు సంబంధించిన ప్రాంతం. సింగరేణి సంస్థలో శాశ్వత ఉద్యోగులుగా నా నియోజకవర్గంలో దాదాపు 40,000 మంది పని చేస్తున్నారు. ఇక్కడ మా పరిశ్రమల శాఖామాత్యులు మరియు ఎనర్జీ మంత్రివర్యులున్నారు. మా దగ్గర కాంట్రాక్ట్ కార్మికులందరూ గత ప్రభుత్వ కాలంలో దాదాపు రెండు నెలలు కంటిన్యూగా ధర్నా చేశారు. వారి బాధలు వర్ణనాతీతం. బొగ్గు తీయడంలో కూడా వారిది ప్రధాన పాత్ర ఉంది. బొగ్గుగనిలో పనిచేసే శాశ్వత కార్మికునికి నెల వేతనం రూ. 60,000/- నుండి ప్రారంభమై దాదాపు రూ. 1,00,000/- వస్తుంది. కానీ, కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేసేవారికి నెలకి రూ. 8,000/- నుండి రూ. 10,000/- వరకు వస్తుంది. అప్పుడప్పుడు ఆరేడు వేలు కూడా రాదు.

ఈ కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేసే కార్మికులకు సంబంధించినది ఒక సుప్రీంకోర్ట్ డైరెక్షన్ ఉంది అధ్యక్షా. జి.ఓ.నెం. 22ను ఈ సింగరేణిలో ఇంప్లిమెంట్ చేస్తే, సింగరేణి శాశ్వత కార్మికులతో సమానంగా పని చేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కూడా న్యాయం జరిగే అవకాశం ఉంటుంది. వారు సింగరేణి బొగ్గు గనుల్లో పని చేస్తున్న సందర్భంలో అప్పుడప్పుడు కొంతమంది చనిపోవడం కూడా జరుగుతుంది. ఇలాంటి సందర్భం ఒకసారి సంభవించినప్పుడు, ఆ ప్రమాదంలో ఆరుగురు కార్మికులు చనిపోతే, వారి కాళ్లు-చేతులు, తలకాయలు ఎవరెవరివి అనేది కూడా గుర్తించలేకపోవడం జరిగింది. అలాంటి సందర్భంలో శాశ్వత కార్మికులు చనిపోతే కోటి రూపాయలు ఇవ్వడం జరుగుతోంది. కానీ, కాంట్రాక్ట్ కార్మికులు చనిపోతే మాత్రం బేరసారాలు ఆడవలసి వస్తుంది. కూరగాయలు కొన్నట్లుగా ఒక లక్ష, రెండు లక్షలు, మూడు లక్షలు అంటూ చివరికి ముప్పది, నలభై లక్షలకు నిర్ణయిస్తారు. వాటిని పొందాలంటే కూడా ఆ చనిపోయిన వారి కుటుంబ సభ్యులు తిరిగి, తిరిగి విసిగి వేసారిపోతారు. అయినప్పటికీ ఆ డబ్బులు ఇంకా అందుకోలేకపోతున్నారు కొందరు.

కాబట్టి, కనీసం సింగరేణి, ఎన్‌టిపిసి, కేశోరాం సిమెంట్ సంస్థల నిధుల నుండి వారికి ఉద్యోగాలు ఇవ్వవచ్చు.

10.40 ఉ.

వారికి ఖచ్చితంగా హైపవర్ వేతనాలు, ఆ హైపవర్ వేతనాలలో స్కిల్డ్, సెమీ స్కిల్డ్ ప్రకారం తీసుకున్నా కూడా ఒక్కొక్కరికీ 18 నుంచి 20, 25 వేలు మాత్రమే జీతం వస్తుంది. ఆ 25 వేల జీతం తీసుకున్నా కానీ వారు పర్మినెంటు కార్మికులతో సమానంగా పనిచేస్తారు. పర్మినెంటు చేయకపోయినా..

ఈరోజు నిరుద్యోగ సమస్య. మా దగ్గర ప్రతి ఇంటిలో ఇద్దరు గ్రాడ్యుయేట్లు ఉంటారు. ప్రతి కుటుంబంలో పిల్లలను చదివించాలనే ఒక మంచి వ్యవస్థ ఉంది. మా ప్రాంతంలో ఈరోజుకీ కూడా దాదాపు 30 వేల మంది నిరుద్యోగులు ఉద్యోగాలు లేక ఇంజనీర్లు, ఎంబిఎలు చేసిన వాళ్ళు ట్రాక్టర్లు నడుపుతున్నారు, ఆటోలు నడుపుతున్నారు, సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నారు, కూలి పనికి పోతున్నారు. అధ్యక్షా, మొన్న నేను ఒక వాడకు వెళితే ఒకమ్మాయి వాళ్ళ నాన్నతో కలిసి మేస్త్రీ పని చేస్తుంది. మేస్త్రీ పని అంటే తట్టలు ఎత్తుతున్నారు, ఒకమ్మాయేమో ప్లాస్టింగ్ పనిచేస్తుంది. చాలా దారుణం అధ్యక్షా. ఏమి చదివావమ్మా అని నేను ఆమెని అడిగితే, ఎంబిఎ చదివాను, మా తమ్ముడు ఇంజనీరింగ్ చదివాడు అని చెప్పింది. మీరెందుకు మరి ఈ పని చేస్తున్నారంటే తెలంగాణ వచ్చింది, తెలంగాణ వస్తే మా కుటుంబాలు బాగుపడతాయి, బంగారు కుటుంబాలు అవుతాయి, అందరికీ ఉద్యోగాలు వస్తాయని ఆశించాము కానీ అన్నా మా బ్రతుకు ఇలా అయిపోయింది. మా నాన్నకు తినడానికి తిండి లేదు, మా నాన్నకు పెరాల్సిస్ వచ్చింది. ఓపెన్ కాస్ట్‌ని ప్రతి ఊరిలో చేయడం వల్ల ఈరోజు ప్రతి పది ఇళ్ళకు ఒక పెరాల్సిస్ పేషెంటు ఉన్నాడు. మా కుటుంబాన్ని కాపాడాలంటే మేము ఈ పని చేయాల్సివస్తుందని వాపోతున్నారు అధ్యక్షా. కాబట్టి ఈ సమస్యలపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి దీనిపై పూర్తి స్థాయిలో వారియొక్క వేతనాలను పెంచే 22 యాక్ట్‌ని కనీసం సింగరేణి సంస్థకైనా అమలుచేయాలని మీద్వారా కోరుతున్నాను.

దానితోపాటూ పరిశ్రమల శాఖ మంత్రిగారు, ఇంధన శాఖ మంత్రిగారు ఇక్కడే ఉన్నారు. నిన్న కూడా మాట్లాడాను అధ్యక్షా. అక్కడ జెన్‌కో ద్వారా 1 x 800 పవర్ ప్లాంట్ ఖచ్చితంగా కట్టించాలని మిమ్మల్ని కోరుతున్నాను. ఇంకా అనేక సమస్యలు ఉన్నాయి. మా ప్రాంతంలో త్రాగడానికి నీళ్ళు లేవు. మా చుట్టూ చూస్తే గోదావరి నది ఉంటుంది. అక్కడ రివర్స్ పంపింగ్ వాటర్ మేడిగడ్డ నీళ్ళు వచ్చాయి. అక్కడ నుంచి మిషన్ భగీరథ పనిచేయదు. సింగరేణి ఎస్‌టిపిలు పనిచేయవు. సింగరేణి కార్మికులు బాటిళ్ళలో నీళ్ళు పట్టుకుని.. మేము ఇక్కడ ప్రాణాలుపోయే విధంగా పనిచేస్తున్నాము కానీ మాకు త్రాగడానికి నీళ్ళు లేవని అనేక ధర్నాలు చేశారు. గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో పట్టించుకోలేదు. అక్కడ మునిసిపల్ సిబ్బంది ఉండరు. ఆ ప్రాంతంలో సిస్టం ఉండదు. ఇప్పటివరకు కమిషనర్ లేరు. నిధులు ఉండవు ఏమీ ఉండవు. సింగరేణిలో వెంటనే ఎస్‌టిపిలు ఏర్పాటు చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మంచినీళ్ళు ఇవ్వాలి. అధ్యక్షా దేశానికి వెలుగునిచ్చే కార్మికులు మా దగ్గర సింగరేణి కార్మికులు. వారి రక్తాన్ని చెమటగా ధారపోసి బొగ్గుని వెలికితీసి ఈ రాష్ట్రానికి వెలుగునిస్తున్నారు. వారికి సంబంధించిన డిఎంఎఫ్ నిధుల ద్వారా అక్కడ ప్రత్యేకమైన

చర్యలు ఏర్పాటు చేయాలి. అక్కడ సంక్షేమాన్ని ఖచ్చితంగా తీసుకురావాలి. ఎడ్యుకేషన్‌తో పాటూ అన్ని రకాల సంక్షేమాలను ఏర్పాటుచేసే కార్యక్రమాలను ఖచ్చితంగా ఈ ప్రభుత్వం తీసుకుంటుందని ఆశిస్తున్నాను.

చివరగా ఒక్క విషయం అధ్యక్షా. మా నాయకులు శ్రీధర్‌బాబుగారు ఇక్కడ ఉన్నారు. వారికి ఈ అంశంపై పూర్తి అవగాహన ఉంది. సింగరేణి ప్రాంతంలో ఉన్నటువంటి శాసన సభ్యులతో ఆ ప్రాంతానికి సంబంధించిన సమస్యల మీద ప్రత్యేకమైనటువంటి కార్యాచరణను తీసుకోవాలని కోరుతున్నాం. గతంలో.. మరి ఎందుకు జరిగిందో తెలవదు కానీ, మా దగ్గర ఒక ప్రభుత్వ ఆసుపత్రి ఉంది. దాన్ని మెడికల్ కాలేజీగా కన్వర్ట్ చేశారు. దాన్ని 1000 పడకల ఆసుపత్రి చేయాలనే ఆలోచన ఉండె. నిన్న కూడా ఈ విషయం మాట్లాడాను అధ్యక్షా. ఈరోజు రూ.500 కోట్లు అక్కడ కేటాయించారు. దానిలో రూ.280 కోట్లు మాత్రమే విడుదల చేశారు. ఒక భవనం పూర్తయింది. కానీ ఏదైతే ఆసుపత్రి భవనం ఉందో, అది ఆసుపత్రి కాకపోవడం నిజంగా బాధాకరం అధ్యక్షా. నేను ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాను. మిగతా నిధులను కూడా విడుదల చేసి అక్కడ వెంటనే ఆసుపత్రి నిర్మాణం చేయాలని మీద్వారా కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- సార్, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకున్నాను. ముఖ్యంగా సింగరేణికి సంబంధించిన సమస్యలు, కార్మికుల సమస్యలు చాలా ముఖ్యమైన సమస్యలు. దానితోపాటూ వారు చెప్పిన త్రాగునీటి సమస్య కాని, సింగరేణి సంస్థకు చెందిన మినరల్ ఫండ్ కూడా ఆ నియోజకవర్గ చుట్టుప్రక్కల ప్రజలకు ఇవ్వకుండా గజ్వేల్, సిద్దిపేట, సిరిసిల్ల .. సంబంధిత ప్రాంతాలకు ఇవ్వకపోవడం జరిగింది. దీనిపై ఇప్పటికే కలెక్టరుగారితో నేను, సంబంధిత శాఖ మంత్రిగారు, ఆ జిల్లా మంత్రిగారు మాట్లాడటం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పింది కరెక్టు విషయం అధ్యక్షా. సురక్షిత మంచినీరు ఆ ప్రాంత ప్రజలకు ఇవ్వాలి. దానిమీద ఆదేశాలు ఇవ్వడం జరిగింది. శ్రీధర్‌బాబు గారు, భట్టి విక్రమార్కగారు, పొన్నం ప్రభాకర్ గార్లతో చర్చించి తగు చర్యలు తీసుకుంటాము. కార్మికుల సమస్యలపై తప్పకుండా ప్రత్యేకమైన దృష్టిపెడతాం. సంబంధిత శాఖ మంత్రిగారికి కూడా ఈ విషయాలు తెలియజేస్తాం.

శ్రీమతి వి. సునీతా లక్ష్మారెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. మా మెదక్ జిల్లా జోన్ మార్పు గురించి మాట్లాడుతున్నాను. మా మెదక్ జిల్లాని సిరిసిల్ల జోన్‌లో కలపడం జరిగింది. దానివల్ల అక్కడ చాలా మంది యూత్ – మాకు ఎంప్లాయిమెంట్ రాదని, ఉద్యోగస్తులు – మాకు ప్రమోషన్లు రావనే అభద్రతా భావంతో ఉన్నారు. మా మెదక్ జిల్లా హైద్రాబాదుకు కేవలం 80-90 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. నర్సాపూర్ అయితే 50 కిలోమీటర్ల దూరంలో ఉంది. ప్రతి విషయంలో కూడా ఎడ్యుకేషన్ కానీ, హెల్త్ పరంగా కానీ అన్ని విషయాలలో మేము హైద్రాబాదుకు రావడం జరుగుతుంది. కాబట్టి మా మెదక్ జిల్లాని సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్ జోన్‌కు మార్చాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఎన్నికల ప్రామిస్‌లలో కూడా చాలా మంది ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి రేవంత్ రెడ్డి గారు, టిఆర్ఎస్ పార్టీ నుంచి కేటిఆర్ గారు, బిజెపికి సంబంధించిన వారు కూడా చెప్పడం జరిగింది. మొన్న జరిగిన ప్రజాపాలనలో కూడా ఎవరూ ఊహించని విధంగా యూత్, ఎంప్లాయిస్ అందరూ కూడా ప్రతి గ్రామం నుంచీ రిప్రజెంటేషన్లు ఇవ్వడం జరిగింది. కాబట్టి దీన్ని దృష్టిలో పెట్టుకుని యూత్ అన్‌ఎంప్లాయిమెంటును, ఉద్యోగుల ప్రమోషన్లను దృష్టిలో పెట్టుకుని, విద్యార్థుల భవిష్యత్తుని ఆలోచన చేసి మెదక్ జిల్లాను సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్ జోన్‌కు మార్చాలని కోరుతున్నాను.

జీరో అవర్‌లో ఒకటే విషయం మాట్లాడాలి అన్నప్పుడు ఇది కొంచెం ఎమర్జెన్సీ విషయం అధ్యక్షా. ఇంకొక విషయం కూడా నేను మాట్లాడుతున్నాను. హల్దీ వాగుపై మా నర్సాపూర్, గజ్వేల్‌లకు సంబంధించి చాలా చెక్‌డ్యాంలు ఉన్నాయి. ఆ పరిసర ప్రాంతాలకు సంబంధించి రైతులందరూ కూడా పంటలు వేసుకోవడం జరిగింది. కానీ వాగులో నీళ్ళు తగ్గిపోతున్నాయి. మల్లన్న సాగర్ నుంచి కొండపోచమ్మలో నీళ్ళు నింపడం జరిగింది. ఇప్పుడు కొండపోచమ్మలో నీళ్ళు ఉన్నాయి. కాబట్టి అక్కడ నుంచి ఎమర్జెన్సీలో 0.3 టిఎంసి నీళ్ళు వదిలితే హల్దీ వాగు పైనున్న ఒక 20 నుంచి 30 చెక్‌డ్యాంలు నిండుతాయి. రైతులను దృష్టిలో పెట్టుకుని పోయిన సారి కూడా ఇదే విధంగా అడిగితే నీళ్ళు వదలడం జరిగింది. ఇప్పుడు కూడా

నీళ్ళను వదిలి అక్కడ వున్న రైతులను ఆదుకోవలసిందిగా ప్రభుత్వానికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను అధ్యక్షా.

శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పినట్లు ఈ జోన్ల విషయంలో కొద్దిగా ఇబ్బంది అయిన మాట వాస్తవమే. మెదక్ జిల్లాని సిరిసిల్ల జోన్‌లో కలపడం దానితోపాటూ నల్గొండ జిల్లాని హైదరాబాదు జోన్‌లో కలపడం .. విద్యార్థులు ఏదైనా పోటీ పరీక్షలు రాస్తే 140 మార్కులు వస్తే నల్గొండ వాళ్లకు ఉద్యోగాలు రావడం లేదు. ఇక్కడ 40 మార్కులొస్తే ఉద్యోగాలు వస్తున్నాయి కానిస్టేబుల్స్ సెలెక్షన్స్ ఇతరత్రా జరిగినపుడు. దీనిమీద ఒక ప్రాసెస్ జరుగుతుంది. గౌరవ ముఖ్యమంత్రిగారు మేమందరం మొన్న చర్చించడం జరిగింది. దానిమీద చర్యలు తీసుకుంటాం. దానితోపాటూ వారు చెప్పిన రిజర్వాయర్ విషయం సంబంధిత నీటిపారుదల శాఖ మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది.

جناب احمد بن عبداللہ بلعلہ (JANAB AHMED BIN ABDULLAH BALALA): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ کہنا چاہوں گا کہ ایک زمانہ سے حیدرآباد کی ایک روایت رہی ہے۔ اس روایت کا ثبوت خود ہماری اسمبلی ہے کیونکہ ہندوستان میں ساری ریاستوں میں اسمبلی صبح آٹھ بجے شروع ہوتی ہے، لیکن ہمارے پاس دس بجے شروع ہوتی۔ ہمارے حیدرآباد میں لوگوں کو رات میں جاگنے اور صبح دیر تک سونے کی عادت ہے۔ تو میں آپ کے ذریعہ حکومت سے کہوں گا کہ حیدرآباد، سائبرآباد اور رچہ کنڈہ میں رات میں 11 بجتے ہیں ہوٹلوں کو سختی کے ساتھ بند کروادیا جارہا ہے۔ ماضی میں یہاں ہوٹلس رات ایک بجے تک کھلے رہتے تھے ۔ رات میں وہاں کام کرنے والوں کو بھی ان کی تنخواہ کے پیسے ملتے ہیں اور ان کو روزگار ملتا ہے، لیکن آج پولیس کی سختی بہت زیادہ ہوگئی ہے ۔ جیسا ہی regime میں تبدیلی ہوئی،

everybody has felt the change. Now the timings can also be changed.

تو اسپیکر صاحب! میں آپ کے ذریعہ یہ گزارش کروں گا کہ ان تاجروں کو بہت تکلیف ہورہی ہے، اس لئے رات ایک بجے تک انہیں کاروبار کرنے کا موقع دیا جائے۔

اس کے ساتھ ہی ساتھ میں یہ بھی کہوں گا کہ کنٹراکٹ نرسس کے ساتھ بھی بہت ناانصافی ہورہی ہے ۔ جب تک انہیں zone-wise تقسیم نہیں کیا جائے گا وہ لوگ ناانصافی کا شکار ہوتے رہیں گے۔ آپ اگر جلدی کوئی کارروائی کریں تو ان کو بھی راحت مل سکتی ہے۔ شکریہ صاحب۔

جناب کومٹی ریڈی وینکٹ ریڈی (JANAB KOMATI REDDY VENKAT REDDY): اسپیکر صاحب! ہمارے بلعلہ صاحب نے جو کہا رمضان کے سیزن میں تاجروں کو رات دیر تک کاروبار کرنے کا کچھ موقع دیا جاتا ہے۔ عام دنوں میں اگر 24 گھنٹے کاروبار کرنے کا موقع دیا جائے تو لا اینڈ آرڈر کا مسئلہ ہوتا ہے۔ ہم اس مسئلہ کو نوٹ کرکے محترم سی ایم صاحب کو بھیج دیں گے۔ سی ایم صاحب سے وقت لے کر آپ کے ساتھ بات چیت کریں گے۔

10.50 ఉ.

శ్రీ జి. మధుసూదన్ రెడ్డి:- ధన్యవాదాలు అధ్యక్షా. మా దేవరకద్ర నియోజక వర్గానికి సంబంధించి ముఖ్యంగా విద్య, వైద్యంకి సంబంధించి గతంలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. 2009లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు మహబూబ్‌నగర్ నుంచి ఎం.పి.గా పోటీచేసినప్పుడు నా సొంత మండలంలో చిన్న చింతకుంట మండలంలో 2009 లో జూనియర్ కాలేజీ ఏర్పాటుచేస్తామని ఆరోజు ప్రామిస్ చేశారు. కాని గత పది సంవత్సరాలుగా మా దగ్గర జూనియర్ కాలేజీ ఏర్పాటుచేయలేదు. అదే విధంగా దేవరకద్ర నియోజక వర్గంలో ఎక్కడా కూడా డిగ్రీ కాలేజీ లేదు. అలాగే వైద్య రంగానికి సంబంధించి మా దగ్గర ఎక్కడా మెరుగైన వైద్య సౌకర్యాలు లేవు. దానికి సంబంధించి మీ ద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి, మరియు వైద్య,ఆరోగ్య శాఖ మంత్రిగారికి నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. గత ప్రభుత్వం ఎన్నికల ముందు హడావుడిగా ఒక ప్రొసీడింగ్ తీసుకొచ్చి 100 బెడ్ హాస్పిటల్ అని చెప్పి, శంకుస్థాపన చేశారు. కాని దానికి సంబంధించిన పూర్తి అనుమతులు లభించలేదు. కాబట్టి మీ ద్వారా ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారిని మరియు హెల్త్ మినిస్టర్‌గారిని రిక్వెస్ట్ చేస్తున్నా. మా దగ్గర ఒక డిగ్రీ కాలేజీ తక్షణమే అవసరముంది. అదే విధంగా హెల్త్‌కి సంబంధించి ఒక 100 బెడ్ ఆసుపత్రి దేవరకద్ర హెడ్ క్వార్టర్‌లో, మరియు 50 బెడ్ ఆసుపత్రి కొత్తకోటలో ఏర్పాటుచేయాలని కోరుకుంటున్నాను. ఎందుకంటే కొత్తకోట చాలా పెద్ద పట్టణం. ఒక మున్సిపాలిటీ కేంద్రము. కాబట్టి 50 బెడ్ హాస్పిటల్ తక్షణమే అన్ని అనుమతులతో శాంక్షన్ ఇవ్వాల్సిందిగా మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారిని మరియు వైద్య,ఆరోగ్య శాఖ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాము అధ్యక్షా. 2009లో కాలేజీ అనౌన్స్ చేసినప్పటికీ రాలేదు. అలాగే 100 మరియు 50 పడకల ఆసుపత్రుల గురించి మేము నోట్ చేసుకున్నాము. తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, ధన్యవాదాలు. ఈ అసెంబ్లీ సెషన్‌లో నేడు చివరి రోజు, అందులో కొన్ని ఇపుడే రిలవెన్స్ ఉన్నాయి కాబట్టి రెండు, మూడు అంశాలను నేను ప్రస్తావిస్తాను.

ఒకటి చేర్యాల రెవెన్యూ డివిజన్ రిక్వైర్‌మెంట్ గురించి ప్రస్తావిస్తున్నాను. అప్పుడు ఆదరాబాదరాగా ఒక్కొక్క దానిని ఒక్కొక్క దగ్గర కలిపారు. అక్కడ 5 యూనిట్లున్నాయి. ఒకటి చేర్యాల మున్సిపాలిటీ, చేర్యాల రూరల్ మండలం, కొమరవెల్లి మండలం, ధూల్‌మిట్ట మండలం, అదే విధంగా మద్దూర్. ఈ ఐదు యూనిట్లకు కలిపి లక్ష ఓట్లు, రెండున్నర లక్షల జనాభా ఉంటుంది. ఒకప్పుడు చేర్యాల నియోజకవర్గంగా విలసిల్లింది. మంచి సెంటర్‌గా ఉండేది. గౌరవ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డిగారు కూడా అందరూ కోరినట్లే వారు కూడా అఖిల పక్షం కోరారు. వారు మంత్రిగా అయిన తరువాత వారిని నేను రిక్వెస్ట్ చేసి ఉన్నాను. ఎందుకంటే ప్రజలు ఒక్కొక్క పనికి ఒక్కొక్క దగ్గరకు వెళుతున్నారు. నియోజకవర్గ సమస్యలున్నట్లయితే జనగామకు రావలసి ఉంటుంది. రెవెన్యూకి సంబంధించిన సమస్యలకు సిద్దిపేట వెళ్లవలసి ఉంటుంది. వ్యవసాయ సమస్యలకు గజ్వేల్ డివిజన్‌కి పోవాల్సి వస్తుంది. పోలీస్‌గాని లేదా ఎలక్ట్రిసిటీ సమస్యలకు హుస్నాబాద్ పోవలసి వస్తుంది. ఆనాడు ఆదరాబాదరాగా చేశారు కాబట్టి చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కావాలి. చేర్యాలలో అందుకు కావలసిన ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్ కూడా ఉంది. కాబట్టి మనం కొద్దిమంది సిబ్బందిని ఇచ్చినట్లయితే వీళ్లందరూ అన్ని పనులు ఇక్కడే చేసుకోవడానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి గౌరవ మంత్రివర్యులకు బాగా తెలుసు. వారు కూడా డిమాండ్ చేసి ఉన్నారు కాబట్టి, మీ ద్వారా వారికి, ముఖ్యమంత్రిగారికి లెటర్ పంపిస్తాను. దయచేసి దీనిని వెంటనే ఏర్పాటు చేసినట్లయితే ఆ ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నాను.

జనగామ హెడ్‌క్వార్టర్‌లో ఆసుపత్రి కొద్దిగా అప్‌గ్రేడ్ అయింది 300 బెడెడ్‌గా. మెడికల్ కాలేజీ కూడా వచ్చింది. సి.టి. స్కాన్ ఎప్పుడో ఉంది. అది పాడయితే రిపేర్ చేయడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా, అది కావడం లేదు. దాన్ని డిస్పోజ్ చేయాలన్నా పెద్ద ప్రాసెస్. అందులో రేడియో యాక్టివ్ మెటీరియల్ ఉపయోగిస్తారు కాబట్టి దాన్ని డిస్మాంటిల్ చేయలేకపోతున్నారు. అది బాగుచేయలేకపోతున్నాము కాబట్టి, కొత్తది కంపల్సరీగా కావాలి. లేకపోతే పేషెంట్లు ఇటు గాంధీ, ఉస్మానియా ఆసుపత్రులకు రావలసి వస్తుంది, లేకపోతే వరంగల్ ఎంజిఎంకి వెళ్లవలసి వస్తుంది. మెడికల్ కాలేజీలో సెకండ్ ఇయర్ కూడా ప్రారంభం కాబోతుంది కాబట్టి ఈ లోపు వెంటనే ఎమ్మారై కావాలి, సీటీ స్కాన్ కావాలి. దానికి సంబంధించిన హ్యూమన్ రిసోర్సెస్ రిక్వైర్‌మెంట్ గురించి మీ ద్వారా హెల్త్ మినిస్టర్‌గారికి, ప్రభుత్వానికి పంపిస్తాను. అది కూడా అయ్యేటట్లు చూడాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

మూడవ అంశం.. మాకు ఇవ్వాళ అనేక రిజర్వాయర్లు వచ్చాయి. 80 శాతం నీళ్లొస్తున్నాయి. టపాసుపల్లి, లక్నారం రిజర్వాయర్లలో నీళ్లు నింపుకున్నప్పటికీ, కొన్ని కాలువలకి నీళ్లు రావడం లేదు. ఇప్పుడు ఎండిపోయే పరిస్థితి ఉన్నది. కాబట్టి పూర్తిగా నింపడానికి కావలసిన దేవాదుల దగ్గర నీళ్లున్నాయి. రిజర్వాయర్లు నింపాలి, కాలువలకి వదలాలి. చెరువులు కూడా 250 కి పైన ఉంటే గత సంవత్సరం 120 కి పైన చెరువులు నిండి ఉండేది. 75 నుండి 50 శాతం. ఇవ్వాళ ఒక 5, 10 చెరువులు మాత్రమే నిండి ఉన్నాయి. కాబట్టి దయచేసి అవకాశం ఉంది, నీళ్లు కూడా ఉన్నాయి. ఆ రిజర్వాయర్లు, చెరువులు నింపుకున్నట్లయితే ఈ యాసంగి పంటలను కాపాడుకోవచ్చని అనుకుంటున్నాను.

చివరిగా.. నేను రైతుబంధు సమితి అధ్యక్షుడిగా ఉన్నాను. రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వేరుశెనగ రైతులకు కావలసిన ధర రావడం లేదు. విత్తనాలకే క్వింటాలుకి12 వేల రూపాయలు ఉంది. రైతులు గొడవలకు దిగుతున్నారు. అచ్చంపేటలో రైతులు కొట్లాడుతున్న సందర్భం ఉన్నది. కాబట్టి విత్తనాల ధరతో పాటు, పంట ఖర్చు కూడా పెరిగింది. ఇవ్వాళ ఎంఎస్‌పి రేటు ఆనాడు నిర్ణయించింది ఉన్నది. దాని కంటే కొంచెం అటు, ఇటు వస్తుండొచ్చు. కాని 8 వేలు, 10 వేల రూపాయలు ఉన్నది, ఒక రెండు కుప్పలకో, మూడు కుప్పలకో ఇస్తున్నారు. మిగతా వాటికి అసలు ఇవ్వట్లేదు. కాబట్టి ఈ విషయంలో కచ్చితమైన నిఘా ఉన్నట్లయితే కష్టపడి పంట పండించిన రైతుకి న్యాయం జరుగుతుంది కాబట్టి దీని మీద కూడా సత్వర చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. సెలవు.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పిన సమస్యలు నోట్ చేసుకున్నాము. మొన్నటి వరకు నేను ఆ ప్రాంతానికి పార్లమెంట్ సభ్యునిగా ఉన్నాను. చేర్యాల ఆర్‌డివో ఆఫీసు కొరకు 24 గంటలు దీక్షలు చేశాము. అఖిలపక్షం కూడా చేశాము. అందరినీ కలిశాము. ఒక్క ఛీఫ్ సెక్రటరీ, సి.ఎం. గారు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు తప్ప, అందర్నీ కలిశాము. చేర్యాల ప్రాంతం ఒక చరిత్ర ఉన్న ఏరియా. పోరాటాలకు మారుపేరు. కేవలం నియోజకవర్గ హెడ్ క్వార్టర్ మాత్రమే కాదు. అలాంటి చేర్యాలని జనగామ నియోజకవర్గంలో కలిపినప్పుడు, వారు చెప్పినట్లు దీనిని ఆదరాబాదరాగా చేశారు. ఆ విధంగా హడావుడిగా చేయకూడదు. ఎందుకంటే అధికారులు మనం చెప్పినట్లు పనిచేస్తారు. వాళ్లు సొంతంగా నిర్ణయాలు తీసుకోరు, మనం చెప్పినట్లు వింటారు. ఈ విషయం గురించి ముఖ్యమంత్రిగారితో మాట్లాడాను, అలాగే జడ్చర్ల ఎమ్మెల్యేగారు కూడా అడిగారు. రెండు, మూడు పాలసీ నిర్ణయాలు తీసుకుని, ఆర్‌డివో ఆఫీసు తప్పకుండా ఏర్పాటుచేస్తాం. అలాగే పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు ఇంకొక ముఖ్య విషయం చెప్పారు. మనకి మనకి నీళ్లు ఎట్లా కొట్లాటలు పెడతారంటే టపాసుపల్లి రిజర్వాయర్ దగ్గరకు నేను ఎన్నిసార్లు పోయానో నాకే తెలియదు. చాలామంది రైతులను తీసుకుపోయాను. గౌరవ హరీష్‌రావు గారు ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడు నీళ్లను సిద్దిపేటకు తీసుకువెళ్లి, జనగామ నియోజక వర్గానికి ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదు. నేను ప్రత్యక్షంగా వెళ్లి చూసొచ్చా, వీడియోలు ఉన్నాయి. నేను తప్పు పట్టడం లేదు. దీనిని రెక్టిఫై చేయడానికి మేము ఆలోచన చేస్తున్నాము. టపాసుపల్లిలో 40 చెరువులు నింపే విధంగా సిఎం గారితో డిస్కస్ చేశాము. సిద్దిపేటతో పాటు, జనగామ రైతులు కూడా బాగుండాలి కదా. తప్పకుండా ఈ విషయంలో చర్యలు తీసుకుంటాము.

11.00 ఉ.

جناب کوثر محی الدین(JANAB KAUSAR MOHIUDDIN): اسپیکر صاحب! میں آپ کے ذریعہ حکومت کو یہ بتانا چاہتا ہوں کہ میرے حلقہ کاروان میں ماضی میں واٹر ورکس کے سات سیکشنس ہوا کرتے تھے۔ وہاں جو سیکشن مینیجرس ہوتے ہیں، آج ایک مہینہ سے وہ تین مینیجرس ہی رہ گئے ہیں۔ خاص طور سے میرے حلقہ کاروان میں کئی جگہوں پر کئی سلم علاقے ہیں چاہے وہ ضیاء گوڑہ ہو یا کاروان ہو یا گولکنڈہ ہو یا حکیم پیٹ ہو یا محمدی لائن ہو، ان تمام علاقوں میں پچھلے ایک مہینہ میں میں نے کئی مرتبہ واٹر ورکس کے جی ایم، ڈی جی ایم اور ڈائرکٹر آپریشنس کو بھی اطلاع دی کہ کئی علاقوں میں آلودہ پانی آ رہا ہے۔ سیکشن مینیجر نہ ہونے کی وجہ سے وہ لوگ کئی complaints کو attend نہیں کرسک رہے ہیں۔

اسپیکر صاحب! دوسری بات یہ ہے کہ میرے حلقہ کاروان میں اور کئی جگہوں پر جب اوور فلو کی شکایت ہوتی ہے تو ایرٹیک گاڑی وہاں جا کر کام کرتی ہے۔ ایرٹیک گاڑیاں جو پچھلے کئی سالوں سے چل رہی تھیں، دس سال مکمل ہونے کی وجہ سے ان ایرٹیک گاڑیوں کو نکال دیا گیا جس کی وجہ سے کئی جگہوں پر آلودگی وغیرہ کے مسائل پیش آ رہے ہیں۔ میں خاص طور پر آپ کو یہ بتانا چاہ رہا ہوں۔

اسپیکر صاحب! تیسری بات یہ ہے کہ ایک مہینہ میں رمضان کا مہینہ آ رہا ہے۔ اگر رمضان میں لوگوں کو آلودہ پانی پلایا جائے تو میں سمجھتا ہوں کہ روزہ داروں کو اور عوام کو کافی تکلیفوں کا سامنا کرنا پڑے گا۔

اسپیکر صاحب! میں آپ کے ذریعہ یہ بھی بتانا چاہ رہا ہوں کہ آنے والا مہینہ رمضان کا مہینہ ہے جبکہ فی الحال جی ایچ ایم سی میں sanitation کا مسئلہ چل رہا ہے۔ جی ایچ ایم سی کے پاس مناسب لیبر اور لاری وغیرہ نہ ہونے کی وجہ سے وہ کچرے کو نہیں اٹھا سک رہے ہیں۔ یہ میں آپ کے ذریعہ حکومت کو بتانا چاہ رہا ہوں، شکریہ۔ خدا حافظ۔

جناب کومٹی ریڈی وینکٹ ریڈی (JANAB KOMATI REDDY VENKAT REDDY): صاحب! جناب کوثر محی الدین صاحب نے پانی میں آلودگی کے بارے میں کہا، اس کو نوٹ کرلیا گیا ہے۔ رمضان کا مہینہ آ رہا ہے، ایم ڈی، واٹر ورکس کو ہم ہدایت دیں گے۔ وہ نہ صرف رمضان میں بلکہ بعد میں بھی اچھے پانی کی سربراہی کا انتظام کریں گے۔

శ్రీ బి. మనోహర్ రెడ్డి :- అధ్యక్షా, మొట్టమొదటగా నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాకు ఓట్లు వేసి గెలిపించిన మా తాండూరు నియోజకవర్గ ప్రజలకు కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మీరు పుట్టిన జన్మస్థలం తాండూరు కాబట్టి తాండూరు విషయాలు మీకు తెలియనివి కావు. తాండూరు నియోజకవర్గంలో నాపరాతి గనులు చాలా పెద్దఎత్తున ఉన్నాయి. దాదాపు 300 నుంచి 400 stone crushers అక్కడ ఉండడం జరిగింది. సుమారు పది వేల నుంచి పదిహేను వేల మంది ఆ గనులపైనే ఆధారపడి ఉన్నారు. అక్కడ ఈ మధ్యన దానికి కాంపిటీషన్‌గా సిరమిక్ టైల్స్ వచ్చినందున నాపరాతి కార్మికులు కానీ, గని కార్మికులు కానీ, గని ఓనర్స్ చాలా ఇబ్బందిపడుతున్నారు. గతంలో 80రూపాయలు ఉన్న రాయల్టీని, గత రెండు సంవత్సరాల నుంచి టన్నుకు రూ.180లు చేయడం జరిగింది. దీనికి సంబంధించిన అంశాన్ని ముఖ్యమంత్రిగారే చూస్తున్నారు కనుక మీ ద్వారా నేను ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. మనకు దగ్గరగా ఉన్న కర్ణాటకలో రాయల్టీ చాలా తక్కువగా ఉన్నది. దానికి అనుసంధానంగా తాండూరులో ఉన్న గనులకు రాయల్టీ తగ్గించాలని మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

మాదగ్గర పెద్దేముల్ మండలంలో సుద్దక్వారీ కూడా చాలా ఎక్కువగా ఉన్నది. 20గుంటల నుంచి రెండు

ఎకరాలు ఉన్న రైతులు చాలా ఎక్కువ మంది ఉన్నారు, వారికి గతంలో లీజు చాలా సులువుగా వచ్చేది. గత ప్రభుత్వం లీజుల సిస్టమ్‌లో మార్పులు చేయడం వల్ల చిన్న రైతులకు ఇబ్బంది వస్తున్నది. అదే కర్ణాటకలో చాలా సులువైన పద్ధతిలో లీజు ఉన్నది. కర్ణాటకలో ఏదైతే ఉన్నదో మన దగ్గర కూడా సుద్ద రైతులను దృష్టిలో పెట్టుకొని కర్ణాటక పాలసీగా లీజులు త్వరగా వచ్చేట్లు చూడాలి. ఈ మధ్య కాలంలో లీజులు కూడా ఇవ్వడం లేదు. ఎన్విరాన్‌మెంట్ కమిటీ లేదని లీజులను కూడా పక్కకు పెట్టాల్సి వస్తున్నది. దాని వల్ల ఓనర్లు కూడా చాలా ఇబ్బందిపడుతున్నారు. ఆ ఎన్విరాన్‌మెంట్ కమిటీని వెంటనే ఫామ్ చేసి లీజులు సులభతరంగా ఆ రైతులకు వచ్చే విధంగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. కర్ణాటకలో రాయల్టీ రూ.110, రూ.120లు ఉంటే మన దగ్గర రూ.280లు ఎక్కువగా ఉన్నది. దాన్ని కూడా తగ్గించాలని మీ ద్వారా కోరుతున్నాను. ఇక్కడున్న వ్యాపారస్తులందరూ కర్ణాటకకు పోవడం జరగుతున్నది. ఇక్కడున్న కార్మికులు నష్టపోతున్నారు. ఎందుకంటే తాండూరులో నాపరాతి, సుద్దపైన ఎక్కువమంది ఆధారపడిన వారు ఉన్నారు. వీటిపైన ఆధారపడిన వారికి నష్టం జరుగుతున్నది. వారికి నష్టం లేకుండా ఆ నాపరాతి ఇండస్ట్రీని మెరుగుపరిచే విధంగా మీ ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

తాండూరు నియోజకవర్గంలో రెండు ప్రసిద్ధి చెందిన ప్రాజెక్టులు ఉన్నాయి. గతంలో మర్రి చెన్నారెడ్డిగారు, మాణిక్యరావుగారు ఉన్నప్పుడు ఉన్న కోట్‌పల్లి ప్రాజెక్టు.. దాదాపు 9500ఎకరాలు పారుబాటు అయిన ప్రాజెక్టు. గత పది సంవత్సరాల నుంచి సుమారు పది వేల రూపాయలు నుంచి కనీసం లక్ష రూపాయలు కూడా ఖర్చుపెట్టలేదు. అక్కడ ఎక్కడ చూసినా కెనాల్స్ పాడయ్యాయి. పూడికలు కూడా అదే విధంగా ఉన్నాయి. ఈ రోజు కనీసం మూడు వేల ఎకరాల నుంచి నాలుగు వేల ఎకరాలకు పారుబాటు లేదు. తాండూరు మీ జన్మస్థలం కాబట్టి తాండూరు గురించి మీకు తెలియంది కాదు అధ్యక్షా, మీకు ప్రతి ఒక్కటి తెలుసు. ఆ కోట్‌పల్లి ప్రాజెక్టుకు ఎంత ఫండ్స్ అయితే అవసరమవుతాయో అన్నీ కూడా ఇప్పించాలని మీ ద్వారా సంబంధిత మంత్రిగారిని కోరుతున్నాను. ఇంతకు ముందు మనం డిపిఆర్ చేపిస్తే దాదాపు రూ.200కోట్లు అవుతాయని మీరు కూడా చెప్పడం జరిగింది. తక్షణమే రూ.200కోట్లు కోట్‌పల్లి ప్రాజెక్టుకు ఇచ్చి ప్రాజెక్టు ఏర్పాటు అయ్యేటట్లు చేయాలి. మరో ప్రాజెక్టు జుంటుపల్లి ప్రాజెక్టు ఉన్నది. ఆ ప్రాజెక్టు ద్వారా దాదాపు ఐదు వేల ఎకరాలు పారేది ఇప్పుడు వెయ్యి నుంచి పదిహేను వందల ఎకరాలు కూడా పారడం లేదు. దానికి కూడా సరిపడా నిధులిచ్చి కచ్చితంగా జుంటుపల్లి ప్రాజెక్టును పూర్తి చేయాలని కోరుతున్నాను.

తాండూరు నియోజకవర్గంలో వలస కార్మికులు ఎక్కువగా ఉన్నారు. అక్కడ ఒక పాలిటెక్నిక్ కాలేజీతోపాటు, ఒక మైనింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని మీ ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అక్కడ గతంలో రెండు జి.ఓలు ఇచ్చారు. ఐటిఐ మంజూరు చేస్తున్నామని ఒక జి.ఓ ఇచ్చారు కానీ దానికి ఎక్కడా కూడా మౌలిక సదుపాయాలు లేవు, మంజూరు చేస్తున్నామని జి.ఓ మాత్రమే ఇచ్చారు. ఆ జి.ఓ.మాత్రమే కాకుండా దానిని గ్రౌండ్‌లో ఇంప్లిమెంట్ అయ్యే విధంగా ఫ్యాకల్టీకానీ, సరిపోయిన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో ఇచ్చి రాబోయే అకాడమిక్ సంవత్సరం జూన్‌లో అడ్మిషన్లు వచ్చే విధంగా చూడాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

బషీరాబాగ్‌లో ఒక డిగ్రీ కాలేజీ, ఒక జూనియర్ కాలేజీ మంజూరు చేశారు. కాలేజీలు మాత్రమే మంజూరు చేశారు కానీ మౌలిక వసతులు, అడ్మిషన్లు కానీ, ఫ్యాకల్టీ టీచింగ్ స్టాఫ్‌ని కానీ ఇంతవరకు నియమించలేదు. దయచేసి అక్కడ టీచింగ్ స్టాఫ్‌ను అకామిడేషన్ కూడా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మేము ఎన్నికలప్పుడు ఏ గ్రామానికి వెళ్లినా యాదవసోదరులు ఎక్కువగా ఉన్నారు. ప్రతి గ్రామంలో రూ.43,500లు మేము కట్టాము, చాలావరకు మా బంగారం తాకట్టు పెట్టి కట్టాము, మాకు ఇబ్బందవుతున్నది, మా డబ్బులన్నా మాకు ఇప్పించండి, గత ప్రభుత్వం ఏదైతే చెప్పిందో లక్షా నలభై వేల రూపాయలు ఇస్తామని చెప్పిందో అవి అయినా మాకు ఇప్పించండి అని ఎక్కడకు వెళ్లినా మమ్మల్ని ఇబ్బందిపెడుతున్నారు. వారికి కూడా న్యాయం

చేయాల్సిన బాధ్యత ఉన్నది. కచ్చితంగా ఈ విషయాన్ని పరిష్కరించాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

తాండూరులో కందిపప్పు ప్రసిద్ధి. అంటే మన తెలంగాణలో దాదాపు మూడు లక్షల హెక్టార్లు మనం పండించుకుంటే, తాండూరు పరిసర ప్రాంతాలలో దాదాపు లక్షా యాభై వేల హెక్టార్లు కందిపంట సాగవుతున్నది. రుచికరంగా ఉండే తిరుపతి లడ్డంటే మనకు ఎంత ఇష్టముంటుందో తాండూరు కందిపప్పు కూడా అంత రుచికరంగా ఉంటుంది. దానికి కూడా అధికారికంగా గత ప్రభుత్వం భౌగోళికంగా గుర్తింపు ఇవ్వడం జరిగింది. భౌగోళికంగా గుర్తింపు రావడంలో కంది రైతులకు లాభం జరగడం లేదు కాబట్టి దానికి బదులు ఒక జిఐ-ట్యాగ్ ఇస్తే రైతులకు లాభం అవుతుంది. వాళ్లకు ధర కూడా ఎక్కువ వచ్చే విధంగా ఉంటుంది. దయచేసి జిఐ-ట్యాగ్ ఇచ్చి, అక్కడ కంది బోర్డు ఏర్పాటు చేయాలి. కంది బోర్డు మనం పేరుకే చెబుతున్నాం. ప్రతి సంవత్సరం మనం బోర్డు కావాలని చెబుతున్నాం. కానీ దానిని ఏర్పాటు చేయడం లేదు. మీరు కూడా ప్రత్యేక చొరవ చూపించి కంది బోర్డు ఏర్పాటు చేయాలని మీ ద్వారా తెలియజేసుకుంటూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

11.10 ఉ. **శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి :-** గౌరవ సభ్యులు మనోహర్‌రెడ్డి గారు తాండూరులో ఉన్న సమస్యలన్నీ చెప్పారు. ముఖ్యంగా తాండూరు అంటే నాపరాయికి ప్రసిద్ధిగాంచిన ప్రాంతం. మీరు ఒక సబ్జెక్టో, రెండు సబ్జెక్టులో చెబుతారనుకున్నాను కాని తాండూరులో ఇన్ని సమస్యలున్నాయని మాకు ఇప్పుడే తెలిసింది. ఈనాడు తెలంగాణ బంగారు తెలంగాణ అయిపోయింది, ఏవో కొన్ని కొన్ని సమస్యలు మిగిలిపోయి ఉన్నాయనుకున్నాం. ఆ సమస్యల గురించి మా సభ్యుడు చెబుతూ ఉంటే అన్నీ అట్లనే ఉన్నట్లు అనిపిస్తుంది. నల్గొండ పోయి చూసి రా, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఉన్నది, SLBC సొరంగం ఉన్నది. నల్గొండకు ఏమి పోదు. పాపం సార్, తాండూరులో అప్పుడు మా ఎమ్మెల్యేని గెలిపిస్తే మా ఎమ్మెల్యేని కొనుక్కొని పోయారు తప్ప ఆయన అభివృద్ధి కోసం పోయాడని చెబితే, అభివృద్ధి కోసం పోయిండేమో, ఆ తాండూరు బాగుపడ్డదేమోనని నేను అనుకున్నాను. ఆయన అభివృద్ధి అయ్యాడు తప్ప తాండూరు అట్లాగే ఉన్నది. తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పిన సమస్యలు నోట్ చేసుకున్నాను. మీరు రాయల్టీ విషయంలో కర్ణాటకతోపాటు వచ్చే విధంగా.... మన దగ్గర రూ.100/-లు ఎందుకుందీ, కర్ణాటకలో రూ.280/-లు ఎందుకుందీ పక్క పక్కకే ఆనుకున్న ప్లేస్‌లలో. ఇవన్నీ సమస్యల గురించి గౌరవ సభ్యులను తీసుకెళ్లి ముఖ్యమంత్రి గారితో చర్చించి, దశల వారీగా సాల్వ్ అయ్యే విధంగా తప్పకుండా మేము పరిష్కరిస్తాం. అన్నీ నోట్ చేసుకున్నాను.

డా. జె. రామచందర్ నాయక్ :- అధ్యక్షా, మొదటగా సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలకు ఆప్షనల్ హాలిడే ప్రకటించిన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి, అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, గత ప్రభుత్వం నిధులు ఇచ్చిన దానికంటే రెండింతలు కేటాయించి గిరిజన జాతిని గౌరవించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

గిరిజన జనాభా అత్యధికంగా ఉన్న నియోజకవర్గం డోర్నకల్ నియోజకవర్గం. అన్ని రంగాలలో వెనుకబాటుకు కారణమైనది గత ప్రభుత్వం. ముఖ్యంగా ఇప్పటివరకు మా నియోజకవర్గంలో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ గాని, డిగ్రీ కాలేజీ గాని లేదు. ఎలాంటి ఐటిఐ గాని, పాలిటెక్నిక్ గాని, పారామెడికల్, నర్సింగ్, స్కిల్ డెవలప్‌మెంట్ ఎలాంటి విద్యా సంస్థలు అక్కడ నెలకొల్పలేదు. అదేవిధంగా మా నియోజకవర్గం నుండి 40 DBM, 60 DBM రెండు కాలువలు పోతున్నా గాని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమున్నప్పుడు తవ్వించిన కాలువలు తప్ప పూడికలతో, కంప చెట్లతో మొత్తం నిండి ఉన్నది. గత పది సంవత్సరాలలో ఎక్కడా కూడా దాన్ని పట్టించుకున్న పరిస్థితి అక్కడ లేదు. మరి కాలువలు ఉండీ కూడా చెరువులు నింపలేని పరిస్థితులో ఇరిగేషన్ శాఖ వారు ఇబ్బంది పడుతున్న పరిస్థితి అక్కడ కనబడుతున్నది.

అదేవిధంగా వ్యవసాయం. అక్కడ మిర్చీ అత్యధికంగా పండించే ఏరియా. మహబూబాబాద్, డోర్నకల్‌ల్లో పండే తేజ రకం మిర్చికి ప్రపంచంలోనే మంచి గుర్తింపు ఉంది. దాంట్లో నుంచి క్యాన్సర్ మందుకి

సంబంధించిన extract కూడా తీస్తారు. 28 మంది గిరిజన రైతులు ఒకే నెలలో ఆత్మహత్యలు చేసుకున్నారు. అందుకు ఆ మిర్చి కల్తీ విత్తనాలు కారణం, అలాగే పండించిన పంటనే ఫ్రీక్వెంట్‌గా పండించడం వల్ల భూసారం తగ్గిపోవడం, మిర్చీ రైతులు గత పది సంవత్సరాలుగా నష్టపోతున్న పరిస్థితి అక్కడ కనబడుతా ఉంది. కాబట్టి అక్కడ రైతులను ఆదుకునే విధంగా... సోదరుడు చెప్పినట్లు, మా ఏరియాలో మిర్చీ బోర్డు ఏర్పాటు చేసే విధంగా ఆలోచిస్తే రైతులను ఆదుకునే పరిస్థితి ఉంటుంది.

అలాగే అక్కడ మూడు ప్రధాన వాగులున్నాయి. ఆగేరు, మున్నేరు, పాలేరు వాగుల్లో గత నాయకుడు ఇసుక దోపిడి చేయడంతో గత సంవత్సరంలో వచ్చిన వరదల వల్ల అక్కడ 3 ఆనకట్టలు, 6 చెక్‌డ్యాముల ప్లాంట్స్ అన్ని తెగిపోయి ఈరోజు వాగుల్లో నీరు లేని పరిస్థితి ఉన్నది. కాబట్టి ఆ వాగులన్నీ వెంటనే రిస్టోర్ చేసి వచ్చే వర్షాకాలానికి రైతులను ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను.

గత ప్రభుత్వం మండలానికి 50 పడకల ఆసుపత్రి, నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రిని ఇస్తామని ఎంతో ముద్దుగా చెప్పింది. మొత్తం నియోజకవర్గంలో 2 పిహెచ్‌సిలు గత కాంగ్రెస్ హయాంలో కట్టినవే ఉన్నాయి. ఒక్కొక్క పిహెచ్‌సిలో ఒక్కొక్క మెడికల్ ఆఫీసర్ మాత్రమే ఉన్నారు. మరి 2 లక్షల జనాభా ఉన్న నియోజకవర్గంలో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లతో సమస్యలు పరిష్కారం కావు కాబట్టి అక్కడ మెడికల్ ఆఫీసర్లతోపాటు నర్సింగ్ స్టాఫ్‌ని కూడా రిక్రూట్ చేయాల్సిందిగా కోరుతున్నాను.

అదేవిధంగా డోర్నకల్ నియోజకవర్గం నుండి ఒక నేషనల్ హైవే మరియు సీతారామ ప్రాజెక్టు రెండూ పోతున్నాయి. మరి ఒకే విలేజ్‌లో ఒకే సర్వే నెంబర్లకు సమానమైన పరిహారం ఇవ్వడం లేదు. అదొక సమస్య. అలాగే 6 సంవత్సరాల క్రితమే భూమి అక్వైర్ చేశారు గాని, ఎలాంటి చెల్లింపులు గత ప్రభుత్వం చేయలేదు. ఆరోజు రూ.8 లక్షలకు, రూ.9 లక్షలకు ఇచ్చేసిన రైతులు భూముల రేట్లు పెరిగి ఈరోజు రూ.40 లక్షల దాకా అయింది. కాబట్టి వారికి ఇప్పటికైనా చెల్లించాలి లేదంటే వారికి పరిహారాన్నైనా పెంచాలని రైతులు డిమాండు చేస్తున్నారు. అలాగే విద్యా సంస్థలు.. ఐటిఐ లాంటివి గిరిజన ప్రాంతంలోని వారికి, మైదాన ప్రాంతానికి ప్రత్యేకంగా ITDA కూడా ఒకటి కేటాయించాలని తమరి ద్వారా కోరుతున్నాను.

ఇక భగీరథ సమస్యలు. మిషన్ భగీరథ గ్రిడ్ అబ్బాయిపాలెం అని మరిపెడ పక్కనే ఉన్నది. పాలేరు నుండి అక్కడి జలాలను తెచ్చి అక్కడి నుండి 16 మండలాలకు నీటిని సరఫరా చేసే విధంగా ప్లానింగ్ చేయడం జరిగింది. ఇంకా మెయిన్‌టెనెన్స్ కాంట్రాక్టు వారి చేతుల్లోనే ఉంది. నాలుగైదు సంవత్సరాలకే మొత్తం లీకేజీలు వచ్చాయి. ఇక మెయిన్‌టెనెన్స్ పీరియడ్ అయిపోయిన తర్వాత ఏ విధంగా మెంయిన్‌టెయిన్ అవుతుందో అని ఒక అగమ్యగోచరమైన పరిస్థితి ఉన్నది. విలేజ్ స్థాయికి వస్తే సర్పంచులకు నిర్వహణ ఇవ్వలేదు గత ప్రభుత్వం. దానికి ప్రత్యేక అధికారి ఎవరూ లేరు. గ్రామాల్లో, తండాల్లో వాటర్ సప్లై ప్రాబ్లమ్స్ కూడా ఉన్నాయి.

అలాగే డోర్నకల్, మరిపెడ రెండు మున్సిపాలిటీలు నూతనంగా ఏర్పడ్డాయి. రెండు మున్సిపాలిటీలలో సర్వే నెం.465 క్రింద దాదాపు 4,000 ఇళ్లు ఉన్నాయి. ఆ ఇళ్లకు హౌజ్ నెంబర్లు ఇవ్వకపోవడం, నల్లాల కనెక్షన్ ఇవ్వకపోవడం వల్ల నీటి సరఫరాకు ప్రాబ్లమ్ అవుతుంది. అదేవిధంగా మున్సిపాలిటీలలో అత్యధికంగా ట్యాక్స్ వసూలు చేస్తున్నారనే ఒక అపవాదు కూడా ఉన్నది. ట్యాక్స్‌లు తగ్గించి అందరికీ అన్ని ప్రాంతాలలో సమానంగా ఉండే విధంగా చూడాలి. కొన్ని తండాలు కూడా మున్సిపాలిటీలలో కలిశాయి. వారు ఇబ్బంది పడే పరిస్థితి ఉంది కాబట్టి దానిమీద కొంత శ్రద్ధ చూపించాలని కోరుతున్నాను. గతంలో ముఖ్యమంత్రి గారు కోరమీసాలు ప్రకటించి, కొరివి దేవస్థానానికి నిధులు కేటాయించడం జరిగింది. కాని నిధులేమి రాలేదు, కోరమీసాలు మాత్రం పెద్దలు మా కడియం శ్రీహరి గారు వచ్చి ఇచ్చారు. ఆ కోరమీసాలు కూడా ఇప్పుడు లేవు అధ్యక్షా. అవి నాణ్యమైనవి కాకపోవడం వలన పోయినవి.

గత ప్రభుత్వంలో యువ నాయకులు కందికొండ జాతరని ఒకసారి సందర్శించి దాన్ని పర్యాటక కేంద్రంగా మారుస్తా, దానికి నిధులు కేటాయిస్తాను అని చెప్పారు కాని ఈ పది సంవత్సరాలలో మా కందికొండను పట్టించుకున్న దాఖలాలు లేవు. మన తెలంగాణాలోనే వేములవాడ తర్వాత

కొరివి వీరభద్రుని ఆలయం పెద్దది, ప్రసిద్ధిగాంచింది. కందికొండ జాతరను కూడా మంచి టూరిజం ప్లేస్‌గా మార్చొచ్చు అధ్యక్షా. వాటికి కూడా ప్రత్యేకంగా నిధులు కేటాయించాలని కోరుకుంటున్నాను. మరిపెడలో 30 సంవత్సరాలుగా ఒకే నాయకుడు అక్కడ తిష్టవేసి మొత్తం నిధులన్నీ కొల్లగొట్టిండు. సరే, అది వేరే సంగతి. దాన్ని ఇంకా అభివృద్ధి చేయాలి. ప్రభుత్వం కూడా కొద్దిగా దానిమీద చొరవ చూపాలి. గతంలో మండలాలు ఏర్పడక ముందు మరిపెడ అనేది ప్రసిద్ధిగాంచిన తాలుకా. అలాంటి తాలుకాను ఒక రెవెన్యూ డివిజన్‌గా మార్చకపోవడం వలన మేము తొర్రూర్‌కు వెళ్లాల్సి వస్తుంది, లేదంటే మహబూబాబాద్‌కి వెళ్లాల్సి వస్తుంది కాబట్టి తప్పకుండా మరిపెడను మళ్లీ రెవున్యూ డివిజన్‌గా ప్రకటించాలి. అక్కడ ఒక మున్సిఫ్ కోర్టు కూడా శాంక్షన్ అయింది. దానికి భూమి కూడా కేటాయించడం జరిగింది. కాని సిబ్బంది లేక కోర్టు ఇంకా స్టార్ట్ గాని పరిస్థితి ఉంది కాబట్టి మున్సిఫ్ కోర్టుకు కూడా ఇమ్మీడియెట్‌గా స్టాఫ్‌ని కేటాయించి నిర్వహించే విధంగా చూడాలి.

అలాగే అక్కడ రైతులు వరి, మిర్చీ తప్ప వేరే పంటలు వేసుకునే పరిస్థితి లేదు. ఎందుకంటే కోతుల బెడద. గత ప్రభుత్వంలో పెట్టిన హరితహారం మంచి ప్రోగ్రాం. గ్లోబల్ వార్మింగ్ తగ్గించడానికి అదొక మంచి ప్రోగ్రామ్. కాని నాణ్యమైన చెట్లు నాటలేదు. అవి కలపకు పనికి రావు, వాటి ఆకులు పనికిరావు, అవి దేనికి పనికి రావు. అలాంటి చెట్లు వేయడం వల్ల కోతులకు ఆశ్రయం దొరకక కిరాణ షాపుల్లో ఉన్న ప్యాకెట్లు ఎత్తుకపోతున్నాయి, టీఆర్ఎస్ వాళ్లు ఎత్తుకపోయినట్లు. అలాగే పంటల్లో పండిన కూరగాయలన్నీ తినేస్తున్నాయి. అవి పంటను నాశనం చేస్తున్నాయి కాబట్టి కోతుల బెడద తగ్గించడానికి వాటికి castration centre గాని లేదంటే పండ్ల చెట్లు నాటే కార్యక్రమాన్ని గాని తీసుకోవాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

సర్వశిక్షా అభియాన్ ఉద్యోగస్తులు, ఫీల్డ్ అసిస్టెంట్లు గత 18, 20 సంవత్సరాల నుండి కాంట్రాక్ట్ పద్ధతిలో ఉద్యోగాలు చేస్తున్నారు. వారి వయో పరిమితి కూడా అయిపోయింది. వారు దాదాపు 20 సంవత్సరాల నుంచి సర్వీస్ చేస్తున్నారు. వీళ్లు ఇప్పుడు కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌కు సూట్ గారు కాబట్టి వారిని రెగ్యులరైజ్ చేసే విధంగా, వాళ్ల వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా గిరిజన జాతి ఎక్కువగా ఉన్న నియోజకవర్గం మహబూబాబాద్, ఎమ్‌టెక్‌లు, పిహెచ్‌డిలు చేసిన స్కాలర్స్ కూడా 14 సంవత్సరాలు ఉద్యమ సమయంలో ఉన్న వారు, గత పది సంవత్సరాల నుండి నియామకాల నోటిఫికేషన్‌ల కోసం వేచి చూసి చూసి క్యాటరింగ్ పనులు, హమాలీ పనులు చేసుకుంటున్నారు. కాబట్టి ఆ ప్రాంతంలో ఏదైనా ఐటి హబ్ కాని, లేదంటేభయ్యారం ఉక్కు పరిశ్రమ గాని నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఈ అవకాశమిచ్చినందుకు మీ అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ముగిస్తున్నాను.

11.20 ఉ. **శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాలే కాకుండా మేము సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల సందర్భంగా అక్కడికి వెళ్లడం జరిగింది. అక్కడ కూడా కొంత మంది కొన్ని సమస్యలు చెప్పారు. దానికి సంబంధించి కోటి రూపాయలు మంజూరు చేస్తే అవి సరిపోవని వారు అడిగితే గౌరవ ముఖ్యమంత్రి గారు అదనంగా కోటి రూపాయలు మంజూరు చేశారు. అంతేకాకుండా సంత్ సేవాలాల్ పేరిట ఒక గుడి కూడా కట్టాలని నిర్ణయించుకున్నాము. ఎక్కడ కట్టాలని ఆలోచిస్తున్నాం, ఎందుకంటే వారు మనకు చేసిన సేవలు, కార్యక్రమాలు మనందరికి కూడా తెలుసు. బంజారాలకు అన్ని విషయాలలో అండగా ఉండి వారిని మంచి మార్గంలో నడిపించారు. బంజారాహిల్స్ ప్రాంతాన్ని ఆ పేరుతో పిలుస్తున్నామంటే ఆరోజులలో వారు చేసిన కార్యక్రమాలు, వారితోబాటు బంజారాలు ఎక్కువగా ఉండడం వల్లనే.

వారు చెప్పిన సమస్యలు ఒకటి కాదు, రెండు కాదు మూడు కాదు, పది, పదిహేను సమస్యలు చెప్పారు. ఐటిఐ సంబంధించి సమస్యలు చెప్పారు. దాని మీద మా ప్రభుత్వం ప్రతి నియోజక వర్గంలో హెడ్‌క్వార్టర్లకు పదివేల మందికి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు పెట్టాలనే ఆలోచనతో ఇప్పటికే దాదాపు పది సెంటర్లు మహబూబ్‌నగర్, జడ్చర్ల,

నల్లగొండ, మంథని నియోజకవర్గాలలో పది, పది కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లు ప్రారంభించింది. అక్కడ ఉన్న నిరుద్యోగ యువతకు అన్ని రంగాలలో ట్రైయినింగ్ ఇచ్చి డెవలప్ చేసే విధంగా పది సెంటర్లు మంజూరు చేసుకున్నాము. వాటి కొరకు టెండర్లు పిలవడం జరిగింది. దాన్ని మా ఆర్‌ఎన్‌బి శాఖ ద్వారా చేస్తున్నాము. అంతేకాకుండా వారు చెప్పిన సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి రోడ్లు గానీ, అన్ని విషయాలను నోట్ చేసుకున్నాను. తప్పకుండా అసెంబ్లీ సమావేశాలు ముగిసిన తరువాత మీ అందరితో మీటింగ్ పెట్టి నిర్ణయం తీసుకుంటాము. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు, బకాయిలు,వడ్డీలు, కాంట్రాక్టర్ల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. అవన్నీ ఒక వైపు తీర్చుకుంటూ, వచ్చే అయిదు సంవత్సరాలలో మేము ఇచ్చిన ఆరుగ్యారంటీలే కాకుండా రాష్ట్రంలో సమస్యలు చూస్తే చాలా ఉన్నాయి. కాబట్టి ఆర్థిక క్రమ శిక్షణతో సమస్యలన్నీ పరిష్కరిస్తామని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ :- దయచేసి గౌరవ సభ్యులను మళ్లీ మళ్లీ రిక్వెస్ట్ చేస్తున్నాను. గౌరవ శాసనసభ్యులు మీ నియోజక వర్గానికి సంబంధించి ఒక్క సమస్య పైననే మాట్లాడవలసిందిగా కోరుతున్నాను. ఎందుకంటే అయిదు సంవత్సరాల విషయాలు ఒక్కటేసారి చెబుతున్నారు. ఐదు సంవత్సరాలలో మీకు ఎన్నో విషయాల గురించి చెప్పడానికి ఎన్నోసార్లు అవకాశం దొరుకుతుంది కాబట్టి చాలా క్లుప్తంగా ఒక్క విషయం మీదనే మాట్లాడాలని కోరుతున్నాను.

శ్రీ పాయల్ శంకర్:- అధ్యక్షా మా జిల్లా చాలా వెనుకబడిన జిల్లా, కాబట్టి కొంచెం సమయం ఎక్కువ ఇవ్వవలసిందిగా కోరుతున్నాను. మొదటగా గొల్ల కుర్మల సమస్య గురించి చెబుతాను. దీనిపై ప్రభుత్వం నుండి వెంటనే స్పష్టంగా జవాబు రావాలని కోరుతున్నాను. మా గొల్ల కుర్మలకు ప్రభుత్వం నుండి సాయం రాకున్నా సరే గానీ, ఎందుకంటే ప్రభుత్వానికి వారు 43 వేల500ల రూపాయలు వడ్డీతో సహా కట్టారు. అసలు ప్రభుత్వం ఏమి చేస్తుందనేది అర్థమవడం లేదు. నేను భయపడుతున్నది ఎందుకంటే ఈరోజు వార్తా పత్రికలో ఒక హెడ్‌లైన్ వచ్చింది అది ఏమిటంటే ..ఒక బైక్‌పైన 126 గొర్రెలు తీసుకెళుతున్నట్లుగా వచ్చింది. ఎక్కడ గొల్ల కుర్మలు కట్టిన డబ్బులు కాంట్రావర్సీగా తయారై ప్రభుత్వం ఎంక్వైరీ చేశాకే వారి డబ్బులు విడదల చేస్తామని మాట్లాడతారోననే అనుమానం కలుగుతోంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే గొల్ల కుర్మలు కట్టిన 42వేల 500 రూపాయలను వడ్డీతో సహా చెల్లించాలి. మా ఆదిలాబాద్ జిల్లాలో లక్ష్మీ నారాయణస్వామి ఆలయం అని జైనుల కాలం నాటి గుడి ఉంది. సదల్‌పూర్ ఆలయం అని ఆదీవాసులు ఆరాధ్యంగా పూజించుకునే భైరన్ దేవి మందిరం ఉంది. గత ప్రభుత్వం ఆ దేవాలయాలను అభివృద్ధి చేస్తామని చెప్పి చేయలేదు. దయచేసి దానిమీద ప్రభుత్వం దృష్టి పెట్టాలని మీద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆదిలాబాద్ జిల్లాలో ఖానాపూర్ అనే ఒక చెరువు ఉన్నది. ఆదిలాబాద్ జిల్లా మొత్తానికి ఒకటే ఆధారం. గతంలో హైదరాబాద్‌లో ట్యాంక్‌బండ్‌ను ఏవిధంగానైతే అభివృద్ధి చేశారో ఆ విధంగా చేస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించింది గాని కొన్ని పనులు ప్రారంభించి మధ్యలోనే ఆపేయడం వలన అది ఒక దుర్గంధమైన పరిస్థితిలో ఉండిపోయింది. అదేవిధంగా చెరువంతా కబ్జాల వల్ల పూర్తిగా అన్యాక్రాంతమయింది. గత ప్రభుత్వంలోని కబ్జాలు తొలగించి ఆ చెరువును అభివృద్ధి చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఆదిలాబాద్ పట్టణానికి ఆనుకొని ఉన్న గ్రామ పంచాయితీలను ఆదిలాబాద్ పట్టణంలో కలిపారు. గ్రామ పంచాయితీలుగా ఉన్నప్పుడు అక్కడ ఎన్ఆర్ఇజిఎస్ ద్వారా ఉపాధి అవకాశాలు దొరుకుతుండేవి, అవి పట్టణంలో కలపడం మూలంగా యువతకు ఎక్స్‌ట్రా ఫెసిలిటీలు రాలేదు కానీ ఉన్న ఉపాధి అవకాశాలు పోయి వారు కొట్టుమిట్టాడుతున్నారు. కాబట్టి వారికి పట్టణంలో ఏదైనా జీవనోపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

అదే విధంగా ఫిబ్రవరి 19వ తేదీనాడు జరుపుకునే శివాజీ జయంతి రోజు ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలని కోరుతున్నాను. ఇంకొక విషయం చెప్పదల్చుకున్నాను ఇది శాసనసభ్యులందరికీ సంబంధించిన విషయం. తిరుపతికి వెళ్లే తెలంగాణ భక్తులకు దర్శనం, అకామడేషన్ కొరకు తెలంగాణ రాష్ట్రఎమ్మెల్యేలు సిఫారసు లెటర్లు ఇస్తే టిటిడి సిబ్బంది తెలంగాణ భక్తులను అవమానపరుస్తున్నారని, తెలంగాణ ఎమ్మెల్యేలు ఇచ్చిన

సిఫారసు లెటర్లను బయట పడేస్తున్నారని భక్తులు చెప్పడం జరిగింది. కాబట్టి ఇక్కడి ఎండోమెంట్ శాఖ అక్కడి ప్రభుత్వంతో మాట్లాడి, తెలంగాణ ఎమ్మెల్యేలు భక్తులకు ఇచ్చిన సిఫారసు లేఖలను ఆమోదించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆదిలాబాద్‌లో ఆర్ఓబి, ఆర్‌యుబి రెండూ మంజూరు చేశారు. మంజూరు చేసిన ఏడేండ్లకు పనులు ప్రారంభమై మధ్యలోనే ఆగిపోయినవి భూసేకరణకు సంబంధించిన నిధులు విడుదల చేయలేదు. కాంట్రాక్టర్లకు సంబంధించిన నిధులు విడుదల చేయనందున పనులు మధ్యలోనే ఆగిపోయినవి. దానికి సంబంధించిన మంత్రికి త్వరలో నిధులు విడుదల చేసి తగిన న్యాయం చేయాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

ఆదిలాబాద్ జిల్లాలో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉంది, అక్కడ ముందే ఇరుకు రోడ్లు, ఈ చిన్న రోడ్లకు కాంట్రాక్టర్లకు లబ్ధి చేకూర్చే విధంగా నేషనల్ హైవే మీద కట్టే పెద్ద పెద్ద డివైడర్లను ఇక్కడ కట్టిన మూలంగా ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నందున దానిని పరిష్కరించాలని కోరుతున్నాను.

ఆదిలాబాద్ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా, ఉపాధి అవకాశాలు లేవు. గతంలో అక్కడ విపరీతమైన జిన్నింగు పరిశ్రమలుండేవి. 110 జిన్నింగు పరిశ్రమలుంటే చిన్న చిన్న పరిశ్రమలకు నిధులు విడుదల చేయని కారణంగా 75 శాతం జిన్నింగు పరిశ్రమలు మూలబడ్డాయి. వెంటనే తొమ్మిది సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న నిధులు విడుదల చేసి మాకు న్యాయ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

చివరగా.. ఆరోగ్యశ్రీ పథకంలో మనం అయిదు లక్షల నుండి పది లక్షలు చేశామని చెబుతున్నాము కానీ రోగులు ఆరోగ్యశ్రీ ద్వారా చికిత్సకు వెళితే ఈ రోగం ఆరోగ్యశ్రీలో కవర్ కాదు అని బయటకు పంపిస్తున్నారు. మనం ఈ శాసనసభ ద్వారా ఆరోగ్యశ్రీ పరిమితిని అయిదు నుంచి పది లక్షలు చేశామని ప్రచారం చేశాము. కాబట్టి అర్హులైన వారు ఎవరు వెళ్లినా సహాయం దొరుకుతుందని భావించారు. కానీ అది పేపరు వరకు మాత్రమే పరిమితమైంది. రోగులకు మాత్రం సరియైన న్యాయం జరగడం లేదు. శాసనసభ ద్వారా, ఈ ప్రభుత్వం ద్వారా ఆసుపత్రులకు ఒక డైరెక్షన్ వెళ్లాలి. రోగి ఏ రోగంతో ఆసుపత్రికి వచ్చినా అతనికి వైద్యం అందితేనే ప్రభుత్వం ఏదైనా సాయం చేసినట్లయితది. యాక్సిడెంట్ అయితే ఫలానా భాగంలో ఇరిగితేనే వైద్యం అందుతదని రోగి అక్కడే విరగొట్టుకుంటడా, జాయింట్‌లో విరిగితే వర్తించదు అంటారు, ఎడమ పక్క విరిగితే ఇది వర్తించదంటారు, మరి ఏ పక్కకి విరుగాలనేది ఎట్లా తెలుస్తది? అందుకే రోగికి ఏ అవసరం ఉన్నా గానీ ఆరోగ్యశ్రీలో అన్ని రకాల వైద్యం అందేలా డైరక్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆదిలాబాదులో కొరాట-చనాక అనే ప్రాజెక్టు ఉంది. దీని మీద మంత్రిగారికి కూడా ఒక విజ్ఞాపన పత్రం ఇచ్చాను, అది చివరి దశలో ఉంది. ల్యాండ్ అక్విజిషన్ నిధులు విడుదల చేస్తే దాదాపు 40 నుండి 45 ఎకరాలకు ఆయకట్టు వచ్చే అవకాశం ఉన్నది కాబట్టి దయచేసి మీరు మిగతా ప్రాజెక్టుల మీద ఎంక్వయిరీ వేయండి. మిగతా ఏమైనా తప్పులుంటే ఏదైనా చేయండి కానీ మధ్యలో ఆగిపోయిన ప్రాజెక్టులేమైనా ఉంటే ఎలాంటి భేషజాలకు పోకుండా గతంలో ఉన్నది ప్రజల ప్రభుత్వమే, ఇప్పుడున్నది ప్రజల ప్రభుత్వమే కాబట్టి కొద్ది మొత్తాలతో పూర్తయ్యే ప్రాజెక్టులకు సంబంధించి నిధులు విడుదల చేయాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

చివరగా ఎండోవెంటుకు సంబంధించి.. ఎండోమెంట్ డిపార్ట్‌మెంట్ ద్వారా కామన్ గుడ్‌ఫండ్-సిజిఎఫ్ క్రింద నిధులు మంజూరు చేశారు. ఎన్నికల ముందు ప్రతి మందిరానికి పోయి యాభై లక్షలు, కోటి రూపాయలు రెండు కోట్లు ఇస్తామని కాగితాలు మాత్రమే ఇచ్చారు కానీ ఏ ఒక్క మందిరానికి పది రూపాయలు కూడా విడుదల చేయలేదు. ఆ రకంగా హిందువుల మనోభావాలు దెబ్బ తినే విధంగా మంజూరీలు మాత్రమే ఇచ్చారు కానీ నిధులు మాత్రం విడుదల చేయరని పెద్ద చర్చ ఉంది. ధూప దీప నైవేద్యాలకు సంబంధించి ఇచ్చేదే రెండు మూడు వేల రూపాయులు, అవి కూడా పాపం పూజారులకు సంవత్సరాల తరబడి మందిరాలలో ధూప దీప నైవేద్యాల పేరిట నిధులు విడుదల కాలేదు. కొత్త మందిరాలలో దూప, దీప నైవేద్యాలకు ప్రభుత్వం వెంటనే నిధులను విడుదల చేయాల్సిందిగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

11.30 ఉ. సాత్నాల్ ప్రాజెక్టు ఆదిలాబాద్‌లో ఉంది, 30 సంవత్సరాల క్రితం నిర్మితమైన ఆ ప్రాజెక్టు ద్వారా 30వేల ఎకరాలు సాగులోకి వచ్చే అవకాశం ఉంది. ఆ ప్రాజెక్టు కెనాల్స్‌కు లైనింగ్ లేని కారణంగా నీరంతా మధ్యలో లీకేజ్ అవడం వల్ల ఆ నీరు సాగుకు వచ్చే అవకాశం కనిపించడంలేదు. కాబట్టి త్వరిగతిన ఆ ప్రాజెక్టుకు లైనింగ్ చేయాల్సిందిగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను, ధన్యవాదాలు.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- గౌరవ సభ్యులు శంకర్ గారు చెప్పినట్లు యాదవ సోదరుల సమస్య చాలా తీవ్రమైన సమస్య. ఎన్నికల ముందు గొర్రెల పంపిణీ కార్యక్రమంలో చాలా మంది యాదవ సోదరులు బయటి నుంచి వడ్డీకి డబ్బులు తీసుకువచ్చి కట్టారు. ఎన్నికలకు ఆరు నెలల ముందు డబ్బులు కట్టించుకున్న వారికి కూడా గొర్రెలు ఇవ్వలేదు. ఈ రోజు ఆంధ్రజ్యోతి దినపత్రికలో ఒక మోటారు సైకిలుపైన 126 గొర్రెలను తీసుకొని వెళ్లారని వార్త వచ్చింది. బైక్‌పై ఒకేసారి 126 గొర్రెలంట, అది ఏ మోటార్ సైకిలు, ఏ కంపెనీయో మనం తెలుసుకోవాలి. గొర్రెల పంపిణీలో స్కాంలు జరిగాయి, బార్డర్‌లోనే రీ సైకిల్ అయ్యాయి. నల్లగొండ జిల్లాలోని దామరచర్ల గురించి చాలా కేసులు నా దృష్టికి వస్తే అధికారులకు చెప్పి చర్యలు తీసుకున్నాము. సభ్యులు ఇంకా చాలా సమస్యలు చెప్పారు, సమయం లేదు కాబట్టి తప్పకుండా ఈ సభ ద్వారా ఒకటి మాత్రం హామీ ఇవ్వగలుగుతాను. గౌరవ సభ్యులు అడిగినట్లు తెలంగాణ శాసన సభ్యులు ఇచ్చిన సిఫారసు లెటర్లను ఆమోదించే విధంగా ప్రతి రోజు ఇద్దరి, ముగ్గురి లెటర్లను అంగీకరించేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో, టిటిడి వారితో మాట్లాడి తిరుపతి వెళ్లే వారి సమస్యను పరిష్కరించి గతంలో మాదిరిగా దర్శనాలు చేయించే విధంగా, ప్రొటోకాల్ పాటించే విధంగా ఏర్పాటు చేస్తామని సభ్యులకు తెలియజేసుకుంటూ మిగతా సమస్యలను నోట్ చేసుకున్నాను, తప్పకుండా సంబంధిత శాఖలకు పంపిస్తాము.

శ్రీ పాడి కౌశిక్ రెడ్డి:- అధ్యక్షా, నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. హుజూరాబాద్ నియోజకవర్గంలో నీళ్ల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. కల్వల ప్రాజెక్టు మానకొండూరు నియోజకవర్గం, కేశవపట్నం మండలంలో ఉంటుంది. కానీ, దాని కింద ఉన్న ఆయకట్టు ద్వారా 4,500 ఎకరాలకు వీణవంక, జమ్మికుంటలకు నీళ్లు పారతాయి. పరోక్షంగా మరో 4,500 ఎకరాలకు సాగునీరు పారుతుంది. కానీ దురదృష్టవశాత్తు పోయిన వర్షాకాలంలో జులై 26, 27 తేదీలలో పెద్దఎత్తున వర్షం పడడంతో 1970వ సంవత్సరంలో కట్టిన డ్యాం కూలిపోయింది. దానికి దాదాపు రూ.18లక్షలు కలెక్టర్ ఫండ్ నుంచి ఖర్చు చేసి డిపిఆర్ చేయించి రూ.70 కోట్ల ఎస్టిమేషన్ పంపించడం జరిగింది. దాని కోసం నేను బాగా తిరిగాను, కానీ ఎలక్షన్ కోడ్ రావడం వల్ల ఆగిపోయింది. దయచేసి కల్వల ప్రాజెక్టును రూ.70 కోట్లతో నిర్మిస్తే రైతులందరికీ లాభం జరుగుతుందని కోరుతున్నాను.

హుజూరాబాద్ మునిసిపాలిటీలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు రూ.9.5 కోట్లు, జమ్మికుంటలోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌కు రూ.6.5కోట్లు మంజూరు కాబడి ఇప్పటికే 40, 50 శాతం పనులు పూర్తయ్యాయి. ప్రభుత్వం మారిన తరువాత ఆ పనులను నెమ్మదిగా చేస్తున్నారు, దయచేసి ఆ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నాను.

హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి 1,200 సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వం మారి ఉండవచ్చు కానీ, వారంతా పేదవారు కాబట్టి ఆ దరఖాస్తులను క్లియర్ చేస్తే బాగుంటుంది.

హుజూరాబాద్ నియోజకవర్గంలో 72 V.O. బిల్డింగులు మంజూరు చేయబడ్డాయి, కొన్ని పనులు పూర్తయ్యాయి, మరికొన్ని పనులు జరుగుతున్నాయి, దయచేసి ఆ V.O. బిల్డింగులను కూడా క్యాన్సిల్ చేయకండి. ఎందుకంటే మహిళా గ్రూపులు మీటింగులు పెట్టుకుంటారు కాబట్టి దయచేసి దానికి కూడా ఆదేశాలు ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

చిలుకవాగు బ్రిడ్జి ఒకటే నా సమస్య. మా సభ్యులు ఒక్క నిమిషమే మాట్లాడాడు కాబట్టి వారి రెండు నిమిషాలను నేను తీసుకుంటున్నాను. చిలుకవాగు బ్రిడ్జి కోటి రూపాయలతో టెండరు అయిపోయి ఉంది, ఆ బ్రిడ్జి దాటితేనే హుజూరాబాద్ పట్టణం స్మశానవాటిక ఉంటుంది,

అది ప్రజలకు చాలా అవసరం, టెండరు కూడా పూర్తైంది, దాన్ని కూడా పూర్తి చేయాలని.. అదే దారిలో నాలుగు, అయిదు వందల వడ్డెర కుటుంబాలు నివసిస్తున్నాయి, అదే దారిలో సమ్మక్క జాతర జరుగుతుంది కాబట్టి దయచేసి ఆ బ్రిడ్జి పని క్యాన్సిల్ చేయకూడదని కోరుతున్నాను.

బోర్నపల్లి ఇప్పల్ నర్సింగాపూర్ రోడ్డు నిర్మించడానికి దాదాపు కోటీయాభై రూపాయలతో టెండరైపోయింది. దానిని కూడా క్యాన్సిల్ చేయకుండా పూర్తి చేయాలి, ఎందుకంటే రైతులకు ఆ రోడ్డు చాలా అవసరం కాబట్టి ఆ రోడ్డును నిర్మించాలని కోరుతున్నాను.

,,,, కుల సంఘాల భవనాలు, నియోజకవర్గం హెడ్ క్వార్టర్లలో పెద్దఎత్తున ఒక్కో దానికి కోటి రూపాయల చొప్పున మంజూరు చేయడం జరిగింది. వాటిలో పద్మశాలి, రెడ్డి సంఘం, వైశ్య సంఘాల భవనాల నిర్మాణం పూర్తి అయ్యాయి. గౌడ సంఘం, రజక సంఘం, యాదవ సంఘం, ముదిరాజ్ సంఘాల భవనాలు, వాటి డబ్బులు కూడా ఉన్నాయి, వాటిని క్యాన్సిల్ చేయకుండా వాటి నిర్మాణాలను పూర్తి చేయాలని కోరుతున్నాను.

మా నియోజకవర్గంలో కొత్త మండలాలు అవసరం ఉన్నాయి, ఉప్పల్, చెల్లూరు, వావిలాల, శనిగరం..వీటిని మండలాలుగా చేయాలని కోరుతున్నాను.

మా నియోజకవర్గంలో చాలా చెక్ డ్యాంలు కట్టారు, వర్షాలకు అవి కొట్టుకుపోయాయి దయచేసి ఆ చెక్ డ్యాం పునఃనిర్మించాలని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- గౌరవ సభ్యులు సీఎంఆర్ఎఫ్‌కు సంబంధించి గత ప్రభుత్వ హయాంలో నేను పార్లమెంటు సభ్యుడిగా పంపించినవి కలుపుకొని నాకు తెలిసి దాదాపు 60,000 దరఖాస్తులు పెండింగ్ ఉన్నాయి. అంటే మా గౌరవ సోదరుడు కౌశిక్ రెడ్డి గారి పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దానిపై దృష్టి సారించి క్లియర్ చేయాల్సి ఉండె. వాటిపై ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా నిర్ణయం తీసుకుంటుంది ప్రభుత్వం. గౌరవ ముఖ్యమంత్రి గారు దానికి ప్రత్యేకంగా సెక్రటరీని నియమించడం జరిగింది. అవన్నీ క్లియర్ చేయబోతున్నాము, ఇంకా కొన్ని సమస్యలు చెప్పారు. వీణవంక మండలానికి సంబంధించి కానీ, ఇతరత్రా గత ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ప్రొసీడింగ్స్ గానీ... అందరు సభ్యులకు చెబుతున్నాను. ఎన్నికలకు ముందు ప్రగతి నివేదన సభలు పెట్టినప్పుడు గౌరవ సభ్యులు కెటిఆర్ గారు ఏ నియోజకవర్గానికి వెళ్లినా దాదాపుగా 600, 700 కోట్ల రూపాయలు అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ ఇచ్చారు, నా నల్లగొండ నియోజకవర్గంలో కూడా రూ.850 కోట్ల అడ్మినిస్టేషన్ సాంక్షన్ ఇచ్చారు.

(ప్రధాన ప్రతిపక్ష సభ్యులు కేటీఆర్ గారి నుంచి అంతరాయం)

గౌరవ సభ్యులు కౌశిక్ రెడ్డి గారితోపాటు మా సభ్యులు కూడా అన్నారు, అన్నీ శాంక్షన్స్ ఉన్నాయి అన్నారు. ఎన్నికలకు నెల, రెండు నెలల ముందు ప్రగతి నివేదన సభలలో ఇచ్చిన అడ్మినిస్ట్రేషన్ శాంక్షన్ లక్ష కోట్ల రూపాయలపైనే ఉంటాయి. అవన్నీ ప్రారంభించాలని మీరు అడుగుతున్నారు కాబట్టి, వాటిలో ముఖ్యమైనవి తీసుకొని ప్రారంభమైన పనులు ఉంటే తప్పకుండా ప్రజలకు అవసరం ఉంటే ప్రారంభిస్తాము. ఉదాహరణకు నా నియోజకవర్గం గురించి చెప్పాను. రూ.895 కోట్ల అడ్మినిస్టేషన్ శాంక్షన్ ఇచ్చారంటే నేను మంత్రి కాగానే ఏ బడ్జెటులో నుంచి కేటాయించారని అన్ని శాంక్షన్ పేపర్లను తెప్పించాను. ఏ బడ్జెటు లేదు, ఏ అకౌంటు లేదు, శాంక్షన్ ఉండదు. ఇప్పుడు నేను ఏం చేయాలి, కేటీఆర్ గారు ఇచ్చి వెళ్లారు నన్ను కట్టమని అంటున్నారు, మన దగ్గర డబ్బులు లేవు. అందుకే తప్పకుండా ప్రారంభమైనవి, ముఖ్యమైనవి, ప్రజలకు సంబంధించినవి ఖచ్చితంగా టేకప్ చేస్తాము.

11.40
ఉ.

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): اسپیکر صاحب! آپ کا بہت بہت شکریہ جو آپ نے مجھے بات کرنے کا موقع دیا۔ میرا مسئلہ یہ ہے کہ آنے والا موسم برسات کا موسم ہے۔ آج سے چار سال پہلے ایک طوفانی بارش ہوئی تھی۔ اس وقت پرانے شہر میں کئی جگہوں پر 15-10 فٹ پانی جمع ہو گیا تھا۔ اس وقت میرا حلقہ یاقوت پورہ بھی متاثر ہوا تھا۔ پانی جمع ہونے کی اصل وجہ مناسب desilting کا نہ ہونا ہے۔ جب چندرائن گٹہ میں پانی جمع ہو گیا تھا اور کئی لوگوں کے کاروبار ختم ہو گئے تھے تو ہماری پارٹی کے فلور لیڈر نے ان کو دوبارہ کاروبار لگا کر دیا۔ جب آٹو والوں کے آٹوز خراب ہو گئے تھے تو ان کے آٹوز کو بنا کر دیا۔ اسی طرح کیبس والوں کو بھی کیبس بنا کر دیا۔ اس کے علاوہ گھر کا سارا سامان خراب ہو گیا تھا تو وہ بھی ان کو دیا۔ تو میں آپ سے یہ کہنا چاہتا ہوں کہ اگر پھر سے طوفانی بارش ہوتی ہے تو ہمارے پاس کیا mechanism ہے، ہمیں اس پر بھی غور کرنے کی ضرورت ہے۔ اگر آپ مناسب desilting کر دیں گے تو میں سمجھتا ہوں کہ اگر طوفانی بارش بھی آئے تو زیادہ نقصان نہ ہوگا۔ میرے حلقہ میں ایک مرکی نالہ بہتا ہے جو یاقوت پورہ ریلوے اسٹیشن کے پاس ہے۔ وہاں پر تین بنڈس ہیں جن میں سے دو بنڈس مکمل ہو گئے جبکہ ایک بنڈ ویسے ہی چل رہا ہے۔ تو میں یہ چاہتا ہوں کہ پورے کے پورے بنڈس مکمل ہونے چاہئیں۔ اسی طرح گنگا نگر نالہ کا کام چل رہا ہے جس کو بارش کے موسم سے پہلے مکمل کیا جانا ضروری ہے۔ ایسے ہی دبیر پورہ کا نالہ ہے۔ اس کو بھی بارش کے موسم سے پہلے مکمل کرنا بے انتہا ضروری ہے۔ جتنے بھی نشیبی علاقے ہیں وہاں پر proper desilting ہونا بہت ضروری ہے۔ میں آپ کے ذریعہ حکومت سے یہی خواہش کرنا چاہتا ہوں کہ اس مرتبہ حیدرآباد میں آپ کشتیوں کو چلنے نہ دیں۔ یہ شہر بہت خوبصورت شہر ہے جس کی آپ کو لاج رکھنا چاہئے۔ آپ نے مجھے جو موقع دیا ہے اس کے لئے میں آپ کا بہت بہت شکریہ ادا کرتا ہوں۔

جناب کومٹی ریڈی وینکٹ ریڈی (JANAB KOMATI REDDY VENKAT REDDY): صاحب! جعفر حسین صاحب نے جو کہا، اس کو نوٹ کر لیا گیا ہے۔ جب کے سی آر صاحب پہلی مرتبہ سی ایم بنے تھے تو انہوں نے ایک پریس میٹنگ منعقد کی تھی اور کہا تھا کہ اوپر سے گئے تو یہ حیدرآباد ہے بول کر معلوم کر سکتے، لیکن تھوڑی بارش آ جائے تو سڑکیں پورے lakes بن جاتے جن پر گاڑیوں کو نہیں چلایا جا سکتا۔ انہوں نے کہا تھا کہ یہ حیدرآباد کی حالت ہے۔ لیکن دس سال حکومت کرنے کے بعد بھی ان لوگوں نے ایک بھی storm water drain نہیں بنایا۔ کچھ دن پہلے کے ٹی آر صاحب نے ایس ٹی پی کے لئے ٹنڈر بلایا تھا مگر storm water drain ضروری ہے۔ ہم موسی ندی کے ساتھ ساتھ storm water drains بھی بنانے کی کوشش کریں گے چاہے وہ دبیر پورہ ہو، راج بھون ہو یا سی ایم صاحب کا گھر ہو۔ اس وقت کے سی آر صاحب کہتے تھے کہ راج بھون اور سی ایم کے گھر میں تھوڑی بارش آئے تو نالہ اور سمندر بن جاتا۔ ابھی بھی وہی حالت ہے۔ ہمارے ایم ایل اے صاحب نے بھی وہی کہا۔ ہم موسی ندی کے ساتھ ساتھ اس مسئلہ کو بھی حل کرنے کی کوشش کریں گے۔ شکریہ۔

శ్రీ దొంతి మాధవరెడ్డి :- అధ్యక్షా, మా నర్సంపేట నియోజకవర్గంలో ప్రధానంగా రెండు సమస్యలు నా దృష్టికొచ్చాయి. మొదటిది పోడు భూముల సమస్య. 2004 సంవత్సరం నుంచి 2014 సంవత్సరం వరకు రైతులకు పోడు భూముల హక్కు పత్రాలిస్తే అప్పుడు వారందరు బావులు తవ్వుకొని, బోర్లు వేసుకొని వ్యవసాయం చేసుకున్నారు. ఆ తదనంతరం 2014 సంవత్సరం నుంచి ఇప్పటివరకు బావులు తవ్వడానికి, బోర్లు వేయడానికి నిరాకరించి ఇబ్బందులు పెడుతున్నారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ వర్షాధారంతోనే పంటలు పండించుకోవాలి తప్ప బావులు గాని బోర్లు గాని వేసుకోవడానికి వీలు లేదనే విధంగా హక్కు పత్రంలో ఉన్నదని చెబుతున్నారు. 2004 సంవత్సరం నుంచి 2014 సంవత్సరం వరకు హక్కు పత్రాలు ఇచ్చిన వాటిలోనే వారు సేద్యం చేసుకునేందుకు బావులు తవ్వుకొని, బోర్లు వేసుకొని వాళ్లు సేద్యం చేసుకున్నారు కాబట్టి ఆయొక్క అధికారులకు ఆదేశాలిచ్చి ఆ బావులు తవ్వుకొని, బోర్లు వేసుకునే అవకాశం కల్పించాలని మీద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రెండవది తాగునీటి సమస్య. గత ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా వేసిన పైపులైన్ చాలా దూరం నుంచి వచ్చింది. డోర్నకల్, మహబూబాబాద్ నుంచి మా ప్రాంతానికి వచ్చే పైప్‌లైను మా యొక్క నియోజకవర్గంలోని ఖానాపూర్ హెడ్‌క్వార్టర్‌లో మిషన్ భగీరథ పైపు లీకేజీ అయినందున మా నియోజకవర్గంలో మొత్తం పదిహేను రోజులు నీళ్లు రాకుండా ఆగిపోయాయి. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో డీఫ్లోరైడ్‌కు కొన్ని రిజర్వాయర్‌లను నిర్మాణం చేసుకోవడం జరిగింది గాని మిషన్ భగీరథ పథకాన్ని అమలులోకి తెచ్చిన తరువాత గత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మాణం చేసిన రిజర్వాయర్లను పూర్తిగా పక్కకు పెట్టారు. కాబట్టి పబ్లిక్ హెల్త్ అండ్ వాటర్ గ్రిడ్ ఇంట్రా వాళ్లతో మాట్లాడితే ఇప్పుడు నిధులు లేవు, అయిదారు కోట్ల రూపాయల నిధులుంటే నర్సంపేట పట్టణానికి రెండు కిలోమీటర్ల సమీపంలో ఉన్న రిజర్వాయర్‌కు నాలుగైదు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే నర్సంపేట పట్టణానికి ప్రతిరోజు తాగునీరు అందించే అవకాశమున్నందున పబ్లిక్ హెల్త్ గాని వాటర్ గ్రిడ్ అధికారులతో గాని మాట్లాడి వారికి ఆదేశాలిచ్చి వచ్చే సమ్మర్ వరకు నీళ్లు సరఫరా చేసే విధంగా చర్యలు చేపట్టాలని మీద్వారా సంబంధిత శాఖకు విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- అధ్యక్షా, పోడు భూములకు సంబంధించి ఒక మంచి నిర్ణయం తీసుకున్నాం, దానిని అందరికీ వర్తించే విధంగా 2004 సంవత్సరం నుంచి 2014 సంవత్సరం వరకు ఇబ్బంది

లేకుండా వాళ్లు సాగు చేసుకున్నారు. 2014 సంవత్సరం నుంచి 2023 సంవత్సరం వరకు చాలా ఇబ్బంది పెట్టే విధంగా మహిళలు, గర్భిణీల మీద కేసులు పెట్టారు, కానీ మేం తప్పనిసరిగా పోడు భూముల సమస్యను పరిష్కరిస్తాము. ఇంకొకటి గౌరవ సభ్యులు చెప్పిన విధంగా ఆరు కోట్ల రూపాయలైనా 10 కోట్ల రూపాయలైనా నర్సంపేటకు తాగునీరు అందించే విధంగా రేపు సంబంధిత అధికారులను పిలిచి ఆ సమస్యను కూడా పరిష్కరిస్తామని గౌరవ సభ్యులకు మీద్వారా హామీ ఇస్తున్నాను.

శ్రీ పైడి రాకేష్ రెడ్డి:- అధ్యక్షా, నాకు మొదటిసారి ఈ శాసనసభలో మాట్లాడే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. మాలాంటి వాళ్లం ఈ శాసనసభ గ్యాలరీలో కూర్చుంటే చాలని అనుకున్నాం గాని మొదటిసారి శాఖసభకు ఎన్నికయ్యే అవకాశం కల్పించిన నా ఆర్మూరు నియోజకవర్గ ప్రజలకు మీద్వారా నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నా ఆర్మూర్ నియోజకవర్గం 2004 సంవత్సరం నుంచి 2013 సంవత్సరం వరకు ఎలా అభివృద్ధికి నోచుకోలేదో అదే మాదిరిగా గడచిన పది సంవత్సరాల నుంచి కూడా అలాగే అభివృద్ధికి నోచుకోలేదు.

మా ఆర్మూరు పట్టణంలో 2వేల మంది ఎస్.సి, ఎస్.టి అమ్మాయిలు కనీస వసతులు లేకుండా అద్దె కొంపల్లో, మురికి గుంటల పక్కన హాస్టళ్లలో ఉంటున్నారు. అది కూడా 200 మంది కెపాసిటీ ఉన్న అద్దె భవనంలో 600 మంది అమ్మాయిలు ఉంటున్నారు, అక్కడ బాత్రూంలు లేవు, బెడ్రూంలు లేవు. ఒక్క బెడ్రూంలో 40 మంది అమ్మాయిలు ఉంటున్నారు. ఈరోజు ఒక శుభవార్తను వార్తా పత్రికలో చూశాను. కొడంగల్‌లో వంద కోట్ల రూపాయలతో నమూనా ఇంటిగ్రేటెడ్ గురుకులం ఏర్పాటు అని చూశాను. మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకొచ్చేదేమంటే కొడంగల్ మాత్రమే మోడల్ కింద తీసుకోకుండా ఆ వంద కోట్ల రూపాయలలోనే మా ఆర్మూరు నియోజకవర్గాన్ని కూడా ఇంకొక్క మోడల్‌గా తీసుకొని 2వేల మంది ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ ఆడబిడ్డలకు కూడా మొదటిసారి అవకాశమివ్వాలని మీద్వారా కోరుతున్నాను.

రెండవది .. మా నియోజకవర్గంలో వంద పడకల ఆసుపత్రి ఉన్నది. అది పేరుకే వంద పడకల ఆసుపత్రి. కనీసం పది పడకలకు సరిపడినంత మంది డాక్టర్లు లేరు, నర్సులు లేరు, ఎక్విప్‌మెంట్లు లేవు, దీని గురించి గౌరవ మంత్రిగారు నిజామాబాద్ జిల్లాకు వచ్చినప్పుడు కూడా వారిని కలవడం జరిగింది. మాకు ఒక్క అంబులెన్స్‌నైనా ఇవ్వండని అడిగాను గాని ఇప్పటివరకు ఇవ్వలేదు. దీని గురించి రెండు నెలల నుంచి మంత్రులను అడుగుతున్నాను. ఇప్పటికైనా దయచేసి నా నియోజకవర్గంలోని వంద పడకల ఆసుపత్రికి కావలసిన డాక్టర్లను రిక్రూట్‌మెంటు చేయడంతోబాటు కావలసిన ఎక్విప్‌మెంట్లు కూడా ఇవ్వాలని కోరుతున్నాను.

మూడవది.. ఈ మధ్య కాలంలో గౌరవ ముఖ్యమంత్రి గారు మరియు భారీ పరిశ్రమల శాఖ మంత్రిగారు దావోస్ పర్యటనకు వెళ్లిన సందర్భంగా మన రాష్ట్రానికి 40వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. ఇది రాష్ట్ర ప్రభుత్వానికి ఒక కొత్త అధ్యాయమని అనుకుంటున్నాను. మా లక్కంపల్లిలో సెజ్‌ను ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క ఇండస్ట్రీ రాలేదు. దీని ద్వారా ఏదైతే విదేశాలు కావచ్చు లేదంటే మిగతా రాష్ట్రాల నుంచి పారిశ్రామికవేత్తలు వచ్చినప్పుడు మన ఉమ్మడి పది జిల్లాలకు సుమారు 40వేల కోట్ల రూపాయలలో 20వేల కోట్ల రూపాయలను హైదరాబాదులో కాకుండా ఇతర జిల్లాలలో కూడా ఇరవై శాతం చొప్పన ఒక్కొక్క జిల్లాలో పెట్టుబడులు పెట్టే విధంగా ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. గడచిన ఇరవై, ముప్పై సంవత్సరాల నుంచి మన రాష్ట్రానికి ఏ పెట్టుబడిదారుడు వచ్చినా కేవలం హైదరాబాదులోనే పెట్టుబడులు పెట్టడానికి కారణం అవుటర్ రింగ్‌రోడ్డు కావచ్చు, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కావచ్చు ఇక్కడున్న ఇన్‌ఫ్రా కావచ్చు అని తెలియజేస్తున్నాను. గ్రామాలలోని యువత మత్తు పదార్థాలకు బానిస అవుతున్నారు. ఒక గ్రామంలో 434 మంది యువకులు ఉద్యోగాలు లేక పరిశ్రమలు లేక కుటీర పరిశ్రమలు లేక యువత మత్తుకు బానిసలవుతున్నారు. ఎందుకంటే ఇప్పుడు మన రాష్ట్రంలో యువ ముఖ్యమంత్రి, డైనమిక్ ముఖ్యమంత్రి ఉన్నందున కనీసం ఇప్పుడున్న

ముఖ్యమంత్రిగారైనా పెట్టుబడుల గురించి ఆలోచించి ప్రతి జిల్లాకు పెట్టుబడులు వచ్చే విధంగా చూడాలి. నేను 1999 సంవత్సరం నుంచి ఈ రాష్ట్రప్రభుత్వాలను గమనిస్తున్నాను. ఏ పెట్టుబడి దారుడు మన రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి వచ్చినా ఫ్యాబ్ సిటీ అంటారు, అవుటర్ రింగ్ రోడ్డు పక్కన భూమి కావాలని అంటారు, షాద్‌నగర్ అంటారు, మరి మా జిల్లాలకు చెందిన యువత ఏం కావాలి? ఆదిలాబాద్ జిల్లాలోని లంబాడి గూడేల పిల్లల పరిస్థితి ఏంటి?

11.50 ఉ. అధ్యక్షా, అలాగే పాఠశాలలు మరియు వసతి గృహాల గురించి ఆలోచిస్తే, ఈమధ్య రెండు మాసాల నుండి పాఠశాలలు మరియు వసతి గృహాలను నేను సందర్శించడం జరుగుతోంది. వాటిలో ఎటువంటి మౌలిక వసతులు లేవు. మన ఊరు-మన బడి కార్యక్రమం కింద కొన్ని పనులు జరిగాయి, కొన్ని జరగలేదు. 90 శాతం పనులు జరగలేదనే చెప్పుకోవచ్చు. పనులు జరగకపోవడానికి కారణం ఏమిటని అడిగితే ఎక్కువ శాతం బిల్స్ రావడం లేదని చెబుతున్నారు.

అలాగే సిసి రోడ్స్, డ్రైనేజీ, ఎన్ఆర్ఈజిఎస్ పనులకు కూడా నిధులు రావడం లేదని అంటున్నారు. గ్రామాల్లో ముఖ్యమైన మౌలిక వసతులు అవే. అలాగే కొత్త ప్రభుత్వం రాగానే మా దగ్గర కొన్ని సాగునీటి ప్రాజెక్టుల పనులు ఆగిపోయాయి. ఆయా పనుల గురించి సాగునీటి పారుదల శాఖా మాత్యులను కలవడం జరిగింది. గుంజిలి, కంటమ్, మచ్చర్లకు సంబంధించిన పనులు కొన్ని ఉన్నాయి. వాటి ద్వారా పచ్చటి పొలాలు నిండుగుండాలంటే ఇలాంటివి ఆపకండి. కాబట్టి, ఆయా పనులు వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఆర్మూర్‌లోని బస్ స్టాండ్‌ను నేను చిన్నగా ఉన్నప్పుడు నిర్మించడం జరిగింది. మా తాత, ముత్తాతలు దానికి కొంత భూమి ఇస్తే, గత ప్రభుత్వంలోని శాసనసభ్యుడు అందులో కొంత భూమిలో షాపింగ్‌మాల్ నిర్మించుకోవడం జరిగింది. నేను ఎమ్మెల్యే అయిన తరువాత సంబంధిత సంస్థల్ని ప్రెజర్ చేస్తే దాదాపు మూడున్నర కోట్లు ఈ ప్రభుత్వం వసూలు చేసింది, సంతోషం. ఇంకా నాలుగున్నర కోట్లు వసూలు చేయాల్సి ఉంది. కాబట్టి, మా తాత, ముత్తాతలు ఏది కోరుకున్నారో ఆవిధంగా ఈ ఎనిమిది కోట్ల రూపాయలతో ఒక మోడల్ బస్ స్టాండ్ నిర్మించాలని కోరుతున్నాను. ఎలాగైతే ప్రైవేట్ కార్పొరేషన్స్ అభివృద్ధి చేస్తున్నారో, ఆవిధంగా ఒక కార్పొరేషన్‌ను క్రియేట్ చేసి ఒక మోడల్ బస్ స్టాండ్ నిర్మించి, తెలంగాణకు తలమానికంగా ఈ షాపింగ్ మాల్‌ను ఉంచాలని కోరుతున్నాను.

అధ్యక్షా, మొదటిసారి శాసనసభ్యునిగా ఎన్నికైనందుకు ప్రొటోకాల్ సిస్టమ్‌లో చాలా అవమానపాలు అవుతున్నాం. ప్రతీకారం ప్రతికారమే కోరుకుంటుంది. ఇంతకుముందు ఉన్న ప్రభుత్వం మీ మీద కక్ష తీసుకుంది ఫరవాలేదు. కానీ, మేము మొదటిసారి శాసనసభ్యులుగా ఎన్నికైనాము. మేము మొదటిసారి వచ్చాం, మామీద పగబడితే ఎట్లా? మహాత్ముడు కలలుగన్న గ్రామ స్వరాజ్యంలో నా నియోజకవర్గంలో 40 గ్రామ పంచాయతీలకు భవనాలు లేవు, వాటిని నిర్మించాలని తిరుగుతున్నాను. ప్రొటోకాల్ పాటించాలని, ప్రజాప్రతినిధులుగా మాకు తగిన గౌరవం ఇప్పించాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు మాట్లాడుతూ, పాఠశాలలు మరియు గురుకుల వసతి గృహాల గురించి ప్రస్తావించడం జరిగింది. నిన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు దాదాపు 2000 గురుకుల ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందించడం జరిగింది. అరకొర సౌకర్యాలతో ఉన్న గురుకుల పాఠశాలల గురించి నేను ముఖ్యమంత్రి గారితో ప్రస్తావించగా, గురుకుల వసతి గృహాల కాంప్లెక్స్ కొడంగల్‌లో ఏవిధంగానైతే చేపట్టబోతున్నామో, 119 నియోజకవర్గాల్లో కూడా అదేవిధంగా చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి గారు పెద్ద నిర్ణయం తీసుకున్నారు.

బాలురు గానీ, బాలికలు గానీ ఒక గదిలో ఇరవై నుండి ఇరవై ఐదు మంది ఉంటున్నారు. పేదవారు ఉండేది, కుల-మతాలకు అతీతంగా నిర్మించాలనే గౌరవ ముఖ్యమంత్రి గారి నిర్ణయం, ఆకాంక్ష మేరకు తెలంగాణ గురుకులాల్లో చదివే పిల్లల పక్షాన మరియు పిల్లల తల్లితండ్రుల పక్షానా వారికి కృతజ్ఞతలు

తెలియజేసుకుంటున్నాను. గౌరవ సభ్యులు చెప్పిన విషయాలన్ని నోట్ చేసుకోవడం జరిగింది. అలాగే టిఎస్ ఆర్టీసీని కూడా కాపాడుకుంటాం. ఎవరికీ లీజులు ఇచ్చేది లేదు. మొన్ననే కొన్ని బస్సులు కొనుగోలు చేయడం జరిగింది. మరో వెయ్యి కొత్త బస్సుల కొనుగోలుకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అందులో భాగంగా ఇప్పటికే 18కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేశారు. ఆర్మూర్ నియోజకవర్గ మాజీ సభ్యుడికి సంబంధించి మీరు వార్తా పత్రికల్లో చూశారు. దానిమీద కూడా చర్యలు తీసుకుంటున్నాం.

శ్రీ డి. శ్రీధర్ బాబు :– అధ్యక్షా, మీరు ఇప్పటికే గౌరవ సభ్యుల నియోజకవర్గాలకు సంబంధించిన అంశంపై గానీ, రాష్ట్రానికి సంబంధించిన అంశంపై గానీ, ఏదో ఒక అంశంపై మాత్రమే ప్రస్తావించాలని కోరారు. జీరో అవర్ పూర్తి కాగానే, బలహీన వర్గాల సంక్షేమానికి సంబంధించిన మంత్రివర్యులు శ్రీ పొన్నం ప్రభాకర్ గారు చాలా ముఖ్యమైన తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నారు. దాని తదుపరి వైట్ పేపర్ కూడా ఉంది. ఎందుకంటే ఇది ఒక ఆనవాయితీ కావద్దని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:– నియోజకవర్గానికి సంబంధించిన ఒకే ఒక్క సమస్యను ప్రస్తావించాలని చాలా సార్లు గౌరవ సభ్యులందరికీ తెలియజేయడం జరిగింది. మూడు, నాలుగు సమస్యలు మాట్లాడటం వల్ల సమయం చాలా అవుతుంది. ప్రస్తుత శాసనసభలో కొత్త సభ్యులు చాలామంది ఉన్నారు. వారి నియోజకవర్గాలకు సంబంధించిన సమస్యలను సభలో ప్రస్తావించడానికి వారికి అవకాశం కల్పించాలని బిఏసి సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి గారు, ఎల్ఏ మంత్రి వర్యులు నిర్ణయం తీసుకోవడం వల్ల ఈ అవకాశం కల్పించడం జరిగింది. కాబట్టి, ఈ అవకాశాన్ని గౌరవ సభ్యులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కాలె యాదయ్య :– అధ్యక్షా, మా చేవెళ్ల నియోజకవర్గం ఈసీ–మూసీ నదుల మధ్యన క్యాచ్‌మెంట్ ప్రాంతంలో ఉంది. స్వాతంత్ర్యం వచ్చి ఇప్పటికీ 70 సంవత్సరాలైనా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు కూడా ఈసీ మీద, మూసీ మీద బ్రిడ్జీలు లేక ఆయా గ్రామాల మధ్య రాకపోకలకు అనేక ఇబ్బందులు ఉండేది. అందుకు గత ప్రభుత్వంలో అప్పుడున్న ముఖ్యమంత్రి కెసిఆర్ గారు 10 బ్రిడ్జీలకు మంజూరు ఇవ్వడం జరిగింది. అందులో రెండు బ్రిడ్జీలు పూర్తయ్యాయి, నాలుగు బ్రిడ్జీలు నిర్మాణంలో ఉన్నాయి, మిగిలిన బ్రిడ్జీలు షాబాద్‌లో ఈసి–మూసీ నదీ మధ్యన ఉన్నాయి. కాబట్టి, వీటిని కూడా పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. బ్రిడ్జీల పనులు మంజూరైనా కూడా పనులు రద్దు చేస్తున్నట్లుగా తెలిసింది. కాబట్టి, 60, 70 సంవత్సరాల నుండి ప్రజలకు రాకపోకలకు ఇబ్బందులున్న గ్రామాల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ఆయా పనులను వెంటనే పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

84 గ్రామాలకు గుదిబండలాగా ఉన్నటువంటి సమస్య ఈ జి.ఓ.నెం.111. గత ప్రభుత్వంలో ఈ జి.ఓ.111ను ఎత్తివేసి జి.ఓ.నెం.69ను తీసుకురావడం జరిగింది. దానికి సంబంధించి కొత్తగా మాస్టర్ ప్లాన్ తయారు చేస్తున్నారని తెలిసింది. కొడుకు పెళ్లికో, బిడ్డ పెళ్లికో ఈ భూమి అమ్ముకునే పరిస్థితి లేదన్న సందర్భంలో ఈ జి.ఓ.నెం.111ను రద్దు చేసి జి.ఓ.నెం.69ను తీసుకురావడం జరిగింది. ఈ జి.ఓ.పై కూడా అక్కడి ప్రజలకు కొన్ని అపోహలున్నాయి. ఆ అపోహలు తొలగించడానికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోబోతుందో తెలియజేయాలని కోరుతున్నాను.

12.00 మ.

అదేవిధంగా ఓడిపోయిన ఎంఎల్ఏలకే అన్ని పనులు ఇస్తున్నారని చెపుతున్నారు. ఇది అందరికీ తెలుసు. చాలా గ్రామాలకి పనులు ఇచ్చిన తరువాత.. గతంలో ముఖ్యమంత్రిగారు ఏ పార్టీ అని అడగకుండా అందరినీ గౌరవించే విధంగా ఎక్కడా లేని విధంగా కార్యక్రమాలు చేపించారు. మరి ఇప్పుడేమో కొత్తగా ఓడిపోయిన ఎంఎల్ఏలకే ఇన్‌చార్జ్ ఇస్తామని చెపుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం ..(మైక్ కట్)

శ్రీ కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి:– గౌరవ సభ్యులు యాదయ్యగారు చెప్పిన అంశాన్ని నోటు చేసుకున్నాము. తప్పకుండా సంబంధిత డిపార్టుమెంటుకు పంపించడం జరుగుతుంది.

శ్రీ జి.వినోద్:- అధ్యక్షా, మొదటిసారిగా సభలో ఈరోజు మాట్లాడటానికి నాకు అవకాశం దొరికింది. థాంక్యు సార్. ప్రత్యేకంగా మా బెల్లంపల్లి నియోజకవర్గంలో మన కాంగ్రెస్ పార్టీ నుంచి 30 ఏళ్ళ దాకా ఎవరూ రిప్రజెంటేటివ్ లేరు. ఇప్పుడు నాకు ప్రజలకు సేవ చేయడానికి ఒక అవకాశం దొరికింది. పదేళ్ళ నుంచి ఉన్న సంగతి టిఆర్ఎస్ సోదరులందరికీ తెలుసు, రూపాయి అభివృద్ధి అక్కడ జరగలేదు. ఇప్పుడు అభివృద్ధి చేయడానికి అవకాశం వచ్చిన తరువాత నేను మా ముఖ్యమంత్రిగారికి రిక్వెస్టు చేసేది ఏమిటంటే, అక్కడ చాలా బాధలు ఉన్నాయి.

ముఖ్యంగా త్రాగునీటి సమస్య. అక్కడ దాదాపు 90 కిలోమీటర్ల దూరం నుంచి నీళ్ళు వస్తున్నాయి. పెద్దలు రాజశేఖర రెడ్డిగారు ఉన్నప్పుడు గోదావరి నీళ్ల తీసుకురావడానికి మందమర్రికి, బెల్లంపల్లికి ప్రత్యేకంగా పైపులైన్లు వేశారు. ఇప్పుడేమో అది ఆపి, 90 కిలోమీర్ల దూరం నుంచి తెస్తున్నారు. ఇదేమో 30 నుంచి 40 కిలోమీటర్ల దూరం ఉంటుంది. తొందరగా దీన్ని మంజూరు చేస్తే బెల్లంపల్లి ప్రజలకి ఉపయోగకరంగా ఉంటది.

అలాగే డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. మునిసిపాలిటీలో ఒక్క రూపాయి లేదు. మొత్తం మురికి వాసన వస్తుంది. అక్కడ రోడ్లు ఏపరిస్థితుల్లో ఉన్నాయో ఒక్కసారి వచ్చి చూస్తే తెలుస్తుంది. వేమనపల్లి, నెన్నాల్ పోతుంటే అక్కడ జనాలు ఎలా బ్రతుకుతున్నారో దేవునికెరుక. It is in such a bad shape. దాన్ని ఇంప్రూవ్ చేసే బాధ్యత మనందరికీ ఉన్నది. అదిలాబాద్ జిల్లానే బాక్వార్డ్ జిల్లా. There is no development at all. దాన్ని ముందుకు తీసుకుపోవడానికి స్వర్గీయ పెద్దలు రాజశేఖర రెడ్డి గారు మా నాన్న గారితోపాటూ ప్రాణహిత చేవెళ్ళ ప్రాజెక్టును ఇనాగురేట్ చేసినపుడు.. అప్పుడు నేను మంత్రిగా ఉన్నాను. ఆరోజు ఇనాగురేషన్ చేసి ఒక ప్రాజెక్టుకు గైడ్‌లైన్స్ తయారు చేస్తుంటే సస్యశ్యామలంగా చేవెళ్ళ వరకు ఏఏ కార్యక్రమాలు చేస్తారో అనుకున్నాను. ఆరోజు 37,000 కోట్లు కేటాయించిన విషయం మీఅందరికీ తెలిసిందే, అది ఈరోజు రూ.1,27,000 కోట్లకు వచ్చింది. తుమ్మడిహట్టి నుంచి మా బెల్లంపల్లికి కాస్త డైరెక్షను మార్చి నీళ్ళు ఇప్పిస్తే అక్కడ ఉన్న రైతు సోదరులకు ఉపయోగకరంగా ఉంటది.

పోడు భూముల గురించి మా సోదరులందరూ చెప్పారు. ఆ సమస్యను పరిష్కరించవలసి ఉంది. మా దగ్గర హాస్పిటల్ ఒకటి స్టార్ట్ చేశారు. దాదాపు 100 బెడెడ్ ఆసుపత్రి. అక్కడ కేవలం 20 నుంచి 30 మంది సిబ్బంది మాత్రమే ఉన్నారు. ఆ సమస్యని కూడా పరిష్కరించవలసి ఉంది. చాలా విషయాలు ఉన్నాయి. నేను మాట్లాడితే చాలా టైం పడుతుంది. మీరు చెప్పినట్లే ఈ రెండు మాటలే చెపుతున్నా. నెక్స్ట్ టైం అవకాశం ఇచ్చినపుడు మాట్లాడుతాను. థాంక్యు.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- వినోద్ గారు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను. తప్పకుండా సంబంధిత శాఖ వారికి పంపించి చర్యలు చేపడతాము.

శ్రీ పట్లోళ్ళ సంజీవ రెడ్డి:- అధ్యక్షా, సమావేశాలు ప్రారంభమైన రోజునుంచీ అడుగుతావుంటే ఈరోజు మాట్లాడటానికి అవకాశం వచ్చింది. మా నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గం కర్ణాటక, మహారాష్ట్ర బోర్డర్‌లో ఉంటుంది. ఇది చాలా వెనుకబడ్డ ప్రాంతం. కాకపోతే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అక్కడ ఎక్కువ అభివృద్ధి సాధించడం జరిగింది. గత పది సంవత్సరాల నుంచి అభివృద్ధి కేవలం మాటలకే పరిమితమైంది కానీ చేతలకు పరిమితం కాలేదు. రాజశేఖర రెడ్డిగారు, కిరణ్‌కుమార్ రెడ్డి గార్ల హయాంలో చాలా అభివృద్ధి అక్కడ జరిగింది. ప్రత్యేక తెలంగాణ వచ్చిన తరువాత మిగులు బడ్జెట్ రాష్ట్రంలో కూడా అభివృద్ధికి నోచుకోలేకపోయింది.

ముఖ్యంగా ఇక్కడ చాలా మంది ఎస్.టి సోదరులుంటారు. నిన్ననే సేవాలాల్ జయంతి జరిగింది అధ్యక్షా. నర్సాపూర్ తరువాత ఎక్కువ మంది ఎస్.టి సోదరులు ఉన్నది నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలోనే. వారు జీవనోపాధి గురించి ప్రతి సంవత్సరం వలసలు వెళుతుంటారు. ఎస్.టి సోదరులే కాకుండా ఇతరులు కూడా చాలా మంది కర్ణాటకకు, మహారాష్ట్రకు లేదా ఇక్కడ పటాన్‌చెరువు ప్రాంతాలకు వలసలు వెళుతుంటారు. ప్రతి ఎలక్షన్లలో 40,50 వేల ఓటర్లను వలసలుగా వెళ్ళిన వాళ్లను తెప్పించడం జరుగుతుంది. అది గమనించాలి అధ్యక్షా. గత ప్రభుత్వం వలసలను నివారిస్తాము మాకు అవకాశం ఇవ్వండని చెప్పడం జరిగింది. అయినా ఎక్కడ వేసిన

గొంగళి అక్కడే ఉంది. వలసలను నివారించడానికి ఇక్కడ జీవనోపాధి అవకాశాలు పెంచడానికి పరిశ్రమలను తీసుకురావాలి. పరిశ్రమలు కేవలం పట్టణాలకే పరిమితమవుతున్నాయి. Rural Industrial Policy గురించి మొన్న ముఖ్యమంత్రిగారు చెపుతున్నారు. పరిశ్రమల వికేంద్రీకరణ గురించి చెప్పారు. దాని గురించి తప్పకుండా ఆలోచించాలి. గ్రామాలల్లో పరిశ్రమలు నెలకొల్పే విధంగా చూడాలని కోరుతున్నాను.

నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గంలో ఒక్కటే మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు ఉంది. దాన్ని ఇంకా అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే గతంలో రాజశేఖరరెడ్డిగారు ప్రతిపాదించింది ఫ్లడ్‌ఫ్లో కెనాల్‌ని 180 కోట్ల రూపాయలతో అప్పుడు ప్రతిపాదించారు. తరువాత కిరణ్‌కుమార్ రెడ్డిగారు పనులు చేశారు. ఆ తరువాత గత ప్రభుత్వంలోని మంత్రివర్యులు హరీష్‌రావుగారు కూడా దాన్ని రూ.200 కోట్లకు పెంచి ప్రతిపాదించడం జరిగింది. కానీ ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది. అది పూర్తయితే ఇంకా ఎక్కువ ఆయకట్టు కొనసాగే విధంగా అన్ని చెరువులు నిండటానికి అవకాశం ఉంటుంది.

సింగూరు బ్యాక్‌వాటర్ పైన మంజీర నదిపైన ఐదారు లిఫ్ట్ ఇరిగేషన్లు ఉన్నాయి. ఇప్పటి వరకు అవి ఉపయోగకరంగా లేవు. గత ప్రభుత్వాలు కొంత నిధులను కేటాయించడం జరిగింది. కానీ ఇప్పుడు కొత్త సిస్టం వచ్చింది. ఇరిగేషన్ అధికారులతో మాట్లాడితే దానికి ఇంటర్నల్ పైప్ లైన్స్‌ద్వారా వేస్తే ఇరిగేషన్‌కి సాధ్యపడుతుందని చెపుతున్నారు. మళ్ళీ దానికి బడ్జెట్ కేటాయించి ఆ లిఫ్ట్ ఇరిగేషన్లను ఉపయోగించే విధంగా చర్యలు తీసుకోవాలని చెపుతున్నాను.

మా ప్రాంతం విద్యాపరంగా చాలా వెనుకబడి ఉంది. అక్కడ ఒక మోడల్ డిగ్రీ కాలేజీ వుంది. ఒక పి.జి కాలేజీని కూడా మంజూరు చేయాలని మీద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళుతున్నాను. విద్యాపరంగా మహిళలు చాలా ముందుకు వస్తున్నారు. ఒక మహిళా పాలిటెక్నిక్‌తోపాటూ ఒక ఐటిఐని కూడా అక్కడ ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాను. విద్యాపరంగా మాకు చాలా అన్యాయం జరిగింది.

కొత్త జిల్లాల ప్రకారం డిఎస్‌సి వేయకుండా పాత జిల్లాల ప్రాతిపదికన డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేయడం వల్ల సంగారెడ్డి జిల్లాకు ముఖ్యంగా నారాయణ్‌ఖేడ్ నియోజకవర్గానికి టీచర్ల ఉద్యోగాలు రాకుండా పోయాయి. ఎన్నో టీచర్ వేకెన్సీలు ఉన్నాయి. అప్పుడు సిద్దిపేటకే లాభం చేకూరడం జరిగింది. దీన్ని తమరు దృష్టిలో ఉంచుకుని డిఎస్‌సిలో ఎక్కువ ఉపాధ్యాయ పోస్టులను నారాయణ్‌ఖేడ్‌కు కేటాయించాలని కోరుతున్నాను.

పంచాయితీ, ఇరిగేషన్, ఆర్ అండ్ బి డిపార్టుమెంట్స్‌లో కేవలం ఒక్కరే డెప్యూటీ డిఇ ఉన్నారు. అన్నీ పనులు ఆయనే చూసుకుంటున్నారు. ఎఇ పనులు డిఇ పనులు అన్నీ ఆయన చేస్తున్నారు. ఒక్కొక్క పంచాయితీరాజ్ ఎఇ గారికి నాలుగు మండలాలు ఇన్‌చార్జ్ ఇవ్వడం జరిగింది. దీనిపై సంబంధిత మంత్రిగారు దృష్టి సారించి ఎక్కువ కేడర్ ఇవ్వాలని కోరుతున్నాను.

మా ప్రాంతంలో ఒకటే ఏరియా ఆసుపత్రి ఉంది. గతంలో కిరణ్‌కుమార్ రెడ్డిగారు వంద పడకల ఆసుపత్రి ఇచ్చారు. వంద పడకలు ఇప్పుడు సరిపోతలేవు. దానికి తగ్గ అకామిడేషన్ కూడా లేదు. అకామిడేషన్ పెంచి, అదనంగా ఇంకో 50 బెడ్‌లు ఏర్పాటు చేయాలని చెపుతున్నాను.

చివరగా తడకల్ మండలం ఏర్పాటు గురించి చాలా దీక్షలు చేయడం జరిగింది. గత ప్రభుత్వం కూడా హామీ ఇచ్చింది, జి.ఒ కూడా విడుదల చేయడం జరిగింది. తడకల్ మండలాన్ని కూడా ఏర్పాటు చేయాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

పెద్ద శంకరంపేట మండలం మెదక్ జిల్లాలో ఉంది. మిగతా మండలాలన్నీ సంగారెడ్డి జిల్లాలో ఉన్నాయి. అడ్మినిస్ట్రేషన్ పరంగా చాలా ఇబ్బంది అవుతుంది. పెద్ద శంకరంపేట మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలిపే విధంగా తమరు కృషిచేయాలని చెపుతున్నాను.

కేడర్ స్ట్రెంత్ ఆసుపత్రులలో ఎక్కడా లేదు. ఎ.ఎన్.ఎం పోస్టుల ఖాళీలు చాలా ఉన్నాయి. ఇటీవల ప్రభుత్వం స్టాఫ్ నర్సుల పోస్టులను రిక్రూట్ చేయడం జరిగింది. అందుకు నేను ప్రభుత్వానికి ధన్యవాదాలు

తెలుపుతున్నాను. అయినా కూడ ఇంకా చాలా ఖాళీలు ఉన్నాయి. కనీసం కాంట్రాక్టు పద్ధతిలో అయినా ఎ.ఎన్.ఎంలను అపాయింట్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- సార్, గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకున్నాను. ముఖ్యంగా నిరుద్యోగ సమస్య మీద .. వారి నియోజకవర్గంలో ఎక్కువ ట్రైబల్స్ ఉన్నారు, వారికి జీవనోపాధి కల్పించాలని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ మధ్యలో రెగ్యులర్‌గా రివ్యూ చేస్తున్నారు. నిమ్జ్‌ని అప్‌డేట్ చేసి కొత్త పరిశ్రమలు తీసుకొచ్చినట్లయితే అక్కడున్న ట్రైబల్స్‌కి, నిరుద్యోగులకు ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఇంకా వారు చెప్పిన ఆసుపత్రి సిబ్బంది గురించి కానీయండి, పంచాయితీ రాజ్, ఆర్ అండ్ బి శాఖలలో కూడా ఖాళీలు చాలా వున్నాయని చెప్పారు. అవన్నీ నోట్ చేసుకున్నాం. త్వరత్వరగా పరిశీలించడం జరుగుతుంది.

12.10 మ.

جناب میر ذوالفقار علی (JANAB MIR ZULFEQAR ALI): عالی جناب اسپیکر صاحب! میں سب سے پہلے آپ کا شکریہ ادا کرتا ہوں کہ آپ نے مجھے یہاں پر بولنے کا موقع دیا۔ میں آپ کے ذریعہ سی ایم صاحب کو اس بات کی طرف توجہ دلانا چاہتا ہوں کہ ماہ رمضان شروع ہونے کے لئے ایک مہینہ سے بھی کم وقت ہے۔ آج شہر حیدرآباد کے تمام ٹرانسفارمرس کو enhance کرنے کی ضرورت ہے کیونکہ رمضان میں برقی زیادہ استعمال ہوتی ہے۔ اگر کرنٹ چلا جاتا ہے تو روزہ داروں کو تکلیف ہوتی ہے کیونکہ اس بار رمضان گرما کے موسم میں آرہا ہے۔ آپ تمام ٹرانسفارمرس کا جلد سے جلد maintenance کروائیے۔ اسی طرح آپ کیبلس وغیرہ کا بھی کام کروائیے تاکہ روزہ داروں کو کوئی تکلیف نہ ہو۔ شکریہ۔

جناب کومٹی ریڈی وینکٹ ریڈی (JANAB KOMATI REDDY VENKAT REDDY): صاحب! ہمارے سی ایم صاحب، جناب پونم پربھاکر صاحب اور شہر کے In charge Minister! اسمبلی کے اس سیشن کے بعد شہر کے تمام ایم ایل ایز کے ساتھ میٹنگ منعقد کرنے والے ہیں۔ چاہے کرنٹ کا مسئلہ ہو، پانی کا مسئلہ ہو یا کوئی اور مسئلہ ہو، رمضان شروع ہونے ایک مہینہ سے بھی کم وقت ہے، اس کے لئے سارے انتظامات اچھے طریقہ سے کئے جائیں گے۔

శ్రీ బీర్ల ఐలయ్య :- మా ఆలేరు ప్రాంతం పూర్తిగా సాగునీటికి, తాగు నీటికి నోచుకోని ప్రాంతం. గతంలో రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గంధమల్ల ప్రాజెక్టుని ప్రతిపాదించారు. అదే విధంగా బస్వాపూర్ 0.8 టిఎంసి చేస్తే, సుమారు 1 లక్షా, 80 వేల ఎకరాల ఆయకట్టు ప్రతిపాదించారు. ఈ ప్రాజెక్టుని గత తొమ్మిదిన్నర సంవత్సరాలుగా పూర్తిగా నిర్వీర్యం చేసి, 2017లో స్వయంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌గారు 9.8 టిఎంసీని ఆమోదించి, రూ. 7.19 కోట్లు కేటాయించినప్పటికీ, ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా, గంధమల్లను పూర్తిగా నిర్వీర్యం చేసి, వాళ్ల స్వలాభం కోసం బస్వాపూర్ రిజర్వాయర్‌ను పెంచుకుని 2017 సంవత్సరంలోఆలేరు, భువనగిరిని పూర్తిగా నిర్వీర్యం చేసి, నీళ్లను పూర్తిగా సూర్యాపేటకు తీసుకుపోయారు. గతంలో 0.8 టిఎంసీ ఉన్నదానిని 11.3 టిఎంసీగా కేటాయించి, ఏ మాత్రం ఆయకట్టు లేకుండా దీన్ని వల్ల స్వలాభం కోసం పెంచి, సూర్యాపేటకు నీళ్లు పోవడం కోసం ఈ ప్రాజెక్టును చేశారు.

ఈ ప్రాజెక్టు కట్టడం వలన బస్వాపూర్, తిమ్మాపూర్, గంధమల్ల, రుస్తాపూర్, చౌక్లాపూర్, లప్పనాయక్ తండా పూర్తిగా ముంపు గ్రామాలై, ఆ గ్రామ ప్రజలు అక్కడనుండి వెళ్లి పోవలసిన పరిస్థితి వచ్చింది. దానికి ఇప్పటికే రూ.1250 కోట్లు ఖర్చుపెట్టారు, ఇంకా రూ.450 కోట్లు కావాలి. దాని వలన మా ప్రాంతంలో ఒక్క ఎకరానికి కూడా నీళ్లు రాక, ఐదు గ్రామాల ప్రజలు పూర్తిగా వెళ్లిపోవడం జరిగింది. అదే విధంగా గంధమల్ల ప్రాజెక్టు కడితే సువారు పది మండలాలు సస్యశ్యామలం అవుతాయి. ఇప్పుడు మన ప్రభుత్వంలోనైనా గంధమల్లకు నిధులిచ్చి, మా ప్రాంతాన్ని కాపాడవలసిందిగా కోరుతున్నాను.

అదే విధంగా తెలంగాణ తిరుపతి అయిన యాదాద్రి అభివృద్ధి పేరుమీద సుమారు వెయ్యి, పన్నెండు వందల కుటుంబాలు నిర్వాసితులై, ఉపాధి లేకుండా పోయాయి. వాళ్లు భూములు కోల్పోయారు. షాపులు, ఇండ్లు కోల్పోయారు. వాళ్లకి ఎలాంటి ఉపాధి లేదు. ఆ ప్రాజెక్టు కొరకు రూ.1400 కోట్లు ఖర్చుపెడితే, అందులో యాభై శాతం నిధులు వాళ్ల స్వలాభం కొరకు వెళ్లినాయి. దయచేసి ఈ విషయంలో మన గౌరవ ముఖ్యమంత్రిగారు జ్యుడిషియల్ ఎంక్వైరీ వేయాలని కోరుతూ, ఆ నిధులను ఎటు మళ్లించారో విచారించాలి, అలాగే టెండర్లు లేకుండా వాళ్ల మనుషులకి కాంట్రాక్టులు అప్పచెప్పారు కాబట్టి ఈ విషయంలో జ్యుడిషియల్ ఎంక్వైరీ చేయించాలని కోరుతున్నాను.

షాపులు కోల్పోయి, ఉపాధి పోగొట్టుకున్న ఆ ప్రాంతవాసులకి ఉపాధి కల్పించవలసిన బాధ్యత మన ప్రభుత్వం పైన ఉంది. అలాగే గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు సైదాపురంలో 329 సర్వే నెంబర్‌లో 63 ఎకరాలు కేటాయిస్తే కనీసం ఒక్కరికి కూడా ఒక్క ప్లాటు ఇవ్వకుండా, వాళ్లకి ఏ విధమైన నష్టపరిహారం కూడా ఇవ్వకుండా భూమిని గుంజుకున్నారు కాబట్టి వాళ్లకు కూడా న్యాయం చేయవలసిందిగా మీ ద్వారా కోరుతున్నాను.

మా ఆలేరు ప్రాంతంలో సమస్యలు ఎక్కువగా తిష్టవేసినాయి. మా ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు. ఏమన్నా అంటే యాదాద్రి పేరు మీద వాళ్ల కుటుంబమే బతికింది తప్ప, మా ప్రాంతంలో ఎవరికీ ఉపాధి దొరకలేదు. ఏమన్నా అంటే పరిపాలనా సౌలభ్యం కోసం తండాలను, గూడాలను గ్రామ పంచాయతీలు చేశాము, మండలాలు చేశాం అంటారు. కొన్ని మండలాలలో ఇప్పటివరకు కనీసం ఒక ఎండీవో ఆఫీస్‌గాని, ఒక ఎమ్మార్వో ఆఫీస్‌గాని, ఒక పోలీస్ స్టేషన్‌గాని లేదు. తండాలలో ఇప్పటివరకు ఒక్క గ్రామ పంచాయతీ లేదు. దయచేసి మన ప్రభుత్వంలో గౌరవ ముఖ్యమంత్రిగారి ఆధ్వర్యంలో మనం పెట్టాలి.

అలాగే మాకు పొద్దున లేస్తే వచ్చే కేసుల్లో ఎక్కువగా ధరణి సమస్యలు ఉంటాయి. వీటిని మన ప్రభుత్వంలో భూమాత ద్వారా పరిష్కరిస్తే, చాలా మటుకు భూ తగాదాలు తగ్గుతాయని మనవి చేస్తున్నాను.అదే విధంగా మా ఆలేరు ప్రాంతంలో రోడ్లన్నీ అధ్వాన్న పరిస్థితిలో ఉన్నాయి. ఈ తొమ్మిదిన్నర సంవత్సరాలలో నేడు ప్రతిపక్షంలో ఉన్న పార్టీ ఎలాంటి నిధులు కేటాయించకుండా, ఏది కేటాయించినా వాళ్ల స్వంత వాళ్లకే టెండర్లు కేటాయించి మా ఆలేరు ప్రాంతాన్ని ఎడారి చేశారు కాబట్టి మన ప్రభుత్వం కచ్చితంగా ఆలేరు ప్రాంతానికి నిధులు కేటాయిస్తారనే ఆశాభావం వ్యక్తం చేస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- గౌరవ సభ్యులు మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యగారు చెప్పిన అంశాలు నోట్ చేసుకున్నాము. వారు చెప్పింది నిజంగా న్యాయమైన సమస్య. గంధమల్ల ప్రాజెక్టు కొండ పోచమ్మ ప్రాజెక్టు క్రింద ఉంటుంది. దానికి టెండరు పిలిచారు. పనులు మొదలుపెట్టారు. మరల అర్థాంతరంగా క్యాన్సిల్ చేసి, దాదాపు పది మండలాలకు సంబంధించి గ్రావిటీతో నీళ్లు వచ్చే ప్రాజెక్టుని, కాళేశ్వరం లిఫ్ట్‌ల ద్వారా రెండు లక్షల కోట్ల రూపాయల ఖర్చుతో పనులు ప్రారంభించారు. గ్రావిటీతో చేస్తే తక్కువ ఖర్చుతో వచ్చే ప్రాజెక్టుని బంద్ చేశారు. తప్పకుండా దానిని ఇరిగేషన్ మంత్రిగారితో మాట్లాడి, గంధమల్లని పునరుద్ధరించి, ఆ ప్రాంత రైతులకు సాగునీరు, తాగునీరు ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటాము. మిగతా సమస్యలు కూడా నోట్ చేసుకున్నాము. ముఖ్యంగా మంచినీటి సమస్య ఉంది. మల్లన్నసాగర్ నుండి వెయ్యి గ్రామాలకు మంచినీరు ఇచ్చే విధంగా చేశారు కాని అక్కడ నుండి ఇరవై కిలోమీటర్లు ఉండే ఆలేరుతో పాటు, మరే గ్రామానికి కూడా మంచినీరు రావడం లేదు. ఈ సమస్యను కూడా సంబంధిత మంత్రిగారికి చెప్పి, పరిష్కారం చేస్తాము.

శ్రీ జె. అనిరుధ్ రెడ్డి:- అధ్యక్షా, మా జడ్చర్ల నియోజకవర్గం గురించి మీ ద్వారా ఆర్ అండ్ బి మినిస్టర్ గారిని మరియు ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. జడ్చర్లకి బైపాస్ రోడ్ లెఫ్ట్ సైడ్ కల్వకుర్తికి గాని, నాగర్‌కర్నూల్‌కి గాని పోవాలంటే మొత్తం జడ్చర్ల నుండి ట్రాఫిక్ జాం అవుతున్నది. దీని వలన ముఖ్యంగా చిన్నపిల్లలు చాల ఇబ్బంది పడుతున్నారు. రైట్ సైడ్ మహబూబ్‌నగర్‌కి గాని, దేవరకద్ర, నారాయణ్‌పేట, మక్తల్‌కిగాని ఈ రెండు బైపాస్‌లు కావలసిన ఉంది అధ్యక్షా. ట్రాఫిక్ సమస్యలు తీరుతాయి. వీటిని మంజూరు చేయించాలని మీ ద్వారా కోరుతున్నాను.

అదే విధంగా జడ్చర్లలో ఆసుపత్రి. ఆరు సంవత్సరాలు పట్టింది అధ్యక్షా ఈ ఆసుపత్రిని కట్టడానికి. గత సంవత్సరం, ఐదవ నెలలో ఆనాటి ఆరోగ్య శాఖ మంత్రి వచ్చి, ఓపెన్ చేశారు. అక్కడ 30 పడకల ఆసుపత్రిలాగా పనిచేస్తున్నది. స్టాఫ్ లేరు, టెక్నిషియన్స్‌గాని, డాక్టర్లుగాని లేరు. కావాలని ఎలక్షన్స్‌కి ముందు, ఓట్ల కోసం దానిని ఓపెన్ చేశారు తప్ప, అక్కడ సిబ్బంది లేరని మీకు తెలియజేస్తున్నాను. అక్కడ అవసరమైన సిబ్బందిని వెంటనే రిక్రూట్ చేయాలని కోరుతున్నాను. స్టాఫ్ నర్సులని నియామకం జరిపినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. అలాగే ముస్లిం సోదరులకు కబరస్తాన్ లేదు. అక్కడ మూడు

ఎకరాల భూమిని కేటాయించాలని నేను కోరుతున్నాను. అలాగే అక్కడ హాస్పిటల్ లో లైయింగ్ ఏరియాలో కట్టారు. పాత ఎమ్మెల్యే ఆయన ఇంటి కోసము, ఆయన సోదరుడి భూమి కోసము వాళ్ల రియల్ ఎస్టేట్ కోసం అధ్యక్షా, గణేష్ నిమజ్జనం చేసే చోట, లో లైయింగ్ ఏరియాలో ఆసుపత్రిని కట్టారు. సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ధన్యవాదాలు.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పిన అంశాలు నోట్ చేసుకున్నాము. గౌరవ కేంద్రమంత్రి గడ్కరీ గారితో బైపాస్ గురించి చర్చించడం జరిగింది. అలాగే తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిగారు చెప్పిన కొన్ని సమస్యలు కూడా ఉన్నాయి. నాతో పాటు వారు కూడా రెవ్యూలో పాల్గొన్నారు. తప్పకుండా చర్యలు తీసుకుంటాము. డిపిఆర్ తయారుచేయమని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. గౌరవ సభ్యులు కోరినట్లు వంద పడకల ఆసుపత్రి విషయంలో కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

12.20 మ. **శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి:-** అధ్యక్షా, దుబ్బాక నియోజకవర్గంలో ముఖ్యంగా ఐదు కాలువలు ఉంటాయి. శంకరంపేట కెనాల్, రామాయంపేట కెనాల్, సంగారెడ్డి కెనాల్, సిద్ధిపేట కెనాల్ ఈ కాలువలు పూర్తిగా మల్లన్నసాగర్ ద్వారా దుబ్బాక నియోజకవర్గం నుంచి పోతాయి. దుబ్బాక నియోజకవర్గానికి మల్లన్న సాగర్, కొండపోచమ్మ రెండు ప్రాజెక్టుల ద్వారా అన్ని మండలాలకు నీళ్లు రావడానికి మెయిన్ కెనాల్స్ అన్నీ తవ్వారు. మెయిన్ కెనాల్స్ అన్నీ ఇవి మిగతా జిల్లాలకు, మిగతా నియోజకవర్గాలకు పోతాయి తప్ప నియోజకవర్గంలో ఏ మండలానికి కూడా నీళ్లు అందించే విధంగా ఎక్కడ కూడా కాలువలు పూర్తి కాలేదు. గతంలో కచ్చ కాలువలు తవ్వారు. సిమెంట్ లేయింగ్ లేకుండా మామూలుగా మట్టి తవ్వి వదిలిపెట్టిన కాలువల ద్వారానే గత రెండు సంవత్సరాల నుంచి చెరువులు, కుంటలు నింపడం జరిగింది. అక్కడక్కడ వెయ్యి గజాలు, రెండు వేల గజాలు ఉన్న దగ్గర గతంలో ఫారెస్ట్ వాళ్లను రిక్వెస్ట్ చేస్తే ఎక్కడ కూడా అబ్జెక్షన్ చేయలేదు కాబట్టి చెరువులు, కుంటలు నింపడం జరిగింది. చేగుంట మండలం ఇది మెదక్ జిల్లాలో వస్తుంది, చేగుంట, నార్సింగ్, శంకరంపేట కెనాల్, రామాయంపేట కెనాల్, ఉప్పర్‌పల్లి కెనాల్ ద్వారా ఆ రెండు మండలాలకు నీళ్లు అందించడానికి ఫారెస్ట్ వాళ్లతో ఇబ్బందవుతున్నది. ఫారెస్ట్ అధికారులు కోఆపరేట్ చేయకపోవడం వల్ల అక్కడ కాలువలల్లో నీళ్లు పోకుండా ఆపేసి కట్టలు వేయడం జరిగింది. చాలా మంది రైతులు వరి నాట్లు వేసుకుని చాలా ఇబ్బందిపడుతున్నరు. ఫారెస్ట్ అధికారులు కోఆపరేట్ చేసి పూర్తి స్థాయిలో వారితో రెవ్యూ మీటింగ్ పెట్టి, దుబ్బాక నియోజకవర్గంలో ఉన్న అన్ని కాలువలకు సంబంధించి రెవ్యూ మీటింగ్ పెట్టి, ఆ కాలువల ద్వారా నీళ్లు అందివ్వాలని ఈ సభ ద్వారా గౌరవ మంత్రిగారికి ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అక్కడ చాలా కాలువలు పూర్తి కానందున గతంలో ఫారెస్ట్ వాళ్లు చూసి చూడనట్లు వదిలేసినందున వెళ్లిపోయాయి, ఇప్పుడు ఫారెస్ట్ వాళ్లు అనుమతి ఇవ్వనందున కాలువల్లో నుంచి చెరువులు నింపలేకపోతున్నాము. చెరువుల ద్వారా నింపిన నీళ్లతోనే పొలాలు పారాలి, పొలాలు ఎండిపోతున్నాయి. రైతులు చాలా ఇబ్బందిపాలవుతున్నారు, బయపడుతున్నారు. గతంలో నాట్లు పోసుకున్నారు. ఈసారి 50శాతం కంటే ఎక్కువగా నార్లు పోసుకోలేదు. వాళ్లు ముందునుంచే బయపడుకుంటూ వస్తున్నారు. గతంలో కేసీఆర్‌గారి ప్రభుత్వం ఉన్నప్పుడు నీరందించారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది ఇస్తారో ఇవ్వరో కరెంటు వస్తుందో రాదో అన్న భయంతో వాళ్లు ఉన్నారు. గతంలో ఐదు ఎకరాలు ఉంటే రెండు ఎకరాలకు, మూడెకరాలకు నీళ్లు అందించారు. దానికి కూడా నీరందించకపోతే.....

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు ప్రభాకర్‌రెడ్డిగారు బాధలన్నీ ఆయనే చెప్పారు. చివర్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేస్తుందో లేదో అని అంటున్నారు. చుట్టూ కాలువలు తీశారు, గజ్వేల్, సిద్ధిపేట, సిరిసిల్ల కడుపు నిండింది నా నియోజకవర్గం దుబ్బాకలో ఏమి లేదని ఆయనే చెప్పారు. వారే గతంలో ఎం.పిగా ఉన్నారు. ఎందుకు ఆ దుబ్బాక మీద చిన్న చూపు చూశారో వారికే తెలియాలి. ఆ కాలువలు కానీ, అక్కడున్న సమస్యల పరిష్కారానికి తప్పకుండా సిద్ధిపేట, సిరిసిల్లతో సమానంగా దుబ్బాక నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కారం

చేస్తాము. మామా అల్లుండ్ల నియోజకవర్గం అని ప్రత్యేకంగా చూసే ప్రభుత్వం మాది కాదు. మాది అందరిని సమానంగా చూసే ప్రభుత్వం. వారు చెప్పిన సమస్యలన్నింటిని నోట్ చేసుకున్నాము. సంబంధిత ఇరిగేషన్ శాఖ మంత్రిగారికి తెలియజేస్తాము.

శ్రీ మాలోతు రామదాస్ నాయక్:– అధ్యక్షా, నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు. నన్ను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు గిరిజన నియోజకవర్గమైన వైరా ప్రజలందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నిన్న రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహరాజ్ కార్యక్రమం పురస్కరించుకుని బంజారా జాతి సమాజానికి సెలవు దినం ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

వైరా నియోజకవర్గం పూర్తిగా గిరిజన నియోజకవర్గం. ఇటు ఆంధ్రాకు, ఇటు వరంగల్ జిల్లాకు, అటు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రాంతాలకు విస్తరించి ఉన్న ప్రాంతం. అక్కడ సీతారామా ప్రాజెక్టు మా జూలూరుపాడు మండలం నుంచి జాయిన్ అవుతుంది. చివరగా కారేపల్లి మీద నుంచి వెళుతుంది. సీతారామా ప్రాజెక్టు ద్వారా అక్కడ మాకు ఏమి అవకాశాలు లేవు. ఒక పట్టణం కూడా లేదు, అన్నీ గిరిజన ప్రాంతాలే. ఆ సీతారామా ప్రాజెక్టు ద్వారా ఉన్న చెరువుల్ని నీళ్లు నింపాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. వైరా ప్రాజెక్టు 18అడుగులు నీళ్లు వచ్చే విధంగా దాని సామర్థ్యం పెంచే విధంగా .. మిషన్ భగీరథ నీళ్లు కూడా ఇప్పుడు అందులో కలుపుతున్నారు కాబట్టి చివరగా అక్కడ రైతులకు తాగడానికి నీళ్లు కూడా సరిపోవడం లేదు. దాని సామర్థ్యాన్ని పెంచి 18అడుగులు వరకు వచ్చే విధంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. దాని కింద కుడి, ఎడమ కాలువలను రివిట్‌మెంట్ చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కొనిజెండ్ల మండలానికి, ఏనుకూరు మండలానికి నాగార్జున్‌సాగర్ కాలువ వస్తుంది. అది పూర్తిగా కిందకు డైరెక్టుగా ఆంధ్రాకు వెళ్లిపోతుంది. మాకు ఉపయోగం లేకుండా ఉన్నది. మా రెండు మండలాలకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీళ్లు అందించేట్లుగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

జూలూరుపాడు మండలంలో 30పడకల ఆసుపత్రి కట్టి 18సంవత్సరాలైంది, స్టాఫ్ ఉన్నా కూడా దానిని ఇంత వరకు ఓపెన్ చేయలేదు. దయచేసి దాన్ని అప్‌గ్రేడ్ చేయమని తెలియజేస్తున్నాను. సింగరేణి మండలం బొగ్గు, బావులు పుట్టిన మండలం అది. ఆ మండలంలో కూడా 30పడకల ఆసుపత్రిని అప్‌గ్రేడ్ చేయించమని కోరుతున్నాను. వైరా నియోజకవర్గం వైరా మండలం హెడ్‌క్వార్టర్ కొత్తగూడెం ఇటు ఖమ్మంకు కేంద్రంగా ఉంటుంది అక్కడ వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయించాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ చుట్టుపక్కల పూర్తిగా గిరిజన గ్రామాలతో కూడిన నియోజకవర్గం కాబట్టి దానికి ఇంటర్నేషనల్ పాఠశాల, అగ్రికల్చర్ కాలేజీ, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ, ఐటిఐ నర్సింగ్ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ, యూత్ అందరికి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను మంజూరు చేయాలని తమరి ద్వారా కోరుతున్నాను.

గతంలో అక్కడ ఐటిడిఏ, ఎస్సీ కార్పోరేషన్ ఉండేది. ఈ రెండే గతంలో ప్రజలకు అందుబాటులో ఉండేవి. కానీ గత ప్రభుత్వం పది సంవత్సరాలలో ఐటిడిఏలను మొత్తం పక్కన పడేశాయి. ఎస్సీ కార్పోరేషన్‌ను పక్కన పడేసింది. యువకులకు ఏమి చేయలేని పరిస్థితి వచ్చింది. ఆరోజు రైతులకు కరెంటు మోటార్లు, బావులు, అన్నీ వాళ్లే ఇచ్చే వాళ్లు. గతంలోకాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన రైతులకు పోడు పట్టాలు ఇచ్చిందో, వాళ్లందరికి కూడా ఐటిడిఏల ద్వారా బోర్లు వేయించి కరెంటు ఇప్పించాలని తమరి ద్వారా ప్రభుత్వానికి ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాను. సింగరేణి కాలరీస్ పుట్టిన గడ్డ కాబట్టి ఆ సింగరేణి ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి జరిగేలా చూడాలని కోరుతున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి :– అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. ఐటిడిఏకు సంబంధించి మా గౌరవ డెప్యూటీ సి.ఎంగారు మేమందరం కలిసి 18వతారీఖునాడు భద్రాచలంలో సమావేశం పెట్టాము. దానితోపాటు మిగతా సమస్యలను కూడా సంబంధిత శాఖలకు పంపించి పోడుభూముల సమస్య మరియు ఇతర సమస్యల గురించి సంబంధిత మంత్రిగారికి తెలియజేస్తాము.

శ్రీ కె. మదన్‌మోహన్ రావు :- అధ్యక్షా, స్పీకర్‌గారికి, ముఖ్యమంత్రిగారికి, మంత్రులకు, సభ్యులందరికి ధన్యవాదాలు. నేను ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి ఎన్నికై వచ్చాను. ఆ నియోజకవర్గం చాలా పేద నియోజకవర్గం. గత పది సంవత్సరాల్లో చిన్నప్పుడు ఒక ప్రోవర్బ్ ఉండేది..

جس کی لاٹھی اس کی بھینس

ఎవని చేతిలో కట్టే ఉంటే వానిదే బర్రె అన్నట్లు అదే విధంగా నాలుగైదు నియోజకవర్గాలు తప్ప అసలు మా ఎల్లారెడ్డి నియోజకవర్గం అభివృద్ధి జరగలేదు. సేవాలాల్ కార్యక్రమం కోసం సెలవు దినం ప్రకటించిన ముఖ్యమంత్రిగారికి , మంత్రివర్గానికి ప్రత్యేకమైన ధన్యవాదాలు చెబుతున్నాను. మా పేద నియోజకవర్గం ఎల్లారెడ్డిలో తండా వాసులు ఎక్కువగా ఉన్నారు. పర్‌క్యాపిటా, జిఎస్‌డిపి గురించి మాట్లాడుతున్నాము. మా నియోజకవర్గంలో హౌసింగ్ లేదు. అదే ప్రధానమైన సమస్య. పాములతో, తేళ్లతో సహవాసం చేసుకుంటున్నారు. అది చాలా మేజర్ సమస్య ఉన్నది. ఇరిగేషన్ ప్రాజెక్టుల గురించి గత ముఖ్యమంత్రి కేసిఆర్‌గారు మా నియోజకవర్గానికి వచ్చినప్పుడు రెండు సార్లు మాట్లాడారు. లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తానని చెప్పి ప్యాకేజ్-22 క్రింద ఒక్క తట్టెడు మట్టి కూడా జరగలేదు.

12.30 మ. మా ప్రాంతంలో ఈరోజు రోడ్ల సమస్య ఉంది. పేద నియోజకవర్గంలో ఈ తెలంగాణ పర్ క్యాపిటా నెంబర్ 1 మోడల్ అని మాట్లాడారు కదా సార్. మరి పర్ క్యాపిటా, జిడిపి, జిఎస్‌డిపి అన్నీ మా లాంటి పేద నియోజకవర్గానికి పనికి రావు. మా దగ్గర రియల్ జిడిపి లేదు. మా పరిస్థితి ఈరోజు అన్‌ఎంప్లాయిమెంట్‌తో ఇబ్బంది ఉంది. హాస్పిటల్స్ లేవు. మీరు ఒకటే సమస్య గురించి మాట్లాడమన్నారు. మొట్ట మొదటి సమస్య మా దగ్గర రైతులు ఎక్కువగా ఉన్నారు. రైతులు పంట సాగు చేసుకునేందుకు నీళ్లు లేవు సార్. గత ప్రభుత్వం లక్ష ఎకరాలంటే రెండు సార్లు గెలిపించిన ఏమి కాలేదు. నేను అడిగేది ఇరిగేషన్ మినిస్టర్ గారికి, 22 ప్యాకేజీ తీసుకువచ్చి 95 percent we are dependent on the farming. అది ఒకటి చేయాలి. తర్వాత హౌసింగ్ అనేది మేజర్ ఇష్యూ. ఈరోజు అది కూడా కావాలని కోరుకుంటూ, మా ఎల్లారెడ్డి టౌన్ హాస్పిటల్స్‌లో Gynecology గాని Anesthesia సదుపాయాలు గాని లేవు, పిహెచ్‌సి సెంటర్స్ లేవు. దయచేసి దీన్ని ఒకసారి చూసుకోవాలని కోరుకుంటున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి :- సార్, సోదరుడు మదన్‌మోహన్ గారు చెప్పినట్లు ఆ ఇరిగేషన్‌కు సంబంధించి 22 ప్యాకేజిలో గాని హాస్పిటల్స్‌లో లేని మెడికల్ ఫెసిలిటీస్ గురించి నోట్ చేసుకోవడం జరిగింది. గతంలో ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తామని చెప్పారు. ఎక్కడైతే ఇరిగేషన్ ఫెసిలిటీ లేదో అక్కడ తప్పకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.

డా. కల్వకుంట్ల సంజయ్ :- థాంక్యూ అధ్యక్షా. నిజానికి ఫస్ట్‌గా అవకాశమిస్తారు అనుకొని ఇవ్వాళ పొద్దున్నే ఫస్ట్ అసెంబ్లీకి వచ్చాను. అవకాశం ఇచ్చినందుకు థాంక్యూ అధ్యక్షా. రెండు సమస్యల గురించి మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కోరుట్ల నియోజకవర్గానికి మా మాజీ సీనియర్ శాసన సభ్యులు విద్యాసాగర్ రావు గారు ఉన్నప్పుడు ప్లాటు ఉన్న వారికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయడం జరిగింది. ఎవరికైతే ప్లాటు కూడా లేదో వాళ్ల కోసం వెయ్యి ప్లాట్లు ఐడెంటిఫై చేశాం. అయితే అప్పుడు ఎలక్షన్ నోటిఫికేషన్ రావడం వల్ల ఆ ప్లాట్లు బీదలకు ఇవ్వలేకపోయాం. మా జిల్లా మంత్రులు కూడా ఇక్కడ ఉన్నారు. పొన్నం ప్రభాకర్‌రావు గారు, శ్రీధర్‌బాబు గారు ఇక్కడ ఉన్నారు. విప్‌లు ఉన్నారు. దయచేసి మీద్వారా కోరేదేమిటంటే, ఎవరైతే లబ్దిదారులు ఉన్నారో వాళ్లందరికీ కూడా అతి తొందరగా ఈ ప్లాట్లు డిస్ట్రిబ్యూట్ చేయాలని కోరుతున్నాను. ఎందుకంటే, రాజకీయ ప్రయోజనాల కోసం కొంతమంది వెళ్లి అక్కడ కబ్జా చేస్తున్నారు. మీద్వారా మంత్రులను కోరేదేమిటంటే, మళ్లీ లోక్‌సభ ఎలక్షన్స్ నోటిఫికేషన్ రాకముందే అతి తొందరగా లబ్దిదారులైన బీదస్తులకు ఆ వెయ్యి ప్లాట్లు డిస్ట్రిబ్యూట్ చేయాలని మీద్వారా కోరుతున్నాను.

రెండవది – మా దగ్గర ఇంటిగ్రేటెడ్ మార్కెట్స్ వర్క్ ఆల్‌మోస్ట్ 90 శాతం అయిపోయింది. ఒక 10 శాతమే మిగిలి ఉంది. దయచేసి మీద్వారా ఆర్థిక శాఖ మంత్రి గారిని కోరుతున్నాను. ఆ 10 శాతం నిధులు విడుదల

చేసి, త్వరగా రెండు ఇంటిగ్రేటెడ్ మార్కెట్స్ కూడా కంప్లీట్ చేయాలని కోరుతున్నాను. మా దగ్గర హైస్కూల్, జూనియర్ కాలేజీ కలిపి ఉన్నది. ఎప్పటి నుంచో తరతరాలుగా వస్తోంది హైస్కూల్, జూనియర్ కాలేజి. అయితే ఫేజ్‌వైజ్ జూనియర్ కాలేజీని కూల్చేసి అక్కడ కొత్త బిల్డింగ్ కట్టడం జరిగింది. అయితే ఇప్పుడు హైస్కూల్‌కి కూడా నిధులు కావాలి. ఎందుకంటే, ఆ స్కూల్ ఇప్పుడు శిథిలావస్థలో ఉన్నది. దయచేసి త్వరగా దాన్ని కూడా పూర్తి చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మా లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు ఇప్పుడు సభలో లేరు. మీరు పెద్దలు, చాలా సీనియర్ శాసన సభ్యులు. మీద్వారా కోరేది ఒకటే అధ్యక్షా, డాక్టరుగా ఎన్నో ఆకాంక్షలతో అసెంబ్లీకి వచ్చాను. దయచేసి ఈ అసెంబ్లీలో కొద్దిగా పదజాలం చూసి మాట్లాడితే బాగుంటుంది. కొద్దిగా వ్యంగ్యంగా మాట్లాడటం, వెటకారంగా మాట్లాడటం తగ్గించాలని మీద్వారా అందరినీ కోరుతున్నాను, ఈ అవకాశమిచ్చినందుకు థాంక్యూ అధ్యక్షా.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి :- గౌరవ సభ్యులు నూతనంగా వచ్చినందుకు వారికి స్వాగతం పలుకుతూ, ఇంటి పేరు కల్వకుంట్ల అయినా ఈ డాక్టర్ మంచాయన. హైస్కూల్, జూనియర్ కాలేజీ సమస్య గురించి చెప్పారు. తప్పకుండా ఈ సమస్యను పరిష్కరించి సంబంధిత మంత్రికి తెలియజేస్తాను. మంచి డాక్టర్, మంచి మనిషి. ఆ కల్వకుంట్ల వేరే, ఈ కల్వకుంట్ల వేరే. వారు భాషగురించి చెప్పారు. మొన్న మాజీ ముఖ్యమంత్రి గారు నల్గొండకు వచ్చి వీల్‌ఛైర్‌లో కూర్చొని ఆ భాష.. పర్మినెంట్ మాజీ, ఆ భాష భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఏ మాజీ ముఖ్యమంత్రి, ఏ మంత్రి మాట్లాడని విధంగా దున్నపోతు, బర్లు, పాలిచ్చే బర్లని ఏవేవో మాట్లాడిండు. కొద్దిసేపు నేను టీవీలో విని బంద్ చేసినా. ఎందుకంటే, నా నల్గొండ టౌన్‌లో నా నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి అలాంటి భాష మాట్లాడుతాడని తెలంగాణ సమాజం ఎవరూ అనుకోరు, హర్షించరు. అందుకే కల్వకుంట్ల డాక్టర్ గారికి ఏం చెబుతున్నానంటే, ముందుగా ఆయనకు మెయిల్ ద్వారానో, ట్విట్టర్ ద్వారానో పంపి.. ఇక్కడ అందరు సభ్యులు బాగానే మాట్లాడుతున్నారు.

(ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ గంగుల కమలాకర్ గారి నుండి అంతరాయం)

ఆయన అన్నీ నోట్ చేసుకునే మంచి సలహా ఇచ్చాడబ్బా. ఇప్పుడు డాక్టర్ అయినా సరే, కొత్తగా వచ్చినా సరే మంచి సలహా ఇచ్చాడు. పోయి పోయి నా నియోజకవర్గంలో దున్నపోతు పాలిస్తుందా అని ఏవేవో మాట్లాడిండు, నాకు ప్రాబ్లమ్ అనిపించింది. నా ఏరియాలో, నా టౌన్ నల్గొండ అంటేనే మర్యాదకు మారుపేరు. తెలంగాణ అంటేనే మర్యాదకు మారుపేరు. అటువంటిది తెలంగాణ రాష్ట్రానికి ఒక పది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన వ్యక్తి వాడిన భాషను చూసి సభ్య సమాజమంతా బాధపడుతున్నది ఏంది ఇలా మాట్లాడుతుండని. అలాంటిది వారికి కూడా సలహా ఇవ్వమని చెప్పి ఈ సభ ద్వారా కోరుతున్నాను. అలాంటి భాషమాట్లాడొద్దని మేము కూడా ఆ మాజీ ముఖ్యమంత్రి గారికి సలహా ఇస్తున్నాం. ఎవరూ కూడా మాట్లాడొద్దు.

శ్రీ కోరం కనకయ్య :- ధన్యవాదాలు అధ్యక్షా. ఇల్లెందు నియోజకవర్గమంతా గిరిజనులు నివసించే ప్రాంతం. పోడు భూముల విషయంలో ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఆ ప్రాంతంలో కరెంటు లేక, బోరు లేక వ్యవసాయం చేసుకోలేక చాలా కష్టాలు పడుతున్న తరుణంలో ప్రభుత్వం వెంటనే రైతులను కాపాడాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తున్నాను. అదేకాకుండా పశు సంపద లేనటువంటి ప్రాంతంలో వాళ్లు ట్రాక్టర్ల ద్వారా సేద్యం చేసుకుంటూ ఉంటే వాటిని కూడా ఫారెస్ట్ అధికారులు సీజ్ చేస్తున్నారు. కాబట్టి ఆ విషయంలో ప్రభుత్వం తప్పకుండా చర్య తీసుకోవాలని తెలియజేస్తూ, సెలవు అధ్యక్షా.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి :- నోట్ చేసుకున్నాను. పోడు భూముల విషయంలో రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మా ప్రభుత్వం, సిఎం గారు, డెప్యూటీ సిఎం గారు అందరూ కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. గతంలో లాగా అలాంటి పొరపాటు జరగదు. 2004 సంవత్సరం నుంచి 2014 సంవత్సరం వరకు ప్రశాంతంగా ఏ విధంగా వ్యవసాయం చేసుకున్నారో ఆ విధంగానే చేసుకుంటారు.

శ్రీ వెడ్మ బొజ్జు :- ధన్యవాదాలు సార్. వెనుకబడిన నియోజకవర్గం మాది. అక్కడ బీదవాళ్లున్నారు. మేము రెండు, మూడు సార్లు అడిగినా అవకాశం దొరకలేదు,

మాకు కొంత అవకాశమివ్వాలి. ఎందుకంటే మా ప్రాంతం పూర్తి స్థాయిలో వెనుకబడి ఉన్నది. ఒకటే నిమిషంలో ఒక మూడు,నాలుగు సమస్యల గురించి చెబుతాను. ముఖ్యంగా చాలా రోజుల నుంచి ఖానాపూర్‌ను రెవిన్యూ డివిజన్ చేయాలని కోరుకుంటున్నారు. గత ముఖ్యమంత్రి గారు కూడా ఖానాపూర్‌ను రెవిన్యూ డివిజన్ చేస్తానని మాట ఇచ్చారు గాని చేయలేకపోయారు. కాబట్టి ఖానాపూర్‌ను రెవిన్యూ డివిజన్‌గా చేయాలి. అదేవిధంగా రంగాయిపేటను గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి. ఖానాపూర్ కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు దీర్ఘకాలిక సమస్యగా ఉన్నది. ఆ ప్రాంతంలో దస్తుర్బాద్ కావచ్చు, కడెం కావచ్చు, పెంబి కావచ్చు ఆ మండలాలకు సంబంధించి విద్యార్థులు చాలా దూర ప్రాంతానికి పోయి చదవాల్సిన పరిస్థితి ఉంది. కాబట్టి తప్పనిసరిగా ఒక డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి.

అదేవిధంగా రూరల్‌కి సంబంధించి గుడిహత్నూరు నుంచి మొదలు పెడితే మంచిర్యాల వరకు ఫోరే వే రోడ్డు కూడా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గతంలో కడెం బ్రిడ్జీ కట్టారు. అది అసంపూర్తిగా ఉన్నది. ఆ బ్రిడ్జీని పూర్తి స్థాయిలో కట్టాలి. అలాగే పోయినసారి పసుపుల బ్రిడ్జీ కట్టారు. చిన్న వర్షానికే బ్రిడ్జికి బ్రిడ్జే కొట్టుకు పోవడమనేది జరిగింది. ఆ పసుపుల బ్రిడ్జీని మళ్లీ యథావిధిగా ఏర్పాటు చేయాలి. అదేవిధంగా అల్లంపల్లి రోడ్డు, వాయుపేట్ రోడ్డు, అంకెనెరాయిధర్ రోడ్డు.. ఈ రోడ్లు అతి ముఖ్యమైనవి. చాలా గ్రామాలకు లింక్ రోడ్లుగా ఏర్పడిన ఈ ముఖ్యమైన రోడ్లకు రోడ్ సౌకర్యాలు కల్పించాలని కోరుకుంటున్నాను. మా ప్రాంతంలో మరో అతి ముఖ్యమైన సమస్య బి.ఎడ్ కళాశాల. ఆ రోజుల్లో ఏర్పాటు చేశారు, తర్వాత దాన్ని రద్దు చేశారు. నేను నిన్న కూడా గుర్తు చేయడం జరిగింది. కాబట్టి తప్పకుండా దాన్ని కూడా ఏర్పాటు చేస్తారని కోరుకుంటున్నాను.

12.40 మ. మరొక ముఖ్యమైన అంశం జి.ఓ.నెం.317 గురించి నిన్న కూడా మీరు చెప్పారు కాబట్టి మరొకసారి మీరు పునరాలోచన చేయాలని గుర్తు చేస్తున్నాను. ఎందుకంటే జి.ఓ.నెం.317 అంటే సంగారెడ్డి – హైదరాబాదును కేంద్రంగా ఎంచుకోవడం వల్ల మిగతా రూరల్ జిల్లాలు ఏవైతే ఉన్నాయో జి.ఓ.నెం.317తో చాలా మంది పోలీసులు, ఉద్యోగులు, టీచర్లు చాలా బాధ పడుతున్నారు కాబట్టి జి.ఓ.నెం.317ని వెంటనే రద్దు చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా జి.ఓ.నెం.46 పొద్దున లేస్తే పోలీసులు..... విద్యార్థులు మేము ఆత్మహత్య చేసుకుంటామని మరి ఆ జి.ఓను ఎందుకు తీసుకొచ్చారో వారందరు కూడా బాధ పడుతున్నందున జి.ఓ.నెం.46ను తీసేయాలని కోరుతున్నాను. ఎందుకంటే మా ప్రాంతానికైతే ప్రత్యేకించి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను గౌరవ ముఖ్యమంత్రి గారు దత్తత తీసుకున్నారు. మా ప్రాంతం అత్యంత వెనుకబడిన ప్రాంతం కాబట్టి గతంలో మా మిత్రుడు కెటిఆర్ గారు పదే పదే జాన్సన్ నాయక్‌కు చెప్పిందేమంటే నేను ఈ ప్రాంతాన్ని తప్పనిసరిగా సిరిసిల్లలాగా మారుస్తానని ప్రచారంలో చెప్పడం జరిగింది. మేము కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తప్పకుండా సిరిసిల్ల కంటే ధీటుగా మా ఖానాపూర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని మాప్రాంత ప్రజలకు మాట ఇవ్వడం జరిగింది కాబట్టి సిరిసిల్ల కంటే ధీటుగా, గొప్పగా ఖానాపూర్ డివిజన్ డెవలప్ కావాలి కాబట్టి మా ప్రాంతానికి ప్రభుత్వం ఆ రకంగా నిధులివ్వాలని ఈ సందర్భంగా కోరుతూ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- గౌరవ సభ్యులు చెప్పిన విషయాలు నోట్ చేసుకున్నాను. తప్పకుండా వారు చెప్పిన అంశాలను సంబంధిత శాఖలకు పంపించి అన్ని కూడా పరిష్కరించే ప్రయత్నం చేస్తాము. రెవెన్యూ డివిజన్ ఆఫీసు విషయం ముఖ్యమంత్రి గారు అందరితో చర్చించి వెంటనే నిర్ణయం తీసుకుంటానని చెప్పడం జరిగింది.

శ్రీ కె. ప్రేమ్‌సాగర్ రావు:- అధ్యక్షా, మంచిర్యాల నియోజకవర్గానికి సంబంధించి మేము అన్ని రకాలుగా బాధితులమే. ఎల్లంపల్లి ప్రాజెక్టు కట్టి మా అజీపూర్ మండలం నుంచి 12 గ్రామాలు, లక్సెట్టిపేట మండలం నుంచి 3 గ్రామాలు, మొత్తం 15 గ్రామాలు ముంపు బారినపడినందున రైతులు రైతు కూలీలయ్యారు. మాకు ఒక చుక్క నీరు రాలేదు, గతంలో వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అడిగితే గూడెం ఎత్తిపోతల ప్రాజెక్టును ఇచ్చారు. దాని ద్వారా 2 టిఎమ్‌సిల కంటే ఎక్కువ ఎప్పుడూ రాలేదు. దండెపల్లికి పోతే కడెం ప్రాజెక్టుకు టెయిలెండ్ కాబట్టి ఒక చుక్క రాలేదు.

ఉప ముఖ్యమంత్రి గారు పాదయాత్ర చేస్తున్న సందర్భంగా మాకు మాట ఇచ్చారు, మా నియోజకవర్గంలో మిగిలిన 60 వేల ఎకరాలకు రెండు లిఫ్టులను ఏర్పాటు చేయించాలని అడిగాము, వాటిని త్వరగా ఇస్తే వాటికి కూడా సాగునీరు అందుతుంది.

రెండవది-ఎల్లంపల్లి ప్రాజెక్టు బాధితులము మేమే. మరలా కాళేశ్వరం ద్వారా కూడా అంత ఎక్కువ సంఖ్యలో ఉన్న బాధితులము మేమే కానీ దురదృష్టవశాత్తూ గత ప్రభుత్వం ఆ బాధితులను గుర్తించలేదు. ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా మంచిర్యాల పట్టణం మునిగిపోయినంతగా ఏ పట్టణం మునిగిపోలేదు. వర్షాకాలం వస్తే ఆకాశం వైపు చూసే పరిస్థితి ఉన్నది. ఎప్పుడు వర్షం పడుతుందో ఎప్పుడు మంచిర్యాల మునిగిపోతుందో అనే పరిస్థితి ఉన్నది. 2022లో దాదాపు 60 శాతం మంచిర్యాల పట్టణం రెండు రోజులపాటు నీటిలో ఉంది. వర్షాకాలంలో కాళేశ్వరం ప్రాజెక్టుకు నీళ్లు వస్తే మునిగే పరిస్థితి ఉంటుంది కాబట్టి కచ్చితంగా కరకట్ట నిర్మాణానికి కావలసిన నిధులను ఇరిగేషన్ శాఖ మంత్రి గారు శాంక్షన్ చేయాలని కోరుతున్నాను.

ఆర్ అండ్ బి మంత్రి గారు ఇక్కడే ఉన్నారు, వారికి కూడా చెబుతున్నాను, మా నియోజకవర్గంలో ఫ్లై ఓవర్లు పెండింగ్ ఉన్నాయి, గత 30 సంవత్సరాలుగా ఎక్కడి పనులు అక్కడ ఆగిపోయాయి. మంచిర్యాల మునిసిపాలిటీకి 1995వ సంవత్సరంలో బెస్ట్ మునిసిపాలిటీ అవార్డు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వచ్చింది, 2001వ సంవత్సరంలో కూడా అవార్డు వచ్చింది. కానీ, ఇవ్వాళ మంచిర్యాల మునిసిపాలిటీని తీసుకెళ్లి రాష్ట్రంలో చివరి నుంచి ఒకటో, రెండో స్థానానికి తీసుకువచ్చారు, దానికి కూడా సరైన న్యాయం చేయాలి. ఇంకొకటి మా మంచిర్యాల నియోజకవర్గం ముంపులు లేకపోతే ల్యాండ్ అక్విజిషన్ తప్ప ఇంకొకటేం లేదు.

శ్రీరాంపూర్ డివిజన్‌లో నర్సాపూర్ మునిసిపాలిటీలో మొత్తం ఒ.సి బాధితులే, వాటి వల్ల రెండు గ్రామాలు మొత్తం మునిగిపోయాయి. ఇప్పటివరకు సరైన నష్ట పరిహారం కానీ, ఆర్.ఆర్. ప్యాకేజీ గానీ ముంపు బాధితులకు ఉద్యోగాలు వంటి వాటిల్లో సరైన న్యాయం జరగలేదు.

ఇది వరకు అంతా లెటర్ల సంస్కృతి ఉండేది. గడచిన పది సంవత్సరాలు ఎవ్వరు లెటర్ ఇచ్చి ఉద్యోగాలు అమ్ముకునే విధంగా ఎక్కడెక్కడి వాళ్లనో తీసుకొచ్చి లోకల్ వాళ్లని చెప్పి ఉద్యోగాలు అమ్ముకున్నారు. ఇందులో మొదటి ప్రాధాన్యత కింద భూమి కోల్పోయిన వారికి ఉద్యోగాలు ఇవ్వాలి. కాబట్టి వారందరికీ ఉద్యోగాలు ఇచ్చి సరైన న్యాయం చేసి ఆర్.ఆర్ ప్యాకేజీలో కూడా న్యాయం చేయాలి.

మరో విషయం చెబుతాను, నర్సాపూర్ నియోజకవర్గం సింగరేణికి 24 శాతం బొగ్గు శ్రీరాంపూర్ డివిజన్ మంచిర్యాల నియోజకవర్గం నుండి వస్తుంది. కానీ, మాకు బొగ్గు, దుమ్ము తప్ప ఏమీ మిగలలేదు. మా పైసలన్నీ తీసుకెళ్లి ఎక్కడెక్కడనో పెట్టుకున్నారు, కాబట్టి వచ్చే రెండు, మూడు సంవత్సరాలలో మా డబ్బులు మాకు ఇస్తే తప్ప మా మునిసిపాలిటీలు బాగుపడవు. కచ్చితంగా చెబుతున్నాను, అందులో కాంప్రమైజ్ అయ్యేది లేదు, మా నీళ్లు మాకు కావాలి, మమ్మల్ని ముంచేసి రోడ్లపైన పడేశారు. మమ్మల్ని ఇటు ఎల్లంపల్లి అటు కాళేశ్వరం రెండు వైపులా ముంచేశారు. ఒకప్పుడు సస్యశ్యామలంగా ఉన్న పట్టణాన్ని 30 సంవత్సరాలలో సర్వనాశనం చేశారు. ఆర్ అండి బి మంత్రి గారు, ఇరిగేషన్ మంత్రి గారికి, ముఖ్యమంత్రి గారికి కూడా చెబుతున్నాము. కచ్చితంగా మాకు రావాల్సినవి రాకపోతే ఊరుకునే ప్రసక్తే లేదు. ఈ శాసనసభలోనే చెబుతున్నాను, మాకు నీళ్లు రాకపోతే ఎల్లంపల్లి నుంచి ఒక చుక్క నీటిని బయటకు పోనిచ్చే ప్రసక్తే లేదు.

స్మశానాల గురించి అందరం మాట్లాడుతున్నాము. మావి రెండు పట్టణాలు, మంచిర్యాల పట్టణంలో లక్షా ముప్పై వేల జనాభా, నర్సాపూర్ పట్టణంలో దాదాపు 95 వేల జనాభా, కానీ 75 సంవత్సరాలుగా మాకు స్మశానం లేదు. సింగరేణి డబ్బులతో నర్సాపూర్ పట్టణంలో మూడు స్మశానాలు ఏర్పాటు చేస్తే బాగుపడతాము. ముఖ్యమంత్రిగారు సభలో లేరు కాబట్టి వారికి కూడా చెబుతున్నాము, మొత్తం రెండు లక్షల జనాభాకు స్మశానం లేదు, గోదావరి ఒడ్డున తీసుకెళ్లి తగలపెడితే వర్షం పడితే తగలపడతదో లేదో తెలియని పరిస్థితి ఉన్నది. కచ్చితంగా ఇవి దృష్టిలో పెట్టుకొని మా మంచిర్యాల మునిసిపాలిటీ నెం.1గా తీర్చిదిద్దేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాలను నోట్ చేసుకున్నాము. ఇరిగేషన్ శాఖకు సంబంధించి కూడా సంబంధిత మంత్రిగారికి పరిశీలన కోసం పంపించడం జరుగుతుంది. సింగరేణి శాఖ మంత్రులు గౌరవ డెప్యూటీ సిఎం గారు కూడా గౌరవ సభ్యులు చెప్పిన విధంగా రెండు మునిసిపాలిటీలలో వైకుంఠధామాలు లేవు కాబట్టి సింగరేణి మినరల్ ఫండ్ నుంచి ఆ నియోజకవర్గానికి కేటాయించి ఆ సమస్య పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటాము. ఇంకా మిగిలిపోయిన సమస్యల మీద కూడా కాంప్రమైజ్ అయ్యేదే లేదు. ఎందుకంటే వాళ్లకు అక్కడ ఉద్యోగాలివ్వడం లేదు, అక్కడున్న పొల్యూషన్ మొత్తం వాళ్ల మీదనుంచే పోతున్నది, నిధులేమో బయటకు పోతున్నందున తప్పనిసరిగా మంచిర్యాల నియోజకవర్గానికి అన్ని విధాలుగా సహకరిస్తాము.

శ్రీ కూనంనేని సాంబశివరావు:- అధ్యక్షా, మొదటిది ఆర్టీసికి సంబంధించి 2014-2021 సంవత్సరాలకు సంబంధించిన పిఆర్సి బకాయిలున్నాయి, ఆర్టీసి ఉద్యోగులకు రావలసి ఉన్నాయి. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా అప్పుడున్న మంత్రులు, మేమందరం మాట ఇచ్చాము. కానీ వారికి ఆ రకంగా రాలేదు. అట్లాగే ఆర్టీసీలో యూనియన్‌లు అనేది లేకుండా చేశారు. కనీసం వారికి సమ్మె చేసే హక్కు లేదు, కట్టుబానిసలుగా వారి పరిస్థితి ఉంది. వారికి ఏదైనా చెప్పాలంటే పైన ఉన్నటువంటి ఎండీ గారికి చెప్పాలి కానీ ఆయన దగ్గరకు వెళ్లాలంటే అవకాశం లేదు. అందువలన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు కూడా చాలా యాక్టివ్, ఆయన కూడా మా మాదిరిగానే ఉద్యమాల నుండి వచ్చిన వాడే కాబట్టి యూనియన్లను రెస్టోర్ చేసే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను. అదే విధంగా టిఏ, డిఏల పేరుతో దాదాపు 700వందల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి. ఇదంతా భారమే కాని పాత భారమే అయినా పాత భారాన్ని మనం మోయాల్సిందే. కాబట్టి అది కూడా మీరు చూడాలని కోరుతున్నాను.

రెండవ అంశం గ్రానైట్‌కు సంబంధించి .. మా ఖమ్మం జిల్లాలో గానీ కొంత వరంగల్ పార్ట్‌లో గానీ రెండు లక్షల మంది ఉంటారు. దానికి సంబంధించి రెండువేల గ్రానైట్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఉన్నాయి. అక్కడ గతంలో రాజశేఖర్‌రెడ్డి గారు ఉన్నప్పుడు వారికి స్లాబ్ సిస్టమనే పేరుతో ఒక జి.ఓను ఇచ్చారు ఆ జి.ఓ రేపటి 24వ తేదీతో ముగుస్తుంది. ఆ జి.ఓ ప్రకారం 40శాతం డిస్కౌంట్, అనేక రాయితీలు ఉండేవి అందులో భాగంగా ఇన్వెస్ట్‌మెంట్ సబ్సిడీ, పవర్ రిబేట్, పావలా వడ్డీ, స్టాంప్ డ్యూటీ, రీయింబర్స్‌మెంట్ వంటివన్నీ వారు చేశారు. కానీ 2015 నుంచి అన్నీ పెండింగ్‌లో ఉన్నాయి, అనేకసార్లు వారు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువెళ్లారు.

12.50 మ. జి.ఓ,ఆర్.టి.నెం.20 ద్వారా వారికి కూడా న్యాయం చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్నాను. ఒక తీర్మానానికి అవకాశం ఇవ్వాలని.. తీర్మానం అంటే స్పెషల్ మెన్షన్ కింద, నేను ఇంతకుముందు స్పీకర్ గారిని, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గారిని కోరడం జరిగింది. మనం ఇక్కడ కూర్చున్నాము, దేశ వ్యాప్తంగా 50, 60 కోట్ల మంది సమ్మె చేస్తున్నారు. ఆ సమ్మెలో గ్రామీణ ప్రాంతం ప్రజలు, పారిశ్రామిక కార్మికులు, రైతులు, రైతు కూలీలు అందరూ ఉన్నారు, అన్ని పార్టీలు కూడా సమ్మెలో పాల్గొన్నాయి. కేంద్రంలో ఉన్న అధికార పార్టీ లేకపోయినా వాటి అనుబంధ సంఘాలు కూడా ఆ సమ్మెలో ఉన్నారు. కాబట్టి ఆ సమ్మెకు మనం సంఘీభావం తెలియజేస్తే మన తెలంగాణ సమాజం మొత్తం కూడా దేశ వ్యాప్తంగా ఉన్న రైతులు, రైతు కూలీలు, కార్మికులు, కష్ట జీవులు అందరికీ మనం సంఘీభావం తెలియజేసినట్లుగా ఉంటుందని కోరుతూ ప్రధాన అంశాలను చదువుతాను, ఒక్క నిమిషంలో పూర్తి చేస్తాను.

2021వ సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలు చేసింది. పంటలకు కనీస మద్దతు లేకుండా, మార్కెట్‌లో అమ్ముకునే అవకాశం లేకుండా, పెట్టుబడిదారులు ఎటువంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేసే చట్టం ఒకటి. రెండవది-మార్కెట్ కమిటీలను రద్దు చేసే చట్టం, మూడవది- నిత్యావసర వస్తువులను పిడిఎఫ్ సిస్టం నుంచి బయటకు తీసుకువచ్చి కార్పొరేట్లకు లేకపోతే పెట్టుబడిదారులు కొనుగోలు చేసేది. మరొక చట్టం విద్యుత్తు సవరణ చట్టం, ఈ నాలుగు అంశాలపైన పదమూడు నెలలు

దేశ వ్యాప్తంగా మనందరికీ తెలుసు. రైతాంగం పంజాబ్, ఢిల్లీ సరిహద్దుల్లో బాగా చలిలో అనేక నెలలపాటు ఆ రైతులు ఇళ్లను వదిలిపెట్టి రోడ్లపైనే కాపురాలు, రోడ్లపైనే ఉండడం, ఆ చలికి కొంతమంది చనిపోవడం, చివరికి ప్రధానమంత్రి గారు జాతికి క్షమాపణలు చెబుతున్నానని చెప్పడం, చట్టాలు రద్దు చేస్తామని చెప్పడం జరిగింది. ఆ చట్టాలను ఎత్తివేయలేదు, ఆ చట్టాలను ఎత్తివేయకపోవడంతో మళ్లీ మూడు రోజులుగా రైతులు రోడ్డెక్కారు, దానికి తోడు నేను చెప్పిన పద్ధతుల్లో ఇతర సమస్యలు కలిసి ఇవ్వాళ బందుకు పిలుపునివ్వడం జరిగింది.

బంద్‌లో ప్రధానంగా స్వామినాథన్ కమిషన్ నివేదికను అమలు చేయాలని కోరుతున్నారు. పంటల కనీస మద్దతు ధరలు పంట సగటు వ్యయం కంటే 50 శాతం ఎక్కువ ఉండాలని స్వామినాథన్ కమిటీ సిఫార్సు చేశారు. అది కేంద్ర ప్రభుత్వం వేసిన కమిటినే, దాని సిఫార్సును అమలు చేయాలి. కార్మికులకు బ్రిటీష్ కాలంనాడు మనం సాధించుకున్న హక్కులు కూడా లేకుండా ఈ విధంగా రద్దు చేసింది ఇప్పుడు కేంద్రంలో ఉన్న ప్రభుత్వం. దాన్ని నాలుగు లేబర్ కోడ్ పేర్లతో తీసుకువచ్చారు. దాదాపు 40కి పైగా ఉన్న చట్టాలను రద్దు చేయాలని, అలాగే ప్రభుత్వ రంగం సంస్థల ప్రైవేటీకరణను, అమ్మకాన్ని నిలిపివేయాలి. విద్యుత్ సవరణ చట్ట సవరణను రద్దు చేయాలి, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాలలో పని చేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనాలు లేవు, ఉద్యోగ భద్రత లేదు, వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలను అమలు చేయాలి.

సింగరేణిలో పని చేస్తున్న అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికులకు హై పవర్ కమిటి సిఫార్సు ప్రకారం వేతనాలు చెల్లించాలి. ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచాలి. ఏండ్ల తరబడి కనీస వేతనాలు లేకుండా ఉంటున్న సింగరేణితోపాటు ఇతర రంగాలలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానాలను మన తెలంగాణనే కాదు దేశ వ్యాప్తంగా కూడా దశల వారీగా రద్దు చేయాలి. పంట రుణాలను రద్దు చేయాలి, రైతులపై అక్రమ కేసులు ఎత్తి వేయాలనేది రైతుల డిమాండ్లు.

ఢిల్లీ, పంజాబ్ సరిహద్దు ప్రాంతాల్లో ఈ డిమాండ్లపై సమ్మె చేస్తున్న రైతులపై డ్రోన్‌లతో టియర్‌గ్యాస్ సెల్స్, సెల్ఫ్ లోడింగ్ రైఫిల్స్, ప్లాస్టిక్, రబ్బరు బుల్లెట్లు ఉపయోగిస్తున్నారు, వారిపై విపరీతమైన దమనకాండ చేస్తున్నారు. ఈ దమనకాండను ఖండిస్తూ ఈ డిమాండ్లకు అనుగుణంగా రైతాంగానికి దేశ వ్యాప్తంగా సమ్మెలో ఉన్న 60 కోట్ల మంది ప్రజలకు, యావత్ భారతదేశానికి కూడా మనం సంఘీభావంగా ఈ సభ ద్వారా ఒక మంచి మాట తెలియజేస్తే మంచిది కాబట్టి సంతోషంగా ఉంటుందని కోరుతూ, అన్ని పక్షాలు కూడా దానికి సహకరిస్తారని ఆశిస్తూ, దానిపై శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి గారు తీర్మానం చేస్తే బాగుంటుంది.

శ్రీ జూపల్లి కృష్ణారావు:– గౌరవ సభ్యులు స్పెషల్ మెన్షన్ కింద ప్రతిపాదించిన తీర్మానానికి సంపూర్ణంగా కాంగ్రెస్ పార్టీ తరపున మద్దతు పలుకుతున్నాము. అట్లాగే మిగతా పార్టీ సభ్యులకు కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. జాతీయ స్థాయిలో జరుగుతున్న ధర్నా... ఎందుకంటే ఇది న్యాయమైనది, ఈనాడే కాదు దశాబ్దాల కాలం నుంచి కార్మికులైనా, కర్షకులైనా శ్రమ దోపిడీ జరుగుతోంది, అది వాస్తవం. ఈనాడు భారతదేశం ప్రపంచ స్థాయిలో పోటీ పడే విధంగా వచ్చిందంటే పారిశ్రామిక రంగంలోని ఉత్పత్తులు మొత్తం కూడా ఆ కార్మికుల కష్ట ఫలితమే, వారి చెమట చుక్క కారణంగానే వచ్చింది. ఒకనాడు భారతదేశంలో, బహుశా మీరు కూడా విని ఉంటారు, Bengal famine అంటే 30 కోట్ల మంది జనాభా ఉన్న ఆనాడు ఆకలి చావులు జరిగాయి, అంటే అన్నమో రామచంద్రా అన్న పరిస్థితి. ఈనాడు 130 కోట్ల జనాభా ఉన్నా కూడా ధాన్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. దీని వెనుక రైతాంగ శ్రమ ఉంది, కార్మికులు, కర్షకులు ఈ రెండు వర్గాలే ప్రధానంగా ఈనాడు ఈ స్థాయికి రావడానికి కారణం. కానీ, వాళ్ల కొనుగోలు శక్తి పెరగలేదు, వాళ్ల జీవన ప్రమాణాలు పెరగలేదు. సమసమాజ స్థాపన జరగాలంటే వంద శాతం కేంద్ర ప్రభుత్వం చట్టాలను సవరించాల్సిన అవసరం ఉంది. ఈనాడు రైతాంగం కూడా ఢిల్లీలో నిరసనలు చేస్తున్నారు... ప్రపంచంలో కనీవిని ఎరుగని విధంగా రైతు చట్టాలను తెచ్చిన సందర్భంగా సంవత్సరానికి పైగా అన్ని కాలాలలో వర్షానికి ఓర్చి, చలికి ఓర్చి రైతాంగ సంఘటిత శక్తిని ప్రదర్శించిన తరువాత పార్లమెంటే దిగి వచ్చింది. అట్లాగే అచ్చంపేట దగ్గర కొంతమంది రైతులు వేరుశనగకు

మద్దతు ధర రాలేదని ధర్నా చేయడం జరిగింది. ఎందుకు జరిగింది? మన దేశంలో రైతాంగం పండించిన పంటకు ధర రాకపోవడం, దీనికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాల్సిన అవసరం లేదు. Import-Export policyని సరిచేస్తే తప్పనిసరిగా రైతాంగానికి, కూలీలకు, శ్రామికులకు ఎప్పుడైతే ఆదాయం పెరుగుతుందో తప్పనిసరిగా పనిచేసే కూలీలకు వారి ఆదాయం పెరుగుతుంది. వీటిపైన జాతీయ స్థాయిలో ధర్నాతో కేంద్ర ప్రభుత్వం దిగి వచ్చి పునరాలోచన చేసి చట్టాలను మార్చాల్సిన అవసరం ఉంది. సమసమాజ స్థాపన జరగాలంటే కచ్చితంగా మార్పు రావాల్సిన అవసరం ఉంది. రైతుల సమ్మెకు పూర్తి మద్దతు ప్రకటిస్తూ, సంఘీభావం తెలియజేస్తూ, ఇతర పార్టీలకు కూడా మేము కూడా విజ్ఞప్తి చేస్తున్నాను. మా పార్టీ కూడా ఇందులో పాల్గొంటుంది. Thank you.

MR. SPEAKER:- Zero Hour is over. Now Government Resolution.....

I request the Minister for Transport and B.C. Welfare to move the Resolution.

శ్రీ పొన్నం ప్రభాకర్:- తమరి అనుమతితో ప్రభుత్వ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను.

ప్రభుత్వ తీర్మానం

"వెనుకబడిన తరగతుల, షెడ్యూల్డ్ కులాల, షెడ్యూల్డ్ తెగల మరియు మిగతా బలహీన వర్గాలకు చెందిన ప్రజల అభ్యున్నతి నిమిత్తం వివిధ సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన, ఉపాధి, రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించి అమలు పరచేలా తెలంగాణ మంత్రివర్గం 04.02.2024 తేదీన చేసిన సిఫారసు మేరకు తెలంగాణ రాష్ట్రమంతటా (సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన, ఉపాధి, రాజకీయ కుల సర్వే (కుల గణన) ఒక సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టాలని ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తోంది.) "

(సభ్యుల హర్షధ్వానాలు)

MR. SPEAKER:- Resolution moved. Now, I request the Minister to explain the Aims and Objects of the Resolution.

1.00 మ.

శ్రీ పొన్నం ప్రభాకర్:- అధ్యక్షా, ముందుగా గౌరవ సభ్యులందరికీ ఈ యొక్క తీర్మానానికి సంబంధించినటువంటి విషయాన్ని చెప్పే ప్రయత్నం చేస్తాను. నా జీవితంలో ఇదొక అపూర్వ ఘట్టంగా నేను భావిస్తున్నాను. ఎందుకంటే విద్యార్థి దశ నుంచి ఒక బలహీన వర్గాల నుంచి వచ్చిన ఒక రాజకీయ నాయకుడిగా, ఈరోజు మా నాయకుడు రాహుల్‌గాంధీ గారు కూడా ఈ అంశం మీద అనేక సందర్భాలలో చెబుతున్న దాని ప్రకారంగా ఈ తీర్మానాన్ని ఈ సభలో ప్రవేశపెడుతున్నాము. ఇది అందరి సంక్షేమానికి ఉపయోగపడే విధంగా ఒక సమాచారాన్ని తీసుకొని ముందుకెళ్లాలనే ఒక ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాం. ఇది గౌరవ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి మరియు మంత్రులు కలిసి మంత్రివర్గంలో తీర్మానాన్ని చేయడం జరిగింది. జనాభా గణన లేదా కులగణన అనేది కేంద్ర ప్రభుత్వ పరిధిలో అయినా ఆయా అవసరాలకు అనుగుణంగా రాష్ట్రప్రభుత్వాలు సర్వేలు చేపట్టే కార్యక్రమం జరుగుతున్నది కాబట్టి ఈ కార్యక్రమాన్ని ఈరోజు తీసుకోవడం జరిగింది. గతంలో డా.మన్మోహన్‌సింగ్ గారి ప్రభుత్వంలో 2011లో ఈ తీర్మానం చేసినప్పటికీ అది ఎక్కడా బయటకు రాలేదు. ఈరోజు ఈ యొక్క సర్వే ద్వారా రాష్ట్రంలో ఉన్నటువంటి మరీ ముఖ్యంగా రాజ్యాంగంగా ఉన్నటువంటి ఎస్.సి, ఎస్.టి, బి.సిలు కాకుండా బలహీన వర్గాలకు సంబంధించి కూడా ఈ సర్వే ద్వారా వారికి న్యాయం జరుగుతుందనే అంశాన్ని మీద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను.

MR.SPEAKER:- Now, the discussion on Government Resolution.Sri Gangula Kamalakar Garu.

శ్రీ గంగుల కమలాకర్ (కరీంనగర్):- అధ్యక్షా, ప్రభుత్వ పక్షాన గౌరవ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు బి.సిల కులగణనకు సంబంధించిన సర్వేను ప్రభుత్వం చేపడుతుందని ముందుకొచ్చి ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టినందుకు మేము సంపూర్ణంగా మా బిఆర్ఎస్ పార్టీ తరపున మద్దతు పలుకుతూ, స్వాగతిస్తున్నాం కానీ రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు చెందిన వారందరూ ఎదురుచూస్తున్నదేమంటే పార్లమెంటు ఎన్నికలకు ముందు

ఈ తీర్మానం చేసి దాని తరువాత ఏం చేస్తారని అడుగుతున్నారు, మాకెలాంటి లబ్ధిని చేకూరుస్తారని ఈ రాష్ట్రంలోని బి.సి వర్గాలకు చెందిన వారందరూ ఎదురు చూస్తున్నారు.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

ఇదే వద్దండీ. బి.సిలకు మాట్లాడే అవకాశం కలుగలేదు కాబట్టే చెబుతున్నాను. అనుమానాలను నివృత్తి చేసే బాధ్యత తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ప్రభుత్వానిదే ఉంటుంది. అనుమానాలను రేకెత్తించే బాధ్యత మాది. స్వాతంత్ర్యం వచ్చి సుమారు డెబ్బై సంవత్సరాలయింది. ఇప్పటికీ మేం వెనుకబడ్డామా, వెనుకకు నెట్టేయబడ్డామా అనే చరిత్రకు వెళ్లొద్దు. కానీ మొత్తానికైతే రాజకీయపరంగా, ఉద్యోగపరంగా ఎక్కువ శాతం నష్టపోయింది వెనుకబడిన కులాలవారే. మేం వెనుకబడిన కులాల పక్షాన, వెనుకబడిన కులాల వారికి రాజ్యాధికారం కావాలని, సంఖ్యాపరంగా రాజ్యాధికారం కావాలని, సంఖ్యా పరంగా విద్య, ఉద్యోగావకాశాలు కలగాలనేది మా ప్రధాన డిమాండ్. దానికి అనుగుణంగా ఈరోజు గౌరవ ముఖ్యమంత్రిగారికి ఒక బి.సి బిడ్డగా ఈ సభ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

ఇందులో రెండు అంశాలున్నాయి. ఇప్పుడే గౌరవ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు ఏం చెప్పారంటే ఇది కేంద్ర ప్రభుత్వం సెన్సెస్ కావచ్చు కానీ సర్వే చేసే అధికారాలు వారికుంటాయని చెప్పారు, దానిని మేం కూడా స్వాగతిస్తున్నాము. కానీ ఈ ప్రభుత్వం ఏం చెప్పిందంటే మాది తీర్మానం కాదు చట్టం చేస్తామని చెప్పారు. ఈ ప్రభుత్వం ఇవ్వాళ తీర్మానం చేస్తున్నది, ఈ తీర్మానం తరువాత దీనిని చట్టంగా ఎప్పుడు మారుస్తారని అడుగుతున్నాను. ఎందుకంటే చట్టం చేస్తేనే దానికొక శాంక్టిటీ ఉంటుంది. బీహార్,ఆంధ్రప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాలలో కూడా పరిస్థితి ఇలాగే ఉన్నది. అందుకే ఈ యొక్క కులగణన చేసిన తరువాత ఎప్పుడు దీనిని చట్టంగా మారుస్తారు? ఆ విధి విధానాలేమిటనే దాని గురించి ఈ ప్రభుత్వం చెప్పలేదు. ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంలో కులగణన అన్నారు. అంటే బి.సిల కులగణన చేస్తారా లేదంటే ఈ రాష్ట్రంలో ఉన్న సకల జనుల కులగణన చేస్తారా అని అడుగుతున్నాను. ఒకవేళ బి.సి కులగణన చేస్తే మాత్రం నష్టపోయేది బి.సి వర్గాలే.

(అధికారపక్ష సభ్యుల నుంచి అంతరాయం)

అధ్యక్షా, నేను మాట్లాడటం మొదలు పెట్టగానే ఇలా మధ్యలో మాట్లాడితే ఎలా? ఈ ప్రభుత్వమే సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి నాకు మాట్లాడే అవకాశం కల్పించారు కాబట్టి నా అభిప్రాయాన్ని చెప్పనివ్వండి. నేను ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్వాగతిస్తున్నానని చెప్పాను. ఈ తీర్మానం వల్ల మా బి.సిలకు రాజ్యాంగపరంగా రావాల్సిన హక్కులు వస్తాయని మేం భావిస్తున్నాము. కానీ అందులో ఉన్న అనుమానాలను మాత్రమే నివృత్తి చేయాలని కోరుతున్నాను తప్ప ఇంకొకటి కాదు. ఎందుకంటే రేపొద్దున న్యాయస్థానాలలో ఎలాంటి చిక్కులు రావద్దనే నేను కోరుకుంటున్నాను. అందులో ఎస్.సి, ఎస్.టి, మైనారిటీ,బి.సిలు అంటే సకల జనుల మొత్తాన్ని కూడా ఈ ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేస్తేనే బి.సిల శాతం ఎంతనేది బహిర్గతమవుతుంది.

ఇంకొకటి కులగణన అన్నారు. ఇది సర్వే అంటున్నారు. What is the difference between the kulaganana and kula survey? కులగణన చేస్తే సెన్సెస్ కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం. మరి రాష్ట్రాలు సర్వే చేస్తామని అంటున్నారు. ఈ సర్వే చేసిన తరువాత What is next అనేది కూడా ఈ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరమున్నది. ఒకవేళ ఈ ప్రభుత్వం కేవలం బి.సి వర్గాల సర్వే మాత్రమే చేయిస్తుందా? ఎందుకంటే 1931లో సర్వే చేసిన తరువాత మరలా 2011లో కేంద్ర ప్రభుత్వం సెన్సెస్ చేయించింది. ఆ సెన్సెస్‌లో అప్పుడు ఓ.సి, ఎస్.సి, ఎస్.టిల వారందరినీ కలిపి ఆరోజు సర్వే చేయడం జరిగింది. 2011లో మొదటిసారి కేంద్ర ప్రభుత్వంలోని మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ వారు సోషియో ఎకనామిక్ క్యాస్ట్ సెన్సెస్ చేసింది. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో బి.సి కమిషన్ ద్వారా చేస్తారా లేదంటే ప్రభుత్వం చేస్తుందా లేదంటే ప్రత్యేకంగా ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసి ఈ యొక్క బి.సి గణన చేస్తారా అనేది ఈ ప్రభుత్వం చెప్పాలి. ఎందుకంటే బీహార్ రాష్ట్రంలో జెడియు చేసింది తప్ప బి.సి కమిషన్

చేయలేదు. అందువల్ల నా ప్రధాన డిమాండ్ ఏమిటంటే ఒక్క బి.సి వర్గాల వారే కాకుండా ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి కుటుంబంలో ప్రతి ఇళ్లు సర్వే చేసి వారి, వారి కులాలను ఈ ప్రభుత్వం సర్వే చేయించాల్సిందిగా నేను డిమాండ్ చేస్తున్నాను. తద్వారానే ఈ బి.సిల శాతం ఎంత ఉంటుందనేది బహిర్గతమవుతుంది. కాబట్టి ఆ విధంగా చేయాలనేదే నా ప్రధానమైన డిమాండు. కేవలం బి.సిల గణన చేస్తే మాత్రం మరలా నష్టపోయేది బి.సిలే. కాబట్టి అన్ని వర్గాల గణన చేస్తామంటే మాత్రం ఇది బి.సి కమిషన్ ద్వారా చేస్తారా లేదంటే ప్రభుత్వపరంగా చేస్తారా లేదంటే ప్రత్యేకంగా ఒక కమిషన్‌ను ఏర్పాటుచేసి ఈ యొక్క బి.సి గణన చేస్తారా అనేది ఈ ప్రభుత్వం చెప్పాలి.

రేపొద్దున ఈ ప్రభుత్వం సర్వే చేసి బి.సిల శాతాన్ని కూడా బహిర్గతం చేసి దాని తరువాత బి.సిలకు ఏమేం అవకాశాలు ఇస్తారని అడుగుతున్నాను. ఈ మధ్యనే కామారెడ్డిలో ఈ ప్రభుత్వం బి.సి డిక్లరేషన్‌ను చేసి అందులో బి.సిలకు చాలా పెద్దపీట వేయడం జరిగింది. ఆ ప్రకారంగా ఈ ప్రభుత్వం మాకు విద్య, ఉద్యోగం, మరీ ముఖ్యంగా లోకల్ బాడీలలో అవకాశాలు కల్పించాలి. ఎందుకంటే నిజంగా ఇది సెన్సెస్ కాదు. ఎందుకంటే చట్టసభలలో మా బి.సిలకు రాజ్యాధికారం కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. కాబట్టి లోకల్ బాడీస్‌లో మా బి.సిలకు ఎంత శాతం రిజర్వేషన్‌ను ఇవ్వగల్గుతారని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను. కామారెడ్డిలో చేసిన బి.సి డిక్లరేషన్‌లో బి.సిలకు 42శాతం లోకల్ బాడీస్‌లో రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పారు. రేపొద్దున 42శాతం బి.సిలకు రిజర్వేషన్ కల్పించిన తరువాత ఎస్.సి, ఎస్.టి రిజర్వేషన్‌లు కలిపి 50శాతం దాటిపోతే ఈ ప్రభుత్వం ఎలాంటి స్టెప్పులు తీసుకోగల్గుతుందనే దానికి కూడా స్పష్టమైన సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉన్నది.

1.10 మ. అధ్యక్షా, దీనికి కాల పరిమితి అంటే టైం బౌండ్ ఏమైనా పెడుతున్నారా? ఎన్ని ఫేజ్‌లలో చేస్తారు? త్వరలోనే పార్లమెంట్ ఎన్నికలు కూడా వస్తున్నాయి? పార్లమెంట్ ఎన్నికల్లోపే ఈ సర్వే మొత్తం పూర్తి చేస్తారా? సర్వే పూర్తయిన తరువాత దానిని ఎన్ని రోజుల్లో చట్టంగా మారుస్తారు? దాని విధివిధానాలు ఎప్పుడు తీసుకువస్తారు. అనే విషయాలు పూర్తిగా వివరించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

కొద్దికాలం క్రితం బీహార్‌లో జన గణన(సెన్సెస్) చేసినప్పుడు అక్కడ దాదాపు ఐదు కోట్ల నుండి ఆరు కోట్ల వరకు ఖర్చు పెట్టడం జరిగింది. అదేమాదిరిగా సర్వే చేసేందుకు మన దగ్గర ఎన్ని కోట్లు ఖర్చు పెడుతున్నారు? ఆ సర్వేకు అయ్యేటువంటి నిధుల అంశాన్ని బడ్జెట్‌లో ఎక్కడా పొందుపరచలేదు. ఈ కుల గణన వల్ల వచ్చే ఫలాలు మాకు ఎప్పుడు అందుతాయని రాష్ట్రప్రజలందరు ఎదురు చూస్తున్నారు అధ్యక్షా. చాలా సందర్భాలలో సంఖ్యాపరంగా రాజ్యాధికారం కావాలని వెనకబడిన వర్గాలుగా అనేకమార్లు కొట్లాడుతున్నాం. విద్యావకాశాలు కావాలని కోరుకుంటున్నాం.

గతంలో ముఖ్యమంత్రిగా కేసిఆర్ గారు ఉన్నప్పుడు వెనకబడిన వర్గాలకు చట్ట సభల్లో కనీసం 50శాతం రిజర్వేషన్ కల్పించాలని ఇదే సభలో ఒక తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం జరిగింది. దానిపై కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేక శ్రద్ధ వహించి చట్టసభల్లో కూడా మాకు 50శాతం రిజర్వేషన్ కల్పించేట్లుగా చొరవ చూపాలని గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను.

బీహార్ రాష్ట్రంలో కులగణన సర్వే చేసినప్పుడు హైకోర్టు ఏమనకున్నా గానీ, సుప్రీంకోర్టు మాత్రం అభ్యంతరం వ్యక్తం చేసింది. సుప్రీంకోర్టు వ్యక్తం చేసిన ఆ చిక్కులు ఇప్పటివరకు కూడా పరిష్కరించబడలేదు. అలాగే కర్ణాటక రాష్ట్రంలో బీసీ కమీషన్ 2017లో సర్వే ప్రారంభించింది. కానీ, ఇప్పటివరకు ఆ రిపోర్ట్ బహిర్గతం చేయలేదు. ఏందుకంటే, అందులో చాలా చిక్కులున్నాయి. అటువంటి చిక్కులు మనం ఎదుర్కోవద్దనేదే నా ఆలోచన. ఈ కుల గణన చేపట్టడం వల్ల ఎక్కువ సంతోషపడేది మా వర్గాలే అధ్యక్షా. మా వర్గాలకు రిజర్వేషన్ కావాలనే కొట్లాడుతున్నాం గానీ, ఏ ఇతర వర్గాల రిజర్వేషన్‌కి మేము వ్యతిరేకం కాదు. మేమంతా కూడా ఏ వర్గానికి గానీ, ఏ కమ్యూనిటీకి గానీ వ్యతిరేకంగా మాట్లాడం. రాజ్యాధికారంలో హక్కులు కావాలని పోరాటం చేసే జాతులు మావి. మీరు ఇస్తానంటే సంతోషంగా తీసుకుంటాం, మంచిగుండాలని మేము దీవనార్థులు ఇస్తాం.

బీహార్‌లో జీఏడి డిపార్ట్‌మెంట్ వారు 2023లో ఈ కులగణన చేయడం జరిగింది. కానీ, ఇప్పటి కూడా ఆ నివేదిక పబ్లిక్ డొమెయిన్‌లోకి రావడం లేదు. వారు కులగణన చేసినప్పటికీ రాజకీయ ఒత్తిడి వల్ల గానీ, ఇతరత్రా ఒత్తిడులు గానీ ఉండడం వల్ల బహిర్గతం కాలేకపోతుంది. ఆ రకమైన అవకాశాలు ఇవ్వకుండా, మనం చట్టం చేసుకొని దాని విధివిధానాలు చేపట్టడం వల్ల సుప్రీంకోర్టులో గానీ, ఇతరత్ర చిక్కులు రాకుండా ఉంటుందనేదే నా అభిప్రాయం. దానివల్ల ఇతర కులాల వారికి ఇబ్బంది రాదు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా కులగణన చేపట్టారు. కానీ, ఇప్పటికీ వారు కూడా బహిర్గతం చేసే పరిస్థితుల్లో లేరు. కాబట్టి, భవిష్యత్తులో అటువంటి చిక్కులేమి ఎదుర్కోకుండా రిపోర్ట్‌ను బహిర్గతం చేసే విధంగా మనం చట్టాన్ని తయారు చేసుకోవాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. మా కులాలకు స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని రేవంత్ రెడ్డిగారు అంటున్నారు, చాలా సంతోషం, మేము నిజంగానే అదృష్టవంతులం. వారు కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ చేశారు. బీసీలకు బడ్జెట్‌లో ప్రతి సంవత్సరం రూ.20,000కోట్లు కేటాయిస్తామన్నారు. ఐదు సంవత్సరాలకి లక్ష కోట్ల బడ్జెట్ కేటాయిస్తామన్నారు. ఇలా కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ప్రకటించడం వల్లనే గంపగుత్తగా బీసీలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయడం జరిగింది. కానీ, మొన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌లో బీసీలకు కేవలం రూ.8,000కోట్లు మాత్రమే కేటాయించడం జరిగింది. ఈ మొదటి సంవత్సరంలోనే రూ.12,000కోట్లు కోతపడ్డాయి. అది కూడా కళ్యాణలక్ష్మి పథకానికి కావాల్సిన నిధులు కాకుండానే, ఈ కోతలు పెట్టడం జరిగింది. కళ్యాణలక్ష్మి పథకానికి కావాల్సిన నిధులు కలుపుకొని రూ.8,000కోట్లు పెట్టడం వలన మొత్తంగా రూ.12,000కోట్లు కోతపడ్డాయి. ఈ కోత పడ్డటువంటి రూ.12,000కోట్లు వచ్చే బడ్జెట్‌లో కేటాయించి, మొత్తంగా ఐదు సంవత్సరాలకి లక్ష కోట్ల నిధులు ప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయిస్తుందా? లేదా తెలియజేయాలని మీద్వారా రేవంత్ రెడ్డి గారిని కోరుతున్నాను.

భవిష్యత్తులో స్థానిక సంస్థలైన సర్పంచ్ ఎన్నికలు వస్తున్నాయి, జెడ్‌పిటిసి ఎన్నికలు వస్తున్నాయి. వాటిలో మాకు ఇస్తామన్న 42శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతున్నాను. కాబట్టి, ఈ ఎన్నికల లోపలే సమగ్ర కుటుంబ సర్వే చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో మాకు, ఈ వెనుకబడిన వర్గాలకు 42శాతం రిజర్వేషన్ కల్పించాలని నేను ప్రధానంగా ప్రభుత్వాన్ని మా పార్టీపరంగా డిమాండ్ చేస్తున్నాను. ఎందుకంటే ఈ రిజర్వేషన్ శాతం కల్పిస్తామని గౌరవ ముఖ్యమంత్రి గారు కామారెడ్డి డిక్లరేషన్ సభలో వెలిబుచ్చడం జరిగింది. ఆ డిక్లరేషన్ సమావేశానికి గౌరవనీయులు సిద్ధరామయ్య గారు కూడా రావడం జరిగింది. ఆ డిక్లరేషన్ హామీలను చూసి నేను చాలా సంతోషపడ్డాను, మా వర్గాలన్నీ కూడా చాలా సంతోషపడ్డాయి.

అలాగే, ఎస్సీ, ఎస్టీల్లాగానే బీసీ సబ్ ప్లాన్‌ను కూడా తీసుకువస్తామని ప్రభుత్వం చెప్పడం జరిగింది. దానిపేరు మహాత్మా జ్యోతిభాపూలే సబ్‌ప్లాన్ అని చెప్పారు. ఈ అంశానికి కూడా మా వర్గాలు చాలా సంతోషపడ్డాయి. కాబట్టి, దానికి కూడా చట్టబద్ధత కల్పించి, మా వర్గాలంతా ఎదురు చూస్తున్న లక్ష కోట్ల నిధులు కేటాయించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా బీసీలు వేరు, ఎంబీసీలు వేరు. కేసిఆర్ గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఎంబీసీలను బాహ్య ప్రపంచానికి పరిచయం చేసి వారికి గురుకులాల్లో రిజర్వేషన్ కల్పించడం జరిగింది. కానీ, కాంగ్రెస్ పార్టీ ఒక అడుగు ముందుకు వేసి ఎంబీసీల్లో ఒకరికి మంత్రిత్వ శాఖ కేటాయిస్తామంది. కాబట్టి, ఎంబీసీల్లో ఒకరికి మంత్రిత్వ శాఖను కేటాయించాలని మీద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. గత ఎన్నికల హామీల్లో రేవంత్ రెడ్డి గారు ఏదైతే హామీ ఇచ్చారో దానినే మీద్వారా ఈ ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నానని తెలియజేస్తున్నాను.

అదేవిధంగా, కాంట్రాక్టు పనులు మెగా కంపెనీలే చేయడం కాకుండా, కాంట్రాక్ట్ పనుల్లో కూడా బీసీ వర్గాలకి 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామని కాంగ్రెస్ పార్టీ ఒక శుభవార్త చెప్పింది. ఈ శుభవార్త విని బీసీ వర్గాలు చాలా సంతోషపడ్డాయి. ఎందుకంటే మా బీసీ వర్గాలన్నీ కులవృత్తులకే పరిమితమయ్యాయి. కులవృత్తులు కాకుండా మేము ఏమీ చేయలేము. పెద్ద పెద్ద కంపెనీలు, పెద్ద పెద్ద ప్రాజెక్టులు నిర్మించాలంటే మాకు అంత శక్తి

లేదు. కాబట్టి, వెనుకబడిన వర్గాలకి కాంట్రాక్టుల్లో 42శాతం రిజర్వేషన్ ఎప్పుడు కల్పిస్తారో తెలియజేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

లిక్కర్ అమ్మకాల్లో ఎక్కువగా గౌడ సోదరులుంటారని గత ముఖ్యమంత్రి కెసిఆర్ గారు ఆలోచించి రాష్ట్రంలో ఉన్నటువంటి వైన్ షాప్స్‌లో 15శాతం రిజర్వేషన్ గౌడ సోదరులకు కల్పించడం జరిగింది. తద్వారా చాలామంది గౌడ సోదరులు వైన్ షాప్స్ నడుపుకునే అవకాశం కలిగింది. కానీ, ప్రస్తుత ప్రభుత్వం కొంత ముందడుగు వేసి గౌడ సోదరులకు కల్పించేటువంటి 15 శాతం రిజర్వేషనే కాకుండా దానిని 25 శాతానికి పెంచుతామని కాంగ్రెస్ పార్టీ తెలియజేయడం జరిగింది, చాలా సంతోషం. ఈ రిజర్వేషన్ వెనకబడిన కులాల్లోని చదువులేని వారికి చాలా ఉపయోగపడుతుంది. గౌడ సోదరులకు వైన్ షాప్స్‌లల్లో 25శాతం రిజర్వేషన్ పెంచుతూ, వెనకబడిన కులాల్లోని మిగతావారైన మున్నూరు కాపు, విశ్వబ్రాహ్మణ, పద్మశాలి తదితర వారందరికీ కూడా ఇస్తామని చెప్పారు, చాలా సంతోషం.

కాబట్టి, కామారెడ్డి డిక్లరేషన్‌లో భాగంగా గౌడ కులాలకు 15 శాతం నుండి 25శాతం పెంచుతామన్న రిజర్వేషన్ మరియు మిగిలినటువంటి వెనకబడిన కులాలకు కూడా కల్పిస్తామన్న రిజర్వేషన్స్‌కి శాసనసభ సమావేశాలు పూర్తి కాగానే వెంటనే చట్ట బద్ధత కల్పించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అన్ని జిల్లా కేంద్రాల్లో ఒక్కో భవనాన్ని రూ50కోట్లకు తక్కువ కాకుండా ప్రొఫెసర్ జయశంకర్ పేరిట బి.సి. ఐక్యతా భవనాలు నిర్మిస్తామని కాంగ్రెస్ పార్టీ తెలియజేయడం జరిగింది. చాలా సంతోషం, మేము స్వాగతిస్తున్నాం. అందుకు కావాల్సిన భూసేకరణ తొందరగా చేసుకొని, సంబంధిత జి.ఓ. విడుదల చేసి వెంటనే టెండర్ కాల్‌ఫర్ చేయాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఇది కూడా నేను డిమాండ్ చేస్తున్నది కాదు. అధ్యక్షా, వారు ఇచ్చిన హామీలే ఇవ్వన్నీ కూడా.

శ్రీ డి. శ్రీధర్‌బాబు :- అధ్యక్షా, మేము మ్యానిఫెస్టోలో పొందుపరచిన అనేక అంశాలపై అడిగే హక్కు వారికి ఉంటుంది. వారడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మాపై కూడా ఉంటుంది, తప్పకుండా చెబుతాము. దేశంలోనే ఇది ఒక ఉదాహరణగా నిలబడాలని ఈ రాష్ట్ర చరిత్రలోనే ప్రధానమైన ఒక ఘట్టాన్ని ఈరోజు మేము ప్రారంభిస్తున్నాం. వెనకబడిన వర్గాల గురించి వారిని మంచి సలహాలు, సూచనలు ఇవ్వమనండి. మా మ్యానిఫెస్టోలో పొందుపరచిన అంశాలన్నింటిపై వారు వేరే రూపంలో వస్తే, అందుకు మీరు అనుమతిస్తే సంబంధిత మంత్రివర్యులు సమాధానమివ్వడానికి సిద్ధంగా ఉంటారని మీద్వారా వారికి తెలియజేస్తున్నాను.

కాబట్టి, మాజీ మంత్రివర్యులు సర్వేకు సంబంధించిన అంశాలపై మాత్రమే మాట్లాడాలని, అలాగే గౌరవ మాజీ ముఖ్యమంత్రి, పెద్దలు కెసిఆర్ గారు కూడా ఈ చారిత్రక అంశంపై చర్చించేందు వచ్చి వారి అనుభవం మేరకు వారి సలహాలను, సూచనలను ఈ సభకు అందించాలని కోరుతున్నాను. అలాగే మిగతా గౌరవ సభ్యులందరు కూడా ప్రస్తుత అంశానికే పరిమితమవ్వాలని కోరుతున్నాను.

1.20 మ.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, నేను గౌరవ ముఖ్యమంత్రిగారిని అదేవిధంగా శాసనసభ వ్యవహారాల మంత్రిగారిని, మా సోదరుడు ప్రభాకర్ గారిని ఒక విషయంలో క్లారిటీ సభకు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను. ఈ రిజల్యూషన్‌లో కొంచెం యాంబిగ్విటీ కనిపిస్తుంది. రిజల్యూషన్‌లో యాంబిగ్విటీ ఉన్నది. మీరొకసారి చదవండి, "That this House resolves to take up a comprehensive door-to-door household survey" అని దీంట్లో ఇచ్చారు. అంటే it is nothing but సమగ్ర కుటుంబ సర్వే. మరి మీరేం మాట్లాడుతున్నారు బలహీన వర్గాల సర్వే అంటున్నారు. నాకు కావలసింది ఏంటంటే మీరు సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్నారా? బీసీ కులగణన చేస్తున్నారా? ఆక్లారిటీ దీంట్లో లోపించిందని నేననుకుంటున్నాను. అదొకటి క్లారిఫై చేయండి. ఒకవేళ ఇది సమగ్ర కుటుంబ సర్వేనే అయితే మనం 2015వ సంవత్సరంలో సమగ్ర కుటుంబ సర్వే చేశాము. దానికి భిన్నంగా ఏమైనా చేస్తున్నారా? ఇది క్లారిఫై చేయండి.

శ్రీ పొన్నం ప్రభాకర్:- సార్, గౌరవ సీనియర్ సభ్యులు అడిగిన విధంగా మా జవాబులన్నీ చెపుతాం . మీరు కన్ఫ్యూజ్ కాకండి. గవర్నమెంటు దగ్గర క్లారిటీ ఉంది. మేము మీలాగ సకల సర్వే బొంబాయికి రమ్మని, బస్సుల్లో రమ్మని, ఎక్కడకి పోయినా బొడ్రాయి దగ్గర రమ్మన్ని చెప్పినట్లుగా మళ్ళీ మేము ..

శ్రీ కడియం శ్రీహరి:- నేనడిగింది ఏంటి, మీరు చెప్పేది ఏంటి.

శ్రీ పొన్నం ప్రభాకర్ :- వినండి సార్ ఒక్కనిమిషం. మీరు చెప్పినపుడు విన్నాకదా. మీరు ఇంత సీనియర్ సభ్యులు. మీ అనుమానాలన్నీ తీర్చే బాధ్యత మాది. గౌరవ సభ్యులు కూడా పదేళ్ళు మంత్రిగా ఉండి, ఎంఎల్ఎగా ఉండి సభలో ఆయన గొంతు వినిపియ్యలేకపోయిండు. అప్పుడు చెప్పలేకపోయిండు కాబట్టి ఇప్పుడు చెపుతుండొచ్చు. ఎవరు ఏం చెప్పినా వింటాం. జవాబు చెప్తాం. నేను అన్నీ రాసుకుంటున్నా. బరాబర్ రాసుకుంటా, ప్రతి దానికీ సమాధానం చెపుతా. దానికేం పరవాలేదు. జవాబు చెప్తాం, మా ప్రభుత్వం రెడీగా ఉంది, చిత్తశుద్ధితో ఉన్నది. మీరేమన్నా సలహాలు, సూచనలు చెప్తే దానిపై సపరేట్ చర్చ చేయండి, దానికి సంబంధించి ఒక సమయం అడగండి. షార్ట్ డిస్కషన్‌లో పెడతారు. ఈరోజు సర్వేకు సంబంధించి మీరేమి సజెషన్లు చేస్తున్నారో.. మీరు (కడియం శ్రీహరిగారిని ఉద్దేశించి) మీ పదేళ్ల నియంతృత్వ ప్రభుత్వంలో ఏమీ చెప్పలేకపోయారు కాబట్టి ఇప్పుడే అన్నీ చెపుతామంటే నడవదు.

శ్రీ కడియం శ్రీహరి:- సార్, నేను క్లారిటీ మాత్రమే అడిగాను. క్లారిటీ చెప్పకుండా మిగతా అన్నీ విషయాలు మాట్లాడితే.. అవకాశం ఇస్తే రాజకీయంగా మేమూ మాట్లాడతాం సార్. ఇది పద్ధతి కాదు. నేనీమాట ఎందుకన్నానంటే గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు ఎన్‌లైటెన్ చేస్తారనే ఉద్దేశ్యంతోనే అడిగాము తప్ప మిమ్మల్ని విమర్శించాలనే ఆలోచన నాది కాదు. అది ఎన్‌లైటెన్ చేయకుండా మీరు రాజకీయ ఉపన్యాసం చెప్తే ఎట్లా. అరే ఇది చిన్న విషయం.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:- కొంచెం సూచనలకు ప్రాధాన్యత ఇవ్వండి.

శ్రీ గంగుల కమలాకర్:- అధ్యక్షా, నేను మేనిఫెస్టో చదువుతున్నాను. ఈ కులగణనలో మాకు సంబంధించిన కేటాయింపులు జరిగితే.. ఇవి నాకు కూడా తెలుసు కాబట్టి రాబోయే బడ్జెట్‌లో మీరివన్నీ పెట్టవలసిన బాధ్యత ఉంటదని మేము గుర్తు చేస్తున్నాము. సర్వే ప్రకారంగా మాకు 40 శాతం ఇస్తాం అన్నారు. ఇచ్చినపుడు బడ్జెట్ ప్రతిలో చూపించుకోవాలిగా మీరు. ఇపుడు ఓట్ ఆన్ అకౌంట్ పెట్టారు, రేపు ఫుల్ బడ్జెట్‌లో డబ్బులు ఎలా వస్తాయనే బాధ్యత ఉంటది కదా! నేను ఫైనాన్స్ మినిస్టరుగారితో అదే మాట్లాడుతున్నాను. అధ్యక్షా, గౌరవ మంత్రిగారు తీర్మానం ప్రవేశ పెట్టారు.. పొన్నం ప్రభాకర్‌గారు మీరే అన్నారు కదా, బడ్జెట్‌లో సభలో కులగణనపై బిల్లు పెడతా అన్నారు. తీర్మానం అనలేదు మీరెప్పుడూ, బిల్లు అన్నారు, చర్చ చేస్తా అన్నారు. మీరు క్లారిటీ ఇవ్వాలి కదా!

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):- అధ్యక్షా, ఈరోజు మనం సభలో ప్రవేశపెట్టిన రిజల్యూషన్ బహుశా నేననుకుంటున్నాను భారతదేశంలోనే ఒక చారిత్రాత్మకమైన రిజల్యూషన్. ఎంత గొప్ప రిజల్యూషన్ అంటే మా నాయకుడు రాహుల్ గాంధీగారు చాలా సందర్భాలలో ఈ దేశంలో ఉన్నటువంటి సంపద అంతా కూడా దేశ జనాభాలో ఉన్నటువంటి దామాషా ప్రకారం సంపద కానీ, రాజకీయ అధికారం కానీ మిగతావన్నీ కూడా కొన్ని చోట్లే కేంద్రీకృతమై ఉన్నాయి. అలా కాకుండా అత్యంత ప్రజాస్వామ్యయుతంగా జనాభా దామాషా ప్రకారం ఈ సంపద, రాజ్యాధికారం, రాజకీయంలో ఉన్నటువంటి ఇతర అంశాలన్నీ కూడా అందరికీ సమానంగా పంచబడాలంటే ఒక స్పష్టమైనటువంటి జనగణన జరిగి, దాన్ని బేస్ చేసుకుని వీటన్నిటినీ పంచే కార్యక్రమం జరగాలి. దానికోసం ఈ దేశంలో ఒక కార్యక్రమం తీసుకోవాలని చెప్పారు. వారు చెపుతూ ఈ రాష్ట్రంలో జరిగిన ఆనాటి ఎన్నికల ప్రచార సభలలో జడ్చర్ల, షాద్‌నగర్, కరీంనగర్ ప్రాంతాల్లో జరిగిన సభల్లో వారు చాలా స్పష్టంగా చెప్పారు. మేము చెప్పే ఈ జనగణన అనే కార్యక్రమం దేశవ్యాప్తంగా జరగాలని..

శ్రీ కడియం శ్రీహరి:- (మైకు లేకుండా) జనగణననా, కులగణన నా..

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- ఒక్క నిమిషం, let me complete, శ్రీహరిగారు let me complete it. I will explain you in too. I will clarify all your doubts. ఈ కేంద్రంలో జరిగే ఎన్నికలు తరువాత జరుగుతాయి కాబట్టి, ఈ రాష్ట్రంలో జరిగేటువంటి ఎన్నికలలో మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముందుగా తెలంగాణా నుంచే దీన్ని మొదలుపెడతామని చాల స్పష్టంగా చెప్పడం జరిగింది. దానికాధారంగా రాష్ట్రప్రభుత్వం ఇక్కడ జరిగిన కేబినెట్ సమావేశంలో దాన్ని అజెండాగా తీసుకుని కూలంకషంగా చర్చించి సభలో ఈరోజు ఆ తీర్మానాన్ని పెడుతున్నాం. దీని ముఖ్య ఉద్దేశాలు కూడా మా గౌరవ ముఖ్యమంత్రిగారు చాలా స్పష్టంగా చెపుతారు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి.. నేను మరొకసారి చదివి వినిపిస్తున్నాను "That this House resolves to take up a comprehensive door-to-door household survey (Socio, Economic..." చదవనీయండి సార్. మీరు చదివారు, నేను కాదనలేదు. నన్ను కూడా చదవనీయండి. నేను చదివి వినిపిస్తాను, మీరు వినండి.... "Socio, Economic, Educational, Employment, Political and Caste Survey "Kula Ganana" of the entire Telangana State, as per the decision of Council of Ministers of 4th February 2024, so as to plan and implement various socio, economic, educational, employment and political opportunities for the amelioration of Backward Classes, SC & ST citizens of the State and other weaker sections of the State", దీని ఉద్దేశం ఏంటంటే ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని వర్గాలవారినీ కూడా .. ఇప్పుడే మా మిత్రుడు కమలాకర్‌గారు చెప్పారు. ఓన్లీ బీసీలనే చేస్తారా? అందరినీ చేస్తారా, బీసీలను చేస్తే మాకు నష్టం జరుగుతుంది అన్నారు. లేదు ఓన్లీ బీసీలు కాదు. రాష్ట్రంలో ఉన్నటువంటి అందరినీ సర్వే చేస్తాం. ప్రతి ఇంటి సర్వే చేస్తాం. ఈ రాష్ట్రంలో ఉన్న అన్ని కులాలను సర్వే చేస్తాం. కులాలతో పాటూ ఆర్థిక స్థితిగతులన్నీ ఇందులో సర్వే చేస్తాం. అన్నిటినీ పొందుపరుస్తాం. యావత్ ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి సంపదంతా ఎక్కడెక్కడ కేంద్రీకృతమైంది, ఆ సంపద ఈ రాష్ట్రంలో ఉన్న జనాభా ధామాషా ప్రకారం ఏ రకంగా పంచడానికి అవకాశం ఉంటుంది, ఏ రకంగా ఆ సంపద పోయింది, అసలు ఏ రకంగా చేయాలి అనే దానికోసం సమగ్రంగా సర్వే చేస్తాం. మీ అందరి ఆలోచనలని సంపూర్ణంగా తీసుకుని ఈ సమగ్రమైన సర్వే చేసి దాని ద్వారా వచ్చిన ఆలోచనలన్నిటినీ పరిగణనలోనికి తీసుకుని, మీరు చెప్పిన అంశాలు క్కూడా ఉన్నాయి. మీరు బీసీ సబ్‌ప్లాన్ పెడతారా? లేదా, లేకపోతే సంపద పంచుతారా? బీసీలకు రిజర్వేషన్ కల్పిస్తారా లేదా... ఇవన్నీ కూడా ఈ సర్వే అంతా అయిపోయిన తరువాత, అన్ని రకాలైన ప్రణాళికలు తయారు చేస్తాము. బీసీ కులగణన దీనిలో ఉంది. ఆ సంఖ్య కూడా తేలుద్ది.

ఇప్పుడే కమలాకర్‌గారు మాట్లాడుతూ బీహార్‌లో చేసిన సర్వేకి, లేకపోతే కర్ణాటకలో చేసిన సర్వేకి లేకపోతే గతంలో ఇక్కడ స్థానిక సంస్థలకు సంబంధించినటువంటి రిజర్వేషన్ గురించి, సుప్రీంకోర్టులో రిజర్వేషన్ 50% దాటకూడదనే ఒక ఆలోచన ఉంది, దీనికి ఎట్లా సమాధానం చెపుతారు అన్నారు. వీటన్నిటికీ సర్వరోగనివారిణిగా ఉండే విధంగానే ఈ సర్వే జరగబోతావుంది. పూర్తి సర్వరోగనివారిణి. సుప్రీంకోర్టు ఏమి చెప్పింది 50% దాటొద్దని చెపుతూనే ఒకవేళ బలహీన వర్గాల సంఖ్య 50% దాటి ఇంకా ఎక్కువ ఉంది అనుకున్నప్పుడు సపోర్టింగ్‌గా ఉండే స్టాటిస్టిక్స్‌ని మీరు సర్వే చేసి దాన్ని సమర్పించండి అన్నారు. ఆ సమర్పించడానికి కావలసిన సర్వే ఇంతవరకు మీరు చేయలేదు. మీరు పది సంవత్సరాలు అధికారంలో ఉండి.. ఇప్పుడు కమలాకర్‌గారు మాట్లాడుతూ ఇవన్నీ జరగాల్సి ఉండేది, చేయలేదు అన్నారు.. మేమొద్దు అన్నామా? మేము వద్దు అనలేదుగా పది సంవత్సరాలు. మేము చేయమనే చెప్పాము. కానీ మీరు చేయలేదు. కానీ ఈరోజు మేము చేస్తావున్నాం. ఈ సర్వే ఈ దేశంలో ఉన్నటువంటి సామాజిక, ఆర్థిక, రాజకీయ మార్పులకి ఒక అద్భుతమైన పునాదిగా మారబోతావుంది. అటువంటి గొప్ప తీర్మానాన్ని మా ప్రభాకర్‌గారు ఈరోజు సభలో ప్రవేశపెట్టారు. సాధ్యమైనంతవరకు అటువంటి మార్పుకోరే సభ్యులంతా కూడా సలహాలు సూచనలు ఇవ్వండి. మాకేమీ కన్ఫ్యూజన్ లేదు. మేము చాలా స్పష్టంగా ఉన్నాము. కన్ఫ్యూజన్ ఉందల్లా మీకే.

1.30 మ. అధ్యక్షా, మాకు చాలా క్లారిటీ ఉంది. మేము ఏం చేయాలనుకుంటున్నాం, సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అన్ని వర్గాల ప్రజానీకానికి ఈ రాష్ట్ర సంపదను ఏ రకంగా పంచాలి, పంచడం కోసం కావలసిన కార్యక్రమాలన్నీ మేము చేస్తా ఉన్నాం, థాంక్యూ.

శ్రీ కడియం శ్రీహరి:- అధ్యక్షా, We are welcoming the Resolution. We have nothing against this Resolution. కాకపోతే మీరు మాట్లాడుతూ మూడు పదాలు వాడారు. మీరు జనగణన అనే మాట వాడారు. మీరు కుల గణన అనే మాట వాడారు. అలాగే సమగ్ర కుటుంబ సర్వే అనే మాట కూడా వాడారు. బీసీ కులగణన అనే మాట కూడా వాడారు. ఇది కన్ఫ్యూజన్‌కి దారితీస్తుంది. నేనేమంటున్నానంటే ఒకటే వర్డ్.....

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, అందరూ ఈ సమాజంలో ఉన్నటువంటి వాళ్లే కదా. రాష్ట్రసమాజంలో ఉన్నటువంటి అన్ని కుటుంబాలు, అన్ని కులాలు, అందరూ ఉన్నారు కదా. అందరికి సంబంధించిందే ఈ సర్వే అని చెప్పాము. మీరు కన్ఫ్యూజ్ అవుతున్నారు సార్ (సభ్యులు శ్రీ కడియం శ్రీహరిని ఉద్దేశిస్తూ) మేము చాలా క్లియర్‌గా ఉన్నాము. Don't get confused Srihari garu. మీరు చెప్పినటువంటి అన్ని కులాలు, ఇప్పుడు నేను చెప్పిన పదాలు అన్నీ సమాజంలోఉన్నటువంటి వాళ్లే. రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికి వెళ్లి, సర్వే చేయడం జరుగుతుంది.

శ్రీ కడియం శ్రీహరి:- ముఖ్యమంత్రిగారు సభలో ఉన్నారు. అందుకే నేను చెబుతున్నాను. రాంగ్ మెస్సేజ్ పోకూడదు. మా పార్టీపరంగా ఈ తీర్మానాన్ని సమర్థిస్తున్నాము. మేమేం డిఫర్ కావడం లేదు. డిఫర్ అయినప్పుడు మా మీద దాడి చేయండి. డిఫర్ కావడం లేదు. కాకపోతే కన్ఫ్యూజన్ ఉన్నది. భట్టిగారి మాటల్లోనే నాలుగు పదాలు వాడారు. దీనిలో ఒకటే ఒక పదం వాడాలని నేను అంటున్నా. ఆ ఒకే ఒక్క పదం ఏంటంటే డోర్-టు-డోర్ హౌజ్ హోల్డ్ సర్వే చేస్తామని చెప్పండి. మీరు మళ్లా దాంట్లో డిటెయిల్స్‌లోకి వెళితే కులగణన అని ఒకే ఒక్క మాట వాడండి. మీరు మళ్లా అందులో జనగణన అని, లేకుంటే బీసీ కులాల గణన అని ఇన్ని రకాల పదాలు దయచేసి వాడకండి. ఒకే ఒక్క word ఏమిటి అంటే డోర్-టు-డోర్ హౌజ్‌హోల్డ్ సర్వే చేస్తాము, కుల గణన చేస్తాము, సోషియో ఎకనామిక్ సర్వే చేస్తాము అని రిజల్యూషన్‌లో మీరు కరెక్టుగా పెట్టినట్లయితే బాగుంటుందనేది నా ఉద్దేశం. ఎందుకంటే జనగణన చేసే అధికారం మీకు లేదు. మనకు లేదు. మన రాష్ట్రానికి లేదు. జనగణన మనం చేయడానికి అధికారం లేదు. అదే విధంగా బీసీ కులగణన చేస్తే నష్టం జరుగుతుందని బీసీల్లో కొంత ఆందోళన ఉంది. కాబట్టి ఈ డౌట్స్‌ని క్లియర్ చేయాలంటే దయచేసి నేను ముఖ్యమంత్రిగారికి చేస్తున్న విజ్ఞప్తి ఏమిటంటే ఒకే ఒక్క పదానికి స్టికాన్ అయి ఉండండి. కులగణన చేస్తామని చెప్పండి, yes we will welcome it. డోర్-టు-డోర్ హౌజ్‌హోల్డ్ సర్వే అని చెప్పండి. ఇవన్నీ తీసేయండి రిజల్యూషన్‌లో థాంక్యూ.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- శ్రీహరిగారూ, మీరు చెప్పిందే ఇందులో ఉంది కదండి. మీరు కన్ఫ్యూజ్ ఎందుకవుతున్నారు, నాకు అర్థం కాదు. రిజల్యూషన్‌లో చాలా క్లియర్‌గా రాసి ఉంది. చాలా క్లియర్‌గా ఉంది కదా? Comprehensive door to door household survey, clear? Socio Economic Education Employment, Political and Caste Survey(కులగణన) , clear? ఉంది కదా సార్? కాదని ఎవరన్నారు? మీరు కాదంటే, నేను లేచి, చదివి వినిపించాను. You are actually getting confused and confusing the House.

శ్రీ గంగుల కమలాకర్:- సార్ మీరు చెప్పిన ప్రకారం ఇంటింటికి కుల సర్వే చేసుకుని, అందులో మా బీసీ శాతాన్ని తెలుపుతామన్నారు. అంతేకదా సార్, am I right? మొత్తం ప్రతి ఇంటికి పోయి ప్రతి కులాన్ని గురించి సర్వే చేసి, ఆ కులాల్లో బీసీ శాతం ఎంతో చెబుతామంటున్నారు. అంతేకదా సార్? మీ క్లారిఫికేషన్ అదే కదా? మా శాతాన్ని బయటకు చెబుతామంటున్నారు. అంతేకదా? 50 శాతమా, 60 శాతమా చెబుతామంటున్నారు.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క :- సార్, వెనుక శ్రీహరిగారు, కే.టి.రామారావుగారు బహుశా ఈ రిజల్యూషన్ గురించి కావాలని మిస్‌గైడ్ చేస్తున్నారో, ఏమోగాని, రన్నింగ్ కామెంటరీ చేస్తూ, I don't

understand. If you don't like this Survey, you are welcome to speak it out. కాని మీరు ఇంత ఉన్నతమైన రిజల్యూషన్ మీద కూడా రన్నింగ్ కామెంటరీ చేస్తూ, confuse చేస్తూ, ప్రజలకు నష్టం చేసే కార్యక్రమం మాత్రం చేయబాకండి దయచేసి. కమలాకర్‌గారూ రిజల్యూషన్‌లో చాలా క్లియర్‌గా ఉంది. ఇంత క్లియర్‌గా ఉన్న దానిని పదేపదే మళ్లీ, మీకు మీరే ప్రశ్నలు వేసుకోవడం అవసరం లేదు.

శ్రీ పొన్నం ప్రభాకర్ :- అధ్యక్షా, నేను మరొకసారి సభకు సంబంధిత తీర్మానం చేసిన మంత్రిగా చెబుతున్నాను. మీ అనుమానాలు, మీకు సంబంధించిన అంశాలు ఏమి ఉన్నా, చెప్పండి, మేము రాసుకుంటూ ఉన్నాము. ప్రభుత్వం రిప్లై ఇచ్చేటప్పుడుగాని, గౌరవ ముఖ్యమంత్రిగారు గాని, నేను గాని రిప్లై ఇచ్చే సమయంలో వాటిని క్లియర్ చేస్తాము. ఇదొక తీర్మానం. తీర్మానం తరువాత విధి విధానాలకి సంబంధించి గౌరవ సభ్యులు, లేదా బయట ఉన్నటువంటి వాళ్లు దీనికి సంబంధించి ఈ రాష్ట్రంలో ఎవరైనా సరే, నిజంగా ఈ వర్గాలకు న్యాయం జరగాలనుకునే వాళ్లందరి నుండి సలహాలు, సూచనలు తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నాము. కాని గుడ్డు మీద వెంట్రుకలు పీకినట్లు, పది సంవత్సరాలు వాళ్ళు మాట్లాడకుండా, వాళ్లు న్యాయం చేయలేక, ఇప్పుడు మేం రాగానే గొంతు విప్పి మాట్లాడ్డం తప్పయితది అధ్యక్షా. నేను మరొకసారి ప్రభుత్వ పక్షాన స్పష్టంగా ఉంది. మిమ్మల్ని నియంత్రిచడం లేదు. కన్ఫ్యూజన్ ఉంటే మీరు మీ యొక్క అంశాన్ని చెప్పండి. కాని మొత్తం మ్యానిఫెస్టో గురించి మాట్లాడాలంటే, దానికొక సెపరేట్ చర్చ పెట్టుకుందాం. ఇప్పుడు దీనిని సమర్థిస్తున్నట్లయితే, సూచనలు చేయండి. అంతేగాని అదయితదా, ఇదయితదా అంటూ సభను కన్ఫ్యూజ్ చేయకండి. నేను ప్రభుత్వం తరపున కోరుతున్నా. మరొక్కసారి మీ సూచనలు రాసుకుంటున్నాం, తప్పకుండా జవాబులో వాటిగురించి చెబుతాం, లేదంటే తీర్మానం తరువాత మాట్లాడుకుందాం. ఒక్కరోజుతో ముగిసేది కాదు. ప్రక్రియ జరిగేదే. గౌరవ సభ్యులు సలహాలు, సూచనలు చేస్తే బాగుంటుందని కోరుతున్నా.

శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి :- అధ్యక్షా, మంత్రివర్గ నిర్ణయాన్ని శాసన సభలో చర్చకు ప్రవేశపెట్టడం ద్వారా ప్రతిపక్షాలను, వివిధ సామాజిక వర్గాల నుండి సలహాలు, సూచనలు తీసుకుని ఒక మంచి కార్యక్రమం చేపట్టాలని మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌గారు ఈరోజు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. చర్చలో భాగంగా ప్రతిపక్షాల నుండి సలహాలు, సూచనలు తీసుకోదలచాము. అయితే ఈ సందర్భంగా సలహాలు, సూచనలు ఇచ్చేదాని కంటే కూడా అనుమానాలను లేవనెత్తడం ద్వారా ఈ అంశాన్ని పక్కదోవ పట్టించి, ప్రజలకు కొన్ని అనుమానాలు రేకెత్తించే విధంగా చర్చ ఆ దిశగా జరుగుతున్నది. ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీలకు, సభలో ప్రాతినిధ్యం లేని మిగతా వర్గాలకు, సామాజిక వర్గాలకు కూడా తమరి ద్వారా నేనేం చెప్పదలచుకున్నానంటే బడుగు, బలహీన, అల్ప సంఖ్యాక వర్గాల అభ్యున్నతికి నిరంతరం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీది. అందులో భాగంగానే కాంగ్రెస్ నేతృత్వంలో ఉన్న యుపిఏ-1 హయాంలో మైనారిటీల అభ్యున్నతి కోసం, వాళ్ల ఆర్థిక స్థితిగతులను అంచనా వేసి, వాళ్ల మేలు కోసం, వాళ్ల అభివృద్ధి కోసం చర్యలు చేపట్టాలని ఆనాడు జస్టిస్ రాజేందర్ సచార్ కమిటీ నేతృత్వంలో దేశంలోని ముస్లిం మైనారిటీ స్థితిగతులను అధ్యయనం చేయడానికి ఉన్నత స్థాయి కమిటీ వేయడం జరిగింది. ఆ కమిటీ చేసిన సమగ్ర అధ్యయనం, చేసిన సిఫారసుల ఆధారంగా ముస్లిం మైనారిటీల అభ్యున్నతికి కనివిని ఎరగని రీతిలో ఆ రోజు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయాలు చరిత్రలో, మన కళ్లముందు ఉన్నాయి. ఇలాంటి అనుభవాలను అన్నిటినీ క్రోడీకరించి మన రాష్ట్రంలో ప్రధానంగా అన్ని వర్గాలకు సంబంధించిన సమాచారం సేకరిస్తూనే, వెనుకబడిన తరగతుల వారి యొక్క అభ్యున్నతి కోసం, వారికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని, రాజకీయంగా గాని, విద్యాపరంగా గాని, ఉద్యోగపరంగా గాని అన్ని రకాలుగా ఆ వర్గాలకు ప్రభుత్వం అండగా నిలబడాలన్న ఆలోచనతో, మా నాయకుడు, పార్లమెంట్ సభ్యుడు, రాజీవ్‌గాంధీగారి వారసుడిగా రాహుల్‌గాంధీగారు ఏదైతే మాట ఇచ్చారో ఆ మాటను నిలబెట్టడానికి ఈ రోజు ఈ ప్రభుత్వం పూర్తి స్థాయిలోప్రయత్నం చేస్తుంది.

1.40 మ. అందుకే ఈ రోజు ఏ విధంగా అయితే సచార్ కమిటీ ద్వారా మైనారిటీ వర్గాలకు మేలు జరగడానికి నిర్ణయాలు తీసుకున్నామో, ఈరోజు ఈ సభలో

శాస్త్రీయపరంగా ఒక అంచనా ప్రకారం సమగ్ర ప్రణాళికలు, విధానాలను రూపొందిస్తాము. మా సీనియర్ శాసనసభ్యులు, గతంలో మంత్రిగా కడియం శ్రీహరిగారికి సుదీర్ఘమైన అనుభవం ఉన్నది. వారి అనుభవాన్ని ఉపయోగించి ప్రభుత్వానికి ఏమైనా సూచన చేసినా, ఆ సూచనలను తీసుకుని భవిష్యత్ కార్యాచరణ నిర్ధారించుకోవడానికి ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవు. చాలా స్పష్టంగా ఈ రాష్ట్రంలో ఉన్న జనాభా మొత్తం వారు సమగ్ర కుటుంబ సర్వే చేశామని గొప్పగా చెబుతున్నారు. ఇంతవరకు ఆనాటి ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేసి ఈ సభలో వాటి వివరాలను ఎప్పుడైనా చెప్పారా? సమాజంలో ఉన్న ప్రజాప్రతినిధులకుగానీ, ప్రజలకు గానీ ఆ సమగ్ర కుటుంబ సర్వేను ఎప్పుడైనా అందుబాటులో పెట్టారా? దాదాపు పది సంవత్సరాలవుతున్నది, అదొక రహస్య నివేదికగా వారు మాత్రమే సమగ్ర కుటుంబ సర్వే చేసి ఒకే ఒక్క కుటుంబం ఆ వివరాలన్నీ దాచిపెట్టుకుని వాళ్లకు అవసరమైనప్పుడు వాళ్లు చూసుకుని, ఎన్నికలప్పుడు దాన్ని ఉపయోగించుకుని మిగతా సమయంలో ఎవరికి అందుబాటులో లేకుండా చేశారు. మాకు అలాంటి ఉద్దేశం లేదు. మేము ఈ రోజు ప్రవేశపెట్టిన తీర్మానంలో స్పష్టంగా వెనుకబడిన తరగతుల,షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు మరియు మిగతా బలహీన వర్గాలకు చెందిన ప్రజల అభ్యున్నతి నిమిత్తం వివిధ సామాజిక , ఆర్థిక, విద్యాపరమైన, ఉపాధి, రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించి అమలుపరిచేలా తెలంగాణ మంత్రివర్గం 04.02.2024 చేసిన సిఫారసు మేరకు తెలంగాణ రాష్ట్రమంతటా సామాజిక, ఆర్థిక, విద్యాపరమైన, ఉపాధి, రాజకీయ కులసర్వే, కుల గణన ఒక సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను చేపట్టాలని ఈ సభ ఏకగ్రీవంగా తీర్మానిస్తుంది. ఇందులో ఎలాంటి అనుమానాలకు శషభిషలకు తావులేకుండా ఈ ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. ఈ తీర్మానాన్ని వారు అర్థం చేసుకుని వారికున్న అవగాహన మేరకు, వారికున్న అనుభవం మేరకు, ఇది అమలు చేసే క్రమంలో ఏదైనా న్యాయపరమైన, చట్టపరమైన చిక్కులు వచ్చే అవకాశం ఉందని వారికి ఏదైనా అనుమానం ఉంటే, వారి అనుమాలతోపాటు సూచనలు ఇవ్వమనండి. వారు అన్నీ అనుమానాలు లేవనెత్తి, అసలు ఈ తీర్మానానికే ఒక చట్టబద్ధత లేదన్నట్లుగా చర్చ జరగడం ఇది మనందరికి మంచిది కాదు. కాబట్టి వారి మనస్సుల్లో ఏదైనా అనుమానం ఉంటే అనుమానాన్ని చెప్పమనండి, దానికి వారి వైపు నుంచి ఇచ్చే సూచన కూడా చెప్పమనండి. మేము ఇక్కడ ఇది రహస్యంగా మాకు మేము ఏదో కూర్చొని మాకు మేము ఏదో పదురుకొని, కూడుకొని ఏదో తీర్మానాన్ని పెట్టి చర్చ లేకుండా పాస్ పాస్ అంటూ ముందుకు వెళ్లదల్చుకోలేదు. ఇది అత్యంత కీలకమైనది. తెలంగాణ సమాజంలో సుప్రీమ్ కోర్టు వరకు జరిగిన చర్చలో ఏముంది, బలహీనవర్గాలకు మీరు అండగా నిలబడాలంటే మీ లెక్కలేంటో మీకు తెలవాలని అన్నారు. ఈ బలహీన వర్గాల లెక్కలు తేల్చి వాళ్లకు నిధులు, నియామకాల విషయంలో సహేతుకమైన వాళ్ల వాటాను వాళ్లకు ఇవ్వాలని ఆనాటి కేంద్రప్రభుత్వం 2011 సంవత్సరంలో ప్రయత్నం చేసింది. ఆ ప్రయత్నాన్ని తదనంతరం వచ్చిన కేంద్రప్రభుత్వం ఆ విషయాలన్నింటిని తొక్కిపెట్టి ముందుకు తీసుకొనిరాలేదు. 1931 సంవత్సరం తర్వాత మళ్లీ మా ప్రభుత్వమే, శ్రీమతి సోనియాగాంధీగారు ఛైర్‌పర్సన్‌గా ఉన్న యుపిఏ-2లో 2011 సంవత్సరంలో ఆనాడు ఈ పూర్తి వివరాలను కేంద్రప్రభుత్వమే చేపట్టింది. ఆ నివేదికలను బయటపెట్టకుండా తర్వాత వచ్చిన నరేంద్రమోడీగారి ప్రభుత్వం అడ్డుకున్నది. 10 సంవత్సరాలు ఆ ప్రభుత్వం అడ్డుకున్నది. 10సంవత్సరాలు గత ప్రభుత్వం సమగ్ర కుటుంబ సర్వే చేసి వివరాలు బయట పెట్టకుండా ఈ రోజు ఆ వివరాలను కూడా దాచిపెట్టారు. అందుకే ఈరోజు మేము స్పష్టంగా ఎందుకంటే.. అరశాతం ఉన్నవాళ్లకు తప్పకుండా బాధ ఉంటుంది, మేము అరశాతం రాష్ట్రమంతా మా చేతుల్లోనే గుప్పిట్లో పెట్టుకున్నాము, ఈ రోజు లెక్కలన్నీ బయటకు వస్తే 50శాతం ఉన్న వాళ్లకు ఎక్కడ మనం రాజ్యాధికారంలో భాగం ఇవ్వాల్సి వస్తుందన్న ఆలోచనతో కొంత మందికి బాధ ఉండవచ్చు. నేను ఆ వివరాలల్లోకి వెళ్లదల్చుకోలేదు. ఇప్పటికైనా ప్రధాన ప్రతిపక్షనాయకుడు వారు వచ్చి ఒకవేళ వారు రాకపోయినా వారు ఎవరినైతే చేయాలనుకున్నారో వారు మాట్లాడకుండా పక్కన నుంచి నకల్ చిట్టీలందించి పెద్దలు కడియం శ్రీహరిగారిని కూడా తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. కడియం శ్రీహరిగారి చిత్తశుద్ధి పట్ల మాకు

ఎలాంటి అనుమానం లేదు. నేను పదేపదే చెప్పాను. ఇప్పుడు కూడా ఆన్ రికార్డ్‌లో చెబుతున్నాను. కాకపోతే సావాస దోషం అంటారు కదా, కొంత మంది పక్కన కూర్చొని వారిని కూడా తప్పుదోవలో నడిపించే ప్రయత్నం చేస్తున్నారు. దీనికి సంబంధించి పార్లమెంటులో నేనే స్పష్టంగా ప్రశ్న వేశాను. 21.12.2021లోనే పార్లమెంటులో నేను ప్రశ్నవేశాను. ఆ ప్రశ్నకు సంబంధించిన రిప్లైకూడా ఉన్నది. తారక రామారావుగారికి దీనిని పంపుతాను. ఎందుకంటే వారికి అనుమానాలు ఏమైనా ఉన్నాయో అని నేను వేసిన ప్రశ్న ఆ ప్రశ్నకు సంబంధించిన జవాబు క్లుప్తంగా ఇక్కడ ఉన్నది. వీటన్నింటిని పరిగణనలోకి తీసుకొని ఈరోజు మా ప్రభుత్వం ఒక మంచి ప్రయత్నం చేస్తుంది. ఎక్కడో ఒక దగ్గర దీనికి పునాది పడాలి. ఆనాడు రాజ్యాంగం రాసుకున్నప్పుడే కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీలకు, రాజ్యాంగపరమైన రక్షణ కల్పించి రిజర్వేషన్లు ఇచ్చారు కాబట్టే ఈ రోజు 19మంది ఎస్సీలు, 12మంది ఎస్టీలు సభ్యులై ఈ చట్టసభలల్లోకి వచ్చారు. ఐదు మంది.. ముగ్గురు ఎం.పిలు, ముగ్గురు ఎస్సీలు, ఇద్దరు ఎస్టీలు ఎం.పిలు అయి ఈ రాష్ట్రం నుంచి పార్లమెంటులోకి వెళుతున్నారు. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ ప్రజల అవసరాలన్నింటిని దృష్టిలో పెట్టుకొని వాళ్లు అడగకముందే వాళ్ల అవసరాలు తీర్చాలన్న ఆలోచన మాకు ఉంది. రాజేందర్ సచార్ కమిటి వేయడం ద్వారా మైనారిటీ వర్గాలకు ఏ విధంగా మేము మద్ధతు ఇవ్వాలో ఆ విధంగా మద్దతు ఇవ్వడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మైనారిటీలకు నాలుగు శాతం రిజర్వేషన్ ఇచ్చి విద్యా ఉపాధి అవకాశాలల్లో వాళ్లను ఆదుకోవడానికి ఉద్యోగ అవకాశాలల్లో మైనారిటీలకు నాలుగుశాతం రిజర్వేషన్లు ఇచ్చిన చరిత్ర మాది. ఈరోజు మేనిఫెస్టో, ఎన్నికలు, హామీల గురించి ఒకవేళ చర్చ చేయాలనుకుంటే తమరి అనుమతితో మళ్లీ ఒకసారి ప్రత్యేకంగా చర్చ పెడదాము. మళ్లీ వచ్చే సమావేశాలల్లోకానీ, మీరు ఏదైనా ప్రత్యేక సమావేశాలు నిర్వహించినా చర్చను ఏర్పాటు చేసుకుందాము.

2014, 2018ఎన్నికలల్లో వారి ఎన్నికల మేనిఫెస్టోలో ఏమి పెట్టారు, ఏమి అమలుచేశారు, 2023 ఎన్నికలల్లో మా మేనిఫెస్టోలో ఏమి పెట్టాము, ఈ 70రోజుల్లో మేము ఏమి అమలు చేశాము, భవిష్యత్తులో ఏమి అమలు చేయబోతున్నామో మేనిఫేస్టోల మీదనే ఒక ప్రత్యేకమైన చర్చపెడదాము. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. ఒకవేళ మీరు ముందుకువస్తే వారి ప్రతిపక్షనాయకుడిని అడిగి పెడదాము. వారి అనుమతి తీసుకొని రండి. ఎందుకంటే మేము చర్చ పెట్టిన తర్వాత వారు వద్దన్నారనుకో మీరందరూ సభలో లేకుండా బయటకు వెళతారు. ఇప్పటికైనా పెద్దలు శ్రీహరిగారూ, మీకు ఎలాంటి అనుమానం అక్కర్లేదు. మీ అనుభవాన్ని ఉపయోగించి ఈ ప్రభుత్వానికి మీరు ఏమైనా సూచన చేస్తే చేయమనండి. మిత్రుడు గంగుల కమలాకర్‌గారు కూడా మొన్నటివరకు మంత్రిగా ఉన్నారు, వారు అనుమానాలతోపాటు ..... అనుమానాలు అడగడాన్ని మేము అభ్యంతరం పెట్టడం లేదు. మీ అనుభవంతోపాటు ఈ ప్రభుత్వానికి సూచన చేయండి. నా వైపు నుంచి సభాపక్ష నాయకుడిగా నా చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మంత్రివర్గంలో నెల తిరగక ముందే మేము తీర్మానం చేశాము. ఈరోజు సభలో కూడా మేము ప్రవేశపెట్టాము. మీరు అడగలేదు. మేమే ముందుకు వచ్చాము. అంటే ఈ మంత్రివర్గ తీర్మానం కానీ, సభలో ప్రవేశపెట్టిన తీర్మానం కానీ ఇవన్నీ స్వయంగా మేము ముందుకు వచ్చి చేస్తున్నాము. భవిషత్తులో కూడా ఈ మొత్తం సమాచార సేకరణ తర్వాత అది లోకల్‌బాడీ రిజర్వేషన్ కావచ్చు, చట్టసభలల్లో మొన్న జరిగిన ఉమెన్ రిజర్వేషన్‌లో కూడా అంటే ఉపకులాల యొక్క రిజర్వేషన్లు ఏ విధంగా ఉండాలో మా పార్టీ పార్లమెంటులో కూడా ఆ విషయంలో మాట్లాడిన సంగతి మీకు తెలుసు. ఈరోజు ఇక్కడ మేము ఈ తీర్మానం ద్వారా స్పష్టంగా చెబుతున్నాము. ప్రధానంగా బలహీనవర్గాలను బలోపేతం చేయడమే మా ఉద్దేశం. పాలితులుగా ఉన్న ఈ బలహీనవర్గాలను పాలకులుగా తయారు చేయడమే మా ముఖ్య ఉద్దేశం.

1.50 మ. బలహీన వర్గాలకు వారి జనాభా దామాషాలో నిధులు కేటాయించి వాళ్ల ప్రయోజనాలను, ఆర్థికంగా నిలబెట్టాలనేదే మా ప్రభుత్వం యొక్క ఉద్దేశ్యం. కాబట్టి ఇంతమంచి తీర్మానం తీసుకొచ్చినప్పుడైనా మీరు ముందుకు వచ్చి ఈ తీర్మానానికి స్వాగతం పలికి, దీనిని ముందుకు తీసుకువెళ్లే విధంగా కృషి చేయాలి. ఏవైనా సూచనలు ఉంటే చేయండి. 1,2,3 ఇవి మా సూచనలు,

ఇందులో ఉన్న సూచనల ప్రకారం చేస్తే ఇంకా వాళ్లకు మేలు జరుగుతుందని మీరు చెబితే తప్పకుండా ప్రభుత్వం వాటిని పరిశీలిస్తుంది, సహేతుకమైన సూచనలను పరిగణనలోకి తీసుకుంటుందని తమరి ద్వారా వారందరికీ నేను తెలియజేస్తున్నాను.

(ప్రధాన ప్రతిపక్ష పార్టీ సభ్యులు శ్రీ గంగుల కమలాకర్ గారి నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ :- కమలాకర్ గారూ, మీరు మాట్లాడి 50 నిమిషాలైంది. కడియం శ్రీహరి గారు.

శ్రీ కడియం శ్రీహరి :- నేను రెండే రెండు సూచనలు చేస్తాను, రాజకీయ ఉపన్యాసం ఏమి చేయను సార్. గౌరవ ముఖ్యమంత్రి గారు సూచనలు చేయమని చెప్పారు. అందులో మొట్టమొదటి సూచన ఏందంటే, జస్టిస్ రాజేంద్ర కుమార్ సచార్ గారు మైనారిటీ కుల గణనపైన జ్యుడిషియల్ కమీషన్ వేశారు. అది జ్యుడీషియరి జస్టిస్ ద్వారా వేసిన కమీషన్. దానికి చట్టబద్ధత లభించింది. దానికి జ్యుడీషియల్ సాంక్టిటీ వచ్చింది. రెండవది – దీనికి మనం చేసే డోర్-టు-డోర్ సర్వేకు చట్టబద్ధత లేదు. నేను ఏమంటున్నానంటే సిఎం గారిని, రేపు ఇది అనవసరమైన న్యాయపరమైన చిక్కుల్లో పడకుండా ఉండాలంటే దీనికి ఒక చట్టబద్ధత కల్పించే ప్రయత్నమైనా చేయండి, లేదా ఒక జడ్జీ ద్వారా ఒక కమీషనైనా వేసి ఈ యొక్క కుల గణన చేపట్టండి. చేపట్టినప్పుడు మనమందరం అనుకున్నట్లుగా బీసీలకు గాని, ఇతర బడుగు, బలహీన వర్గాల వారికి గాని న్యాయం చేసే అవకాశముంటది. లేకుంటే ఇది ఒక పొలిటికల్ స్లోగన్‌గా మిగిలిపోతుందనేదే నా భయం. మళ్లీ మళ్లీ చెబుతున్నాం, భారత రాష్ట్ర సమితి తరఫున ఈ రిజల్యూషన్‌ను మేము వెల్కమ్ చేస్తున్నాం. మేము దీన్ని వ్యతిరేకించడం లేదు, విమర్శ చేయడం లేదు. కాకపోతే దీనికి స్టాట్యుటరి సాంక్టిటీ లేదు, జ్యుడిషియరీ సాంక్టిటీ లేదు. లేని ఈ కుల గణన ఏ రకంగా బలహీన వర్గాలకు ఉపయోగపడుతుందో దయచేసి ముఖ్యమంత్రిగారు, ప్రభుత్వం ఆలోచించాలి. ఈ కుల గణన కంటే ముందు వీటిపైన కూడా ఒక నిర్ణయం తీసుకొని ముందుకు సాగితే బాగుంటుందనేదే మా అభిప్రాయం.

SRI GANGULA KAMALAKAR :- Sir, I don't want to take much time. గౌరవ ముఖ్యమంత్రి గారికి మరొక విన్నపం. మా అనుమానాలు ఏందంటే, ఆల్‌రెడీ సుప్రీంకోర్టు Triple Test పెట్టడం వల్ల ఆ మూడు రాష్ట్రాలు ఇబ్బందులు పడ్డాయి కాబట్టి ఆ ఇబ్బందులు మనకు రావొద్దనే నేను మొదలే మొర చేసుకున్నాను సార్. తీర్మానంతో సరిపోదు దీన్ని చట్టం చేయాలి. ఆ చట్టం, ఈ తీర్మానం పాస్ అయిన తర్వాత విధి విధానాలు చేసుకొని, రేపే చట్టం చేయాలని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. సుప్రీం కోర్టు తీర్పు ఏమి ఇచ్చిందంటే, Krishnamurthy vs Union of India – 2010 దాని తర్వాత Vikas Krishna Gopal Vs. Government of Maharashtra. ఇందులో క్లియర్‌గా ఏం మెన్షన్ చేశారంటే 'Authority of the State' - What authority you have? అని అన్నప్పుడు మనం సెన్సెస్ చేస్తలేము కాబట్టి లోకల్‌బాడీస్ సర్వే ప్రకారం చేస్తున్నాం కాబట్టి ఇమ్మీడియెట్‌గా దాన్ని చట్టం చేయమని చెబుతున్నాం. చట్టంలో విధి విధానాలను చేసుకొని దీని ప్రకారం పోతున్నామని ఒక చట్టాన్ని తయారు చేయమని రిక్వెస్ట్ చేస్తున్నాము.

రెండవది – How to breach the 50 % of ceiling? ఇది నేను అడగలేదు, సుప్రీం కోర్టు ఆల్‌రెడీ **కొశ్చన్** వేసింది కాబట్టే కొన్ని రాష్ట్రాలలో ఇప్పటికీ కూడా కొన్ని పెండిగులో ఉన్నాయి. How to breach the 50 percent of ceiling? దానికనుగుణంగా మీరు సమాధానం చెప్పారు. ఇంకొకటి, ముఖ్యమైనది What is the privacy of individual information? మరి మీరు ఆ కులం చెప్పగలుగుతరా, బీసీలను లెక్క పెడతరా, ఆ కులాన్ని మెన్షన్ చేస్తరా? What is the privacy of individual information? మీరు ఏం స్టెప్ తీసుకుంటారు? మీరు బిల్లులో పెట్టేటప్పుడైనా తీర్మానం తర్వాత ఆ యొక్క individual information ను ఎట్లా దాస్తరు, ఓపెన్‌గా ఉంచుతరు? మళ్లీ అడుగుతున్నాను. Who will conduct the survey? Is it BC Commission or GAD or Special Commission? ఈ మూడింటిలో ఏది చేయగలుగుతారు? చివరిగా నేను ఒకటే రిక్వెస్ట్ చేస్తున్నాను. ఈ తీర్మానం ఎట్లా పాస్ అవుతుంది? అందరూ

స్వాగతిస్తారు, మేము కూడా స్వాగతిస్తాం. రేపు ఇమ్మీడియెట్‌గా చట్టం చేసుకున్న తర్వాత ఒక అఖిల పక్షాన్ని ఏర్పాటు చేసుకోండి. ఎందుకంటే, ఎన్ని కాలమ్స్ ఉండాలి, ఏం పిలుస్తారు, జెండర్ అని పిలుస్తరా..... ఏ విధంగా మీరు నన్ను క్వశ్చన్స్ చేస్తారు వాటన్నింటి గురించి ఇన్ఫర్మేషన్ ఇచ్చేందుకు ఒక అఖిల పక్షాన్ని ఏర్పాటు చేసుకుంటే, అందులో ఏమేమి అంశాలు వస్తాయి అవన్నీ కూడా తెలుస్తాయి. ఆ విధంగా దాని ప్రకారం తయారు చేసుకోండి. చివరిగా ఒకటి మాత్రం నేను రిక్వెస్ట్ చేస్తున్నాను అధ్యక్షా, తీర్మానానికి చట్టబద్ధత లేదు. ఈ తీర్మానం పాస్ అయిన తర్వాత వెనువెంటనే రేపే అవసరముంటే గనుక దీనికి చట్టాలను తయారుచేసుకోండి. బిల్లు పెట్టి చట్టాలను చేసుకొని విధి విధానాలను చేసుకోండి. Before the Local Body Elections మాకు...

మిస్టర్ స్పీకర్ :– బీర్ల ఐలయ్య గారు

శ్రీ గంగుల కమలాకర్ :– ఒక రెండు నిమిషాలు అధ్యక్షా. మీరు ఏదైతే బీసీల మీద ప్రేమ చూపిస్తరో ఆ ప్రేమ మాకు ఎన్నికల ముందు రావాలనే మేము రిక్వెస్ట్ చేస్తున్నాము. అందుకనే before elections మా రిజల్యూషన్స్ మాకు చెప్పండి. మీరు సమగ్ర కుటుంబ సర్వే చేస్తున్నారు, అందులో మా బీసీ శాతాన్ని చెబుతామన్నారు అదే మేము కోరుకుంటున్నాం. సమగ్ర కుటుంబ సర్వే చేసి మా బీసీల శాతాన్ని బహిర్గతం చేయండి. 62 శాతం ఉందా, 42 శాతం ఉందా, 56 శాతం ఉందా దాన్ని మీరు ఒక టైమ్ లిమిట్ చెప్పండి. టైమ్ బౌండ్ చెప్పండి. సంవత్సరాల కొద్దీ కాకుండా టైమ్ లిమిట్ లోపల చెప్పాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ బీర్ల ఐలయ్య (ఆలేరు) :– అధ్యక్షా, తెలంగాణలో ఈ కుల గణన చేయడంపై తెలంగాణ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాజకీయంగా గాని, విద్యాపరంగా గాని ఈ కుల గణన లేకపోవడంతో అట్టడుగు వర్గాలు ఎంతో వెనుకబడిపోయాయి. గత బ్రిటీషు కాలంలో 1931 సంవత్సరంలో జరిగిన కుల గణన మళ్లీ యుపిఏ ప్రభుత్వం 2011 సంవత్సరంలో తీసుకొచ్చిన దానిని కేంద్ర ప్రభుత్వం తొక్కి పెట్టడంతో ఈరోజు ప్రజా పాలనలో మళ్లీ గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వాన కుల గణన చేపడితే అట్టడుగు వర్గాలకు రాజకీయంగా గాని, విద్యాపరంగా గాని, ఉపాధిపరంగా గాని ఉద్యోగ అవకాశాలు మెండుగా వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ఈ కుల గణన తీర్మానానికి అందరూ సహకరించాలి. రేపు చట్ట సభలలో కూడా అందరికీ అవకాశాలు వచ్చే విధంగా చేపట్టాలని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆదేశాలివ్వడం జరిగింది. రాష్ట్రంలో ఈ కుల గణన బిల్లుపై ఎంతో మంది హర్షం చేస్తున్నారు. ఇది ఒక మంచి నిర్ణయం. ఈ నిర్ణయం ద్వారా అట్టడుగు వర్గాలు భారతదేశంలోని నూటికి 20 శాతం ఉన్న సంపన్నులే ఆర్థికంగా గాని, రాజకీయంగా గాని పదవులు పొందడంలో కూడా వాళ్లదే పెత్తనం జరుగుతుంది కావున 80 శాతం ఉన్న అన్ని వర్గాలకు న్యాయం జరగాలంటే కుల గణన ఖచ్చితంగా జరగాల్సిన అవసరముంది. ఇది ప్రజాపాలన, ప్రజల కోసం, ప్రజల చేత ఎన్నుకోబడిన పాలన. ఈ కుల గణన వల్ల ఎంతో ఆవశ్యకత ఉంది కాబట్టి, దీనికి అన్ని పక్షాలు సహకరించి దీన్ని ముందుకు తీసుకుపోవాలని కోరుతున్నాను.

శ్రీ పాయల్ శంకర్ (ఆదిలాబాద్) :– ధన్యవాదాలు అధ్యక్షా. మేమెంతో మాకంత అనే నినాదం మాకు ఉన్నా మీరెంతున్నా మీకింతే అనే నినాదం పార్టీలది, ప్రభుత్వాలది. మేము ఏ పరిస్థితుల్లో ఉన్నామంటే అధ్యక్షా, ఎన్నికల సమయంలో మాత్రమే బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు గాని, బీసీలకు చేసే లబ్ధి గురించి గాని చర్చకు వస్తాయి. నేను ఏ ఒక్క రాజకీయ పార్టీనో, ఏ ఒక్క ప్రభుత్వాని గురించో అంటలేను. బడ్జెటులో కేటాయింపులు కూడా... ముందుగా ఈ బీసి కుల గణన తీర్మానాన్ని ప్రవేశపెట్టినందుకు ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా నేను అభినందిస్తున్నాను. ఎందుకంటే, ఆలస్యంగానైనా సరే ప్రభుత్వానికి ఆలోచన వచ్చింది. బీసీలకు న్యాయం జరుగుతుందనే ఒక ఆశతో మేమంతా ఎదురుచూస్తున్నాం. మీ అందరికీ తెలుసు, గతంలో కూడా జాతీయ బీసీ కమిషన్లు ఉండేవి. బీసి కమిషన్లు ఉన్నప్పటికీ అవి కోరలు లేని పాము తీరు ఉండే. ఆ కమిషన్లతో ఎక్కడా కూడా బీసీలకు న్యాయం జరగలేదు. కాని నరేంద్ర మోదీ గారు 2014 సంవత్సరంలో ప్రధానమంత్రి అయిన తర్వాత నేషనల్ బీసి కమిషన్‌కు

చట్టబద్ధత కల్పించిన విషయం కూడా మీ అందరికీ తెలుసు. గతంలో కేంద్రంలో అనేక ప్రభుత్వాలుండేవి. ఏ కేంద్ర క్యాబినెట్‌లో కూడా 7 నుంచి 8 మంది కన్నా మించిన బీసీ సభ్యులు ఎప్పుడూ కూడా మంత్రివర్గంలో లేకుండే. కాని నరేంద్రమోదీ గారి నాయకత్వంలో 27 మంది బీసి మంత్రులకు క్యాబినెట్‌లో అవకాశం వచ్చింది. అదే విధంగా ఈ దేశంలో 8 రాష్ట్రాల్లో బీసి ముఖ్యమంత్రులు ఉన్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా మీకు గుర్తు చేస్తున్నాను. కొన్ని విషయాలు మాట్లాడాలంటే చాలా బాధ అనిపిస్తుంది. ఈ సభ కొద్దిగా ఆలోచించాలి. రాజకీయ పార్టీలు కూడా ఆలోచించాలి. 60 శాతమున్న బీసీలు ఈ సభలో ఎంతమంది ఉన్నారో ఒకసారి లెక్కపెడితే బీసీల పరిస్థితి ఏ రకంగా ఉన్నదో మనకు అర్థమవుతుంది. ఒత్తిడి చేసే శక్తి మాకు లేదు. రాజకీయ పార్టీలు తీసుకున్న నిర్ణయాన్ని అమలు చేయడమే బీసీల దగ్గర ఉన్న పరిస్థితి. మీరు ఒకసారి సమాజంలో చూడండి.

2.00 మ. ప్రభుత్వాలు ఏ నిర్ణయాలు తీసుకున్నా, ఏ పార్టీలు తీసుకున్న మేము గమ్మున ఊరుకునే పరిస్థితిలో ఉన్నాము. మేం ఏమైనా అంటే ప్రతీ ప్రభుత్వం, ప్రతీ పార్టీ ఏమంటారంటే బీసీ కులాలలో ఉన్న కుల వృత్తులకు సహకారమందిస్తామని చెబుతారు. అంటే మా తాతలు సబ్బులు పెట్టి బట్టలు ఉతికారు, మా తండ్రులు కత్తెరపట్టి మంగల్ పని చేశారు, మీరు కూడా అందులోనే ఉండండి బయటకు ఏ మాత్రం వచ్చే ప్రయత్నం చేయకండి, మీరు బీసీ కులాలలో పుట్టారు కాబట్టి కులవృత్తులకు సహయం చేస్తామంటారు, ఇది చాలా గొప్ప విషయం, చాలా సంతోషం. కుల వృత్తులు చేసేటటువంటి వారికి సహయం చేస్తామని చెబితే చాలా సంతోషం. ఈరోజు బంగారం తయారు చేసుకొనే స్వర్ణకారునికి ఒక బంగారం దుకాణం పెట్టుకుంటామని బ్యాంక్‌కు పోతే సహాయం అందదు, మిగతా వారికి సంబంధించి ఆ కులవృత్తికి సంబంధం లేకున్నా ప్రభుత్వం నుండి సబ్సిడీ వస్తది, బ్యాంకు ద్వారా సహాయం దొరుకుతుంది. అంటే బీసీ కులవృత్తుల వారు ఎవరైతే ఉన్నారో వారికి ఎంత పెద్ద అన్యాయం జరుగుతదంటే నేను 1994 సంవత్సరం నుండి 2023 సంవత్సరం వరకు చూస్తున్న ప్రకారంగా బడ్జెట్‌లో కేవలం కేటాయింపులు మాత్రమే ఉంటాయి, చివరికి ఖర్చులకు వచ్చే సరికి కనీసం 10 శాతం కూడా కేటాయింపు జరుగదు. గత ప్రభుత్వం ఎంబీసీలకు వెయ్యికోట్ల రూపాయలు కేటాయిస్తే నిజంగా సంతోష పడ్డాము, నిజంగా వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేస్తారేమోనని ఎంబీసీలందరికీ సహాయం అందుతదని అనుకున్నాం కానీ ఎంబీసీలకు వెయ్యి కోట్ల రూపాయలు కేటాయిస్తే కనీసం 10శాతం కూడా ఖర్చు కాలేదు. నేనెందుకు ఈ విషయం చెబుతున్నానంటే అధ్యయనం కోసం ఆ రోజు బీసీ శాఖామాత్యుల నుండి అధికారులందరూ కూడా గుజరాత్ రాష్ట్రానికి వెళ్లారు, గుజరాత్ రాష్ట్రం చాలా గొప్పగా చేసింది ఆ రకంగా మేము కుడా తెలంగాణ రాష్ట్రంలోని బీసీలను ఆదుకునే విధంగా అక్కడున్న విషయాలన్నింటిని బాగా స్టడీ చేశాము మేము కూడా ఆ విధంగా అమలు చేస్తామని అప్పుడున్నటువంటి పెద్దలు చెప్తే మేం చాలా సంతోషపడ్డాము. కానీ ఏమైందంటే ఇక్కడ బడ్జెట్‌లో పెట్టిన వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదు, అక్కడ గుజరాత్ రాష్ట్రంలో అమలు చేస్తున్న పథకాల గురించి చర్చకు రాలేదు, అవి అమలు కాలేదు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బీసీ కార్పోరేషన్‌లలో సంవత్సరానికి కొన్ని వేల మందికి ఉపాధి అవకాశాలు దొరికే విధంగా కొన్ని చర్యలు జరిగాయి. మరి తెలంగాణ రాష్ట్రం వచ్చాక ఆ సంఖ్య పెరగాలి కదా? తెలంగాణ రాష్ట్రం వచ్చాక కావాలంటే మీరు కూడా చూడండి. బీసీ కార్పోరేషన్‌లు మూతబడ్డాయి, బీసీ కార్పోరేషన్‌లలో సిబ్బంది లేదు, బీసీ కార్పోరేషన్‌లకు నిధుల కేటాయింపు లేదు, ఎన్నికల సమయంలో మాత్రమే బీసీ కార్పోరేషన్‌లను అలర్ట్ చేస్తారు. ప్రతి నియోజకవర్గానికి రెండు వేల మంది లబ్ధిదారులను తయారు చేయండి, వారికి లక్ష రూపాయల చెక్కులు ఇచ్చేద్దాం, యాభై వేల చెక్కులిచ్చేద్దామని ఎన్నికలకు రెండు, మూడు నెలలకు ముందే అలర్ట్ చేస్తారు, ఎన్నికలయ్యాక బీసీ కార్పోరేషన్‌లను గురించి అసలు పట్టించుకోరు.

ఈనాడు తీర్మానాన్ని ప్రవేశపెడుతున్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయదల్చుకున్నదేమంటే మీరు కూడా గత ప్రభుత్వం మాదిరే చేస్తారా లేదా ఈ కులగణన అయిపోయిన తరువాత మీరు తీసుకునే చర్యలేమిటో ఈ సభకు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరముంది. బీసీల ఆర్థిక పరిస్థితి

మీరు ఒక్కసారి అర్థం చేసుకోవాలి. ఈ రోజు బీసీల పరిస్థితి ఏ రకంగా ఉన్నదంటే ఏదైనా ఉపాధి కోసం లోన్ తీసుకుందామని బ్యాంకుకు వెళితే బ్యాంకు వారు ఏమంటారంటే మీ దగ్గర ఏమేమి ఆస్తులున్నాయి, నీ ఆస్తులన్నింటిని తనఖా పెడితే, నీ ఆస్తులన్నింటిని గ్యారంటీగా పెడితే నీకు లోన్ ఇస్తాం, ఆ తరువాత ప్రభుత్వం నుండి ఏమైనా సబ్సిడి వస్తే దాని గురించి ఆ తరువాత ఆలోచిస్తామని చెబుతారు. ప్రభుత్వం నుండి వచ్చే సబ్సిడీలైతే తొమ్మిదిన్నర సంవత్సరాలుగా అమ్మ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కేవలం ఒక సంవత్సరం మాత్రమే బీసీ కార్పోరేషన్ నడిచింది. దాని తరువాత ఎనిమిది సంవత్సరాల నుండి బీసీ కార్పోరేషన్ నుండి ఎలాంటి సహాయం అందలేదు. ఎందుకు మరి సహాయం అందని బీసీ కార్పోరేషన్‌ను జిల్లాలో పెట్టడమెందుకు? ఆ రకంగా కొత్తగా అధికారంలోకి వచ్చిటటువంటి ప్రభుత్వం సరైన రీతిలో నడవాలని కోరుతున్నాను.

ఇంకొక విషయం మీరు కేవలం బీసీ గణన జరిపి బీసీల పర్సంటేజ్ ఇంత అని తేలిన తరువాత మీరు బీసీలకు ఏదైనా సహాయం చేయాలంటే మిగతా వాళ్ల పర్సంటేజ్ తేలకుండా మీరు నయా పైసా సహాయం చేయలేరు. ఎందుకంటే మిగతా వర్గాలు కూడా మా పర్సంటేజ్ ఇంత అని కోర్టులకు వెళ్లే అవకాశమున్నది. దానిమీద గౌరవ మంత్రిగారు స్పష్టంగా ఒక ఆలోచన చేయాలి, న్యాయ కోవిదులు కూడా ఏం చెబుతున్నారంటే ప్రభుత్వం నుండి కాకుండా ఒక కమిషన్ ఏర్పాటుచేసి సర్వే చేస్తే కోర్టులు కూడా అడ్డంకులు చెప్పవని కొందరు న్యాయనిపుణులు కూడా ఈ విషయన్ని చెబుతున్నారు కాబట్టి ప్రభుత్వం ఆ రకంగా ఆలోచించాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను.

బీసీల కులగణన తేలేవరకు మీరు ఎంత ఉన్నారో మాకు తెలిసేవరకు మీకు మాత్రం ఇంతే ఇస్తాం అని అంటే ఏ ప్రభుత్వమైనా ఆ నినాదం నుండి బయటకు రావాలి మీకు తెలుసు కదా లెక్క రాకున్న ముందు కనీసం బీసీలు 50-52 శాతం ఉన్నారని తెలుసు. రాజకీయ పార్టీలైనా, ప్రభుత్వం ఏర్పడిన తరువాతనైనా కనీసం 30-40 శాతం ఆ వర్గాలను పెట్టుకొనే విధంగా ప్రయత్నం చేయాలి. గతంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అదే విధంగా చేసింది, కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే మాదిరిగా చేస్తున్నది. ఈరోజు 50 శాతం ఉన్న ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో కూడా గెలిచారు, ఈ రోజు 50శాతం ఉన్నటువంటి ఎమ్మెల్యేలు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో కూడా గెలిచారు. ఆ ప్రభుత్వం ఏర్పడ్డాక బీసీలకు సముచిత న్యాయం దొరకదు, ఈ కొత్తగా వచ్చిన ప్రభుత్వంలో కూడా సముచిత న్యాయం లభించదు. కేవలం మేము చర్చలు చేస్తాం, ఆ చర్చల ద్వారా బీసీల దృష్టిని ఆకర్షిస్తామనే విధంగా ప్రయత్నం చేస్తామనేది ఏ పార్టీకైనా సరైనటువంటి పద్ధతి కాదని మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

బీసీల కులగణన జరుగుతున్నప్పుడు టైం బౌండ్ కూడా ఫిక్స్ అవ్వాలి. ఎందుకంటే గతంలో కూడా ఎస్‌కెఎస్ సర్వే జరిగింది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన మొదటి రోజే సకల జనుల కుటుంబ సర్వే జరిగింది. ఈ భారతదేశంలో ఉన్నటువంటి తెలంగాణ వాసి లేదా ప్రపంచంలో ఉన్న ఏ తెలంగాణ వాసి అయినా మీ ఇంటి దగ్గర ఉండండి లేకపోతే మీరు తెలంగాణలో ఉండరు అనే విధంగా గతంలో ఉన్న ప్రభుత్వం మాట్లాడితే ఈ దేశంలో ఉన్నటువంటి వారంతా ఏ మూలకు ఉన్నా, కూలి, నాలో చేసుకునే వారంతా రైళ్లను పట్టుకొని వచ్చి, బస్సులను పట్టుకొని, లారీలెక్కి వచ్చి ఈ రాష్ట్రంలో కూర్చున్నారు. తెలంగాణ ప్రభుత్వం కొత్తగా వచ్చింది, కొత్తగా రాష్ట్రం వచ్చింది కాబట్టి సకల జనుల కుటుంబ సర్వే జరిగితే నాకు ఇళ్లు లేదు కాబట్టి ఇళ్లు వస్తదని, నాకు జీవనాధారం లేదు, ఉపాధి అవకాశం లేదు కాబట్టి ప్రభుత్వం గుర్తించి నాకు ఉపాధి అవకాశం కల్పిస్తదని ఎంతో మంది ఆశతో ఎస్‌కెఎస్ సర్వే జరుగుతదని ఇతర దేశాలలో ఉన్న వారు వచ్చారు, ఈ దేశంలో ఉన్నవారు వచ్చారు, వేరే రాష్ట్రంలో బ్రతికే వారంతా వచ్చారు. ఇప్పుడు కూడా ఈ ప్రభుత్వం బీసీల కులగణన చేస్తున్నామని చెబుతున్న దాని మీద గత ప్రభుత్వం వ్యవహరించిన తీరు కాకుండా మీ విధానాన్ని కూడా మీరు స్పష్టం చేయాలి.

ఇంకొక విషయం ప్రభుత్వం ఒక తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నప్పుడు... ప్రభుత్వంలో పెద్దలు చాలా తెలివైనటువంటి వారు ఉన్నారు. వారికేం తెలియదని నేను అనుకోను. కానీ నాకు తెలిసినటువంటి కొన్ని విషయాలు మాత్రం నేను చెప్పదల్చుకున్నాను. కొన్ని

రాజకీయ పార్టీల ఆలోచన ఏమిటంటే అది ఏ రాజకీయ పార్టీ అయినా సరే..... నేనెందుకు ఈ విషయం చెబుతున్నానంటే సమర్థుడైన బీసీ నాయకుడున్నా కూడా టికెట్ల కేటాయింపుల గురించి మేము ప్రత్యక్షంగా అనుభవించాము. రాజకీయ పార్టీలకు టికెట్ల అవకాశం ఉన్నా కూడా..... బీసీల ఓట్లు మాత్రం కావాలి, సీట్లు ఇచ్చేటప్పుడు మాత్రం రాజకీయ పార్టీలు ఆలోచించేటటువంటి పరిస్థితి ఉంది.

శ్రీ పొన్నం ప్రభాకర్ :- అధ్యక్షా, గౌరవ సభ్యుని ఆవేదనను అర్థం చేసుకున్నాను. గత ప్రభుత్వం సకల జనుల సర్వే చేసి బయటపెట్టలేదని చెప్పారు. వారిచ్చిన సూచనలన్నింటినిస్వీకరిస్తాం గానీ వారి బిజేపి పార్టీ కూడా 2023 సంవత్సరం ఎన్నికలలో తెలంగాణలో బిజెపి గెలిస్తే బీసీని ముఖ్యమంత్రిని చేస్తామని చెబితే బీసీలందరూ చాలా సంతోషించారు. కానీ శాసనసభలో కనీసం బిజెపి పార్టీ తరఫున బీసీని ఫ్లోర్ లీడర్‌నైనా చేయాలి కదా ఆ రకంగా చేయలేదు. సభ్యుని ఆవేదన వారి బిజెపి పార్టీ మీద గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మీద ఉంది. కాబట్టి సభ ద్వారా మళ్లీ చెబుతున్నదేమంటే మాకు చిత్తశుద్ధి ఉంది. తప్పకుండా బీసీలకు సంబంధించి న్యాయం చేస్తాం. గౌరవ సభ్యులు మాట్లాడి పాపం బయటికి వెళ్లారు. కొంచెం నేర్చుకోవడానికో, చెప్పకోవడానికో నేనేమంటున్నానంటే ..... పది సంవత్సరాలు వారు అధికారంలో ఉండి మంత్రులుగా ఉండి డిమాండులు.. బరాబర్‌గా మళ్లీ మళ్లీ చెబుతున్నాను. వారు అడిగిన వాటన్నింటికి తప్పకుండా జవాబులు చెబుతాను. ఎట్లా చేస్తాం, ఏ పద్ధతులు అవలంభిస్తాము, సలహాలు బరాబర్ తీసుకుంటాము. ఎక్కడ కూడా వివక్షత లేదు. మేము ఇవ్వాళ గౌరవ బిజేపి సభ్యులను కోరేదేమంటే కేంద్రం నుంచి బీసీలకు ఏం తెస్తారో ఒక్కసారి చెప్పవలసిందిగా కోరుతున్నాను.

2.10 మ. **శ్రీ పాయల్ శంకర్** :- పెద్దలు, మంత్రి గారికి తెలుసు, వారు అనుభవం ఉన్న వ్యక్తి, రాజకీయ పార్టీగా కొన్ని నిర్ణయాలు తీసుకునేటప్పుడు అన్ని కోణాల నుంచి ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాల్సి వస్తుంది. నేను మొదటిసారి గెలిచిన శాసన సభ్యుడిని కాబట్టి పార్టీ నన్ను ఉప నాయకుడిగా నియమించింది. నేను ఏ ఒక్క రాజకీయ పార్టీని విమర్శించడానికో ఈ మాటలు మాట్లాడడంలేదు. పార్టీలు ఏవైనా, ప్రభుత్వం ఏదైనా ఆలోచన విధానాన్ని కొంత మార్చుకొని సమర్థంగా, న్యాయంగా ముందుకు నడవాలని నేను సూచిస్తున్నాను. కేవలం మాటలల్లో కాకుండా బీసీలకు అండగా ఉండాలని ఎవరైనా భావిస్తే బీసీలు చాలా సంతోషపడతారు. కేవలం ఎన్నికల సమయంలో మాత్రమే ఎన్నికల నినాదం కొరకు దయచేసి బీసీలను వాడుకోవద్దని, బీసీలకు ఆశలు రేకెత్తించవద్దని మాత్రమే నేను చెబుతున్నాను.

మేము ఎవరికీ వ్యతిరేకం కాదు, ఎవరి వాటా వాళ్లకు రావాల్సిందే, ఈ రోజు కేంద్ర ప్రభుత్వం అగ్ర కులాలల్లో కూడా పేదలు ఉన్నారని, 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన విషయాన్ని మీ ద్వారా సభకు చెప్పదలచుకున్నాను. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మైనారిటీలకు ఇచ్చిన రిజర్వేషన్ల వల్ల బీసీలకు అన్యాయం జరగదని చెప్పారు. కేవలం చదువులో మాత్రమే రిజర్వేషన్లు అని చెప్పారు. ఈ రోజు స్థానిక సంస్థలల్లో బీసీలకు జరిగిన అన్యాయాన్ని ఈ సభ ఖచ్చితంగా ఒకసారి ఆలోచించాలి. ఆరోజు శాసనసభలో కేవలం చదువులకు మాత్రమేనని మైనారిటీలకు ఇచ్చిన 4 శాతం రిజర్వేషన్లు కోర్టు ఆర్డర్ కారణంగా ఈ రోజు అన్నింటికీ వర్తిస్తుందని కోర్టు తీర్పు ఇచ్చిన తరువాత అన్ని విషయాలలో అమలు చేస్తున్నారు. దాని వల్ల ఏ వర్గాలకు అన్యాయం జరిగింది? బీసీలకు ఉన్నదే తక్కువ శాతం రిజర్వేషన్లు, దానిలో నుంచి మళ్లీ నాలుగు శాతం రిజర్వేషన్ పోయింది. ఈ రకంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల వల్ల కోర్టు కలుగజేసుకొని బీసీలకు అన్యాయం జరగకుండా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎవరు మంచి పని చేసినా రాజకీయ పార్టీలు, రాజకీయంగా విభేదించినా ప్రజలు మాత్రం మంచి పనిని ఎప్పుడూ హర్షిస్తారు. అందుకే నేను గౌరవ మంత్రి గారికి ఒక్క విషయం చెప్పదలచుకున్నాను. మీకు రాజకీయ అనుభవం ఉన్నది, మీకు బీసీలల్లో తెలంగాణ రాష్ట్రంలోనే కాదు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఒక సమర్థుడైన నాయకుడిగా పేరు ఉన్నది. కానీ, మీరు తీర్మానాన్ని ప్రవేశపెట్టే ముందు అఖిల పక్షాలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలి. ఆ కమిటీలో మీ విధి, విధానాలను మీరు చెప్పే ప్రయత్నం చేయండి. ఏ రకంగా మొదలు పెడతారు, ప్రభుత్వం కేవలం సర్వే అనే పేరుతో మొదలు పెట్టి బయటకు

వెళితే రాజకీయంగా కొన్ని అడ్డంకులు వచ్చే అవకాశం ఉంది. ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసి ఏ కార్యక్రమం చేసినా వాటికి కోర్టులు అడ్డంకులు చెప్పవు, కాబట్టి ఈ రకమైన చర్యతో ప్రభుత్వం ముందుకు పోవాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. చివరిగా ఒక విషయం చెబుతున్నాను. బీసీల మీద కూడా అట్రాసిటీస్ ఉన్నాయి. అట్రాసిటీ అంటే కేవలం ఎస్సీ, ఎస్టీలకు మాత్రమే అని అనుకుంటారు. ఉద్యోగ విషయాలలో కానీ, అనేక విషయాలలో బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని చెప్పుకునే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వంలో చట్టబద్ధత కలిగిన ఒక వేదిక ఏర్పాటు చేస్తే బీసీలంతా ప్రభుత్వానికి, బీసీ మంత్రి గారికి కృతజ్ఞతగా ఉంటారని తెలియజేస్తూ నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

جناب اکبرالدین اویسی(JANAB AKBARUDDIN OWAISI): محترم پینل اسپیکر صاحب! انتخابات کے وقت کانگریس کے منشور میں جو وعدہ کیا گیا تھا،اس وعدہ کو پورا کرنے کے لئے حکومت کی طرف سے Caste Survey کا جو Resolutionلایا گیا ہے، میں میری جماعت کل ہند مجلس اتحادالمسلمین کی جانب سے اسResolution کی تائید کرتا ہوں، لیکن تائید کرنے سے پہلے چند حقائق کو بھی اس ایوان میں پیش کرنا چاہتا ہوں اور اس ایوان کے ذریعہ عوام تک بھی پہنچانا چاہتا ہوں۔

وہ بات یہ ہے کہ مسلمانوں کی پسماندگی، کمزوری اور پچھڑے پن کو کئی کمیشنوں اور کمیٹیوں نے پیش کیا اور بیان کیا۔ لیکن اس کے باوجود آج سب سے پیچھے، سب سے پچھڑا ہوا اور سب سے آخر میں اگر کوئی ہیں تو وہ ہندوستان کی سب سے بڑی اقلیت مسلمان ہیں۔ میں یہاں کھڑے ہوکر بی سیز کی پسماندگی کے بارے میں مکمل تائید کروں گا اور ان کو جتنا بھی اور جو بھی دینا ہے، حکومت دے، میں بحیثیت مسلمان اس کی تائید کروں گا۔ ایس سیز اور ایس ٹیز کو حکومتیں جو بھی دینا چاہتی ہیں، دے سکتی ہیں، جتنا بھی دینا چاہتی ہیں، دیں، میں اپنی پارٹی کی جانب سے اس کا خیر مقدم کروں گا اور اس کی تائید کروں گا۔ چاہے وہ تحفظات ہوں، چاہے وہ معاشی بدحالی کو دور کرنے کے لئے اور استحکام بخشنے کے لئے اگر کوئی فنڈس مختص کئے جاتے ہیں تو میں اس کی بھی تائید کروں گا۔ لیکن اس کے ساتھ ہی ساتھ میں میری ریاست اور ہندوستان کے اعلیٰ ذات کے لوگوں سے، پسماندہ طبقات کے لوگوں سے، ایس سیز، ایس ٹیز اور بی سیز سے یہ اپیل کروں گا کہ آپ ہماری پسماندگی، کمزوری اور پچھڑے پن پر بھی نظر ڈالیں اور جس فراخ دلی کے ساتھ ہم نے آپ کی تائید کا اعلان کیا، آپ بھی ہماری پسماندگی، پچھڑے پن اور کمزوری کو دور کرنے کے لئے اس کی بھی تائید کریں اور مشورے دیں۔

ఇవ్వాళ ఒక రజకునిగా ఈ శాసనసభలో బిఆర్ఎస్ నాయకులను ఎదురించే పరిస్థితికి వచ్చిందంటే అర్థం చేసుకోవాలి రాజేశ్వర్‌రెడ్డి అన్నా.. ఇవ్వాళ కాంగ్రెస్ పార్టీ ఘనత, ఆలోచన విధానం ఒక సామాన్య రజక కుటుంబం నుంచి వచ్చిన నన్ను ఆదరించి మిమ్మల్ని ఎదురించే స్థాయికి తెచ్చిందంటే అది మీరు అర్థం చేసుకోవాలి. ఈ రాష్ట్రంలో తెలంగాణ కావాలి, వాళ్లు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా వివక్షతకు గురయ్యారని ఉద్యమం తెచ్చినప్పుడల్లా కులాలను తీసుకున్నారు, ఉద్యమాలలో వాడుకున్నారు. రాజకీయంగా వడ్డెర, మేదరి, పందుల, పొన్న, వడ్రంగి, కావాలి, కుమ్మరి, కమ్మరి వంటి ఎన్నో వెనుకబడ్డ జాతులు, ఆ జాతులకు రాజ్యాధికారానికి ప్రాతినిధ్యం లేదు, వాళ్లకు సంక్షేమం లేదు, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నాయి. కాబట్టి ఈ యొక్క సాహసోపేతమైన కులగణన ద్వారా రాజకీయంగా, ఆర్థికంగా ఆ కులాలను అన్ని పార్టీల వారు ఈ తీర్మానాన్ని స్వాగతించాలి. ఈ తీర్మానం చాలా సాహసోపేతమైన తీర్మానం కాబట్టి ఇది వెనుకబడ్డ కులాలకు రాబోయే కాలంలో అన్ని పార్టీలల్లో కూడా తీర్మానం చేస్తే ఆ పార్టీలల్లో ఇటువంటి కార్యక్రమం తీసుకొని వెనుకబడ్డ తరగతులందరూ రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందాలన్న ఆకాంక్ష అన్ని పార్టీలకు ఉంటే బాగుంటది. రాబోయే కాలంలో ఈ కులగణన వల్ల చట్ట సభలలో కూడా ప్రాతినిధ్యం వహించే అవకాశముంటుంది. ఇప్పటికైనా చిన్న చిన్న కులాలకు రాజకీయంగా అన్ని పార్టీలు అండగా నిలవాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె.తారక రామారావు (సిరిసిల్ల):- అధ్యక్షా, ఒక ముఖ్యమైన తీర్మానంపై మాకు మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు మీకు, సభకు ధన్యవాదాలు. మా పార్టీ తరఫున గంగుల కమలాకర్ గారు, కడియం శ్రీహరి, కాలేరు వెంకటేష్ గారు.. అందరూ చెప్పారు, నేను కూడా తిరిగి మళ్లీ పునఃరుద్ఘాటిస్తున్నాను. ఈ తీర్మానాన్ని పూర్తి స్థాయిలో మా పార్టీపరంగా పూర్తిస్థాయిలో మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తున్నాము, స్వాగతిస్తున్నాము, ప్రభుత్వానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాము. కాకపోతే ఒక్క విషయం చెప్పాలి, ఎందుకంటే ఈ తీర్మానం స్వాగతించతగ్గది, అందులో బేధాభిప్రాయం లేదు, భిన్నాభిప్రాయం లేదు.

మా నాయకులు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఈరోజు కాదు 2004వ సంవత్సరం డిసెంబరు 17నాడు యుపిఏ-1 గవర్నమెంటులో కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఆనాడు వారు మనం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉండే బలహీనవర్గాల సంక్షేమం కోసం పోరాడే ఆర్.కృష్ణయ్య గారు, వకుళాభరణం కృష్ణమోహన్ గారు ఇట్లాంటి పెద్దలందరినీ తీసుకొని వెళ్లి అప్పటి ప్రధానమంత్రి గౌరవనీయులు మన్మోహన్‌సింగ్ గారి అపాయింట్‌మెంటు కోరారు. ఎందుకంటే బలహీవర్గాల సమస్యలపై మాట్లాడాలి, సమయం ఇవ్వండని కోరితే ప్రధానమంత్రి గారు అయిదు నిమిషాలు సరిపోతుందా అని అడిగారు, అయిదు నిమిషాలు కాదు, ఇది చాలా ముఖ్యమైన సమస్య మీకు వివరంగా చెప్పాలి కాబట్టి దయచేసి 40 నిమిషాలు సమయం ఇవ్వండని అంటే దాదాపు ప్రధానమంత్రి మన్మోహన్‌సింగ్ గారు గంటన్నర సమయం ఇచ్చారు. డిసెంబరు 17, 2004, నేను తేదీతో సహా చెబుతున్నాను. ఆ రోజు వెళ్లి కలిసి సవివరంగా వారికి వివరించడమే కాకుండా ఆ రోజు పెట్టిన డిమాండ్ కూడా ఒక్కటే... మా పార్టీ తరఫున, ఆనాడు కేంద్రమంత్రిగా కేసీఆర్ గారు చెప్పిన మాట. అన్ని రాష్ట్రాలలో బీసీ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖలు ఉన్నాయి, కేంద్రంలో లేకపోవడమనేది శోచనీయం, బాధాకరం కాబట్టి ఓబీసీ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖను ఖచ్చితంగా పెట్టండి అని ఒక సహచర మంత్రిగా కేసీఆర్ గారు ప్రధాన మంత్రిని ఇక్కడనుంచి అందరినీ తీసుకొని వెళ్లి ఆ రోజు డిమాండ్ చేసిన విషయాన్ని నేను

గుర్తు చేస్తున్నాను. ఆరోజు డిమాండ్ చేయడమే కాదు, ముఖ్యమంత్రిగా 2014వ సంవత్సరం తరువాత ఒకసారి కాదు, రెండుసార్లు తీర్మానాలు కూడా చేసి కేంద్రానికి పంపించాము. ఆనాటి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారికి కూడా విజ్ఞప్తి చేశాము. ఓబీసీ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖను పెట్టండి, పెట్టినట్లైతేనే మీరు బడ్జెటులో కనీసం అయిదు శాతం నిధులు కేటాయించినా రెండు లక్షల కోట్లు భారతదేశంలోని బలహీనవర్గాల ప్రజలకు వస్తాయని డిమాండ్ చేసిన పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని మళ్లీ ఒకసారి గుర్తు చేస్తున్నాను.

నేను ఈ తీర్మానాన్ని స్వాగతిస్తూనే రెండు విషయాలను మంత్రిగారి దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకొని రాదలచుకున్నాను. ఇప్పుడు గంగుల కమలాకర్ గారు ఒక మంచి మాట చెప్పారు, బీహార్‌లో ఈ ప్రయత్నం చేశారు, అక్కడ జనరల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్టెమెంటు (GAD) ద్వారా వారు ప్రయత్నం చేశారు. ఆనాడు జేడీయూ, కాంగ్రెస్ మరియు ఆర్ జేడీ పార్టీలు పొత్తులో ఉండేవని అనుకుంటాను. అన్ని పార్టీల పొత్తులోనే ప్రయత్నం చేశారు. కానీ, దురదృష్టవశాత్తు న్యాయపరమైన చిక్కులు రావడం వల్ల మొత్తం ప్రక్రియ ఆగిపోయింది, రూ.500 కోట్లు బడ్జెటులో పెట్టినప్పటికీ మొత్తం కార్యక్రమానికే విఘాతం కలిగి ఈ రోజు ఎటు కాకుండా త్రిశంకు స్వర్గంలో వేలాడుతావున్నది. కాబట్టి నా విజ్ఞప్తి, మా అందరి విజ్ఞప్తి, మా పార్టీ తరఫున ప్రభుత్వానికి నేను చేసే విజ్ఞప్తి ఏమిటంటే ఈ కార్యక్రమం ఫలవంతం కావాలంటే మీరు చెప్పిన బీసీ డిక్లరేషన్‌లోని ఆ అంశాలన్నీ అమలు కావాలని మనస్ఫూర్తిగా ఆశిస్తూ, ఆకాంక్షిస్తూ ఇది ఫలవంతం కావాలంటే ఒక పని చేయాలి. దయచేసి శాసనసభను మరో రెండు రోజులు పొడిగించి బిల్లు ప్రవేశపెట్టండి, చట్టబద్ధత ఉంటేనే ఈ కార్యక్రమం ఫలవంతం అవుతుంది లేకపోతే విఫలమవుతుంది. జస్టిస్ రాజేందర్ కుమార్ సచార్ కమిటీ గురించి కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. జస్టిస్ రాజేందర్ కుమార్ సచార్ కమిటీ ఏర్పాటులో కూడా మా పాత్ర ఉంది, మా నాయకుడి పాత్ర ఉంది. ఆరోజు కూడా యూపీఏలో కేసీఆర్ గారు కేంద్ర కేబినేట్‌లో ఉన్నప్పుడే ప్రతిపాదన కూడా తీసుకువచ్చాము. ఇప్పుడు ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే జుడీషియల్ శాంక్టిటీ అవసరం.

3.30 సా. ఇటువంటి తీర్మానానికి నిజంగా ఆశించిన ప్రయోజనం నెరవేరాలంటే... నేను నిజంగా సభ్యులు పాయల్ శంకర్ గారు, కాలేరు వెంకటేష్ గారు, కడియం శ్రీహరి గారు, శంకరన్న మాట్లాడింది విన్నాను. అందరి గొంతుల్లో ఒక ఆవేదన ఉంది, ఖచ్చితంగా మా మంత్రి గారికి కూడా ఆవేదన ఉంది. ఈ సెక్షన్‌కు లాభం జరగాలి, ముఖ్యంగా బలహీన వర్గాలకు లాభం జరగాలి, బీసీలకు లాభం జరగాలన్న ఆకాంక్ష స్పష్టంగా పార్టీలకు అతీతంగా అందరిలో ఉంది. అలా ఉన్నప్పుడు అది ఫలవంతం కావాలంటే జుడీషియల్ శాంటిటీ ఉండాలి. లేదా వారే అన్నారు జస్టిస్ రాజేందర్‌కుమార్ సచార్, మీరు హైకోర్టు చీఫ్ జస్టిస్‌ను అడిగితే మీకు ఒక సిట్టింగు న్యాయవాదిని ఇస్తారు, జ్యుడీషియల్ కమిషన్ వేయండి, లేదా సాట్యుటరీ శాంక్షన్ కావాలంటే రేపు, ఎల్లుండి శాసనసభను పొడిగించండి, తమరి నిర్ణయం. వెంటనే బిల్లు తీసుకొని రండి, మేము సంపూర్ణంగా బిఆర్ఎస్ తరఫున మద్దతు తెలియజేస్తామని తెలియజేస్తూ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు.

శ్రీ పొన్నం ప్రభాకర్:- గౌరవ సభ్యులు గంగుల కమలాకర్ గారు, బీర్ల ఐలయ్యా గారు, పాయల్ శంకర్ గారు, శంకరయ్య గారు, అక్బరుద్దీన్ గారు, వాకిటి శ్రీహరి గారు, కూనంనేని సాంబశివరావు గారు, ఆది శ్రీనివాస్ గారు, కాలేరు వెంకటేష్ గారు, కె.టి.రామారావు గారు మాట్లాడిన దానికి సంబంధించి ప్రప్రథమంగా ఈ రోజు నిజంగా ఈ శాసన సభ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తరువాత ఒక పెద్ద నిర్ణయం తీసుకొని.. మేము ఎవరికీ వ్యతిరేకం కాదు, ఒక్కరమే నిర్ణయం తీసుకునేది కాదు. ఈ రాష్ట్రంలో ఉన్న శాసన సభ్యులు, బలహీన వర్గాలకు చెందిన శాసన సభ్యులు సంఖ్య ఎక్కువ ఉండాలి, న్యాయం జరగాలి, పిల్లల ఆర్థిక, విద్య, రాజకీయంగా అన్ని రకాలుగా పెరగాలన్న మిగతా అన్ని రాజకీయ పార్టీలు చెప్పినట్లుగానే, కాంగ్రెస్ పార్టీ కూడా చిత్తశుద్ధితో ఈ రోజు ఈ కార్యక్రమాన్ని తీసుకున్నాము, తప్పకుండా అందరు సభ్యులు దీనికి మద్దతిచ్చినందుకు వారికి ప్రత్యేకించి ధన్యవాదాలు.

కానీ, ఇందులో కొన్ని అంశాలకు సంబంధించి వారు లేవనెత్తిన అంశాలపై ప్రభుత్వం తరఫున వారికి

జవాబు చెప్పి అందరి సహకారం అడుగుతాను, ఒక్కటి స్పష్టంగా చెబుతున్నాను. విధి విధానాలకు సంబంధించి గౌరవ శాసన సభ్యులను కావచ్చు, బలహీన వర్గాల వారికి న్యాయం జరగాలని ఆకాంక్షించే వారు కావచ్చు, రాజకీయ పార్టీలు కావచ్చు అందరి సహకారం తీసుకుంటాము, ఎక్కడా కూడా వివక్షపూరితంగా, రాజకీయపరమైన అంశాలు తీసుకునేది లేదు. ఇది బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్న అంశం, ఇది మా కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష, మా ప్రభుత్వం ఆకాంక్ష అని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

ఈ రోజు చట్టం గురించి, న్యాయం గురించి చాలా మాట్లాడుతున్నారు, నాకు ఆశ్చర్యం అనిపించింది. రాజకీయంగా తరువాత మాట్లాడతాను, దానికంటే ముందు మీరు ఎవరినైనా తెలుసుకోమని చెబుతున్నాను, ఇక్కడ కూడా వెంకటేష్ అన్న న్యాయవాది, గౌరవ సభ్యులు ఉన్నారు. 2011వ సంవత్సరం ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వం చేసింది, ఆనాటి యుపిఏ ప్రభుత్వంలో నేను కూడా సభ్యుడిని. అప్పుడు ఏర్పడ్డ కేంద్ర ఓ.బి.సి పార్లమెంటరీ కమిటీలో సభ్యుడిగా దేశంలోని దాదాపు 20 రాష్ట్రాలు తిరిగే అవకాశం వచ్చింది, తప్పకుండా బలహీన వర్గాల పట్ల ఒక కమిట్‌మెంట్ ఉంది. నేను డిగ్రీ చదువుకుంటూ విద్యార్థి రాజకీయాల్లో పాలుపంచుకుంటున్నప్పుడు, ఆనాటి మురళీధర్ కమిషన్‌లో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నప్పుడు, మండల్ కమీషన్ గెలవాలని కోరుకున్న ఆనాటి బిడ్డగా నేనందరినీ కోరుతున్నాను, సభ్యులను, సభను కూడా 2011వ సంవత్సరంలో కూడా ఎటువంటి చట్టం చేయకుండానే కులగణన జరిగింది ఇది ప్రభుత్వ నిర్ణయం. ఈ రోజు మీరెవ్వరూ కూడా అనుమానపడాల్సిన అవసరం లేదు. చట్టాని కన్నా చిత్తశుద్ధి ముఖ్యం. 2014వ సంవత్సరంలో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రులు ఎవరు ఉన్నారు, బి.సి వెల్ఫేర్ మంత్రి ఎవరు ఉన్నారు ఎంది అనేది కాకుండా ఈ రాష్ట్రంలో 130 కులాలు ఉండి, 29 శాతం విద్య, ఉద్యోగ రంగాలలో ఉండి కూడా స్థానిక ఎన్నికల్లో బీ.సీ. రిజర్వేషన్ జరుగుతోంది. కానీ, చిత్తశుద్ధిగా మిగతా అన్నింటికీ దానిని వర్తింపచేయాలన్న ఆలోచన ఎప్పుడూ రాలేదు. గౌరవ మాజీ మంత్రి గారు నాకు ఆశ్చర్యం అనిపిస్తోంది. గత ప్రభుత్వం కులగణన సర్వే చేసింది, దానిని బయటపెట్టమని ప్రభుత్వంలో ఉండి కోరితే, కనీసం కేబినేట్ మీటింగులో అయినా ఉన్నప్పుడు అడిగితే బాగుడేంది. ఇంతకుముందు అక్బరుద్దీన్‌గారు అన్నట్లుగా ప్రభుత్వం ఖర్చులతో జరిగిన సర్వే కాబట్టి మేము కూడా అడుగుతున్నాము, దానిని బయట పెట్టాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

పిల్ల పుట్టక ముందే కుల్ల కుట్టారు అన్నట్లుగా మంత్రి గారు మేనిఫెస్టోలో ఏం పెడతారని, ఏం చేస్తున్నారు, ఒక్కొక్క మాట చెబితే చాలా అంశాలు ఉన్నాయి. బలహీన వర్గాల మంత్రిగా ఒక కార్పొరేటర్ బలహీన వర్గాల సీటును వేరే వ్యక్తి తీసుకొని గెలిచిండు అనే అంశంపై కలెక్టర్ ప్రొసీడింగ్ ఇస్తే నేను ఒక బీ.సీ మంత్రిగా ఆ బి.సికి అన్యాయం జరిగే విధంగా స్టే చేసిన పరిస్థితిని నేను మీకు రికార్డుతో సహా ఇస్తాను. ఈ పరిస్థితుల్లో నేను ఒకటే కోరుతున్నాను, రాజకీయ ప్రసంగాలు ఇవ్వదలుచుకుంటే అనేకం ఇవ్వగలను కానీ, ఈ రోజు మనం ఏం చేశాము, మనం అధికారంలో ఉన్నప్పుడు ఏం జరిగింది అన్న ప్రయత్నం చేస్తే .. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ఫెడరేషన్ చేశారు, అనేక కుల ఫెడరేషన్స్ ఉన్నాయి. ఇంతకుముందు పాయల్ శంకర్ గారు మాట్లాడారు. ఆత్మగౌరవ భవనాలు ఉన్నాయి, ఒక్క రూపాయి ఎవ్వరికీ ఇవ్వలేదు. అంతేకాకుండా బి.సి. కార్పొరేషన్ నుంచి 2018వ సంవత్సరంలో ఎన్నికలప్పుడు, 2023 వ సంవత్సరంలో ఎన్నికల సంబర్భంగా బీ.సీ. బంధు పేరు తప్ప ఎన్నడూ ఆ ఆర్గనైజేషన్ పని చేయలేదు, ఒక్క రూపాయి కేటాయించలేదు, ఇది రికార్డు. 2014వ సంవత్సరం నుంచి 2023వ సంవత్సరం వరకు ఇప్పటివరకు వీళ్లు ఇప్పుడు చెబుతున్నారు సంవత్సరానికి రూ.20 కోట్లు, లక్షా ఇరవై కోట్లు కావాలని ఇప్పుడు చెబుతున్నారు. మొత్తం తొమ్మిదిన్నర సంవత్సరాల లెక్కలు తీయమని నేను అడుగుతున్నాను, బడ్జెటులో ఎన్ని వందల కోట్లు ప్రకటించుకున్నారో మొత్తం రూ.23,000 కోట్ల ఖర్చు తప్ప గత ప్రభుత్వం బీ.సీలకు ఖర్చు పెట్టింది, కేవలం రూ.23,000 కోట్లు, రికార్డులు ఉన్నాయి, అన్ని రికార్డులను వెరిఫై చేసుకోవాలని సభ ద్వారా వారిని కోరుతున్నాను.

ఎం.బీ.సీలకు సంబంధించి వెయ్యి కోట్ల రూపాయలు ఆర్భాటంగా ప్రకటిస్తే, నేను ఒక బలహీన

వర్గాల బిడ్డగా చాలా సంతోషపడ్డాను, ఎం.బీ.సీలకు వెయ్యి కోట్లు వచ్చాయని చాలా సంతోషపడ్డాను కానీ, వెయ్యి రూపాయలు కూడా ఖర్చు కాని పరిస్థితి. ఆ కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమిస్తే, ఆ చైర్మన్ ఒకసారి ఆయన ఇంటర్వ్యూ తీసుకోండి ఆయన బాధ చెబుతాడు. ఈ పరిస్థితుల్లో ఉన్న సందర్భంగా మనం వాస్తవికంగా మాట్లాడాలి, వాస్తవికంగా న్యాయం చేయాలి. అఖిలపక్షాన్ని పిలుస్తాము, బలహీన వర్గాల శాసనసభ్యులను పిలుస్తాము, మాజీ శాసన సభ్యులను పిలుస్తాము ప్రతి ఒక్కరిని పిలిచి వారి సలహాలను తీసుకొని, ఆ కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా చెబుతున్నాను.

కులగణనకు సంబంధించి మేము అడుగుతున్నాము, Yes ఇంటింటికి 2011వ సంవత్సరంలో సర్వే చేసినప్పుడు ఇక్కడ గ్రామీణాభివృద్ధి శాఖ చేసింది. నేను మీ అందరి సలహాలను తీసుకుంటాను ఏ విధంగా చేస్తే బాగుంటుందని, పెరిగిన సాంకేతికతను ఏ విధంగా ఉపయోగించుకోవాలి, ఇంటింటికి వెళ్లి ఏ విధమైన సమాచారాన్ని సేకరించాలి. మేము ఒక్కరిమే ప్రభుత్వం గోప్యంగా, రహస్యంగా చేసుకునేది కాదు. తప్పకుండా మరొకసారి అందరికీ విశ్వాసం కలుగజేస్తున్నాను. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అటుఇటుగా ఉంటే ప్రశ్నించే అధికారం హక్కు ఉంది ప్రశ్నిస్తాను, బలహీన వర్గాల న్యాయం కోసం అటువంటివి గతంలో లేకపోవచ్చు, అట్లాగే ఇప్పుడు కూడా జరుగుతుందంటే అది పొరబాటు. తప్పకుండా కులగణనకు సంబంధించి బలహీన వర్గాలకు న్యాయం జరగాలన్న అంశంపై తప్పకుండా సాంకేతికను ఉపయోగించుకొని, 2011వ సంవత్సరంలో చేసిన విధంగా ఏ కమిషన్ నియమిస్తే, ఏ సంస్థ ద్వారా చేస్తే ఇటువంటి అన్ని అంశాలపై విధి విధానాలనుపై మీయొక్క సలహాలను తీసుకుంటాము. బయట చెబుతున్నారు, అక్కడ ఆ రాష్ట్రంలో స్టే వచ్చింది, ఎక్కడా ఏ స్టే రాలేదు. మీరు కూడా వెరిఫై చేసుకోండి, అక్కడ సంబంధించిన అంశాలమీద ఈవాల్టి వరకు అక్కడ ఉన్న చట్టపరంగా అక్కడ ఉన్న పరిస్థితుల్లో ఎక్కడ కూడా బీహార్, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాలలో ఎక్కడ కూడా చట్టం, వేరే ఏదో ఒకటి చేయలేదు. తప్పకుండా ఈ రోజు సుప్రీంకోర్టులో స్థానిక సంస్థల రిజర్వేషన్ల సమస్యలపై కోర్టు కేసులు నడిచాయి. దానిని ట్రిబుల్ టెస్ట్ పేరు మీద ఆయొక్క రాష్ట్రాల ప్రకారం ఉంది, గుజరాత్‌లో బీ.సీలకు 35 శాతం రిజర్వేషన్ ఉంది, ఈ విధంగా అనేక కార్యక్రమాలు జరుగుతున్నాయి.

నేను బీజేపీ, టిఆర్ఎస్ సభ్యులందరినీ కోరుతున్నాను, మా కాంగ్రెస్ పార్టీ సభ్యులను కూడా అవసరమైతే ఎక్కువ శాతాన్ని ఏ విధంగా పెంచుకోవాలి పక్కన ఉన్న తమిళనాడు రాష్ట్రంలో ఎందుకంటే గౌరవ ముఖ్యమంత్రి గారు గతంలో సకలజనుల సమ్మె సర్వే చేసినప్పుడు అంతకుముందు 86-90 శాతం ఉన్నవారికి ఎందుకు చేయరు, రాజ్యాంగాన్ని అయినా మారుద్దామన్న మాటలు ఈ సందర్భంగా జ్ఞాపకం చేస్తున్నాను. ఎవ్వరు కూడా నూరు సంవత్సరాలు బ్రతుకుతారు, అంతకన్నా ఎక్కువ లేదు. నేను ఆనాడు పార్లమెంటు సభ్యునిగా ఉన్నాను. తెలంగాణ సాధనకు ఏ విధంగా చరిత్రలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మా బాధ్యత నిర్వహించామో ఇవ్వాళ ఈ చట్ట సభలో బలహీన వర్గాల బిడ్డగా, బలహీన వర్గాల శాఖ మంత్రిగా గతంలో ఎవ్వరు ఏం చేశారు అన్న దానిపై చర్చకంటే ఎక్కువ పారదర్శకంగా చరిత్రలో కాంగ్రెస్ పార్టీ బిడ్డగా మా నాయకుడు రాహుల్ గాంధీ గారు తీసుకున్న నిర్ణయాన్ని ముందుకు తీసుకెళ్లే కార్యక్రమంలో ఎక్కడా ఎవ్వరికీ అనుమానాలు లేకుండా చేస్తామని మీ ద్వారా ఈ సభకు, తెలంగాణ ప్రజానీకానికి చెప్పే ప్రయత్నం చేస్తున్నాను. కాంగ్రెస్ పార్టీపై ఎటువంటి అనుమానాలు అవసరంలేదు, కాంగ్రెస్ పార్టీకి ఆ చిత్తశుద్ధి ఉంది. ఇవ్వాళ అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ బలహీన వర్గాల ప్రధానమంత్రి అని అంటారు, వాళ్లు ఎన్నడూ కూడా ప్రధానమంత్రిగా ఉన్న ఆయనను అనేక వందలసార్లు... గౌరవ సభ్యులు కె.టి.రామారావు చెప్పినట్లుగా ఆర్.కృష్ణయ్య గారు రాజ్యసభ సభ్యులుగా బలహీన వర్గాల నాయకత్వం ఢిల్లీ కేంద్రంగా అనేక సందర్భాలల్లో ధర్నాలు చేసి మేము కూడా అనేక సందర్భాలల్లో రిప్రజెంటేషన్లు ఇచ్చి ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయమంటే ఏర్పాటు చేయలేదు. ఆనాడు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఒక మంత్రిత్వ శాఖ ఉండేది. ఇవ్వాళ డాక్టరు ఎంబిబిఎస్ ఉంటే సరిపోతుండే కానీ, స్పెషలైజేషన్, సూపర్ స్పెషాలిటీ వచ్చింది అలాగే శాఖలల్లో మాకు కూడా న్యాయం జరగాలని అడుగుతున్నప్పుడు అవసరానికి అనుగుణంగా శాఖలు

ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ఉన్నవారు చేయలేదు కానీ, ఈబీసీలకు ఇచ్చారు. వారికి కూడా తప్పకుండా ఇవ్వాలి కానీ ఎక్కడా కూడా బీ.సీలకు అన్యాయం జరిగే పరిస్థితి ఉండకూడదు. ఈ రోజు బీజేపీ నాయకత్వం బీ.సీ. ముఖ్యమంత్రి ఎజెండా తీసుకున్నారు. కానీ ఇక్కడ ఫ్లోర్ లీడర్‌ను కూడా బీ.సీను నియమించలేకపోయారు, ఉన్న బీ.సీ అధ్యక్షుడిని తీసేశారు. నేను ఇప్పుడు కూడా అడుగుతున్నాను బీ.సీల అభ్యున్నతికి కేంద్రం నుంచి ఏం సహకారం చేస్తారో సహకారం చేయండి.

3.40 సా. అదే విధంగా ఈ యొక్క కులగణన సర్వే చేయడానికి కావలసిన నిధులకు సంబంధించి ప్రశ్న ఉత్పన్నమైంది. తప్పకుండా ఇప్పటికే అవసరమైతే ఎంతైనా గాని ప్రభుత్వం వెనుకడుగు వేయదనే విధంగా కేబినెట్‌లో చర్చ చేయడం జరిగింది. ఇన్ ప్రిన్సిపుల్‌గా 150 కోట్ల రూపాయలకు సంబంధించి అంగీకారం చేయడం జరిగిందనే విషయాన్ని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను. ఆనాడు రాజీవ్‌గాంధీ గారు కావచ్చు, ఇక్కడ మర్రి చెన్నారెడ్డి గారు కావచ్చు వీరందరూ బలహీన వర్గాలకు సంబంధించి న్యాయం జరగాలనే ఆలోచనతో కాంగ్రెస్ పార్టీ ముందు నుంచి కూడా ఈ కార్యక్రమాన్ని చేస్తున్నది. ఈరోజు కూడా మేం గౌరవ సభ్యులను కోరేదేమంటే తప్పకుండా ఏది ఏమైనా బలహీన వర్గాలకు న్యాయం జరగాలి. ఇందాక గౌరవ సభ్యులందరు చెప్పినట్లుగా మేమెంత సంఖ్య ఉన్నామో మాకు అంత బెనిఫిట్ జరగడానికి సామాజికంగా, ఆర్థికంగా కులగణనకు సంబంధించిన సర్వే గురించి మా ప్రభుత్వం ఈ సభలో తీర్మానం పెడుతున్న సందర్భంగా ఈ శాసన సభ సభ్యులందరూ ముందుకు తీసుకెళ్లే ప్రయత్నం చేయాలి, ఆ విధంగా మనం చర్చ చేసుకుంటే ఎవరెవరు ఏమేం హామీలిచ్చారనే మాట చర్చకంటే ఎక్కువ అవుతుంది. ఈరోజు ఒక బాధ్యత గల ప్రధాన ప్రతిపక్షంగా ఉరుకుతున్నోడిని కాలడ్డం పెట్టి పడగొట్టుడు కాదు వారు ఊరికే అదో, ఇదో కారణం చెప్పడం కాకుండా వారేం నిర్మాణాత్మక సలహాలు చెబుతారో చెప్పండి, నిర్మాణాత్మక సలహాలను స్వీకరించడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అది కాకుండా రాజకీయపరమైన విమర్శలకే పరిమితం కాదల్చుకుంటే..ఇవ్వాళ నేను రాజకీయపరమైన విమర్శలు చేయొద్దని భావించి అదే పద్ధతిని అవలంభిస్తున్నాను కానీ జరుగుతున్న పరిణామాలు, వాటి మాటలకు నేను జవాబు చెప్పాల్సిందిగా కోరుతున్నాను. ఇందాక సభ్యులు అక్బరుద్దీన్ ఓవైసీ గారు మాట్లాడినప్పుడు కూడా చెబుదామనుకున్నాను. ఇవ్వాళ బి.సిల హక్కుల కోసం కొట్లాడుతుంటే వాళ్లకు సంబంధించిన సమస్యల గురించి లేవనెత్తుతున్నారు, మేం వద్దనడం లేదు కానీ వాళ్లకు అనేక సందర్భాలలో సమయం దొరుకుతుంది. కానీ ఈ యొక్క సందర్భం బలహీన వర్గాలకు న్యాయం చేయాలనే సంకల్పంతో ఈ రాష్ట్రంలో ఈ సర్వే జరగాలని కోరుకుంటున్నాము. ఈ సర్వే రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడానికి ఉపయోగపడే విధంగా మా కార్యాచరణ ఉంటుంది. అందులో సాంకేతికపరమైన అంశాలను తీసుకుందాం, మారుతున్న కాలానికి అనుగుణంగా రేపు ఈ సమాజంలో మేము కూడా భాగస్వాములమే, ఈ సమాజ నిర్మాణానికి సంబంధించి ఆనాడు తెలంగాణ ఉద్యమంలో బలహీన వర్గాలకు చెందిన వారు ఏ విధంగానైతే పాత్ర పోషించారో రాబోయే కాలంలో తెలంగాణ నిర్మాణానికి కూడా ఉండాలని కోరుతూ గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ఒకవేళ రాజకీయ పార్టీలకు చెందిన వారందరూ అంగీకరిస్తే బి.సిల సంఖ్య పెరగడానికి అవకాశముంటుంది. కేంద్రంలో చట్టం లేకపోవచ్చు, మీరు చట్టం చేసి సభ్యుల సంఖ్యను పెంచే ప్రయత్నం చేయాలి. అందరికీ న్యాయం జరగాలి, ఒకరి హక్కులను ఒకరు గుంజుకునే అవసరం లేదు. ఇవ్వాళ బలహీనవర్గాలకు చెందిన వారు ఇంత శాతమున్నారని చెప్పినవాళ్లు బలహీన వర్గాల వారి సంక్షేమానికి కృషిచేయాల్సిన అవసరమున్నదనే మాట మనవి చేస్తూ ఆ దిశగా మా నాయకుడు రాహుల్‌గాంధీ గారు తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా

جس کی جتنی تعداد، اس کی اتنی حصہ داری۔

అనేటటువంటి కార్యక్రమాన్ని తీసుకునే దాంట్లో భాగంగా ఈరోజు తెలంగాణ రాష్ట్రంలోని ఈ ప్రభుత్వం ఈ యొక్క కార్యక్రమాన్ని తీసుకొని ముందుకు పోతున్నది. ఇది దేశానికి ఆదర్శం కావాలి, ఈ యొక్క కార్యక్రమం దేశ వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ సుప్రీం కోర్టులో అఫిడవిట్

ఇచ్చింది. ఈ యొక్క సర్వే ద్వారానైనా వాళ్లు భవిష్యత్తులో మనసు మార్చుకొని దేశ వ్యాప్తంగా బలహీన వర్గాల వారి సంఖ్యాపరంగా కులగణన చేసి దేశంలో బలహీన వర్గాలవారికి న్యాయం చేసే విధంగా కార్యక్రమాలను చేపట్టి ఈ యొక్క తెలంగాణ శాసనసభ దేశానికే ఆదర్శం కావాలని కోరుతూ తప్పకుండా గౌరవ సభాపతి గారు ఈ బి.సిల కులగణన తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టిన సందర్భంగా మరొక్కసారి మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ సభలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. భవిష్యత్తులో మీ సలహాలు, సూచనలు ఈ కార్యక్రమ నిర్వహణకు సంబంధించి అన్ని రకాలుగా ఓపెన్ మైండుతో ఉన్నాం, మీరెప్పుడైనా ఎలాంటి భేషజాలు లేకుండా నన్నొక తమ్ముడిగా భావించి ఈ సభలో నాకు సలహాలు, సూచనలివ్వాల్సిందిగా ప్రతి ఒక్కరిని కోరుతూ అందరికీ నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ ముగిస్తున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఈ తీర్మానంపై మాట్లాడిన గౌరవ సభ్యులందరికీ ముందుగా నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ దేశంలో కొన్ని దశాబ్దాలుగా బలహీనవర్గాలకు చెందిన వారు రాజకీయంగా గాని, ఆర్థికంగా గాని వెనుకబడిన వర్గాలు ఎదురు చూస్తున్నటువంటి వారి కోసం ఆలోచన చేసి ఇటువంటి రెజల్యూషన్ అమలు కోసం ఎదురు చూస్తున్న సంఘటనకు సంబంధించి ఈరోజు మా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ తీర్మానం భారతదేశ చరిత్రలో చారిత్రాత్మకంగా నిలిచిపోయే రోజుగా ఉంటుందని తెలియజేస్తున్నాను. ఇటువంటి తీర్మానాన్ని ప్రవేశపెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్ గారిని నేను అభినందిస్తున్నాను. అట్లాగే ఇది అందరి సమిష్టి బాధ్యత. ఇందాక మిత్రుడు కాలేరు వెంకటేష్ గారు మాట్లాడుతూ ఈ రెజల్యూషన్ను చర్చకు పెట్టినప్పుడు ముఖ్యమంత్రిగారు సభలో లేరు, లేదంటే ఇంకా కొద్ది మంది మంత్రులు సభలో లేరని అన్నారు. సోదరుడు చెప్పిన సూచనలను పరిగణనలోనికి తీసుకుంటూనే నేను వారికి మరియు సభకు ఒక మాట చెప్పదల్చుకున్నాను. ఈ రెజల్యూషన్ ఇక్కడికి రావడానికి కేబినెట్లో చాలా లోతుగా చర్చ జరిగింది. కేబినెట్లో లోతుగా చర్చ జరిగిందంటే కేబినెట్కు నాయకత్వం వహించే రేవంత్‌రెడ్డి గారు ముఖ్యమంత్రిగా, మిగతా కేబినెట్లో ఉండే మంత్రివర్గ సహచరులందరు కూడా చాలా లోతుగా దీని మీద వారి అమూల్యమైన సలహాలు, సూచనలిచ్చి ఇది ఎట్టి పరిస్థితులలో కూడా ఈ రాష్ట్రంలో తీసుకొని రావాలని బలంగా వారందరు కలిసి సమిష్టిగా తీర్మానం చేయడం వల్లనే ఈ తీర్మానాన్ని ఈ రోజు సభలో పెట్టగలిగాము. అందుకే రాష్ట్ర ప్రజలందరికి కూడా ఈ విషయాన్ని తెలియజేయాలనే ఉద్దేశంతో మీద్వారా సభకు, ప్రజలకు చెప్పాలని చెబుతున్నాను.

అట్లాగే దీని వెనక చాలా బలమైన కారణం కూడా ఉన్నది. మా పార్టీ విధానం, మా కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతం ప్రకారం అత్యంత వెనుకబడి, అట్టడుగు స్థాయిలో ఉన్నటువంటి వ్యక్తులకు చేయి అందించి పైకి తీసుకొని రావాలనే కాంగ్రెస్ పార్టీ మూల సిద్ధాంతాలకు అనుగుణంగా సమానత్వం వంటి వాటికి అనుగుణంగా మా నాయకుడు రాహుల్‌గాంధీ గారు చాలా స్పష్టంగా.

جس کی جتنی تعداد، اس کی اتنی حصہ داری۔

చాలా స్పష్టంగా దేశంలో ఉన్నటువంటి సమస్యలను అవగాహన చేసుకొని ఆ అవగాహన ద్వారా ఈ రకమైన నిర్ణయాలు జరగకపోతే ఇంకా ఈ బలహీనవర్గాలు వెనుకబడిపోతూనే ఉంటాయి కాబట్టి వీళ్లకు న్యాయం జరగాలనే ఆలోచనతో ఈ కులగణన జరగాలని చెప్పి చాలా బలంగా వారు దేశం మొత్తం మాట్లాడుతూ రావడం జరిగింది. ఇప్పుడు బి.సి శాఖ మంత్రిగా ఉన్నటువంటి మంత్రిగారు అప్పుడు పార్లమెంటు సభ్యునిగా ఉండి యుపీఏ ప్రభుత్వంలో డా.మన్‌మోహన్‌సింగ్ గారి నాయకత్వంలో 2011 సంవత్సరంలోనే దీనికి సంబంధించినటువంటి నిర్ణయం జరగడం, దేశ వ్యాప్తంగా కార్యక్రమం జరగడం, ఆ తరువాత తదుపరి కార్యక్రమంలో భాగంగా వచ్చినటువంటి భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దీనిని అసలు బయటకు రానివ్వకుండా లోపల కప్పి పెట్టిన విషయం కూడా మనందరికీ తెలిసిందే. ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా రాహుల్‌గాంధీ గారు చాలా స్పష్టంగా ఇది జరగాల్సిందేనని చెప్పి చాలా రోజులుగా దేశ వ్యాప్తంగా చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎన్నికల ప్రచారంలో

భాగంగా చాలా స్పష్టంగా చెప్పిందేమంటే ఈ ఎన్నికలలో మా పార్టీ అధికారంలోకి రాబోతున్నది కాబట్టి రాగానే మేం తెలంగాణ రాష్ట్రం నుంచే ఈ బి.సి కులగణనను మొదలు పెడతామని చెప్పిన మాటను స్పష్టంగా ఈరోజు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తరువాత కేబినెట్‌లో నిర్ణయం తీసుకొని ఈరోజు ఈ సభలో తీర్మానాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. ఈ ప్రవేశపెట్టిన తీర్మానానికి సభలో ఉన్నటువంటి అన్ని రాజకీయ పార్టీలు సాధ్యమైనంత మేరకు అందరు కూడా ఇది బాగుంది, ఇది కావాలి, చేయాల్సిందేనని చెప్పి అందరు కూడా ఈ తీర్మానానికి మద్దతునిచ్చినందుకు వారందరికీ నా హృదయపూర్వకమైన ధన్యవాదాలు చెబుతూ, వారు కొన్ని సలహాలు, సూచనలు కూడా చేశారు. వాటన్నింటిని కూడా సాధ్యమైనంత వరకు మేము పరిగణనలోనికి తీసుకుంటామని ఈ సందర్భంగా వారికి మనవి చేస్తున్నాను. దాంట్లో భాగంగా మిత్రులు అక్బరుద్దీన్ గారు మాట్లాడుతూ సచార్ కమిటీ అలాగే రంగనాథన్ మిశ్రా కమిషన్ చెప్పినటువంటి అంశాలు అట్లాగే ఈ తీసుకునేటటువంటి కులగణనలో ముస్లిం మైనారిటీలకు చెందిన పేదరికాన్ని, వారి ఇబ్బందులను కూడా పరిగణనలోనికి తీసుకుంటారా అని అడిగారు.

3.50 సా. అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని కుటుంబాల్ని సర్వేలో భాగంగా చేస్తారు. ఇంటింటికి సర్వే జరుగుతది. ఖచ్చితంగా వారి స్థితిగతులు కూడా సర్వేలో భాగంగా వస్తాయని చెప్పి వారికి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. మేమెంతో మాకంతా–మేమెంతున్నా మీకంతే అనే ఒక నానుడిని శ్రీ పాయల్ శంకర్ గారు చెప్పడం జరిగింది. వారు చెప్పినటువంటి విషయాలన్ని కూడా బహుశా భారతీయ జనతా పార్టీకి అది వర్తిస్తుందేమోనని నేను అనుకుంటున్నాను. కాంగ్రెస్ పార్టీ దానిని నమ్మడం లేదు. నమ్మడం లేదు కాబట్టే, రాహుల్ గాంధీ గారు నినాదం ఇచ్చారు. ఆ నినాదం ఆధారంగానే ఈరోజు తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టడం జరిగింది. తప్పనిసరిగా వారి పార్టీ విధానాలకి, ఆలోచనలకి పూర్తి భిన్నంగా ఉంది. దయచేసి ఆ బంధనాలు తెంచుకొని మేము ప్రవేశపెట్టినటువంటి తీర్మానానికి మద్దతు ఇచ్చినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అలాగే మిత్రులు గంగుల కమలాకర్ గారు మాట్లాడుతూ బిహార్‌లో, కర్ణాటకలో ఇటువంటి కార్యక్రమాలు చేసినప్పుడు కొన్ని కోర్టు కేసులు, ఇబ్బందులు వచ్చాయని చెప్పారు. అక్కడ ఒకదగ్గరేమో Executive Order ద్వారా జరిగింది. అక్కడ చట్టబద్ధత గానీ, క్యాబినెట్ తీర్మానాలు ఉన్నాయో, లేదో తెలియదు. కానీ, మనం ఇక్కడ చేసే తీర్మానానికి మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండానే, లా సెక్రటరీ గారిని కూడా సంప్రదించాకనే ఈ తీర్మానాన్ని తీసుకురావడం జరిగింది. ఈ తీర్మానం అనంతరం విధివిధానాలు తయారు చేసే సమయంలో కూడా పూర్తిగా లా డిపార్ట్‌మెంట్ వారిని సంప్రదించాక, అలాగే మేధావుల ఆలోచనలు కూడా పొందుపరచి సంపూర్ణంగా ఎటువంటి ఇబ్బంది లేకుండా చేస్తామని తెలియజేస్తున్నాను.

అలాగే సబ్‌ప్లాన్ అన్నారు, లక్షకోట్లు పెడతామన్నారు, ఎప్పుడు పెడతారని కమలాకర్ గారు ప్రస్తావించారు. వాటన్నింటినీ గత ప్రభుత్వ బడ్జెట్‌లో నేను చూడడం జరిగింది. బలహీన వర్గాలకు సంబంధించి దాదాపు రూ.6,000కోట్లకు మించి ఎప్పుడూ పెట్టలేదు వారు. ఇది కరెక్ట్ కాదని నేను అక్కడ కూర్చోని చెప్పాను. కాబట్టి, అవన్నీ చేయడం కోసమే ఎన్నికల సందర్భంలో ఒక నిర్ణయం తీసుకొని కొన్ని ప్రకటనలు కూడా చేశాం. సబ్‌ప్లాన్ కూడా తీసుకొని వస్తామని చెప్పాం. మేమేమి అబద్ధం ఆడటం లేదు. తీసుకొని వస్తామని చెప్పాం, తీసుకువస్తాం కూడా. మీరేమి కంగారు పడవద్దు. మేము ఈరోజు ఏ రకంగానైతే తీర్మానాన్ని తీసుకువచ్చి ఇక్కడ చర్చ పెట్టి మీ అందరి ఆమోదంతో దానిని ముందుకు తీసుకొని పోతున్నామో, అదేమాదిరి భవిష్యత్తులో సబ్‌ప్లాన్‌ని కూడా తీసుకొని వస్తాం. అవన్నీ చేయడం కోసమే ఈ తీర్మానం. ఇది నాంది మాత్రమే. మీరు అనుకున్నవి, ఆశించినవి అన్నీ కూడా జరుగుతాయి. వారు చెప్పినటువంటి సూచనలు కూడా తీసుకొని ముందుకు వెళతాం. లిక్కర్‌కి సంబంధించిన వాటిలో కూడా మా ప్రభుత్వం మాకు 15శాతం వాటా ఇచ్చింది, ఇంకా పెంచాలని అన్నారు. అధ్యక్షా, ఈ రాష్ట్ర సంపద సృష్టించే రంగాలు చాలా పెద్ద, పెద్దవిగా ఉన్నాయి. సాయంత్రం సాగునీటిపారుదల మీద వైట్ పేపర్ ఉంది. ఈ రాష్ట్ర ప్రభుత్వం నుండి కొన్ని లక్షల

కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. అందులో ఎంత ఇచ్చారో ఒకసారి ఆత్మ పరిశీలన చేసుకోవాలని కోరుతున్నాను వారిని. చేసుకుంటే తెలుస్తుంది వారికి. వారు చేయలేదు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి చేయడం కోసం ప్రయత్నం చేస్తుంది. చేస్తున్న దానిని అభినందించండి, అదే మేము కోరుకునేది.

అట్లాగే ఐక్యతా భవన్ గురించి చెప్పారు. వాటి గురించి కూడా ఆలోచన చేస్తాం. నిపుణులని తీసుకొని, వారి సలహాలు తీసుకుంటే బాగుంటుందని అక్బరొద్దీన్ ఓవైసి గారు చెప్పారు. వారు చెప్పినా, మిగతా సభ్యులు చెప్పినా, తప్పనిసరిగా నిపుణుల సలహాలు, సూచనలు తీసుకుంటాం. దీనిని విజయవంతం చేయడం కోసం ఏమేమి చేయాలో అన్ని కార్యక్రమాలు చేస్తాం. ఎన్నికల కంటే ముందే విధి, విధానాలు తీసుకురావాలని చెప్పారు. అధ్యక్షా, మనకి రాష్ట్ర ఎన్నికలు మొన్ననే జరిగాయి. తప్పనిసరిగా ఎన్నికలు వచ్చే లోపల, ఎన్నికల కంటే ముందే తీసుకువస్తాం. ఇబ్బంది ఏమీ లేదు. విధి విధానాలను కూడా స్పష్టంగా తయారు చేస్తాం. ఇదంతా అయిపోయిన తరువాత బీసీల శాతం ఎంత ఉందో కూడా ప్రకటిస్తాం. ప్రకటించిన తరువాత వచ్చినటువంటి అంశాల ఆధారంగా తీసుకునే నిర్ణయాలు కూడా చాలా విప్లవాత్మకంగా ఉంటాయి. వారెవరి ఊహకు కూడా అందకపోవచ్చు. ఇది కూడా వారెవరు ఊహించలేదు కదా. ఈ తీర్మానం తరువాత ఉత్పన్నమయ్యే అంశాలన్ని కూడా చాలా గొప్పగా, అంటే మనందరం ఆశించినటువంటి తెలంగాణ సమ సమాజ నిర్మాణం కోసం ఏ రకమైనటువంటి ఆశలు, కలలు, కోరికలు, ఆకాంక్షలు మన తెలంగాణ యువత కన్నారో వాటన్నింటినీ నిజం చేయడం కోసం ఖచ్చితంగా మేమందరం ముందుకుపోతాం. ఆ నిర్ణయాలన్ని కూడా అమలు చేస్తాం. అద్భుతమైనటువంటి ప్రగతిశీల భావాలతో కూడినటువంటి, ప్రపంచంతో పోటీపడే తెలంగాణ నిర్మాణాన్ని ఆ సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలన్నింటిలో కూడా అందరికీ సమానమైన అవకాశాలు కల్పించే విధంగా జరిగేటువంటి నిర్ణయాలన్ని జరుగుతాయి. మీరు కూడా ఆ నిర్ణయాలన్నింటిలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తూ, అందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను.

ఏకగ్రీవంగా తీర్మానాన్ని ఆమోదించేందుకు మంత్రిగారు అందిరినీ కోరాలని కోరుకుంటున్నాను.

శ్రీ పొన్నం ప్రభాకర్ :- అధ్యక్షా, మాజీ మంత్రివర్యులు కూడా మా ఊరాయనే. సహచరుడు తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాడని చాలా సంతోషాన్ని వ్యక్తపరుస్తాడేమో అని అనుకున్నాను. కానీ, వారు చెప్పలేకపోయారు. నేను మళ్లీ ఒకసారి చెబుతున్నాను. అంతా ఓపెన్, ఈ ప్రభుత్వం ఓపెన్. ఎవరెవరు ఏమేమి మాట్లాడారో, నేను అన్ని కూడా వ్రాసుకున్నాను. నేను కూడా సంబంధిత మంత్రిని, బలహీన వర్గాల బిడ్డను. బలహీన వర్గాలకు న్యాయం చేయాలనే ఆలోచనతో మా ప్రభుత్వం ఉన్నప్పుడు, దానిని అమలు చేయాల్సినటువంటి కర్త, కర్మగా ముందుకుపోవాలని ఆలోచిస్తున్నాను. సభ్యులందరూ వీలైనంత సహాయం చేయండి. దీనిమీద అడ్డంకులు పెట్టి, అడ్డం పెట్టే ప్రయత్నం చేయవద్దని కోరుతున్నాను. కాబట్టి, ఈ తీర్మానాన్ని సభ్యులందరూ సహృదయంతో ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతున్నాను.

MR.SPEAKER:- The Question is that the Government Resolution is before the House.

Those who are for the Resolution
Please say 'Aye'
Those who are against
Please say 'No'
'Ayes' have it
'Ayes' have it
The Resolution is adopted.

వాయిదా ప్రతిపాదనలు :

శ్రీ కడియం శ్రీహరి గారు మరియు ఇతరులు .. రాష్ట్రంలో యాసంగి వ్యవసాయ పనులు పూర్తి కావస్తున్నందున రైతుబంధు నిధులు విడుదల చేయాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి గారు మరియు ఇతరులు.. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి,

అక్రమాలపై చర్చించి సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైనది.

The House is adjourned for tea break.

(The House then adjourned at 3.59 pm for Tea break)

5.50 సా.

(The House Re-assembled at 5.53 P.M. with the Hon'ble Speaker in the Chair)

శ్రీ బీర్ల ఐలయ్య:- అధ్యక్షా, ఇది ముఖ్యమైన అంశం కాబట్టి సమయం తక్కువ ఉన్నందున దీన్ని రేపటికి వాయిదా వేస్తే బాగుంటుంది. మేము కూడా అందరం చర్చలో పాల్గొనాలి. ఎందుకంటే ఇది నదీజలాలకు సంబంధించింది కాబట్టి ఈ చర్చలో మేమందరం పాల్గొనాలి, రోజూ రాత్రి తొమ్మిది, పది గంటలు అవుతుంది. దీనిమీద సుదీర్ఘ చర్చ జరగాలి. ఎందుకంటే నదీజలాల సమస్య, ప్రాజెక్టుల సమస్య కాబట్టి దయచేసి ఈరోజు వాయిదా వేస్తే బాగుంటుందని మా అందరి సభ్యుల పక్షాన విప్‌గా కోరుతున్నాను. దయచేసి ఈ ఒక్కరోజు వాయిదా వేస్తే బాగుంటుంది అధ్యక్షా.

(ఇంతసేపు వెయిట్ చేయించి ఇప్పుడు వాయిదా ఎందుకని బీఆర్ఎస్ సభ్యులచే అంతరాయం)

నిన్న మేము తొమ్మిది గంటల దాకా ఉన్నాము, మరి వాళ్లంతా పారిపోయారు. మేము రోజూ తొమ్మిది గంటల దాకా చర్చ చేస్తుంటే వారు పారిపోయారు. మొన్ననేమో కోరం 18 మంది ఉంటే కూడా బయటకు వెళ్లిపోయి మళ్ళీ వచ్చారు అధ్యక్షా. వాళ్ళ పెళ్ళిళ్ళకోసమేమో స్టాప్ చేశారు. ఈరోజు మాకు జాతరలు ఉన్నాయి. మా సభ్యులంతా ఉండాలి. ఇది ఇంపార్టెంటు చర్చ అధ్యక్షా. దయచేసి ఒక్కరోజు వాయిదా వేయండి.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- స్పీకర్ సార్, వాయిదా వేయాలని మా విప్‌గారు కోరారు. నేను గౌరవ ప్రతిపక్ష సభ్యులకు ఒక్కటే కోరుతున్నాను . రేపు ఈ పాపాలన్నిటికీ [1] *** కేసీఆర్ గారిని కూడా పిలిపిద్దాం..

(ఆ సమయంలో బీఆర్ఎస్ సభ్యులు పోడియం వద్దకు దూసుకువచ్చారు)

ఆయన నల్గొండకు వచ్చి ఏమి మాట్లాడాడు సార్. హెలీకాప్టర్‌లో కూర్చుంటాడు కానీ కారులో ఐదు నిమిషాలు అసెంబ్లీకి రాలేడా ఆయన..

(అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు:- సార్, మా ఐలయ్య గారు కోరారు. ఇంకా ఎంఐఎం, సిపిఐ సోదరులున్నారు, టిఆర్ఎస్‌కి సంబంధించిన సభ్యుల అభిప్రాయాన్ని కూడా తెలుసుకొని నిర్ణయం తీసుకోవాల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఎంఐఎం..

جناب جعفر حسین (JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! میں آپ سے ایک گزارش یہ کرنا چاہ رہا ہوں جیسا کہ ہمارے۔۔۔

(ఆ సమయంలో రికార్డు నుంచి [2] *** అనే పదాన్ని తొలగిస్తే కానీ మేము సభని నడపనియ్యమని, చర్చలో పాల్గొనమని బీఆర్ఎస్ సభ్యులన్నారు)

మిస్టర్ స్పీకర్:- ప్రశాంత్ రెడ్డి గారూ..

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- నేను మాట్లాడను సార్.

(అంతరాయం)

శ్రీ పల్లా రాజేశ్వర్ రెడ్డి:- ఇది చెప్పడానికి రెండు గంటలసేపు కూర్చోబెట్టారా మమ్మల్ని? అప్పుడే చెబితే అయిపోయేది కదా.

శ్రీ టి.హరీష్‌రావు:- సార్, గౌరవనీయ మంత్రి వర్యులు ప్రధాన ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి ఆయన మాట్లాడిన మాటలను బేషరతుగా వారు ఉపసంహరించుకోవాలి లేదా మీరైనా రికార్డుల నుంచి

1*** "Expunged as ordered by the Chair".
2*** "Expunged as ordered by the Chair"

తొలగించాలి. ఆ తరువాతనే మేము మాట్లాడతాం. సభని నడిపే పద్ధతి ఇది కాదు. సభలో మాట్లాడే విధానం ఇది కాదు. మంత్రిగారికి, ఈ సభ గౌరవానికి మంచిది కాదు. మీరు స్పీకరుగా ఉండి ఈ రకమైన భాష అసెంబ్లీలో మాట్లాడితే ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఒక మంత్రిగారు, ఆయన ఎప్పుడు ఏమి మాట్లాడతాడో నోటికొచినట్లు మాట్లాడితే ఇది మంచిది కాదు. మేము కూడా మాట్లాడొచ్చు కదా అధ్యక్షా. దయచేసి ఆ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని వారిని కోరుతున్నాము. లేదా మీరైనా అవి తొలగిస్తామని చెప్పిన తరువాతనే మేము మా అభిప్రాయాన్ని చెపుతాం.

శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి:- సార్, మొన్న నల్గొండకు గంటన్నర హెలీకాప్టర్‌లో ప్రయాణం చేసినాయన...

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్:- రికార్డులను పరిశీలించి తొలగిస్తాము. మీరు మాట్లాడండి. ప్రశాంత్ రెడ్డిగారు మీరు మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:- ఇప్పుడు దీనిమీద నిర్ణయం కావాలి సార్. Either he has to tender his apology or you (The Hon'ble Speaker) may expunge the words from the records. Then only we will speak.

మిస్టర్ స్పీకర్:- తప్పకుండా తొలగిస్తాం. మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు:- థాంక్యు సార్. కానీ ఇప్పటికైనా వారు తెలుసుకుని భవిష్యత్తులో మాట్లాడకుండా ఉంటే మంచిది. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. థాంక్యూ స్పీకర్ సార్. మీరు వారి వ్యాఖ్యలను సభ రికార్డుల నుంచి తొలగించినందుకు స్పీకరు గారికి ధన్యవాదాలు తెలియజేస్తూ, సార్ ఈరోజు అజెండాలో 'Short Discussion on Telangana State Irrigation Sector - White Paper', ఇంత స్పష్టంగా అజెండాలో పెట్టినపుడు ఈరోజు ఉదయం 10 గంటల నుంచి వెయిట్ చేస్తున్నాము..

శ్రీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి:- ఒక నిమిషం సార్. మొన్న మాజీముఖ్యమంత్రి నల్గొండకు వచ్చి [3]*** ఒకవైపు ..

(అంతరాయం)

వారు మా గురించి మాట్లాడొచ్చా? వారు దీనికే [4]*** అంటేనే ఇంత అంటున్నారు.. కేసీఆర్ సభకు వచ్చి క్షమాపణ చెప్పాలి. ఆయన నన్ను కూడా అన్నాడు. [5]*** అన్నాడు. ఆయన కూడా అన్‌పార్లమెంటరీ పదాలు వాడినందుకు ..

(అంతరాయం)

శ్రీ టి. హరీష్ రావు:- సార్, కోమటిరెడ్డి వెంకటరెడ్డిగారు ఈరోజు సభ బయట మాట్లాడిన దాని గురించి సభలో మాట్లాడుతున్నారు. మరి మా నాయకుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పిసిసి అధ్యక్షుడుగా ఇదే రేవంత్ రెడ్డి గారు కాల్చి పారేయాలి ముఖ్యమంత్రిని అన్నాడు. తుపాకీతో కాల్చి పారేయాలి అని మాట్లాడిండు. ఉరి తీయాలని మాట్లాడిండు. మరి దాన్నేమంటారు అధ్యక్షా. అందువల్ల మళ్ళీ ఇపుడు ఆయన మాట్లాడిన మాటలని దయచేసి ఆయన మళ్ళీ ఉపసంహరించుకోవాల్సిందే. సభలో ఈ పద్ధతులు మంచిది కాదు. బాధ్యతాయుతంగా ఉండాల్సిన మంత్రిగారు ఆయనే ఈ రకంగా రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం మంచిది కాదు. మళ్ళీ ఆయన అవే వ్యాఖ్యలను చేసినాడు. అది దయచేసి రికార్డుల నుంచి తొలగిస్తే తప్ప మేము మా అభిప్రాయం చెప్పము అధ్యక్షా.

6.00 సా.

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి :- అధ్యక్షా, ఈరోజు కొన్ని గంటల సేపు మమ్మల్ని వెయిట్ చేయించిన తరువాత, సడెన్‌గా డిస్కషన్ రేపటికి అని చెబుతున్నారు. యాక్చువల్‌గా మాకు రేపు నేషనల్ కౌన్సిల్ మీటింగ్స్ ఉన్నాయి, ఢిల్లీలో. మా ఎమ్మెల్యేలు ఆల్‌రెడీ ఆరుగురు వెళ్లిపోయారు. మరి అదే కాకుండా నేను ఒకటే

3*** "Expunged as ordered by the Chair".
4*** "Expunged as ordered by the Chair".
5*** "Expunged as ordered by the Chair".

అడుగుతున్నాను. మమ్మల్ని పొద్దున పది గంటల నుండి జీరో అవర్ పేరు మీద, దాని తరువాత చర్చలు చేసిన తరువాత దాదాపు రెండు గంటల సేపు మీరు బ్రేక్ ఇచ్చి, సడెన్‌గా ఇలా చెబుతున్నారు. నిన్న కూడా నాలుగున్నర గంటల సేపు. ఇప్పుడు సడెన్‌గా ఒక నిర్ణయం తీసుకున్నారు. నిన్న రాత్రి పది గంటల వరకు సభ నడిపినటువంటి మీరు సడెన్‌గా ఈ రోజు ఎందుకు బ్యాక్ ఔట్ అవుతున్నారు? మరి గౌరవ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిగారు ప్రిపేర్ కాలేదా, లేక ప్రిపరేషన్ కొరకు వారికేమైనా టైం కావాలా?

శ్రీ డి. శ్రీధర్ బాబు:- గౌరవ స్పీకర్‌గారు సభ్యుల యొక్క అభిప్రాయాలను తీసుకుంటున్నారు. మీ అభిప్రాయం మేరకు స్పీకర్‌గారు ఈ హౌస్‌ను రన్ చేస్తారు. We are here to coordinate with the Chair. ప్రజాస్వామికంగా సభ్యుల యొక్క అభిప్రాయాలను తీసుకుంటున్నారు. గత ప్రభుత్వాలు అభిప్రాయాలు కూడా తీసుకోలేదు. ఈ రోజు మేము చెబుతున్నాము. అభిప్రాయాలు తీసుకుని, దాని తరువాత నిర్ణయం తీసుకుంటారు. వారే నిర్ణయానికి వచ్చేశారు. రేపు పెడతారో, ఎల్లుండి పెడతారో అని. సభ్యుల అభిప్రాయాన్ని తీసుకుని, తరువాత నిర్ణయం చెప్పడం జరుగుతుంది. ముందే వారు నిర్ణయం తీసుకుని మీరు రెడీ లేరు అంటున్నారు. గౌరవ సభ్యులు ఐలయ్యగారు వారి అభిప్రాయాన్ని తెలియజేశారు. మీ అభిప్రాయాన్ని మీరు తెలియజేస్తున్నారు. సిపిఐ పెద్దలు వారి అభిప్రాయాన్ని చెబుతారు. ఎంఐఎం వారు కూడా వారి అభిప్రాయాన్ని చెప్పిన తరువాత నిర్ణయం తీసుకోండి సార్. మెయిన్ అపోజిషన్ కూడా చెబుతారు.

రెండవ అంశము.. గౌరవ శాసన సభ్యులకి వారివారి ప్రాతినిధ్యం వహించే నియోజక వర్గానికి సంబంధించిన సమస్యలుగాని, రాష్ట్రానికి సంబంధించిన ప్రధానమైన అంశాలను ప్రస్తావించడానికి అందరికీ అవకాశం ఇవ్వాలని గత వారం, పదిరోజుల నుండి శాసన సభలో చర్చలు జరుగుతా ఉన్నాయి. చాలామంది శాసన సభ్యులు మిమ్మల్ని కోరారు. జీరో అవర్ పెట్టాలి, క్వశ్చన్ అవర్ లేదు కనుక. వారి కోరిక మేరకు మీరు నిర్ణయం తీసుకొని జీరో అవర్ పెట్టారు. దాన్ని కూడా చులకనగా మాట్లాడితే ఎలా సార్? ఏం సార్ ఇది? ఇష్టారాజ్యంగా మాట్లాడతారు ఇదా అసెంబ్లీ నడిచేది? అసెంబ్లీ నడిపేది ఎవరు? గౌరవ స్పీకర్ ఇన్‌స్టిట్యూషన్‌ని మనం గౌరవించవలసిన బాధ్యత మన పైన ఉంది. ఇదా అసెంబ్లీ? ఏం మీనింగ్ ఇస్తున్నాము? బయట ప్రజలకు ఏం చెబుతున్నాము?

శ్రీ ఏలేటి మహేశ్వర్ రెడ్డి:- అధ్యక్షా, జీరో అవర్‌ని ఎవరూ క్వశ్చన్ చేయలేదు సార్. జీరో అవర్ ఉండాలి సార్. అవసరమైతే ఇంకో నాలుగు రోజులపాటు మీరు సభను నడపండి. అందరికీ అవకాశం ఇవ్వండి.కొత్తగా వచ్చిన వాళ్లతో పాటు, అందరికీ అవకాశం ఇవ్వాలనే ఈ రోజు ఈ సభ సార్. We are running this legislature at the exchequer of the Government. ఎవరి డబ్బుతో కాదు సార్. ప్రభుత్వ డబ్బుతో నడిపిస్తున్నాము. అందరికీ అవకాశం ఇవ్వాలి. అందరి బాధలు, కష్టాలు చెప్పుకోవడానికి అవకాశం ఇవ్వాలని కోరుతున్నాము సార్. కావాలంటే సభను ఇంకో నాలుగు రోజులు ఎక్స్‌టెండ్ చేసినా మాకు బాధ లేదు. మేము ఈ సభ కోసం నాలుగు రోజులు కాదు, నలభై రోజులయినా వేచి ఉంటాము. మేము ఒకటే అడుగుతున్నాము. బిఏసీ మీటింగ్‌లో మీరు నిన్నటి వరకు అన్నారు. మళ్లీ ఎక్స్‌టెండ్ చేశారు. ఇందుకు బిఏసీ అప్రూవల్ తీసుకోలేదు. ఈరోజు ఎజెండా ఇష్యూ చేసినారు. ఎజెండాలో స్పెసిఫిక్‌గా మెన్షన్ చేశారు. సడన్‌గా మీరు ఎందుకు బ్యాక్‌ఔట్ అవుతున్నారో చెప్పవలసిన బాధ్యత మీ మీద ఉంది కద ఆ సార్. సడన్‌గా రేపటికి మీరు వాయిదా వేసుకుంటే, ఇష్టానుసారంగా, pre-occupied mind తో డిసైడ్ చేసుకుంటే, నిన్న పది గంటల వరకు నడిపితే, మేము కోఆపరేట్ చేశాము కదా సార్. మీరు చెప్పే వరకు మేము సభలోనే కూర్చున్నాము కదా. మరి ఈ రోజు కూడా మేము రెడీగా ఉన్నాము, పది గంటల వరకు కాదు, పదకొండైనా, పన్నెండైనా కూర్చుంటాము. గతంలో కూడా పన్నెండు గంటల వరకు సభ నడిచిన రోజులు ఉన్నాయి. కాని ఈరోజు మీరు ఏ కారణం లేకుండా, ఎజెండా ఇచ్చిన తరువాత, ఆ ఎజెండాను కూడా బేఖాతరు చేసి, బిఏసీలో డిసైడ్ అయిన అంశాలను కూడా బేఖాతరు చేసి, ఇష్టానుసారంగా ఇట్లా విత్‌డ్రా చేసుకుని, రేపటికి, ఎల్లుండికి వాయిదా అంటే ఎట్లా సార్? అట్లా అంటే చెప్పండి, నాలుగు రోజుల తరువాత

పెడతామంటే మేము రెడీగా ఉన్నాము. లేదు ఈ రోజు డిస్కషన్ పెట్టండి, ఎంత సమయమైనా, తెల్లార్లూ మీరు మీటింగ్ పెట్టినా, మేము రెడీగా ఉన్నాము.

మేము ఒకటే విషయం తెలియజేస్తున్నాము సార్. మీరు ఎన్ని చేసినా, ఎట్లయినా మేము రేపు లేకపోయినా, మా డిమాండ్ ఒక్కటే సార్. మీరు సిబిఐకి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారా? క్లారిటీ ఉన్నదా మీకు? ఆ అంశం గురించి స్పష్టంగా చెప్పండి. రేపు మేము లేకపోయినా, మా వాయిస్ ఒక్కటే సార్. కాళేశ్వరంలో అవినీతి జరిగిందని మీరు ఆరోపిస్తున్నారు కదా, మరి ఈ కేసుని సిబిఐకి ఇచ్చి, ఎంక్వైరీ చేయించి, నిజానిజాలు బయటకు తీసి, మీ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరుతున్నాను. జ్యుడిషియల్ ఎంక్వైరీ ఎలాగూ వీలు కావడం లేదు, సిటింగ్ జడ్జిని ఇవ్వడం లేదని మీరే అంటున్నారు. అది సాధ్యం కానప్పుడు, సిబిఐకి ఇవ్వడానికి మీకు అభ్యంతరం దేనికో చెప్పవలసిన బాధ్యత మీ పైన ఉన్నది సార్. ఖచ్చితంగా సిబిఐకి ఇవ్వండి. వాస్తవాలను బయటకు తీసుకువస్తాము సార్. థాంక్యూ సార్. సార్ మరొక్క మాట. సిబిఐ నేను కోరలేదు సార్. గౌరవ ముఖ్యమంత్రిగారు గతంలోనే వారే అడిగారు సార్. హై కోర్టులో కాంగ్రెస్ నాయకుడు నిరంజన్‌గారని కేసు వేశారు. అది ఈరోజుకి కూడా పెండింగ్‌లో ఉంది. సిబిఐ ఎంక్వైరీ కావాలని ఇప్పుడు ఎందుకు యు-టర్న్ తీసుకున్నారో అది చెప్పవలసిన బాధ్యత వారి పైన ఉంది.

جناب جعفر حسین(JANAB JAFFAR HUSSAIN): محترم اسپیکر صاحب! جیسا کہ ابھی کانگریس کے میرے ساتھی ایم ایل اے نے کہا کہ آج کافی تاخیر ہوگئی ہے، اس لئے ایوان کی کارروائی کو کل جاری رکھنا چاہئے۔ چونکہ کل رات بھی دس بج گئے تھے اور آج بھی دیر ہوگئی اور یہ اتنا وسیع موضوع ہے تو کل تک کے لئے اگر آپ ایوان کو ملتوی کرتے ہیں اور کل یہ بحث رکھتے ہیں تو ہمیں کوئی اعتراض نہیں ہے۔ شکریہ بہت بہت۔

శ్రీ కూనంనేని సాంబశివ రావు :- అధ్యక్షా, వాస్తవంగా సమ్మక్క-సారక్కల జాతర అయిన తరువాత, 25 తరువాత పెడితే బాగుంటుందేమో. ఎందుకంటే ఈ సమయంలో నేను వ్యక్తిగతంగా మూడ్ ఆఫ్‌లో ఉన్నాను. అంతకుముందు అన్ని విషయాలు నేను చెప్పినవే. లేదనుకుంటే ముఖ్యమంత్రిగారి సౌలభ్యాన్ని బట్టి నడిపితే, నాకు అభ్యంతరం లేదు.

శ్రీ టి. హరీష్ రావు:- అధ్యక్షా, వారి రిమార్కులను తీసివేశారా, లేదా?

మిస్టర్ స్పీకర్:- అనౌన్స్ చేశాను కదా.

శ్రీ టి. హరీష్ రావు:- సో బేసిగ్గా అధ్యక్షా, రెండు విషయాలు. ఎజెండా అనేది బిఏసీలో మనం డిస్కస్ చేసి, అన్ని రాజకీయ పక్షాలను కలుపుకుని ఒక సాంప్రదాయం మనం పాటిస్తాము. మీ సమక్షంలో నిర్ణయం జరుగుతుంది. ఒకవేళ సమావేశాలను ఎక్స్‌టెండ్ చెయ్యాలనుకున్నా, కొనసాగించాలనుకున్నా, కొత్త అంశాలను ఏవైనా పెట్టాలనుకున్నా, మీరు బిఏసీ మీటింగ్‌కి పిలిచి, మా అందరితో కూడా మాట్లాడి అందరినీ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని, చేయాల్సి ఉంటుంది. కాని ఈరోజు ఎజెండాలో ఒక్కటే ఒక్క అంశం ఉంది. Only one item in the Agenda i.e., Short Discussion on Irrigation Sector. మేమందరం కూడా ప్రిపేరై, పది గంటల నుండి ఇక్కడ కూర్చున్నాము. ఈరోజు అసెంబ్లీ సమావేశాలు లాస్ట్ అని చెప్పారు. మేము నిన్న, ఈరోజు Legislative Affairs Ministerగారిని కలిసి అడిగాము. శాసన సభ రేపు ఉంటుందా, రేపు డిస్కషన్ ఉంటుందా అని. డిస్కషన్ ఈరోజే ఉంటుంది, ఇవ్వాళనే లాస్ట్, ఎజెండాలో ఇచ్చినాము, We are following the Agenda అని మంత్రిగారు మాకు ఉదయమే చెప్పారు. మధ్యాహ్నం ఒంటిగంటకు కూడా పోయి, వారిని కలిసి అడిగాము. యాక్చువల్‌గా విప్‌లు, Legislative Affairs Minister గారు వచ్చి, మాతో coordinate చేయాలి.

6.10 సా.

గతంలో మేము ఆ విధంగా చేయలేదు. మధ్యాహ్నం కూడా వెళ్లి కలిస్తే అవును ఈ రోజు ఎజెండాను ఫాలో అవుతాము. ఇవాళే చర్చ ఉంటుందని వారు చెప్పారు. ఈ రోజు అసెంబ్లీ చివరి రోజు అని కూడా చెప్పారు. దాన్ని బట్టి రేపు మేము ఇతర కార్యక్రమాలను పెట్టుకున్నాము. నిన్న రాత్రి 9.00గంటల వరకు అసెంబ్లీ జరిగింది. 11.30దాకా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఇప్పుడు సమయం 6.00గంటలు మాత్రమే అయింది, కాబట్టి మరో అయిదు గంటలు చర్చిద్దాము. రాత్రి 11.00 అయినా ఈ రోజు చర్చ చేద్దాము. సావధానంగా మాట్లాడుదాము. మీరు ఎంత సేపు మాట్లాడుదామన్నా అంత సేపు వినడానికి మాకు ఓపిక ఉన్నది. మీరు ఎంత

సేపు ఈ అంశం మీద మాట్లాడటానికి మీరు ప్రిపేర్డ్‌గా ఉన్నా మేము వినడానికి మేము మా వాదన, మా ఆలోచనను చెప్పడానికి సిద్ధంగా ఉన్నాము. దయచేసి శాసనసభ వ్యవహారాల మంత్రిగారు సభా సాంప్రదాయాలు పాటించాలి. మీరిచ్చిన మాట మీద మీరు నిలబడాలి. ఈరోజు ఉదయం నుంచి రెండు సార్లు కూడా ఈ రోజే చర్చ జరుగుతుంది, ఈరోజే మాట్లాడుదామని మీరు మాకు మాట ఇచ్చి ఇలా సడెన్‌గా మాట మారిస్తే ఇది సభా సాంప్రదాయాలకు మంచిది కాదు. We follow certain procedures. We follow certain practices. స్పీకర్‌గారూ, ఇంకా అయిదు సంవత్సరాలు మీరైనా, వారైనా మమ్మల్ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోవాలి. ఏదైనా ఈ ఒక్కరోజుతో అయ్యేది కాదు. ఏదిఏమైనా ప్రధానప్రతిపక్షానికి కూడా సమానమైన గౌరవం ఇస్తూ కాన్ఫిడెన్స్‌లోకి తీసుకుని నడిపే పద్ధతి గత కొంత కాలంగా ఈ సభలో చూస్తున్నాము. కానీ మేము ఇట్లా బుల్‌డోజ్ చేస్తాం, మాకు ఇష్టమున్నప్పుడు వాయిదా వేస్తాం, మేము బి.ఏ.సిలో మాట్లాడము, ప్రధాన ప్రతిపక్షాన్ని కాన్ఫిడెన్స్‌లోకి తీసుకోము, మా ఇష్టారీతిలో సభ నడుపుతామంటే అది మీ విజ్ఞత. దయచేసి మేము కోరేదేమంటే, ఈ రోజే సభ జరపండి, ఈరోజు ఎజెండా ప్రకారంగా ఈ చర్చను ఈరోజే పూర్తి చేయాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ డి.శ్రీధర్ బాబు :- అధ్యక్షా, బిఏసిలో తీసుకున్న నిర్ణయాలకు సంబంధించి We have placed on the Floor of the House. గౌరవ హరీష్‌రావుగారూ, లాస్ట్ పాయింట్ చూస్తే, "It was also decided the left over business, discussions, if any, will be taken after 13.02.2024 with the permission of the Hon'ble Speaker." This is the decision taken in the BAC. ప్రతిరోజూ బిఏసి పెట్టరు. నేను రాజేశ్వర్‌రెడ్డిగారికి చెబుతున్నాను, ప్రతిరోజూ బిఏసి అనేది ఉండదు. స్పీకర్‌గారు బిఏసీ సమావేశానికి పిలిచినప్పుడు చివరగా ఇంకా ఏమైనా Leftover business discussion ఉంటే, with the permission of the Hon'ble Speaker left over business discussion will take place అని క్లారిటీగా చెప్పడం జరిగింది. మీఅందరి టేబుల్స్‌పైన బిఏసి సమావేశానికి సంబంధించిన మినిట్స్ పెట్టడం జరిగింది. బిఏసి పిలిస్తేనే స్పీకర్‌గారు నిర్ణయం చేయాల్సిన అంశం.. ఇందులో పేర్కొనబడలేదు. అయినా కానీ బిఏసి పిలవాలని వారు కోరారు. తప్పకుండా బిఏసి సమావేశానికి రేపుపొద్దున పిలిచి, మీరు నిర్ణయం తీసుకోండి. ప్రభుత్వం కానీ, మా ఉత్తమ్ కుమార్‌రెడ్డిగారు కానీ పూర్తి స్థాయిలో ఈరోజు వైట్ పేపర్ ప్రజెంట్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ తరుణంలో మా గౌరవ శాసనసభ్యులందరూ కూడా, ఇది చాలా ముఖ్యమైన సబ్జెక్ట్, చాలా మంది ఈ చర్చలో కూలంకషంగా పాల్గొనాలని మాపార్టీ సభ్యులతోపాటు, సిపిఐ ఫ్లోర్ లీడర్‌గారు, ఎమ్ఐఎమ్‌కి సంబంధించిన గౌరవ సభ్యులందరూ ఒక అభిప్రాయంతో ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీ సభ్యులు వారి అభిప్రాయాన్ని వారు తెలియజేశారు. గౌరవ స్పీకర్‌గారిని మేము కూడా కోరుతున్నాము. చాలామంది సభ్యులు ఈ చర్చలో పాల్గొనాలని, ఇది ముఖ్యమైన చాలా ప్రధానమైన సబ్జెక్ట్ కాబట్టి, ఈ సబ్జెక్ట్‌కు సంబంధించిన వాస్తవిక విషయాలు ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత మాపై ఉన్నది. అందుకే మేము కూడా కోరుతున్నాము, రేపొద్దున పది గంటలకు మొదలుపెట్టుకొని సాయంత్రం 6.00గంటలైనా, రాత్రి 9.00గంటలైనా మీ అనుమతితో సభను రేపు నడపడానికి, అదే ప్రభుత్వపరంగా రాబోయే కాలంలో ఇరిగేషన్‌పరంగా తీసుకోవాల్సిన అనేక అంశాలపై వారికి ఉన్న అనుభవాలతో ఇంకా వేరే అభిప్రాయాలను తీసుకోవడానికి సమయం అవసరం కనుక నేను గౌరవ స్పీకర్‌గారిని కోరుతున్నాను. ప్రతిపక్షాలకు సంబంధించిన సభ్యులను సహకరించమని కోరుతున్నాను. రేపు మీరు ఈ అంశాన్ని టేకప్ చేసి కూలంకషంగా చర్చించుకునే విధంగా సమయం ఇవ్వాలని కోరుతున్నాను.

MR. SPEAKER:- The House is adjourned to meet again at 10 A.M. tomorrow, Saturday, the 17th February, 2024.

(The House then adjourned at 6.14 P.M. to meet again at 10 A.M. on 17.02.2024)

----X----

"Published under Rule 347 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly and Printed at Assembly Press, Public Gardens, Hyderabad."